తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

13-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 102, పేజీలు : 10+6 వెల : 6.50



13-05Pg2exHMNWJQE:Layout 1 5/13/23 1:02 AM Page 1





శుక్రవారం కావలిలో జరిగిన సిఎం బహిరంగసభకు హాజరైన ప్రజానీకం

# చుక్కల భూములకు శాశ్వత విముక్తి

≫ వేశారు. కావలి ట్రంకురోడ్డు ఆధునీకరణకు ఇప్పటికే 56 కోట్ల నిధులు మంజూరు చేయడం పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. మరో 15 కోట్ల రూపాయలు కావాలని ప్రభావాన్ని కోరడంతో ఈ నిధులు కూడా మంజూరు చేస్తున్నానని తెలిపారు. తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో కావలి 16వ వార్డులో ఆనాడు నిర్మించిన ఇందిరమ్మ కాలనీకు అన్ని వసతులతో కూడిన నిర్మాణాలు కల్పించేందుకు మరో 80కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నానన్నారు. ఈ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని సిఎం చెప్పారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధ్యక్షత వహిస్తూ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సభలో మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ధర్మాన ప్రసాదరావు, అంబటి రాంబాబులు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు, ప్రకాశంజిల్లా పరిషత్ చైర్మన్లు ఆనం అరుణమ్మ, బూచేపల్లి వెంకాయమ్మ, శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణచక్రవర్తి, తూమాటి మాధవరావు, మేరిగ మురళీధర్, చంద్రశేఖర్‌రెడ్డి, శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, కిలివేటి సంజీవయ్య, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డిలు పాల్గొన్నారు. కావలి పట్టణ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో హెలికాప్టర్ నుంచి ఉదయం 11 గంటలకు సిఎం దిగారు. నేతలు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. తిరిగి సిఎం 2.18 గంటకు హెలికాప్టర్‌లో తాడేపల్లికి వెళ్లారు.

# ప్రపంచ ఆహార భాండాగారం భారత్

≫న్నారు. తమపిఠాలలో ప్రతిభ కనబరచిన డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, విద్యార్థులకు అవార్డులు, బంగారు పతకాలను గవర్నర్ అందించారు. స్నాతకోత్సవంలో డిగ్రీలు పొందిన విద్యార్థులందరినీ ఛాన్సలర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రగవర్నర్ యస్.అబ్దుల్ నజీర్ అభినందించారు. ఉద్యానరంగాన్ని కెరియర్‌గా ఎంచుకున్నందుకు వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నీతి ఆయోగ్ సభ్యుడు, ప్రఖ్యాత వ్యవసాయ ఆర్థిక ప్రొఫెసర్ డాక్టర్ రమేష్ చంద్ తొలుత స్నాతకోపన్యాసం చేశారు. హార్టికల్చర్ విద్యలో ఉత్తమ ఫలితాలు పొంది డిగ్రీలు సాధించిన విద్యార్థులు జాతీయ స్థాయిలో రైతులకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలని సూచించారు. అన్నిరకాల వాతావరణాలకు తట్టుకునే విధంగా రైతులకు ఉపయోగపడే మేలైన వ్యవసాయ, ఉద్యాన వంగడాలను సృష్టించేందుకు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ టి.జానకిరామ్ మాట్లాడుతూ స్వాగతోపన్యాసం చేసారు. స్నాతకోత్సవానికి విచ్చేసిన ఛాన్సలర్, రాష్ట్ర గవర్నర్ యస్.అబ్దుల్ నజీర్, ముఖ్య అతిథి డాక్టర్ రమేష్ చంద్, యూనివర్సిటీ అధికారులు, బోర్డు ఆఫ్ డైరెక్టర్లు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేసారు. విశ్వ విద్యాలయం సాధించిన విజయాలు గర్వకారణమన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు వందన సమర్పణ చేశారు. స్నాతకోత్సవానికి హాజరైన గవర్నర్‌కు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.

# జిఓ-1ను కొట్టి వేసిన హైకోర్టు

≫ఏపీహైకోర్టు తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై హైకోర్టునే ఏపీ ప్రభుత్వం రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేసేందుకు సిద్ధమగుతున్నట్లు సమాచారం.

# జన సంక్షేమం కోసం యజ్ఞం

≫ అత్యంత ప్రాధాన్యత నిస్తోందని సీఎం జగన్ ఆయా పీఠాధిపతులకు తెలిపారు. ఆరు రోజుల పాటు మహాయజ్ఞం కొనసాగుతుంది. వైఖానసం, పాంచరాత్రం, శైవం, వైదిక స్మార్తం ఆగమాలతో పాటు ఏర్పాటు చేసిన నాలుగు ప్రధాన యాగశాలల్లో యజ్ఞాలు జరుగుతాయి. ఒక్కొక్క యాగశాలలో 27 కుండాల చొప్పున మొత్తం 108 కుండాలతో రుత్విజులు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొలి రోజు ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు కొనసాగుతాయి. పవిత్ర నదీనదుల, త్రి సముద్ర జలాలతో నిండిన కలశాలతో విశేష అభిషేకాలు నిర్వహిస్తారు. ఆరు రోజుల పాటు 1008 మంది మహా విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహిస్తారు. ఈ మహా క్రతువుకోసం ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, తన సతీమణి సౌభాగ్య కుమారితో కలిసి యజ్ఞకంకణధారణను స్వీకరించారు. ఆయన సతీసమేతంగా ప్రతి క్రతువులోను పాల్గొంటారు. సనాతన సంప్రదాయం ఆయా క్రతువుల నిర్వహణ తదితరాంశాలను వివరిస్తూ యాగశాల ప్రాంగణానికి సమీపంలో కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠాధిపతులు పరమహంస పరి వ్రాజకాచార్యులు, సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి. తిరుపతి శ్రీశక్తి పీఠాధీశ్వరులు రమ్యానంద భారతీ మహాస్వామి అనుగ్రహ భాషణం ఉంటుంది. సాయంత్రం 6గంటలకు భూమాతా స్తోత్ర పారాయణం, మృత్సంగ్రహణం, అంకురారోహణం, అగ్ని ప్రతిష్ఠ జరుగుతాయి. మరో వైపు సాయంత్రం 5.30గంటల నుంచి 6.30 గంటల నుంచి 7.30గంటల ఆముక్త మాల్యద, శ్రీగోదారంగనాథుల కళ్యాణం కూచిపూడి నృత్య రూపకాన్ని ప్రదర్శిస్తారు. రాత్రి 7.30గంటల నుంచి 9 గంటల వరకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి కళ్యాణం నిర్వహిస్తారు. ఈ మహా యజ్ఞం తొలిరోజున శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి, 13న ద్వారకా తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి, 14న అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామి, 15న శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి, 16న శ్రీవరాహలక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాలు జరుగుతాయి. 17వ తేదిన చివరి రోజు సీఎం జగన్ చేతుల మీదుగా విశాఖ శ్రీ శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర, పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర ఆధ్వర్యంలో మహా పూర్ణాహుతి యజ్ఞ కార్యక్రమాలు ముగుస్తాయి. రాజ శ్యామలయాగం కారణంగా ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ప్రభుత్వం భారీగా బందోబస్తు ఏర్పాటు చేసారు. రోజుకు 10వేల మంది వరకు ఈ యాగానికి హాజరవుతారని భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా భక్తుల సౌకర్యార్థం, యజ్ఞ కార్యక్రమాలను భక్తులు వీక్షించేలా ఉమ్మడి యాగశాలలు మధ్య నాలుగు కూడళ్లు ఏర్పాటు చేసారు. యాగ కార్యక్రమాలను వీక్షిస్తే ఆ యజ్ఞాలు మధ్య ప్రదక్షిణ చేసేలా వీటిని తీర్చిదిద్దారు. వాటిలో ఒకటి వీవీఐపి కోసం కేటాయించారు. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల ఆధ్వర్యంలో భక్తులకు రోజుకు ఒక ఆలయం చొప్పున ప్రసాదాలు పంపిణీ చేయనున్నారు. తొలి రోజు విజయవాడ దుర్గగుడి ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, చక్రపొంగలి పంపిణీ చేసారు. ఆధ్యాత్మిక శక్తి కుందాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం జరుగుతున్న క్రీడా మైదాన ప్రాంతం వేదమంత్ర ఘోషలతో మారు మ్రోగుతుంది. యాగశాల సందర్శనంతో సమస్త పాపాలు ప్రక్షాళనమవుతాయని, ఈతి బాధలు తొలుగుతాయనే నమ్మకం తో భక్తులు భారీగానే తరలివస్తున్నారు. మైదాన ప్రాంతంలో భక్తులను ఆధ్యాత్మిక, తాత్త్వికలోనను కలిగించే పలు ఇతర కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. అమ్మవారు, వేణుగాన వేషధారణలతో సంప్రదాయక సాంస్కృతిక కళాకారులు ఈ ప్రాంగణంలో కన్పించి, కనువిందు చేస్తున్నారు. తొలి రోజు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు, మహాపండితులు ఈ కార్యక్రమానికి తొలి రోజు హాజరయ్యారు. ఈ యాగశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై సాయంత్రం 5.30గంటల నుంచి 6.30 గంటల వరకు తాత్త్వికులు చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక, ధార్మిక ప్రవచనాలు చేస్తారు. యాగం సందర్భంగా విజయవాడతంటా ఆధ్మాతిక శోభ కన్పిస్తోంది.

# ఓట్లు వేయండి..సిఎం అవుతా

≫ చంపేస్తున్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న వైకాంగ్రెస్ పార్టీని గద్దె దించేయాల్సిందేనన్నారు. అనుకూల, ప్రతికూల పరిస్థితులను తట్టుకున్న వారే నాయకులన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులను సీఎం చేసేందుకు జనసేన లేదన్నారు. మనకు ఎంతబలం ఉందో బేరీజు వేసుకోవాలన్నారు. 134స్థానాల్లో పోటీ చేస్తే, కనీసం 40 గెలిచినా సీఎం అయ్యే వాళ్ళమని పవన్ పునరుద్ఘాటించారు. రాజకీయాల్లో వ్యూహాలు మాత్రమే ఉంటాయన్నారు. బేషజాలు ఉండవన్నారు. వ్యూహాలు నాకువదిలి పార్టీ బాధ్యతలు మీరు తీసుకోండన్నారు. జూన్ నుంచికార్యాచరణ రూపొందించిముందుకెళ్ధామన్నారు. వచ్చేఎన్నికల్లో కచ్చితంగా జనసేన, తెలుగుదేశం, బిజెపిల పొత్తు ఉంటుందన్నారు. ఏం చేసినా చెప్పి చేసానన్నారు. మొదటి అడుగు వైకాంగ్రెస్ పార్టీని అధికారం నుంచి తప్పించడమన్నారు. పొత్తు కచ్చితమనేది ప్రకటించానన్నారు. ఇంకా ఆ స్థాయిలో చర్చలు జరుగలేదన్నారు. విధి విధానాలను ఇంకా ప్రకటించలేదన్నారు. పొత్తుపై కొలిక్కి వచ్చాక ప్రజలు మధ్య ఒప్పందం చేసుకుంటామన్నారు. నాయకులు అవ్వాలంటే వ్యూహమే కావాలన్నారు. అది తాను అమలు చేస్తానన్నారు. జగన్ మరో సారి సీఎం అయితే ఏపీ కొలుకోలేదన్నారు. పొత్తుల ప్రభుత్వాన్ని గద్దెను ఎక్కిన తరువాత బలాబలాలను చూసి సీఎం అభ్యర్థిని నిర్ణయించుకోవాలన్నారు.



శుక్రవారం విజయవాడలో మహాయజ్ఞం ప్రారంభంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిఎం జగన్

# కర్ణాటక ఫలితాలపై తెలంగాణ నేతల్లో ఉత్కంఠ

## మెజారిటీ వస్తే సరే, లేకున్నా అధికారం...

## బి ప్లాన్‌పై బిజెపి,కాంగ్రెస్ సిద్ధమవుతున్నవేళ

## కింగ్ మేకర్ కాదు కింగే అంటున్న జెడిఎస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే12:**కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడుతున్న వేళ...తెలంగాణలో రాజకీయ పరిణామాలపైన చర్చలు ఊపందుకున్నాయి. కర్ణాటక గెలుపోటములపై ఎవరి లెక్కలు వారేసుకుంటున్నారు. ఎక్కువ శాతం ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపగా, మరికొన్ని హంగ్ వస్తుందని తేల్చేశాయి. వీటి వల్ల ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో గందరగోళం నెలకొంది. అక్కడ ఫలితాలు ఎలా ఉన్న... ఆ ప్రభావం రాష్ట్ర రాజకీయాలపైన ప్రభావితం చూపుతుందనే చర్చ జరుగుతోంది. సాధారణంగా ఏ రాష్ట్ర రాజకీయాలు ఆ రాష్ట్రానికి మాత్రమే పరిమితమవుతాయి. కానీ తెలంగాణలో ఈ ఏడాది చివరలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటం ఒక కారణమైతే, పొరుగునే ఉన్న కర్ణాటకలో తెలుగు ఓటర్లు ఫలితాలను శాసించే స్థాయిలో ఉండటం మరో కారణం. కర్ణాటకలో కమలం వికసిస్తే... తమకు కలిసి వస్తుందని తెలంగాణ బిజెపి నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో అక్కడ ఎన్నికలు ముగిసిన వెంటనే... తెలంగాణపైనే తమ తదుపరి గురి పెడుతామని పార్టీ అగ్రనేతలు గత కొంతకాలంగా చెబుతున్నారు. ఈ క్రమంలోనే దక్షిణాదిన సెకండ్ గేట్ వేగా తెలంగాణ కాబోతోందని, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పలు సందర్భాలలో చెప్పుకొచ్చారు. అయితే రాష్ట్రంలో బిజెపి బలోపేతం చేరికలపైనే ఆధారపడి ఉందని, కర్ణాటకలోకమలం గెలిస్తే చేరికలు సైతం ఊపందుకుంటాయని తెలంగాణ నాయకత్వం భావిస్తోంది. ఇప్పటికే అనేక మంది నేతలతో చర్చలు జరిపిన కాషాయదళం... ఇప్పుడు ఈఫలితాలపైనే...వీరందరి రాక ఆధారపడి ఉందని చెబుతున్నారు. కర్ణాటకలో బిజెపి అధికార పగ్గాలు చేపడితే... నేతలంతా పార్టీలో చేరేందుకు క్యూ కడతారని యోచిస్తున్నారు. అక్కడ కమలం అధికారంలోకి వస్తే ఇక్కడ కాంగ్రెస్‌కు గడ్డు పరిస్థితులు ఎదురుకావడం ఖాయమని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఇక బిజెపి కర్ణాటకలో ఓడిపోతే ఏంటి పరిస్థితి అన్న దానిపైనా రాష్ట్ర నాయకుల్లో చర్చ జరుగుతోంది. అక్కడ హంగ్ వచ్చినా... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా తెలంగాణలో బిజెపి వేగం తగ్గే అవకాశం ఉంటుందని అంచనా. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైతే కొద్దిరోజుల పాటు రాష్ట్ర బిజెపిలోకి చేరికలు ఆగిపోయే పరిస్థితి ఉంటుందని భావిస్తున్నారు. అయితే ఆ ప్రభావం ఎక్కువ రోజులు ఏమీ ఉండదని, రెండు,మూడు నెలల పాటు పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దత నెలకొంటుందని చెబుతున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్నందున రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నాటికి తిరిగి పుంజుకునేందుకు అవకాశం ఉంటుందని కమలనాథులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ కర్ణాటకలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపడితే... రాష్ట్రంలో హస్తం పార్టీ కొంత మేరకు బలోపేతం అయ్యే అవకాశం ఉందని, పార్టీని వీడే వారి సంఖ్య తగ్గుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఒకవేళ హంగ్ వస్తే జెడిఎస్ కీలకం కానుంది. ఈ సందర్భంగా ప్లాన్ బీని బిజెపి ప్రయోగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కర్ణాటకలో ఎవరు అధికారంలోకి రానున్నారనే విషయం కొద్ది గంటల్లో తేలిపోనుండగా, అన్ని పార్టీలు తమదైన వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి. ఫలితం తమకు అనుకూలంగా వస్తే ఏం చేయాలి? ప్రతికూలంగా వస్తేఏం చేయాలో ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నాయి. మెజారిటీ తమకే వస్తుందని కాంగ్రెస్ విశ్వాసం వ్యక్తం చేస్తుండగా,కింగ్ మేకర్ కాదు కింగ్ అవ్వాలని జెడిఎస్ ఉవ్విళ్లూరుతోంది. ఇక బిజెపి ప్లాన్స్ ఎప్పటిలాగే అంచనాలకు అందకుండా సాగుతున్నట్లు తెలుస్తోంది.

# వివేకా లేఖకు నిన్ హైడ్రేట్ పరీక్షకు సిబిఐ కసరత్తులు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి మాజీమంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక ప్రక్రియ నిర్వహించేందుకు సిబిఐ సన్నద్ధమవుతోంది. హత్యకు ముందు వివేకానంద రెడ్డి రాసినట్లుగా వున్న లేఖపై ఎవరెవరి వేలి ముద్రలు వున్నాయో...?గుర్తించేందుకు సిబిఐ కసరత్తులు చేయసాగింది. ఇందుకు సంబంధిం చిన నిన్ హైడ్రేట్ పరీక్ష నిర్వహించేందుకు సిబిఐ సన్నాహాలు మొదలు పెట్టింది. ఇందుకు సంబంధించి అనుమతించాలని కోరుతూ సిబిఐ అధికారులు నాంపల్లి సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై నిందితులు అభిప్రాయాలను తెలపాలని కోర్టు ఆదేశించింది. వివేకానంద రెడ్డి హత్య జరిగిన ఆయన ఇంట్లో లభించిన లేఖను సిబిఐ అధికారులు 2022 ఫిబ్రవరి 11వ తేదీన సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపడం తెలిసిందే. ఇదే సమయంలో దీనిపై రెండు అంశాలపై వివరాలు తెలియచేయాలని కోరడం విదితమే.

# 2 వారాల బెయిల్

≫ణంలో మంగళవారం ఇమ్రాన్‌ఖాన్‌ను పాక్ రేంజర్లు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇమ్రాన్ అరెస్ట్‌కు నిరసనగా ఆయన అభిమానులు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ఆయన్ని అరెస్ట్ చేయడం అక్రమమని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన్ని విడుదల చేయాలని ఆదేశించింది. ఇస్లామాబాద్ హైకోర్టును ఆశ్రయించి..అక్కడ జరిగే నిర్ణయానికి అనుగుణంగా వ్యవహరించాల్సిందిగా ఖాన్‌కు సుప్రీంకోర్టు సూచించింది. ఈ క్రమంలోనే హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అంతకుముందు మరో కేసులోనూ ఉగ్రవాద నిరోధక కోర్టు మే 23 వరకూ ఖాన్‌కు బెయిల్ ఇచ్చింది.

**హత్యకు కుట్రలు, గుండెపోటు తెప్పించే ఇంజెక్షన్లిచ్చారు**

ఇమ్రాన్‌ఖాన్ విషయంలో జరుగుతున్న పరిణామాలపై ఆయన తరఫు న్యాయవాదులు శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అక్కడి ప్రభుత్వంపై పలు ఆరోపణలు చేశారు. జైలులోనే ఖాన్‌ను హత్యగావించడానికి కుట్రలు జరిగాయన్నారు. 'తనను జైలులో నిద్రపోనివ్వట్లేదని ఇమ్రాన్ చెప్పారు. టాయిలెట్, బెడ్ లేని ఒక గదిలో ఆయన్ని ఉంచారు. వాష్‌రూమ్ వాడుకోవడానికి అనుమతించలేదు. చిత్రహింసలు పెట్టారు. నెమ్మదిగా గుండెపోటును ప్రేరేపించే ఆహారం, ఇంజెక్షన్లు ఇచ్చారు. ఛాతిలో అసౌకర్యంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇక ఇస్లామాబాద్‌లోని పోలీస్ లైన్స్‌కు తీసుకువచ్చిన తర్వాత ఆహారం కూడా ఇవ్వడంలేదు అని ఖాన్ తరఫు న్యాయవాదులు వెల్లడించారు.

# కింగ్ మేకర్ ఎవరో?

≫ అధికారంలోని బిజెపి పక్షం మాత్రం 150 సీట్లకుపైగా సాధిస్తామని చెపుతోంది. మెజార్టీమార్కు 113 స్థానాలు సాధిస్తేనే ఏపార్టీ అయినా నేరుగా సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేసే సత్తా ఉంటుంది. లేనిపక్షంలో జెడిఎస్ పాత్ర ఇపుడు రాష్ట్రంలోమళ్లీ కీలకం అవుతుంది. హంగ్ అసెంబ్లీకి తావులేదని స్పష్టమైన మెజార్టీతో వస్తామని కాంగ్రెస్, బిజెపిలు రెండూకూడా ధీమాతోఉన్నాయి. పోలింగ్‌శాతం కూడా భారీ ఎత్తున నమోదయింది. 73.19 శాతంగా ఉంది. పోలింగ్‌పరంగా త్రిముఖపోటీ ఉందని నిపుణులుసైతం అంచనావేసారు. శనివారం సాయంత్రానికే మొత్తం నియోజకవర్గాలన్నింటా ఫలితాలు వెల్లడించేవిధంగా ఏర్పాట్లుచేసారు. రాష్ట్రవ్యాప్తంగా 36కేంద్రాల్లో ఓట్లలెక్కింపు జరుగుతుంది. ప్రతినియోజకవర్గం వారీగా రౌండ్లవారీగా ఓట్ల లెక్కింపు వివరాలను అందించేందుకు ఎన్నికల సంఘం ఏర్పాట్లుచేసింది. కర్ణాటకలో మళ్లీ బిజెపి ప్రభుత్వమే ఖాయం అన్న రీతిలో ప్రస్తుత సిఎం బసవరాజ్‌బొమ్మై, యెడియూరప్పలు ధీమాగా ఉన్నారు. ప్రధానిమోడీ నుంచి కేంద్ర మంత్రి అమిత్‌షాసైతం మళ్లీ అధికారం మాదేనని, 150సీట్లకు తగ్గకుండా వస్తాయని వెల్లడించారు. ఇదేక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ వ్యతిరేకత తమకు భారీ మెజార్టీని తెచ్చిపెడుతుందని ఆశిస్తోంది. 40శాతం కమీషన్ల ప్రభుత్వంఅంటూ ఎన్నికల్లోప్రచారంచేసి కొంతమేర ఆదరణను పెంచుకోగలిగిన ప్రధానప్రతిపక్షం రాహుల్‌గాంధీకి గుజరాత్‌కోర్టు శిక్షవిధించిన వైనం కూడా పార్టీపట్ల ప్రజల్లో సానుభూతిని పెంచిందని నిపుణులఅంచనా. అందువల్లనే తమకు 141స్థానాలకు మించి విజయం చేకూరుతుందని, సొంతంగా ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని చెపుతున్నారు.

# 'టైఅప్' లేదు.. ఖర్గే

≫ జరపబోమని,భారీ మెజార్టీతో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తున్నట్లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే చెప్పారు. తాముసాధించే సీట్ల సంఖ్య ఆధారంగా తామే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ఖర్గే చెప్పారు. అయితే ఆపరేషన్ లోటస్‌కు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి అధికారం చేపట్టడం అనేది బిజెపికి అలవాటేనని ఖర్గేచెప్పారు. ఫలితాల తర్వాత తాము ఒక నిర్ణయానికి వస్తామని ఆయన చెప్పారు. జెడిఎస్‌తో టైఅప్‌కోసం చర్చలు జరిపామన్నది అవాస్తవమని తాము ఇప్పటివరకూ ఎలాంటి చర్చలుజరపలేద న్నారు. కాంగ్రెస్‌పార్టీకే ఎగ్జిట్‌పోల్ సర్వేలుకూడా భారీ మొత్తంలో వస్తాయని చెప్పిన అంశాన్ని గుర్తుచేసారు. సంకీర్ణ కూటమి అవకాశాలను ఎగ్జిట్‌పోల్స్ తేల్చిచెప్పాయని అందువల్ల జెడిఎస్ కింగ్‌మేకర్ అయ్యే ఛాన్స్ తక్కువేనన్నారు. 2018లో బిజెపి ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చినా మెజార్టీకి తక్కువగా వచ్చింది. కాంగ్రెస్, జెడిఎస్ రెండూ కలిసి సంకీర్ణప్రభుత్వం ఏర్పాటుచేస్తే 14 నెలల తర్వాత బిజెపికి పార్టీలు ఫిరాయించడంతో కుప్పకూలిందని ఆయన గుర్తుచేసారు. అయితే జెడిఎస్ అధినేత ఇటు కాంగ్రెస్, అటు బిజెపి రెండువైపులనుంచి తమకు సంప్రదింపులు వస్తున్నట్లు సంకేతాలున్నాయని చెపుతున్నారు. బిజెపి జెడిఎస్ టైఅప్ అవుతాయన్న పుకార్లు ఎక్కువవినిపిస్తు న్నాయి. కాంగ్రెస్ నాయకులు మాత్రం తమకు 150 స్థానాలు వస్తాయని, మెజార్టీమార్కు 113ను దాటేస్తామని చెపుతోంది. కెపిసిసి చీఫ్ డికెశివకుమార్ రాష్ట్రంలో తామే ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. జెడిఎస్, బిజెపిచర్చల పుకార్లపై ఆయన స్పందిస్తూ వారిని చేసుకోనివ్వడం తామే ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చి ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని చెప్పారు.

## వారం - వర్జ్యం

13-5-2023 శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
అష్టమి ఉ.08-05; తదుపరి నవమి తె.05-40
ధనిష్ఠ మ.12-55
వర్జ్యం రా.07-38 ల 09-07
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. స్వల్ప ధన లాభ సూచనలున్నాయి.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మిథునం:** కుటుంబ సమస్యలు పరిష్కారం. క్రయ-విక్రయాలు లాభం.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**తుల:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది. శుభ కార్య చర్చలు వాయిదా.

**ధనుస్సు:** వ్యాపారులకు లాభాలుంటాయి. మానసిక ఒత్తిడి ఉంటుంది.

**మకరం:** వాహన యోగం. ఉద్యోగులకు ఉన్నతాధికారుల ప్రశంసలు లభిస్తాయి.

**కుంభం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు విషయాలు సానుకూలం.

**మీనం:** ఉన్నతాధికారం లభిస్తుంది. వ్యాపారులకు పోటీ ఎక్కువవుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:12/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 845214
2nd Prize Rs.7000/- 13039
3rd Prize Rs.3500/-
01687 14884 28670 40997 42611
43867 50245 56926 82888 94213
4th Prize Rs.200/-
0556 0719 1460 1466 4242 4291 4326
4832 9386 9993
5th Prize Rs.100/-
0168 1896 3705 5651 5889 5939 6005
6157 6897 6988
6th Prize Rs.50/-
0047 1541 2562 3967 5698 7281 8868
0074 1584 2655 4107 5746 7506 9066
0230 1619 2714 4115 5849 7507 9210
0248 1706 2745 4295 5863 7521 9352
0297 1790 2809 4395 6153 7543 9412
0306 1805 2836 4510 6385 7680 9446
0536 1865 3303 4600 6567 7932 9546
0576 2023 3350 4684 6632 7962 9615
0653 2084 3365 4704 6634 7981 9711
0694 2174 3502 4712 6703 8242 9715
0807 2225 3531 5082 6785 8395
0834 2326 3696 5243 6843 8408
0901 2347 3733 5384 6856 8652
1348 2352 3857 5535 7089 8658
1383 2536 3924 5609 7142 8706

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 247956
2nd Prize Rs.7000/- 45480
3rd Prize Rs.3500/-
12695 16545 31939 43977 58482
61456 64321 74032 93996 98775
4th Prize Rs.200/-
0412 1781 3247 5167 5542 7053 7119
7442 9252 9897
5th Prize Rs.100/-
0972 1681 1940 4973 5741 5880 6522
7756 8052 9422
6th Prize Rs.50/-
0053 1624 3431 4651 6076 7385 9418
0151 1714 3473 4760 6308 7597 9427
0215 1937 3491 4824 6473 7666 9508
0256 2060 3535 4853 6570 7883 9549
0300 2067 3819 4986 6605 8028 9573
0447 2525 3921 5058 6690 8112 9580
0562 2549 3933 5176 6712 8119 9585
0584 2578 4197 5253 6754 8221 9634
0793 2673 4270 5361 6896 8498 9891
0959 2816 4338 5499 7011 8629 9941
0977 2937 4360 5667 7245 8812
1435 3067 4432 5714 7257 8997
1489 3166 4469 5796 7318 9020
1491 3172 4479 6008 7360 9239
1577 3202 4503 6017 7379 9375

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:12/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 329528
2nd Prize Rs.7000/- 25206
3rd Prize Rs.3500/-
07743 08973 12408 15771 32555
36149 37663 37963 65987 86413
4th Prize Rs.200/-
3719 3942 4052 4127 4676 5018 5124
6649 7934 8557
5th Prize Rs.100/-
0880 1245 1646 2931 3391 3544 5386
7295 8789 9559
6th Prize Rs.50/-
0004 1361 2423 3872 5957 7375 8873
0125 1374 2493 3939 5967 7541 8971
0184 1428 2585 4122 6161 7569 9017
0225 1432 2788 4236 6288 7582 9051
0312 1433 2830 4361 6294 7647 9186
0494 1443 2883 4451 6404 7666 9392
0536 1471 3000 4773 6522 7783 9393
0709 1585 3088 4792 6590 7856 9849
0787 1658 3325 4870 6630 7904 9873
0953 1710 3428 4959 6673 8542 9877
0995 1914 3460 4985 6723 8582
1071 2147 3562 4995 6813 8717
1136 2151 3618 5014 6903 8755
1209 2166 3713 5331 6962 8818
1266 2390 3752 5445 7267 8866

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 115835
2nd Prize Rs.7000/- 71419
3rd Prize Rs.3500/-
14944 14984 21453 33666 44167
55003 72831 82547 88153 92506
4th Prize Rs.200/-
1317 1529 1606 2660 2699 3209 4013
4354 5127 7915
5th Prize Rs.100/-
0176 0484 0801 4062 6488 7610 8891
9093 9409 9933
6th Prize Rs.50/-
0140 1863 3269 4327 5291 6843 9061
0195 2102 3297 4343 5312 7002 9313
0370 2249 3318 4557 5322 7006 9330
0578 2271 3354 4608 5477 7319 9363
0752 2480 3543 4616 5533 7547 9398
0838 2575 3552 4642 5739 7564 9560
0938 2622 3554 4660 5777 7879 9648
0939 2664 3879 4702 5890 7890 9805
1072 2676 4079 4787 5938 7948 9819
1140 2696 4201 4842 5994 8058 9901
1276 2703 4235 4884 6217 8136
1279 2844 4249 4991 6228 8187
1345 2942 4281 5102 6389 8215
1614 3032 4282 5114 6504 8705
1749 3135 4295 5180 6755 8910

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:12/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 541263
2nd Prize Rs.7000/- 57828
3rd Prize Rs.3500/-
08786 27448 46087 46190 47117
54517 61661 83350 97360 99943
4th Prize Rs.200/-
0053 0489 1129 1227 2077 2488 3669
3835 5551 8314
5th Prize Rs.100/-
1175 1199 3267 5034 5840 6917 7909
8053 8667 9663
6th Prize Rs.50/-
0167 1081 2943 4694 6409 7816 9416
0202 1160 2956 4696 6498 7826 9423
0329 1349 3040 4738 6609 7905 9617
0346 1575 3096 4797 6657 7944 9636
0388 1699 3184 4881 6663 8128 9677
0431 1937 3459 5095 6885 8198 9770
0488 2063 3463 5397 7041 8286 9775
0497 2087 3495 5416 7071 8396 9791
0566 2386 3651 5435 7073 8399 9806
0575 2403 3746 5455 7116 8727 9927
0590 2595 3847 5486 7342 9203
0688 2652 3881 5546 7372 9205
0900 2768 3999 5793 7513 9277
0907 2870 4241 6100 7639 9309
0979 2901 4263 6184 7802 9381

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 173487
2nd Prize Rs.7000/- 13219
3rd Prize Rs.3500/-
01824 14195 19659 30633 30650
34022 39078 63159 68225 88666
4th Prize Rs.200/-
0109 0142 0247 2713 2839 4169 6699
7625 7844 9394
5th Prize Rs.100/-
0470 0954 0955 3068 3234 4344 4964
6663 7639 8117
6th Prize Rs.50/-
0024 2213 3421 4899 6867 7927 9225
0051 2286 3453 4943 6893 7942 9252
0186 2318 3484 5006 7164 7994 9282
0296 2345 3532 5020 7198 8047 9317
0397 2499 3793 5041 7210 8433 9578
0455 2819 3869 5414 7239 8448 9605
0558 2876 3886 5425 7351 8506 9607
0959 2907 3892 5659 7596 8511 9649
1164 3084 3918 5666 7634 8522 9762
1267 3168 3936 5834 7643 8583 9785
1532 3254 3948 6029 7746 8731
1562 3261 3987 6274 7764 8899
1574 3318 4153 6400 7776 8921
2110 3333 4330 6482 7787 8959
2122 3343 4533 6608 7893 9095

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:12/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 866426
2nd Prize Rs.7000/- 84031
3rd Prize Rs.3500/-
09467 10105 19680 35472 37171
53637 69201 72542 78167 83568
4th Prize Rs.200/-
2395 2664 4110 4931 5377 6112 6770
6794 7412 7433
5th Prize Rs.100/-
0007 0786 2166 3520 4657 5930 6595
7739 8664 9559
6th Prize Rs.50/-
0159 1545 2630 3934 5825 6877 8689
0353 1568 2729 4114 6064 7047 8987
0484 1670 2815 4362 6103 7146 9216
0766 1700 2922 4611 6117 7225 9308
0960 1713 3027 4635 6276 7273 9427
1069 1720 3070 4975 6391 7274 9620
1187 1723 3326 5089 6447 7706 9622
1192 1989 3500 5138 6573 7862 9830
1206 1990 3724 5151 6575 7905 9904
1318 2098 3738 5308 6607 8174 9948
1336 2110 3773 5395 6642 8176
1401 2182 3784 5562 6667 8219
1422 2412 3795 5658 6692 8375
1476 2439 3910 5711 6752 8501
1515 2490 3915 5808 6845 8521

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 781918
2nd Prize Rs.7000/- 35333
3rd Prize Rs.3500/-
14461 18741 32700 39427 46205
59563 79071 91298 91645 98558
4th Prize Rs.200/-
0316 1591 4009 4507 4794 5510 6591
7239 8626 8672
5th Prize Rs.100/-
1745 4104 4271 6715 6755 6900 7630
8584 8798 8947
6th Prize Rs.50/-
0025 1073 2809 3883 5331 6844 8004
0057 1087 2861 3995 5355 6884 8255
0135 1543 2907 4126 5544 7032 8300
0330 1580 2922 4147 5771 7074 8530
0401 1595 2951 4266 5835 7131 8806
0402 1641 2958 4328 5843 7255 9119
0418 1761 3000 4606 5973 7321 9238
0442 1780 3172 4639 5982 7432 9273
0491 2014 3274 4834 5997 7458 9729
0517 2318 3310 4862 6246 7483 9897
0706 2338 3689 4914 6329 7604
0819 2460 3737 5004 6455 7663
0848 2585 3740 5105 6519 7680
0858 2596 3766 5213 6690 7851
0966 2661 3843 5261 6795 7945

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:12/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 743728
2nd Prize Rs.7000/- 34344
3rd Prize Rs.3500/-
35342 47048 53278 57188 66181
74763 89210 94217 95962 96786
4th Prize Rs.200/-
0219 2820 2829 5421 5632 5641 8116
8603 9158 9212
5th Prize Rs.100/-
1291 2392 2809 3833 3961 5268 5408
6384 8169 8618
6th Prize Rs.50/-
0530 1908 3653 5068 6780 7895 9514
0559 1911 3690 5086 6828 7900 9552
0646 1920 3822 5104 6867 7994 9562
1057 2178 3847 5359 7024 8027 9591
1068 2290 3937 5548 7205 8296 9639
1351 2413 3992 5571 7208 8351 9752
1355 2485 4117 5640 7301 8520 9800
1390 2674 4282 5829 7361 8747 9910
1426 2933 4295 5922 7375 8892 9987
1513 3063 4466 6031 7384 8999 9995
1523 3104 4606 6117 7421 9137
1545 3228 4681 6146 7456 9341
1577 3255 4760 6209 7777 9378
1785 3333 4853 6403 7835 9391
1885 3574 4973 6472 7844 9500

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 945124
2nd Prize Rs.7000/- 35819
3rd Prize Rs.3500/-
01954 18731 22738 34672 46354
52624 72469 77629 88205 96630
4th Prize Rs.200/-
1645 1983 2191 2557 4741 6611 7545
7725 7936 8532
5th Prize Rs.100/-
1418 1834 2583 4086 4692 4979 6079
7041 8904 9055
6th Prize Rs.50/-
0031 1699 2881 4467 5987 7057 8784
0129 1729 2991 4703 6098 7136 8803
0269 1835 3016 4707 6255 7279 8946
0616 1847 3140 4880 6407 7281 9065
0620 1849 3143 5085 6489 7283 9199
0776 2168 3456 5173 6572 7307 9281
0790 2230 3750 5230 6579 7467 9440
0791 2459 3825 5259 6624 7692 9480
0851 2534 3828 5274 6681 8023 9831
0861 2566 3868 5300 6682 8095 9927
1142 2660 4071 5380 6688 8202
1245 2665 4148 5452 6738 8249
1425 2721 4244 5541 6761 8371
1428 2825 4394 5556 6931 8514
1534 2833 4464 5587 6941 8739

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:12/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 638841
2nd Prize Rs.7000/- 51183
3rd Prize Rs.3500/-
16606 27101 27519 38116 49247
51914 62705 73310 84690 95436
4th Prize Rs.200/-
0363 1346 1987 2702 3850 5303 6228
6562 6629 7743
5th Prize Rs.100/-
0249 1696 2195 2801 2955 3361 4042
5284 6715 7266
6th Prize Rs.50/-
0086 1347 3111 4954 6114 7272 8445
0216 1447 3133 5098 6138 7318 8539
0359 1459 3440 5132 6142 7354 8540
0388 1835 3537 5197 6244 7415 9026
0415 1984 3628 5391 6267 7665 9082
0479 2015 4004 5473 6336 7794 9186
0737 2062 4074 5479 6370 7884 9225
0927 2074 4089 5675 6508 7977 9281
0961 2236 4140 5754 6642 8076 9353
0992 2274 4177 5767 6674 8101 9607
1006 2403 4305 5820 6703 8134
1033 2490 4603 5880 6787 8355
1049 2503 4619 5957 7127 8383
1103 2644 4850 5991 7205 8392
1193 2856 4863 6006 7229 8422

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 315918
2nd Prize Rs.7000/- 59713
3rd Prize Rs.3500/-
15523 26539 37739 48188 59158
61956 72611 83665 94242 94872
4th Prize Rs.200/-
0260 0637 1082 3204 4936 5623 7607
8578 9049 9435
5th Prize Rs.100/-
0500 3043 3329 3740 3809 4291 4593
6819 7966 8416
6th Prize Rs.50/-
0011 1523 2920 4455 6170 8176 9421
0071 1752 3037 4494 6604 8325 9429
0144 1820 3046 4689 6642 8559 9519
0251 1822 3124 4960 6678 8630 9599
0521 1858 3149 5122 6681 8721 9614
0567 1939 3185 5184 6735 8735 9615
0671 2065 3259 5243 6967 8886 9654
0754 2215 3378 5259 6978 8917 9705
0758 2242 3438 5343 6989 8920 9741
0770 2248 3586 5432 7091 9113 9865
1006 2375 3835 5498 7529 9233
1009 2672 3870 5592 7636 9247
1066 2736 3972 5608 7824 9339
1178 2783 4059 5618 7835 9350
1248 2880 4203 6038 8023 9391

13-05Pg3exHMNWJQE:Layout 1 5/13/23 1:03 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-5-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 102, పేజీలు : 10+6 వెల : 6.50

## 68మంది న్యాయాధికారుల పదోన్నతులపై సుప్రీం స్టే

## రూ.30వేల ఉద్యోగిని అక్రమాస్తులు ఏడు కోట్లు!

# జిఓ-1ను కొట్టి వేసిన హైకోర్టు

**విజయవాడ,మే12, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సభలు,రోడ్‌షోల సందర్భంలో శాంతి భద్రతల పరిరక్షణ భంగం కలుగకూడదనే భావనతో అమలులోకి తీసుకుని వచ్చిన జీవో నెంబరు ఒకటి ప్రజా హక్కులకు విఘాతం కలిగించేదిగా ఉందని ఏపీ హైకోర్టుఅభిప్రాయపడింది, ఈ జీవోను శుక్రవారం ఏపీ హైకోర్టు కొట్టివేసింది,రాష్ట్రంలో ప్రధాన విపక్ష నిర్వహించిన రెండు రోడ్ షోలు,అనంతర కూడళ్ళ సమావేశాల సందర్భంలో 11మందివరకు మృత్యువాత పడ్డారు. ఈ పరిణామాల క్రమంలో ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో సభలు, రోడ్‌షోలు, ర్యాలీలపై ఆంక్షలు విధిస్తూ జీవో నెంబరు1ని తీసుకుని వచ్చింది.దీనిపై విపక్షాలు పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేసాయి.సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి ,మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.రామకృష్ణ తరపున లాయర్ అశ్వినీకుమార్ వాదనలు వినిపించారు.రోడ్‌షోలను కట్టడి చేసేలా జీవో ఉందని హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. ప్రతి పక్షాలు గొంతు నొక్కేందుకు జీవో తెచ్చారని, పోలీస్ యాక్ట్ 30కు భిన్నంగా జీవో నెంబరు1 జారీ చేసారని న్యాయవది వాదనలు విన్పిం చారు.ఇరు వైపుల వాదనల విన్నత అనంతరం మూడు నెలల కితమే తీర్పు ప్రకటనలో జాప్యం తీసు కుంది. ఈ కేసులో రామకృష్ణతోపాటు ఇతర పార్టీలకు చెందిన వారు ఇంప్లీడ్ అయ్యారు.హైకోర్టు తీర్పులో జాప్యం చేస్తుదంటూ పిటిషనర్లు సుప్రీంను ఆదేశించారు. విషయాన్ని ఆ హైకోర్టులోనే పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు పిటిషనర్లుకు తెలిచ్చి చెప్పింది. ఈ నేపథ్యంలో జీవో నెంబరు1ని కొట్టి వేస్తూ ≫2



## ఇమ్రాన్‌ఖాన్‌కు 2 వారాల బెయిల్
### ఇస్లామాబాద్ హైకోర్టు ఆదేశం

**ఇస్లామాబాద్, మే 12:** అల్ ఖదీర్ ట్రస్ట్ కేసులో పాకిస్థాన్ మాజీప్రధాని, పాకిస్థాన్ తెహ్రీక్ ఎ ఇన్సాఫ్(పిటిఐ) పార్టీ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్‌కు ఊరట లభించింది. ఈ కేసులో ఇస్లామాబాద్ హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం ఆయనకు రెండు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. విచారణ సందర్భంగా కోర్టు వద్దకు ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. భారీ బందోబస్తు మధ్య ఆయన్ని కోర్టులో హాజరుపరిచారు. ద్విసభ్య ధర్మాసనం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇదేకేసులో ఇదేకోర్టు ప్రాంగ ≫2

## సుకుమాలో ఎదురుకాల్పులు మావోయిస్టు మృతి

**చర్ల ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లాలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతిచెందగా భారీ ఎత్తున మావో సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. సిర్సేటి గ్రామ సమీపంలో కొడెల పారా అటవి ప్రాంతంలో కూబింగ్ ఆపరేషన్ ముగించుకొని తిరుగు ప్రయాణం భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో మావోయిస్టు దాడి నుంచి తేరుకున్న భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరపగా ఈ కాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందగా మరో నలుగురు గాయపడినట్లు తెలిసింది. ఈ ఎదురుకాల్పులో డిఆర్‌జిఎస్, టిఎఫ్‌సిఆర్‌పిఎఫ్ బలగాలు సంయుక్తంగా పాల్గొన్నాయి.

కాల్పుల అనం తరం ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకొని కూబింగ్‌ను ముమ్మరం చేసారు. ఎదురు కాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టు మృత దేహం గురించి అరా తీస్తున్నట్లు సుకుమా జిల్లా ఎస్పి తెలిపారు.



# కింగ్ ఎవరో! కింగ్ మేకర్ ఎవరో?

## కన్నడ నేతల భవిష్యత్తు తేలేది నేడే
## 36 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు
## సాయంత్రానికే మొత్తం ఫలితాలు వెల్లడి

**బెంగళూరు,మే 12:** ఓట్లపోలింగ్ పూర్తయిన కర్ణాటక అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్లలెక్కింపునకు సర్వం సిద్ధం అయింది. మొత్తం 224 నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థుల జాతకాలన్నీ ఇవిఎంలలో నిక్షిప్తం అయ్యాయి. ప్రచారంలో పోటాపోటీగా నిలిచిన కాంగ్రెస్, బిజెపిలమధ్యనే పోటీ నెలకొంటూంటే జెడిఎస్ కింగ్‌మేకర్ అవుతామన్న ధీమాతో ఉంది. కింగ్‌మేకర్‌కాదు మేం కింగ్‌లుగానే ఉంటామని జెడిఎస్ అధినేతలుచెపుతున్నా వాస్తవానికి అంతగా లేదని తెలుస్తోంది. ప్రధానపోటీ అంతా కూడా కాంగ్రెస్ బిజెపిల మధ్యనే కొనసాగుతోంది. 140 స్థానాలకుపైబడి తమకు వస్తాయని కాంగ్రెస్ అధినేతలు ఘంటాపథంగా చెపుతున్నారు. ఎగ్జిట్‌పోల్ సర్వేలు తప్పని మాకు అంతకంటే ఎక్కువ సర్వేలు వస్తాయని కెపిసిసి చీఫ్ డికెశివకుమార్ చెపుతుంటే ≫2

### జెడిఎస్‌తో ఎలాంటి 'టైఅప్' లేదు.. ఖర్గే



**న్యూఢిల్లీ, మే 12:** కర్ణాటక ఎన్నికల ఫలి తాలువెలువడటానికి ఒక రోజు ముందే కాంగ్రెస్ తనపంథానుస్పష్టం చేసింది. జెడిఎస్ మరే ఇతర పార్టీతోను చర్చలు ≫2

# చుక్కల భూములకు శాశ్వత విముక్తి

## 22ఎ నిషేధిత భూముల జాబితా నుంచి ఈ భూములకు పరిష్కారం
## 97,271 మందికి శాశ్వత భూహక్కు
## కావలి బహిరంగ సభలో సిఎం జగన్



శుక్రవారం కావలి బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్

**కావలి(నెల్లూరు), మే 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతన్నల పక్షపాతిగా జగనన్న ప్రభుత్వ పరిపాలన సాగిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలిలో మున్సిపల్ మినీ స్టేడియంలో శుక్రవారం కిక్కిరిసిన ప్రజల సమక్షంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా చుక్కల భూముల సమస్యలతో రైతన్నలు తల్లిడిల్లిపోతున్నారన్నారు. ఈ చుక్కల భూములు ఎటువంటి అవసరాలకు పనికి రాకపోవడంతో రైతన్నల బాధలు వర్ణణాతీతంగా మారాయన్నారు. వారి బాధలను గమనించి చుక్కల భూముల సమస్యని పరిష్కరించి రైతులను ఆదుకోవాలన్న సంకల్పంతో కావలిని వేదికగా చేసుకొని ఈ సమస్యని ఇక్కడే పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. 22ఎ నిషేధిత భూముల జాబితా నుంచి ఈ భూములకు విముక్తి కలిగించి రైతులకు శాశ్వత భూహక్కును కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ రాష్ట్రంలో 97 వేల 271 మంది రైతులకు 2 లక్షల 6 వేల ఎకరాలు చుక్కల భూముల జాబితా నుంచి తొలగించి శాశ్వత భూహక్కు పట్టాలను ఇస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రైతులకు మంచి జరగాలని కోరుకుంటున్న మనసున్న ప్రభుత్వమన్నారు. వంద సంవత్సరాల క్రితం భూసర్వే జరిగిందన్నారు. అప్పటి నుంచి గ్రామాలలో విబేధాలు, కేసులు, కొట్లాటలు, కోర్టు కేసులు వున్నాయన్నారు. రైతులకు మంచి చేసి ఆదుకోవాలన్న సంకల్పంతో రాష్ట్రంలో తొలిసారిగా జగనన్న ప్రభుత్వం భూసర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నెలాఖరుకు 2 వేల గ్రామాలలో భూసర్వే పూర్తయి విభేదాలకు, వివాదాలకు తావులేకుండా పూర్తిస్థాయిలో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న భావనతో చుక్కల భూముల సమస్యకు చారిత్రాత్మక పరి ష్కారం చేసి చూపించామన్నారు. రైతుల భూము లకు ఎక్కువ ధరలు పలికే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో 2016 సంవత్సరంలో 22ఎ నిషేధిత జాబితా కింద రైతుల్ని ఇబ్బందులు పెడుతూ చర్యలు చేపట్టాడన్నారు. రైతన్నలకు ద్రోహం చేశాడన్నారు. తాను చేపట్టిన పాదయాత్రలో నేనున్నాను, నేను విన్నాను, నేను అండగా వుంటాను అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఒక్క రూపాయిలంచం లేకుండా చుక్కల భూముల సమస్యలు పరిష్కరించి రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాలు అందించే బృహత్తర కార్యక్రమానికి కావలిని వేదికగా చేసుకోవడం ఎంతో ఆనందంగా వుందన్నారు. దశాబ్దాల సమస్యకు చెరమగీతం పాడుతూ చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం చేశామన్నారు. రైతన్నలు ఇక శాశ్వితంగా సర్వహక్కులతో భూముల్ని మీకు ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకోవచ్చునని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. రైతులకు రైతు భరోసా కేంద్రాలను, వైఎస్ఆర్ రైతు భరోస పంటల బీమా, భూరక్ష పథకం, జీరో వడ్డీకే రుణాలు, దళారుల ప్రమేయం లేకుండా రైతులకు మద్దతు ధర కల్పిస్తున్న ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు.

**కావలికి వరాల జల్లులు:** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరిక మేరకు కావలి నియోజకవర్గానికి 150కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నానని హామీ ఇచ్చారు.కావలి పెద్దచెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కోసం 35 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నానని సిఎం ప్రకటించారు. సంగం నుంచి హైలెవల్ కెనాల్ నిర్మాణానికి 20కోట్లరూపాయలు సిఎం మంజూరు ≫2

## కర్ణాటక ఫలితాలపై తెలంగాణ నేతల్లో ఉత్కంఠ! 2లో

## కింగ్‌మేకర్‌కాదు, కింగే అంటున్న జెడిఎస్

## విద్యుద్ఘాతంతో 4 గజరాజులు మృతి 13లో

# ప్రపంచ ఆహార భాండాగారం భారత్



శుక్రవారం డాక్టర్ వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో డిగ్రీలు ప్రదానం చేస్తున్న రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

## ఉద్యాన రంగంలో 14 శాతం ఉపాధి అవకాశాలు, దానిలో 42శాతం మహిళలే
## ఉద్యాన విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్

**తాడేపల్లిగూడెం,మే12,ప్రభాతవార్త:** భారతదేశాన్ని ప్రపంచానికి ఆహార భాండాగారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అభివర్ణించారు. పశ్చిమగోదావరిజిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంగ్రామంలో గల డాక్టర్ వై.ఎస్.ఆర్. హార్టికల్చర్ యూనివర్శిటీ 5వ స్నాతకోత్సవం ఛాన్సలర్,రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సూపర్ పవర్ గా భారతదేశం ఎదుగుతోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న జనాభాకు అనుగుణంగా వారి మనుగడను కొనసాగించడానికి వ్యవసాయం, హార్టికల్చర్ పంటలు ఎన్నో సవాళ్లు విసురుతున్నాయన్నారు. భవిష్యత్‌లో పోషకాహార భద్రత మరింత ఎక్కువ ప్రాముఖ్యతను సంతరించుకోనుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యాన ఉత్పత్తి ఇప్పటికే దేశంలోని వ్యవసాయోత్పత్తిని అధిగమించిందని, ఇది స్థూల జాతీయోత్పత్తిలో 6శాతంగా ఉండడం శుభ పరిణామం అని గవర్నర్ పేర్కొన్నారు. ఉద్యానపరంగా 14 శాతం ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని, అందులో 42శాతం మహిళలే కావడం గొప్ప విషయమన్నారు. ఆహారం, పోషకాహార భద్రత సవాళ్లు మన జాతీయ భద్రతలో అంతర్భాగంగా ఇమిడి ఉన్నాయన్నారు. ఎన్నో తరాలుగా మన దేశం జాతీయ ఆహార భాండాగారిన్న ఆచరాణాత మార్గంలో సమృద్ధిగా నిర్వహించిందన్నారు. ఇది మాన్‌సూన్‌ల మార్పులపై భారతీయ వ్యవసాయంపై ఆధారపడకుండా వాటికి అతీతంగా కావడం భారతదేశ ప్రత్యేకత అని గవర్నర్ అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతమైన ఉద్యానవన వృద్ధిని సాధించామని, ఉద్యానవనాన్ని రాష్ట్రంలో సూర్యోదయ రంగంగా గుర్తించామని, 17.84 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 312.34 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితె దేశంలోనే రెండోస్థానంలో ఉందని ఆయ న స్పష్టం చేసారు. ఉద్యానవన ఉత్పత్తిలో ఇన్‌పుట్ వినియోగ సామర్థ్యాన్ని పెంచడానికి రోబోటెక్ టెక్నా లజీలు, డ్రోన్‌ల రూపకల్పన,ఉపయోగం వంటి సరిహద్దు సాంకేతికతలతోవిశ్వవిద్యాలయం కూడా ముందుకు సాగడం హర్షణీయమ ≫2



# సిఎంను నిద్ర లేపడానికే టిడిపి రైతు పోరుబాట
## చంద్రబాబు

**తణుకు-ప్రభాతవార్త:** ఇరగవరం నుండి తణుకు వరకు జరిగిన 12 కిలో మీటర్ల పోరుబాట కార్యక్రమం మూడు రోజులు పాటు ఈ ప్రాంతంలో పర్యటించడం రైతు సమస్యలపై పని చేయడం నిద్ర పోతున్న ముఖ్యమంత్రిని లేపటమే ప్రధాన లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శుక్రవారం రాత్రి తణుకులో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రావలసిన బాధ్యత లేదా రైతు కన్నీళ్లు తుడవాలిమ్సన అవసరం లేదా అని ప్రశ్నించారు. రైతులకు న్యాయం జరగాలన్నా, యువతకు న్యాయం జరగాలన్నా రాష్ట్రం పురోగతి సాధించాలన్నా సైకో పాలన పోవాలన్నారు. ముఖ్యమంత్రికి ఏ వ్యవస్థ మీద నమ్మకం లేదని అందుకు పదేపదే కోర్టు గుమ్మం ఎక్కవలసి వస్తుందన్నారు. ముఖ్యమంత్రిని గొంతెమ్మకోర్కెలు ఎవరుకోరలేదని స్పష్టం చేసారు.

మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ, తెలుగుదేశం నాయకులు జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ, పీతల సుజాత, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ నాణ్యతను మెరుగుపరచండి 13లో

# ఓట్లు వేయండి.. సిఎం అవుతా



## ఎన్నికల్లో త్రిముఖ పోటీకి దిగి బలికాలేను
## వ్యూహం నేను వేస్తా, పార్టీ బాధ్యత మీది
### మండల, డివిజన్ స్థాయి కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్

**విజయవాడ,మే12, ప్రభాతవార్తప్రతినిధి:** ఓట్లు వేయకుండా సీఎం ఎలా అవుతానని జనసేన పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ తన పార్టీ శ్రేణులను ప్రశ్నించారు.సీఎం,సీఎం అని కేకలు వేస్తే ముఖ్యమంత్రిని కాలేనన్నారు.రాష్ట్రంలో డిసెంబరులో ఎన్నికలు పెట్టే అవకాశముందని, జూలై నుంచి రాష్ట్రంలోనే ఉంటానని స్పష్టం చేసారు.పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన జనసేన మండల, డివిజన్ అధ్యక్షుల సమావేశంలో పవన్ కల్యాణ్ తీవ్ర ఉద్వేగంతో మాట్లాడుతూ క్రేన్లతో గజమాలలు వేసేకన్నా,ఓట్లువేయాలని, అలా చేస్తేనే తాను సీఎం అవుతానన్నారు.తాను మరోసారి ఎన్నికల్లో త్రిముఖ పోటీకి దిగి ఓడిపోవడానికి సిద్ధం లేనన్నారు.తనకు కనీసం ఎంఐఎంకిచ్చినట్లో, తమిళనాడులో విజయ్ కాంత్ పార్టీకి ఇచ్చినట్లు కనీస సీట్లు ఇవ్వనిదే,సీఎం అభ్యర్థిత్వం ఏవిధంగా అడగగలనని ప్రశ్నించారు. జనం ఓట్లు వేయాలన్నారు. ప్రజాశక్తిని ఓట్లు కింద మార్చుకోవాలంటే నా అంత బలీయంగా తిరగాలన్నారు.ఒక్కొక్కరు వంద ఓట్లు వేయించగలిగే సత్తా ఉండాలన్నారు.ఏంచేసినా నిర్మాణాత్మకంగా చేయాలన్నారు,సీఎం అనే పదవి రావాలంటే సముచిత స్థానంలో గెలిపించాలన్నారు.తాను మానవతావాదిని, దేశభక్తుడిని,ఏటా కార్యకర్తల ఆరోగ్యం కోసం రూ.కోటి ఖర్చు చేస్తున్నానన్నారు.నేను సర్వస్వాన్ని వదిలి మీ కోసం 2014 మద్దతిచ్చామన్నారు. తప్పులు ఎండగట్టామన్నారు. ఫ్యూడలిస్టిక్ సిద్దాంతాలతో రాష్ట్రాన్ని వైకాంగ్రెస్ పార్టీ నలిపేస్తోందన్నారు.ఎన్నికల్లో మనకు జగన్ ప్రత్యర్థి అని గుర్తుపెట్టుకోవాలన్నారు.ఆయన పార్టీ రాష్ట్రాన్ని అధోగతి పాల్జేసింది. రాష్ట్రంలో గుండాయిజాన్ని పెంచి పోషించిందన్నారు.రైతులు,నిరుద్యోగులను మోసం చేసిందన్నారు.వైకాంగ్రెస్‌పార్టీనేనన్నారు. నిరుద్యోగులను మోసగించిన వైకాంగ్రెస్‌ను ప్రత్యర్థిగా భావించాలా అన్నారు. హెలికాప్టర్ వెళ్తుంటే పచ్చనిచెట్లు కొట్టేస్తారా?...ప్రజల్లో పచ్చదనాన్ని చంపేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ≫2

# జన సంక్షేమం కోసం యజ్ఞం

● సిఎం జగన్ మహాసంకల్పం స్వీకరణతో యాగం ప్రారంభం ● వేదఘోషతో శోభిల్లుతున్న విజయవాడ

**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన ధర్మ పరిరక్షణ. సమస్త జన స ంక్షేమం, రాష్ట్ర సస్యశ్యామలమై. సర్వతో ముఖాభివృద్ధి సాధించేందుకు ఏపీ ప్రభుత్వం అష్టోత్తర శత కుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల. సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం శుక్రవారం ప్రారంభమైంది. విజయవాడ నగరంలో ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో వేదమంత్ర ఘోష నడుమ దేవాదాయశాఖ ఏర్పాటు చేసిన ఈ మహాయజ్ఞాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి యజ్ఞసంకల్పం తీసుకోవడం,నాంది ప్రస్తానం, కపిలగోపూజలతో ప్రారంభించారు. సంప్రదాయక దుస్తులు ధరించి సీఎం జగన్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన మహాసంకల్పం స్వీకరించిన తరువాత మహాయజ్ఞం ఆరంభమైంది.యాగశాల ప్రాంగణంలో నేడు ఉదయం 5గంటలకు మహామంగళ వాయిద్య, హృద్య నాదం, భగవత్ ప్రీతిగా వేదస్వస్తి, గోపూజ.విఘ్నేశ్వర,విష్వక్సేన పూజలు, పుణ్యావాహవచనం, దీక్షా ధారణ,అజస్ర దీపారాధన తదితర కార్యక్రమాలు మొదలయ్యాయి.సీఎం జగన్ యాగనియమావళిని అనుసరించి నిర్దేశిత సమయానికి యజ్ఞ ప్రాంగణానికి చేరుకున్నారు. ఆయనకు దేవాదాయశాఖ



శుక్రవారం ముఖ్యమంత్రి జగన్‌ను యాగశాలకు ఆహ్వానిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

మంత్రిత్వశాఖను చూస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ,మంత్రి జోగిరమేష్,ఎండోమెంట్ కమీషనర్, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను తదితరులంతా ఘనంగా స్వాగతం పలికారు. వేద పండితులు ఆయన వేదమంత్రోచ ్చరణ నడుమ సీఎం జగన్‌ను ఆహ్వానించారు. సీఎం జగన్ యజ్ఞ సంకల్పం తీసుకున్న అనంతరం మహాయజ్ఞం ప్రారంభమైంది.గోశాల వద్ద ప్రత్యేక పూజలు సీఎం జగన్ చేసారు. కపిలగోవుకు సీఎం జగన్ భక్తి శ్రద్ధలతో హారతిని ఇచ్చారు.అఖండ దీపారాధనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్‌కు తాత్వికులు, మహాపండితులు, రుత్వికులు మహదాశీస్సులు అందించారు.ప్రభుత్వాదినేత స్వయంగా ధార్మిక కార్యక్రమాలకు హాజరై, ప్రజల మనోభా వాలకు అనుగుణంగా ఆర్షధర్మం నిర్వహించడం బాధ్యతన్నారు.ఇది గ్రహించడం ప్రతి ప్రభుత్వాదినేతకు కీలకంగా గుర్తుంచుకోవాల్సిన అవసరమన్నారు. ప్రజాభీష్టానికి తమ ప్రభుత్వం ≫2

వార్త

మార్పు చెందడానికి మార్గాలు లేని రాజ్యం జీవన వనరులు లేని రాజ్యం వంటిది.

-ఎడ్మండ్ బర్క్

# 'కల్తీ'కి కాపలాదారులెవరు?

ప్రజాసంక్షేమమని పదేపదే చెప్పుకునే పాలక పెద్దలు కల్తీ వల్ల జరుగుతున్న అరిష్టాలు, అనర్థాలు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దేశవ్యాప్తంగా కేవలం ఈకల్తీ కారణం గానే కోట్లాదిమంది రోగపీడితులు అవుతున్నారు. యేడాదికి లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. ఇంకొందరు ఏళ్ల తరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అయినా ఎందుకోఏమోకానీ ఈ కల్తీని అరికట్టే విషయంలో పాలకులు సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారనే విమర్శలు ఏనాటినుంచో ఎదుర్కొంటున్నారు. ఫలితంగా కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయస్థితి నుండి కాపాడే మందుల్లో కల్తీ. అదేకాదు పౌష్టికా హారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ ఇదీఅది అనకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. రానురాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదంవాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. కల్తీ ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటిని విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. మరొకపక్క దీనిని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయలు ప్రజాధనం వ్యయంచేసి పెద్దసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, అధికారులు కానీ ఈకల్తీని నిరోధించలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీరు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారేతప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న ఈ కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మక పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఇది ఎక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. ఇక్కడా, అక్కడా అని తేడా లేకుండా అన్ని పట్టణాల్లోనూ, నగరాల్లోనూ చివరకు కేంద్రమంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం కల్తీ నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. క్షయ, కేన్సర్ వంటి రోగాలకుగురై కోలుకోలేక ఆర్థికంగా చితికిపోయి కృంగికృశించిపోతున్నారు. వ్యవసాయానికి మూలమైన నకిలీ నాసిరకం విత్తనాలు ఆ రంగాన్నే అతలాకుతలం చేస్తున్నాయి. పోలీసులు పట్టుకొని కేసులు పెడుతున్నారు. అయినా ఇది ఆగడం లేదు. ఇక నకిలీ మందులు విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ముప్పైశాతం వరకు డిస్కౌంట్ పేరుతో పెద్దపెద్ద బోర్డులు పెట్టి నాసిరకం మందులు అమ్మే కార్యక్రమం దక్షిణభారతదేశంలో విపరీతంగా పెరిగిపోయినట్లు వార్తలు అందుతున్నాయి. అప్పుడప్పుడు ఈ నాసిరకం నకిలీ మందులు పట్టుబడుతున్నా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. అంతే కాదు విదేశాలకు ఎగుమతి చేస్తున్న మందుల్లో కూడా నాణ్యతాలోపాలు బయటపడడంతో దేశప్రతిష్ట మసకబారిపోతున్నది. ఇక నిరుపేదల నుండి కోటీశ్వరుల వరకు నిత్యం వాడే టీ,కాఫీపొడుల్లో కూడా కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా దాదాపు నలభైకోట్ల కిలోలకు పైగా టీ,కాఫీ పొడులు వాడుతుండగా తెలుగు రాష్ట్రాల్లో మూడు, నాలుగు కోట్ల కిలోలు ఉన్నట్లు అధికారవర్గాల అంచనాను బట్టి తెలుస్తున్నది. ఇందులో భారీ ఎత్తున కల్తీ జరుగుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా వాడేసిన టీపొడిని సేకరించి తూకం బాగా వచ్చేందుకు ఏకంగా ఇనుపరజను కలుపుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇవేమీ కొత్త విషయాలు కాదు. అప్పుడప్పుడు దాడుల్లో బయటపడుతూనే ఉన్నాయి. ఇక చిన్నపిల్లలు ఇష్టపడే చాక్లెట్లు, బిస్కెట్లల్లో కూడా ఎప్పటికప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. అన్నింటికంటే మించి నూనెల్లో కల్తీ తారాస్థాయికి చేరింది. ఆ మధ్య జంతు కళేబరాలను లారీల్లో తీసుకువెళ్తూ కొందరు పట్టుబడ్డారు. వాటి నుంచి నూనె తీసేందుకు తీసుకువెళ్తున్నట్లు వెలుగుచూసింది. నూనెల్లో కల్తీ కోట్లాది మంది ఆరోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇక పాలల్లో జరుగుతున్న కల్తీమానవ జీవనాన్నే ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. యూరియా లాంటి రసాయనిక ఎరువులు కలిపి పాలను తయారు చేసి అమ్ముతున్నారంటే పరిస్థితి ఎంతవరకు వెళ్లిందో అర్థంచేసుకోవచ్చు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది ఒకసమస్యగా మారిపోయింది. కల్తీ గురించి ఎవరికి ఫిర్యాదు చేయాలో?ఎవరు చర్యలు తీసుకుంటారో సామాన్యులకు తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. సిబ్బంది కొరత, సాంకేతిక పరికరాలు అవసరం మేరకు లేకపోవడం లాంటి కారణాలతో సకాలంలో పరీక్షలు నిర్వహించలేక కల్తీ నిర్ధారణ చేయలేకపోతున్నారు. ఆహార నాణ్యతా సూచీలో దేశంలోని ప్రథమస్థానంలో ఉన్న తమిళనాడులో కొంతమేరకు నియంత్రించగలుగుతున్నారు. ఆ ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. నాణ్య తాపరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. అన్నింటి కంటే మించి నాణ్యతాప్రమాణాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడమేకాక అవసరం మేరకు సిబ్బందిని యుద్ధప్రాతిపదికపై నియమించాల్సిన అవసరం ఉంది. ఇందులో ఎలాంటిజాప్యం చేసినా ప్రజారోగ్యాన్ని కల్తీ కాటు వేయకతప్పదు.

మనిషి బుద్ధిని కోల్పోయి, ఉద్రేకానికి లొంగిపోయినప్పుడు తన మానవత్వాన్ని కోల్పోతాడు.



ఇలియెట్

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

# ప్రజావాక్కు

## విద్యార్థుల ఆత్మహత్యలు విషాదకరం

తెలుగురాష్ట్రాల్లో వెలువడిన ఇంటర్మీడియేట్ ఫలితాల అనంతరం విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరం. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయామనికొందరు, తోటి స్నేహితులు పాసై, తాము ఫేల్ అయ్యామని మరికొందరు బలవన్మరణానికి పాల్పడడంవిషాదాకరం. రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపు పదిమంది మరణించడం జీర్ణించుకోలేనిది. క్షణికావేశంలో వారు తీసుకున్న నిర్ణయాలు తల్లిదండ్రులకు తీరని కడుపుశోకం మిగిలిస్తోంది. పరీక్షల్లో తప్పినంత మాత్రాన జీవితం అయిపోయినట్టు చదువు అంతటితో ఆగినట్టు కాదని గ్రహించి పిల్లలు ధైర్యంగా ఉండాలి. మరోసారి అవకాశంలో ఉత్తీర్ణత సాధించవచ్చనే మనోస్థైర్యంతో సంసిద్ధులవ్వాలి. ఒకసారి ఫెయిల్ అయినంత మాత్రాన విద్యాజీవితం ముగిసినట్టు కాదని, మరోసారి ప్రయత్నించి విజయం సాధించవచ్చని, తల్లిదండ్రులు, స్నేహితులు సమాజం వారిని వెన్నుతట్టాలి. అదే విధంగా ఇలాంటి సమయంలో వాళ్ల కదలికలను నిత్యం ఓ కంట కనిపెడుతూ ఉండాలి. వారి మనసును బాధించేలా ఇరుగుపొరుగు, తల్లిదండ్రులు ఉత్తీర్ణ సాధించనవాళ్లు హేళన చేసేలా ప్రవర్తించవద్దు. మాట్లాడొద్దు.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## ఎస్సీ,ఎస్టీ చట్టాలపై అవగాహన అవసరం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగంలోని ఎస్సీఎస్టీ ఆర్టికల్స్, ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యే కంగా రూపొందించిన చట్టాలను, జీవోలను ఆయా వర్గాల లోని విద్యావంతులకు శిక్షణ తరగతులు నిర్వహించి వారి ద్వారాఎస్సీ,ఎస్టీ కాలనీలలోని ప్రజలకు ప్రతినెల 30వ తేదీన నిర్వహించే సివిల్ రైట్స్ డే రోజున చట్టాలపై అవగాహన కల్పించాలి. ఎస్సీ,ఎస్టీలపైదాడులు దౌర్జన్యాలు వివక్షత చూపిన వారిపై ఎస్సీ,ఎస్టీ యాక్ట్ ప్రకారం చర్య తీసుకునే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## పరిశుభ్రత పాటించని సినిమా హాళ్లు

సినిమా హాళ్లల్లో టికెట్ ధరకు సరిపడా సేవలు అందుబాటులో ఉండడంలేదు. మూత్రశాలలు, మరుగుదొడ్లలో అపరిశుభ్రత తాండవిస్తుంది. కనీసం మంచినీరు ఉచితంగా అందించడం లేదు. లోపంఉండే దుకాణాల్లో గరిష్ట చిల్లర ధరకంటే అధిక ధరకు తినుబండారాలు, మంచినీరు సీసాలు, బిస్కెట్లు, విక్రయిస్తున్నారు. ఇలాంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

## జగనన్నా !వినండి

ముఖ్యమంత్రిగారూ ప్రతిపక్ష నేతగా మీపాదయాత్రలో ఎన్నికల వాగ్దాన పత్రంలోఎన్నికల సభల్లో మీరుచెప్పినవి కొన్ని. కేంద్రం నిధులివ్వకపోతే పోలవరం మనం కట్టుకోలేమా? అమరావతి రాజధానితోపాటు గుంటూరు, విజయవాడ నగరాలను కూడా బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తాం అన్నారు. అమ్మఒడి ఎంతమంది పిల్లలు బడికి వెళితేఅందరికీ ఇస్తామనిచెప్పి ఒక్కరికే కుదించి రకరకాల ఆంక్షలు పెట్టారు. సంపూర్ణ మద్యనిషేధం అని చెప్పి అందుకు భిన్నంగా మద్యం అమ్మకాలు పెంచి తాగుబోతులు భవిష్యత్తులో తాగే దాని మీద కూడా అప్పు తీసుకు వచ్చారు. అందరికీ ఉచితంగా ఇళ్లుకటిస్తామని కొండ గుట్టలపై వాగుల్లో, వంకల్లో సెంటుస్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. రైతులకు చెప్పిన ఏ వాగ్దానం సమగ్రంగా అమలుపరిచింది లేదు.

-ఉప్పలపాటి రాజా, ఏలూరు జిల్లా

## తలసరి ఆదాయం ఎలా పెరిగింది?

రాష్ట్రంలో తలసరి ఆదాయం పెరిగిందంటూ పాలకులు యధావిధిగా ప్రజల ముందుకు దొంగ లెక్కలు తీసుకువచ్చారు. పలు కారణాలతో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలు అయింది. 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. మరోవైపు కొత్తగా ఉద్యోగాలు వచ్చిందీలేదు. పరిశ్రమలు మూతపడుతున్నాయి. బతుకుతెరువుకోసం ప్రజలు పెద్దసంఖ్యలో రాష్ట్రం వదిలిపోతున్నారు. ఉన్నఉద్యోగుల వేతనాలు పెరగలేదు. దేశమంతా ద్విచక్ర వవాహనాల కొనుగోళ్లు పెరుగుతుంటే మనరాష్ట్రంలో తగ్గిపోతున్నాయి. మరి తలసరి ఆదాయం ఎలా పెరిగింది. తలసరి ఆదాయం అంటే మంత్రుల ఆదాయమా?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పనుల్లో జాప్యం

ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు, కల్వర్టులపై వంతెనల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. గుత్తేదారులు చాలానిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి. ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిర్మాణపు పనులకు సంబంధించి సంబంధిత అధికారుల నుంచి పనుల వివరాలు తెలిపే విధంగా చర్యలు తీసుకోవాలి. గుత్తేదారు ఆలసత్వం వీడే విధంగా చూడాలి. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, వంతెనలు సాధ్యమైనంతత్వరగా అందుబాటులోకివచ్చేటట్లు ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలి.

-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒత్తిళ్ల బలిపీఠంపై విద్యార్థిలోకం!

**తలతాకట్టు పెట్టి, అప్పోసొప్పోచేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలోచెల్లించడం వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకు ఎక్కకపోవ డం, మరోపక్క ఈ వాస్తవ పరిస్థితులను తల్లిదండ్రులకు వివరిం చలేక, ఒప్పించలేక ఇటుబోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలు చెప్పుకోలేక తమలోతాము మానసిక సంఘర్షణకు గురై తనువు చాలిస్తున్నవారు ఎందరో ఉన్నారు. ఇది పాలకులకు కూడా తెలియందికాదు. ఈ విద్యావ్యాపారంలో ప్రభుత్వంలోఉన్న కొందరు పెద్దలు కూడా భాగస్వాములు కావడంతో ఫిర్యాదులు చేసినా ఫలితాలు ఉండడం లేదు. పిల్లల తప్పులను ఎలుకలకు ఫిర్యాదు చేసినట్లుగా అవుతుందే తప్ప ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. ఉజ్వల భవిష్యత్ ఉన్న భావిభారత పౌరులు అర్థాంతరంగా తనువులు చాలించడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. రాజకీయాలకు అతీతంగా నేతలు, మేధావులు, ప్రజా స్వామ్య వాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

మేధస్సును పంచేవారు మనిషి, మనసును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పెంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న ఎందరో విద్యార్థినీవిద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. మొన్న తెలంగాణలో ఇంటర్మీడియేట్ ఫలితాలు ప్రకటించిన తర్వాత ఎనిమిది మందికిపైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అన్నింటికంటే మొన్న మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం పీక్లాతండా శివారులోని బోడగుట్టతండాకు చెందిన గుగులోత్ కృష్ణ ఆత్మహత్య సంఘటన ఆయన తల్లిదండ్రులనే కాదు అందరిని కలచివేసింది. కూలీనాలీ చేసుకొని జీవనం గడిపే ఆ తల్లిదండ్రులు తమ కొడుకును ఎలాగైనా ఉన్నత చదువు చదివించి డాక్టర్ చేయాలనే ఆశలు కన్నారు. కృష్ణకూడా శక్తివంచన లేకుండా రాత్రింబవళ్లు కష్టపడ్డాడు. ఏటూరునాగరంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియేట్ (బైపిసి) పరీక్షలు రాసి ఇంటికొచ్చాడు. ఎందుకోఏమో ఆయనలో ఒక సబ్జెక్టులో ప్రశ్నలకు సమగ్ర జవాబులు రాయలేకపోయాయనే అనుమానం తలెత్తింది. అదే పెనుభూతంగా మారి తల్లిదండ్రుల ఆశలు తాను నెరవేర్చలేకపోతున్నానేమోననే సందేహంతో గతనెల పదకొండు తేదీన ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. 'అమ్మా, నాన్న నన్ను క్షమించండి, నాకు ఎంబిబిఎస్‌లో సీటు రాదు. అందుకే ఆత్మహత్య చేసుకుంటున్నానని సుసైడ్ నోట్ రాసి ప్రాణాలు వదిలాడు. కానీ ఇంటర్మీడియేట్ ఫలితాలు మొన్న మంగళవారం రావడంతో అందులో కృష్ణకు 892 మార్కులతో డిస్టింక్షన్‌తో పాస్‌కావడంతో ఆ తల్లిదండ్రులు కుప్పకూలిపోయారు. అన్ని మార్కులు సాధించాడని సంతోషించాల్సిన సమయంలో కుమారుడే లేకపోవడంతో ఈ మార్కులు ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? 'బతికి ఉంటే బాగుండేది కొడుకా' అంటూ కుమారుడి ఫొటోను ముందుపెట్టుకొని కన్నీరుమున్నీరవుతున్న దృశ్యాలు బండరాతి గుండెలను కూడా కరిగించాయి. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. భారత్‌లో 1995-2019 మధ్యకాలంలో లక్షాడెబ్బైరెండువేల అరవై మంది వివిధ కారణాలతో విద్యార్థినీవిద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం (ఎన్‌సిఆర్‌బి) లెక్కలు కలవరపరుస్తున్నాయి. దేశంలో ప్రతిగంటకు ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని జాతీయ నేరగణాంకాల విభాగం పార్లమెంటులో ఇటీవల వెల్లడించింది. పద్నాలుగు, పెద్దనిమిదేళ్ల వయస్సువారు 2017లో ఎనిమిదివేల మంది, 2018లో ఎనిమిదివేల నూటఅరవై రెండు మంది, 2019లో ఎనిమిదివేల మూడువందల డెబ్భైఏడు మంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి రికార్డులు వెల్లడిస్తున్నాయి. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయామనే ఒకే ఒక కారణంతో ఆ మూడేళ్లలో నాలుగు వేల నలభై మంది బలవన్మరణాలకు పాల్పడ్డారు. 2007లో దేశంలో ప్రతిరోజూ సగటున పదిహేడు మంది విద్యార్థినీ విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకుంటుంటే 2016 నాటికి ఆ సంఖ్య ఇరవైఆరుకు చేరుకున్నట్లు ఎన్‌సిఆర్‌బి స్పష్టం చేసింది. చదువుల ఒత్తిడిని తట్టుకోలేక సతమతమవుతున్నవారికి మరో చిన్న సమస్య ఎదురైనా ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతుండడం ఆందోళనకర అంశం. మూడు, నాలుగు దశాబ్దాలక్రితం ఈ పరిస్థితి లేదు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుంచి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే విషయం. విద్యార్థులకు జరుగుతున్న కష్టనష్టాలపై అధ్యయనం చేసి లొసుగులను సరిదిద్దే పర్యవేక్షణాయంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. పాఠశాలస్థాయి నుండే ఒత్తిడులు పెరిగిపోతున్నాయి. 'అమ్మా' అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీస్కూళ్ల పేరుతో లక్షలాది రూపాయలు వసూలుచేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో ఎయిర్‌కండిషన్ గదులు, బస్సులు, తదితర ఆకర్షణలు చూపి మధ్యతరగతి కుటుంబాల నుండి ఒకటో తరగతి చదువులకే లక్షలాది రూపాయలు దండుకుంటు

ఒక్క మాట

న్నారు. కొవిడ్ తర్వాత స్కూళ్ల ప్రారంభం కావడంతో ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు అదనపు ఫీజులు వసూలు చేసే పాఠశాలలు కూడా లేకపోలేదు. పాఠశాల చదువుల నుంచే ఇంజినీరింగ్, మెడిసిన్, చదువులకు పునాదులు వేస్తున్నట్లు నమ్మించి విద్యావ్యాపారాన్ని పెంచుకుంటున్నారు. ఇక ఇంటర్మీడియేట్ విద్య ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. ఇంటర్ విద్య ఉన్నత విద్యకు వారధిగా ఉంటుంది. ఈ స్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని ఎంచుకుంటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. ఈ దశలో పాలకులకు కూడా ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన విధానం ఉండాలి. కానీ గత రెండు మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే అధికారంలో ఉన్నప్పుడే కాదు ముఖ్యమంత్రులు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. ఇంటర్ స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు దీనిని అధిగమించేందుకు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రెండువేల కేంద్రాల్లోపైగా ఇంటర్ పరీక్షలు నిర్వహించి ఎంసెట్ మూడువందలకే పరిమితం చేసి పకడ్బందీ పర్యవేక్షణతో అవకతవకలకు అవకాశం లేకుండా నిర్వహించాలని నిర్దేశించారు. కానీ ఇందులో కూడా ఆనాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు. తప్పులతో ప్రశ్నపత్రాలు రూపొందించడం, లీకులు లాంటి ఎన్నో అవకతవకలు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత ఇంటర్ మార్కులు కలిపే విధానానికి శ్రీకారం చుట్టారు. దీంతో కొన్ని ప్రైవేట్ కాలేజీలు విజృంభించాయి. ఈ వెయిటేజ్ ఇవ్వడం వల్ల అరకొర వసతులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని, ఎన్ని అభ్యంతరాలు వచ్చినా పాలక పెద్దలకు చెవికెక్కలేదు. ఈ యేడాది ఉన్నట్టుండి ఏమైందోఏమోకానీ వెయిటేజ్ కలిపే విధానానికి మంగళం పాడారు. ఈ విధానం ఎంతకాలం ఉంటుందో ఏమో చెప్పలేం. ఆ సంగతి అలావదిలి పెడితే ఈ పిల్లల ఒత్తిడికి తల్లిదండ్రులు కూడా ఒక కారణం అని చెప్పొచ్చు. తమ పిల్లలను ఇంజినీరో, డాక్టరో చేయాలనే ఆరాటం, ఆసక్తి తల్లిదండ్రుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సి వస్తుంది. పిల్లల చదువుల కోసమే ఉన్న ఊరును, వ్యవసాయాన్ని పక్కకుబెట్టి పల్లెల నుండి పట్టణాలకు వలసవచ్చి దొరికిన చిన్నాచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చే కొద్దిపాటి జీతంలో పొదుపు చేసి ఫీజులు కడుతున్నారు. మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. కేవలం కార్పొరేట్ కాలేజీలో చదవితేనే తాము కోరుకున్న కాలేజీల్లో నచ్చిన కోర్సు దొరుకుతుందని నమ్మకం రానురాను పెరిగిపోతున్నది. కొన్ని కార్పొరేట్ కాలేజీలు కూడా ఎన్నివేలమంది తమకాలేజీలో చదివితే ఎన్ని ర్యాంకులు వచ్చాయో స్పష్టంగా చెప్పరు. కేవలం పదుల సంఖ్యలో వచ్చిన ర్యాంకుల గూర్చి కొన్ని యాజమాన్యాలు పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నాయి. ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ప్రొఫెషనల్ విద్యను అభ్యసించిన పిల్లలకువెంటనే ఉద్యోగాలు దొరకడమో లేకవిదేశాల్లో జీవనోపాధి దొరకడంచూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలు కూడా అలాంటి జీవన సుఖం పొందాలని ఆరాటపడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడానికి కొన్ని కార్పొరేట్ కాలేజీలు తమవంతు ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. పిల్లలపై పెరుగుతున్న ఒత్తిడి అంతా ఇంతా కాదు. ఈ మానసిక ఒత్తిడికి, అశాంతిని భరించలేక అటుతల్లిదండ్రులను ఒప్పించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తలతాకట్టు పెట్టి, అప్పోసొప్పోచేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలోచెల్లించడం వారు ఆశించిన మేరకు తాము చదవలేకపోవడం, చదివినా మనసుకు ఎక్కకపోవడం, మరోపక్క ఈ వాస్తవ పరిస్థితులను తల్లిదండ్రులకు వివరించలేక, ఒప్పించలేక ఇటుబోధన చేసే అధ్యాపకులతో మనసువిప్పి తమ బాధలు చెప్పుకోలేక తమలోతాము మానసిక సంఘర్షణకు గురై తనువు చాలిస్తున్నవారు ఎందరో ఉన్నారు. ఇది పాలకులకు కూడా తెలియందికాదు. ఈ విద్యావ్యాపారంలో ప్రభుత్వంలోఉన్న కొందరు పెద్దలు కూడా భాగస్వాములు కావడంతో ఫిర్యాదులు చేసినా ఫలితాలు ఉండడం లేదు. పిల్లల తప్పులను ఎలుకలకు ఫిర్యాదు చేసినట్లుగా అవుతుందే తప్ప ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదు. ఉజ్వల భవిష్యత్ ఉన్న భావిభారత పౌరులు అర్థాంతరంగా తనువులు చాలించడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. రాజకీయాలకు అతీతంగా నేతలు, మేధావులు, ప్రజా స్వామ్య వాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ●

# ఇంధన పొదుపుపై అవగాహన అవసరం

రామకిష్టయ్య సంగనభట్ల

మండించినప్పుడు శక్తిని ఉత్పత్తి చేసే పదార్థాన్ని ఇంధనం అంటారు. ఇంధనం వాడకం నిత్య కృత్యం. వాహనాలు నడవడానికి, విద్యుత్ ఉత్పత్తి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఇంధనం ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నది. ఇష్టారాజ్యంగా, ఇబ్బడిముబ్బడిగా ఇంధన వనరుల వినియోగం భవిష్యత్ అవసరాలను ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ అనివార్యంగా ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. అవసరాలకు మించి వినియోగం చేస్తూ, పొదుపుపై అదుపు లేకుంటే భవిష్యత్తు అంధకారమే. అందుకే సంప్రదాయేతర ఇంధన వినియోగం ప్రత్యామ్నాయ మార్గంగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. శక్తిరహితంగా ఏ పనీ సాధ్యంకాదు. అందుకు తగిన సాధనం ఇంధనమే. మనకు తెలియకుండానే మనం ప్రతిక్షణం ఎన్నో రకాల ఇంధనాలపై ఆధారపడి జీవిస్తున్నాం. మన ఇంట్లో వాడుకునే లైట్లు, ఫ్యాన్లు, టీవీ, సెల్‌ఫోన్, మిక్సీగ్రైండర్, పొయ్యి మొదలు రైలు, బస్సు బైక్, విమానం, రాకెట్ ప్రతీది ఇంధనంపై ఆధారపడే ఇలా నడుస్తుంది. ఇంధనం లేకుండా ఒక్క క్షణం కూడా గడవదంటే అతిశయోక్తి కాదు. నీరు, పెట్రోల్, డీజిల్, బొగ్గు, విద్యుత్ కట్టెపుల్లలు సహా ఎన్నోరకాల ఘన, ద్రవ, వాయు ఇంధనాలు, యురేనియం, థోరియం వంటి అణు రసాయన ఇంధనాలు మనకు నిత్యజీవితంలో ఇంధనాలుగా ఉపయోగపడుతున్నాయి. అలాంటి ఇంధనాలే లేకపోతే ముందుముందు ఇబ్బందికర పరిస్థితులు నెలకొంటాయి. ఇబ్బడిముబ్బడి ఇంధన వనరుల వినియోగం భవిష్య అవసరాలను ప్రశ్నార్థకం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇంధన వనరుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా మారింది. జనాభా రోజురోజుకూ భారీగా అడ్డూఅదుపు లేకుండా పెరుగుతున్నది. జనాభా పెరుగుదలతోపాటే పెట్రోల్, డీజిల్, గ్యాసు, విద్యుత్ వంటి ఇంధన వనరుల వినియోగం విపరీతంగా పెరుగుతోంది. రానురాను ఇంధనాలు సరిపోని



క్లిష్టతర పరిస్థితులు రాబోతున్నాయి. ఒకరకంగా దేశ ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేసే పారిశ్రామిక రంగ ప్రగతిని నిర్దేశించేది ఇంధన వనరులు. అందుకే అభివృద్ధి చెందుతున్న దేశంగా మనదేశంలో ఇంధన వనరుల వినియోగం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగింది. ఫలితంగా సంప్రదాయ ఇంధన వనరులు హరించుకుపోతున్నాయి. ఇలాంటి ఇంధన వనరులను రక్షించడమే నేడు ప్రధాన కర్తవ్యంగా మారింది. సంప్రదాయ ఇంధన వనరులైన బొగ్గు, పెట్రోల్, డీజిల్, అణు ఇంధనాలు ప్రకృతిలో పరిమితంగా మాత్రమే లభిస్తాయి. వాటిని ప్రస్తుతం వినియోగిస్తున్నట్లుగా విపరీతంగా వినియోగిస్తే ప్రమాదం తప్పదు. ప్రస్తుతం మనం చేస్తున్న వృధా, భవిష్యత్తు తరాలకు అంధకారాన్ని మిగులుస్తుంది. దీనికి మనమే బాధ్యతవహించాలి. అందుకోసం సాంప్రదాయేతర ఇంధన వనరులైన సౌర, పవన, టైడల్, విద్యుత్ వనరులపై ఆధారపడాలి. పెట్రోల్, డీజిల్‌గ్యాసులకు బదులుగా బయో ఇంధన వనరులను బయోడీజిల్, బయోగ్యాస్ వంటి ఇంధన వనరులపై ఆధారపడడం వల్ల భవిష్యత్తుతరాలకు మేలు చేసినవారం అవుతామని ఇకనైనా గ్రహించాలి. పునరుత్పాదక ఇంధన పథకాలకు నరేంద్రమోడీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో విశేష కృషిచేస్తున్నది. స్వచ్ఛమైన శిలాజ ఇంధనాలను, పర్యావరణహితమైన ఇంధనాలను తగిన పరిమాణంలో అందుబాటు యోగ్యంగా ఉండేలా చూడటానికి ప్రాధాన్యంఇస్తున్నది. దేశంలో సులభతర వాణిజ్య నిర్వహణకు ఎంతో చేయూతఅందిస్తున్నది. స్వదేశీ, విదేశీ పెట్టుబడిదారులకు సదుపాయంగా ఉండేలా అన్ని మంత్రిత్వశాఖల్లో ప్రాజెక్టు అభివృద్ధి విభాగాలను విదేశ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగాలను ఏర్పాటుచేసింది. ఇంధన పేదరికాన్ని అంతంచేసే దిశగా, స్వచ్ఛమైన శిలాజఇంధనాలను పర్యావరణహితమైన ఇంధనాలను తగినపరిమాణంలో అందుబాటులో ఉంచుకోవడానికి మార్గనిర్దేశం చేస్తున్నది. స్వచ్ఛంగాశిలాజ ఇంధన వినియోగం, స్వదేశీ ఇంధనాలపై మరింత ఎక్కువగా ఆధారపడటం, విద్యుత్ సేవలను పెంచడం, తాజాగా ఆవిర్భవిస్తున్న హైడ్రోజన్ వంటి ఇంధనాలవైపు మరలడం, అన్ని ఇంధన వ్యవస్థల్లో డిజిటల్ సృజనాత్మక పరిజ్ఞానాన్ని ప్రోత్సహించడం తదితర అంశాలపై ప్రభుత్వదృష్టి కేంద్రీకృతమై ఉంది. ●

# మూసీ ప్రక్షాళన నేటి తక్షణ కర్తవ్యం!

డా.పి.నారాయణ

హైదరాబాద్ నగరం నడి మధ్య నుండి పాత, కొత్త నగరాలను వేరు చేస్తూ ఆహ్లాదంగా పారే ఒకప్పటి ముచుకుందా నది నేటి మూసీ నది రసాయన, వ్యర్థాల నిలయంగా మారింది. కృష్ణా నదికి ఉపనదైన మూసీ నది వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లో 2,168 అడుగుల ఎత్తులో పుట్టి భాగ్యనగర వాసుల దాహార్తిని తీర్చిన జలాశయం. హుస్సేన్ సాగర్ సరస్సును మూసీ ఉపనదిపై నిర్మించారు. అంటేనే మూసీ నీరు ఎంత స్వచ్ఛంగా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. మూసీ నదిపై హైదరాబాద్ నగరంలో దాదాపు ఏడు వంతెనలు ఉన్నాయి. వీటిలో పురానాపూల్ అత్యంత పాత వంతెన. హైదరాబాద్ గుండా సుడుల సయ్యాటలు ఆడుతూ సందర్శకులను అలరిస్తూ వాడపల్లి వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన మూసీ నదిపట్ల అప్పటి ఉమ్మడి పాలకుల స్వార్థపూరిత వైఖరి వలన ప్రజల ఆరోగ్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ఏ ప్రభుత్వం వచ్చినా మాటలతో కాలం వెళ్లబుచ్చడమే కానీ మూసీ శుద్ధి కార్యాచరణకి నడుము కట్టలేదు. విపరీతమైన పారిశ్రామిక కారిడార్లకు అనుమతులు ఇచ్చి వాటి నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలకు డంపింగ్ యార్డ్ లాగా మారింది. 1908 సెప్టెంబర్ 28న వచ్చిన వరదల వలన మూసీ ఉగ్ర రూపాన్ని జంట నగరాల ప్రజలు చవిచూశారు. అప్పటి అనుభవాల నుండి కొంత మేరకు ఆధునీకరణ చేసినా ఎక్కడా కూడా ఈ నది ప్రక్షాళన కార్యక్రమం ఎంచుకోలేదు. ఫలితంగా ఇప్పటికీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. స్వార్థమే పరమావధిగా భావిస్తున్న రాజకీయ నాయకులకు ప్రజల ఆరోగ్యం, ప్రకృతి గమనం గురించిన ధ్యాస ఉండదు అనేది కాలం నిరూపిస్తున్నది. ఈ నది పరివాహక ప్రాంతంలో ప్రజలు, పశుపక్ష్యాదులు అనేక అవస్థలు పడుతున్నారు. విషపు నీళ్లతో, విషపుగాలితో పండిన పంటలు తినడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. జీవవైవిధ్యం దెబ్బతింటున్నది. గత పాలకుల వలనే స్వరాష్ట్ర పాలకులు కూడా మూసీ పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. తెలంగాణ వస్తే మూసీకి మునుపటి కళ వస్తుంది అనుకున్న వాళ్లకు నిరాశే మిగిలింది.



మూసీ అంటేనే దుర్గంధాలకు నెలవు అనే భావన నెలకొన్నది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో మన చరిత్ర సంస్కృతి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఉపన్యసించిన వారికి మూసీ నదీ హైదరాబాద్ చరిత్ర, సంస్కృతిలో విడదీయలేని అనుబంధం అనేది మరిచి గత పాలకుల వలనే పాలన కొనసాగిస్తున్నారు. 68 శాతం ప్రజలు ఆర్థరైటిస్, 79 శాతం ప్రజలు చర్మ వ్యాధులతో, 44 శాతం ప్రజలు డయేరియా బారినపడి అవస్థలు పడుతున్నారు. నవయవ్వనంతో ఉరకలెత్తే మునుపటి మూసీనది లాగా జలకళ ఉట్టిపడేలా ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన గాలి, నీరు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నది. ఉమ్మడి నల్గొండ ప్రజల బాధలు వర్ణనాతీతం. ఫ్లోరిన్ భూతం పట్టిపీడిస్తున్నది. భూగర్భజలాలు విషపూరితమై స్వచ్ఛమైన జలాలకు బదులు విషపుజలూటల ఊయాలలోనే ఊపిరి వదులుతున్నారు. ఈ విషాలన్నింటి మూలంగా పర్యావరణ కాలుష్యం పెరిగిపోయి శ్వాస సంబంధిత వ్యాధులతో ఇబ్బందిపడుతున్నారు. కిడ్నీ సమస్యలతో సతమతమై ఆర్థిక బాధలకు తాళలేక అటు అనారోగ్యం ఇటు ఆర్థిక కష్టాలతో తట్టుకోలేక ఆత్మహత్యల పాలవుతున్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజ అభివృద్ధి పురోగమిస్తోంది. ఆరోగ్యవంతమైన మానవుడు ఉత్పత్తిలో భాగం అయినప్పుడు ఉత్పాదకత పెరుగుతుంది. సగటు దేశ, వ్యక్తి ఆదాయం పెరుగుతుంది. ఆర్థికవృద్ధిరేటు దూసుకెళ్తుంది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. ఒకప్రొఫెసర్ ముందుగానే మూసీనది ద్వారా వస్తున్న ప్రమాదాన్ని గుర్తించి, ప్రజలు పడుతున్న అవస్థలు చూసి ప్రభుత్వాలు తాము ఇచ్చిన హామీల్లో ఒక్కటైన మూసీ సుందరీకరణను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు సుదీర్ఘ పాదయాత్ర ప్రారంభించారు. అడుగుఅడుగు కదుపుతూ హైదరాబాద్ మహానగరం గుండా సాగుతున్న ఈ పాదయాత్ర చరిత్రలో లిఖించదగినది. తన వ్యక్తి గత పనులకు వెచ్చించే సమయాన్ని ప్రజాప్రయోజనం కోసం వినియోగిస్తూ ప్రజలను చైతన్యపరుస్తూ ప్రభుత్వానికి తన బాధ్య తను గుర్తు చేస్తూ సాగుతున్న ఈ పాదయాత్రలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు, సామాజిక కార్యక్రమాలు భాగస్వామ్యం అవుతున్నారు. జీవవైవిధ్యాన్ని కాపాడాలి. ప్రజలను, ఇతర జీవజాతిని, ప్రకృతిని బతికించుకో వడం ఇప్పుడు మన ముందున్న తక్షణ కర్తవ్యం. మూసీని శుద్ధిచేసి పర్యావరణపరిరక్షణ, ప్రజల ఆరోగ్యాలు కాపాడాల్సిన బాధ్యత గుర్తెరిగి ప్రభుత్వం మూసీ నది సుందరీకరణ కార్యాచరణకు పూనుకోవాలి. ●



# చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం

## లక్షమంది రైతు కుటుంబాల్లో వెలుగులు : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

గతంలో సుమారు వంద సంవత్సరాల క్రితం భూ సర్వే జరిగినప్పుడు ప్రభుత్వ భూమి లేదా ప్రైవేటు భూమి అని నిర్ధారణ చేయని కారణంగా రెవెన్యూ రికార్డుల్లో చుక్కలు పెట్టి వదిలేశారని అటువంటి భూములను చుక్కల భూముల చిక్కులు తొలగించి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించిందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శుక్రవారం పలు అంశాలు వెల్లడించారు సుమారు 206171 ఎకరాల భూములకు సంపూర్ణ హక్కులు కల్పించారని వీటి మార్కెట్ విలువ రూ. 20వేల కోట్లు ఉంటుందని అన్నారు. ఈ నిర్ణయంతో దశాబ్దాల సమస్యకు శాశ్వతంగా తెరపడిందని 97461 మంది రైతులకు కుటుంబాలు లబ్ధిపొందాయని అన్నారు.

**ఐదు రోజుల్లోనే పంట నష్టపరిహారం**

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు మిగతా 7లో

# రైతుల క్షేమమే జగన్ లక్ష్యం

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

రైతుల క్షేమమే సీఎం జగన్ లక్ష్యమని ఎంపీ విజయసాయిరెడ్డి ట్విట్టర్ వేదికగా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రైతు క్షేమమే ధ్యేయంగా ఈ రోజు రైతుల సమస్యలను తీర్చి వారికి పట్టాలు మంజూరు చేయడం జరిగిందని ఇది చరిత్రలోనే గొప్ప విషయమని దీని వలన 97,471 రైతుల కుటుంబాలు లాభాన్ని పొందారన్నారు. 20 వేల కోట్ల విలువ చేసే 2.06 లక్షల ఎకరాల భూమిని రైతులకు ఇవ్వడం జరిగిందని ఇది దేశ చరిత్రలోనే లిఖింపదగినదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్‌ను ప్రారంభించడం చాలా గొప్ప విషయమని దీనికి నా అభినందనలు అని ఆయన అన్నారు. ఈ కామర్స్ పెద్ద ఆటగాళ్ల గుత్తాధిపత్యాన్ని అరికడుతుందని, 3వ పక్షం అప్లికేషన్‌తో వ్యాపారుల చేరువను పెంచుతుందని ఓఎన్‌డిసి సానుకూల మార్గంలో భారతదేశంలో ఇ-కామర్స్‌కు అంతరాయం కలిగిస్తుందని ఆయన తెలిపారు.

# పవర్‌స్టార్ కాదు... ప్యాకేజీ స్టార్



విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పవర్‌స్టార్ కాదు... ప్యాకేజీ స్టార్ రెండు రోజులుగా పొలిటికల్ టూరిస్ట్ ఏపీకి విచ్చేసి వారి పార్టీ విధానాన్ని చెప్పాడని 2024 ఎన్నికల్లో ఆయన ఆలోచనల్ని చాలా వివరంగా చెప్పారు. ఇకరాజకీయంగా నావల్ల కాదు... నేను పార్టీని నడపలేనని పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒంటరిగా పోటీ చేయలేను... నాకు ఎవరి తోడో కావాలని పవన్‌కళ్యాణ్ చెప్తున్నాడని నాకు తెలిసిన ఇప్పుడున్న 26 జిల్లాలకి అధ్యక్షులు లేరని, కనీసం ఉమ్మడి జిల్లాలైన 13 జిల్లాలకి అధ్యక్షులు లేరని అన్నారు. జిల్లా అధ్యక్షులే లేనప్పుడు ఈ మండలాధ్యక్షులు ఎక్కడి నుంచి వచ్చారని నా విధానం ఇది ... దీన్ని మీరందరూ అంగీకరించాలని చెప్పేందుకు ఈ రోజు సమావేశం పెట్టినట్టుందని మేం దాదాపు ఏడాది క్రితం నుంచి ఈయన పవర్‌స్టార్ కాదు... ప్యాకేజీ స్టార్ అని చెప్తూనే ఉన్నామని ఈయన పార్టీ పెట్టిందే చంద్రబాబు కోసం అని మొదటి నుంచి చెప్తూనే ఉన్నామని అన్నారు. మేం ఆ వాస్తవాన్ని చెప్తే ఓ రోజు కాలు చూపించాడని మిగతా 7లో

**చంద్రబాబుకు ఎంతకు అమ్ముడుపోయావ్ పవన్ కళ్యాణ్...? -జనసేనను బాబు కూలీ సేనగా మార్చేశాడు -బాబు వద్ద సంచి సర్దేసి సాకుల కోసం పవన్ వెంపర్లాట -చంద్రబాబు చంకనెక్కితే ముఖ్యమంత్రి అయిపోతావా...?-2024లో టీడీపీ, జనసేన పార్టీలు కనుమరుగు -ప్రజలతోనే జగన్ పొత్తు -బాబు చంకనెక్కిన నీకు జనసైనికులే చెప్పులు చూపించాలి -రాజకీయ పార్టీ నడపడం అంటే పెళ్లిళ్లు చేసుకోవడం లాంటిది కాదు : మంత్రి గుడివాడ అమర్నాథ్**

# ఇంటర్నేషనల్ నర్సస్ డే సెలబ్రేషన్స్ డే ముగింపు కార్యక్రమం







ముఖ్యఅతిథిగా వై.వి.సుబ్బారెడ్డి : ఏయూ వీసీ ప్రసాదరెడ్డి



# సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ స్పృహ కలిగి పనిచేయాలి

## డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు






పదవ తరగతి, పన్నెండవ తరగతి ఫలితాల్లో

# సి.బి.యస్.ఇ శ్రీప్రకాష్ ప్రభంజనం




# ఉప్పుటేరులో మట్టి తీయండి

## మత్స్యకారుల జీవనోపాధికి అవకాశం కల్పించండి : జిల్లా కలెక్టర్‌కు మత్స్యకారుల వినతి




# భావితరాలకు అందించే గొప్ప సంపద విద్య అంటున్న అవంతి











# జింజర్... జిగేల్

## కిలో రూ. 280కి భారీగా పెరిగిన అల్లం ధరలు

నక్కపల్లి, మే 12 ప్రభాతవార్త

మొన్నటివరకూ సామాన్యులు కొనుగోళ్ళకు సైతం అందుబాటులో ఉన్న అల్లం ధరలు ఉన్నట్టుండి ఆకాశాన్నంటే విధంగా భారీగా పెరిగాయి. వారం రోజు కిందట వరకూ ఒకమోస్తరుగా కిలో రూ30 నుంచి 60, 120, 160, 200, 240 ఇలా అంచెలంచెలుగా పెరుగుతూ ప్రస్తుతం నేడు రూ280కి చేరాయి. కొత్తఅల్లం వచ్చే వరకూ పాతఅల్లంధరలకు రెక్కలు వస్తున్నాయంటూ వ్యాపారులు అంటున్నారు. సామాన్యుడు రూ10తో అల్లంకొనుగోలు చేయలేని పరిస్థితి ప్రస్తుతం ఉంది. రుచితో పాటు ఆరోగ్యానికి మేలుచేసే అల్లంకు తోడు వెళ్ళుళ్ళిపేస్టును జతకలిపి మాంసాహార. శాఖాహార వంటకాల్లో వండిన వంటల రుచి ఆస్వాదిస్తేనే తెలుస్తుందంటున్నారు. టీలోనూ, టిఫెన్‌లలో అలాగే అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాల కోసం వినియోగించే అల్లం ప్రస్తుతధరలు సామాన్యులను వెక్కిరిస్తున్నాయి. జరుగుతున్న వివాహావేడుకల్లో భాగంగా అల్లంను అధికధరలకు కొనుగోలుచేయాల్సి మిగతా 7లో

## చినదొడ్డిగల్లులో.. చిత్రలేఖనం పోటీలు



నక్కపల్లి, మే 12 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం కార్యక్రమంలో భాగంగా గ్రంధాలయాధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్ధులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్ధులలో దాగిఉన్న ప్రతిభ ఇటువంటి కార్యక్రమాలద్వారా వెలుగులోనికి వస్తుందని జనార్ధన్ అన్నారు. స్వీయ ఆలోచనలతో గేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈపోటీలకు న్యాయనిర్ణేతలుగా స్థానిక వెటర్నరీ అసిస్టెంటు జోగేశ్వరరావు వ్యవహరించారు. ఈపోటీలలో ప్రధమస్థానం రేష్మాంబిక, ద్వితీయస్థానం లోకేష్ వినయకుమార్, తృతీయస్థానం వితేజశ్వని ఎంపికయ్యారు. వీరికి వేసవివిజ్ఞానశిక్షణాశిబిరం ముగింపు సమావేశంలో బహుమతులు మెరిట్‌సర్టిపికెట్లు అందచేస్తామని గ్రంధాలయాధికారి జనార్ధన్ ఈసంధర్భంగా తెలియచేసారు. ఈకార్యక్రమంలో స్థానిక గ్రంధాలయఅభివృద్ది కమిటీచైర్మన్ అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుకు గురికాకుండా జాగ్రత్తలు

పాయకరావుపేట, మే 12 ప్రభాతవార్త



పాయకరావుపేట పట్టణ శాఖాగ్రంధాలయంలో గ్రంధాలయ ఇంచార్జి వామాలలక్ష్మణరావు ఆధ్వర్యంలో 5వ రోజు వేసవి విజ్ఞానశిక్షణాశిబిరం కార్యక్రమంలో భాగంగా విద్యార్ధులచే గుండెపోటుకు గురికాకుండా ఉండేందుకు ఇందుకు సంభందించిన ఎక్సర్‌సైజులు నేర్పించడంతో పాటుగా ఆహారంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సత్యనారాయణ అవగాహన కలుగచేసారు. సీతారామయ్య విద్యార్ధులకు స్పోకెన్ ఇంగ్లీషు నేర్పించారు. తెలుగు వాఖ్యాల పట్ల అచ్చుతరావు అవగాహన కలుగచేయడంతోపాటుగా నీతికధలు భోదించారు. ఎన్‌టి సీతారామమూర్తి విద్యార్ధులకు జికె నేర్పించారు. అనంతరం అంత్యాక్షరి ఆటలపోటీలు నిర్వహించారు. వేసవి విజ్ఞానశిక్షణా శిబిరం కార్యక్రమానికి 50మంది విద్యార్ధులు హాజరయ్యారు.

## పది సిబిఎస్ ప్లస్-2 ఫలితాలలో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

పాయకరావుపేట రూరల్, మే 12 ప్రభాతవార్త



శుక్రవారం విడుదల చేసిన సిబిఎస్ఈ పదవ తరగతి అలాగే ప్లస్2 ఫలితాలలో పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యార్ధులు విజయకేతనం ఎగురవేసారు. పదవతరగతి ఫలితాలలో 500మార్కులకుగాను పిసాయిసౌమ్య 490, ఏఎస్‌డి మహాలక్ష్మి 487, బికీర్తన 483, కెహేమంత్ 482, జోషిత 47 మార్కులతో అగ్రగామిగా నిలిచినట్లు అలాగే 90శాతంనకు పైగా విద్యార్ధులు ప్రధమశ్రేణిలో ఉత్తమఫలితాలు సాధించారని సీనియర్ ఫ్రిన్సిపాల్ ఎంవివిఎస్ మూర్తి తెలియచేసారు. ప్లస్2ఫలితాలలో 500మార్కులకుసంభందించి బైపిసిలో ప్రత్యూష్‌ప్రధాన్ 464మార్కులు, ఎంపిసిలో ఎన్‌సూర్యచరణ్ 460 మార్కులు, ఆశోక్ 452 మార్కులు సాధించగా 88శాతం విద్యార్ధులు ప్రధమశ్రేణిలో నూటికినూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలియచేసారు. ప్రతిభకనపరచిన విద్యార్ధులను విద్యాసంస్థల యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, జూనియర్ కళాశాలఫ్రిన్సిపాల్ వివిఎస్‌ఎస్‌భానుమూర్తి విద్యార్ధులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## కంప్యూటర్ సైన్సులో 92శాతం మార్కులు సాధించిన గంపల భారతికి టిడిపి నాయకుల సన్మానం

పాయకరావుపేట, మే 12 ప్రభాతవార్త



కంప్యూటర్‌సైన్సులో 92శాతం ఉత్తమ ఫలితాలు సాధించిన పాయకరావుపేట పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు గంపల చినరాజు కుమార్తె గంపల భారతిని శుక్రవారం టిడిపి మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు ఆదేశాలమేరకు ఆపార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. చదువులతల్లి సరస్వతీదేవి మెమొరాండంను భారతికి ఇచ్చారు. కంప్యూటర్ సైన్సులో 92శాతం అత్యధికంగా మార్కులు రావడానికి తనతల్లిదండ్రులు గంపలచినరాజు లోవతల్లి అందించిన ప్రోత్సాహంవల్లే సాధించగలిగినట్లు భారతి తెలిపారు. టిడిపినాయకులు పల్లావిలియంకేరి, చింతకాయలరాంబాబు, జూరెడ్డిప్రసాద్, గిరిధర్, పెదిరెడ్డిపండు, గంపలచినరాజు, చిరుకూరిపేర్రాజు, ముంజులూరి దుర్గాప్రసాద్, వేములపూడిఅప్పారావు, పెన్నింటిసూరిబాబు సన్మానించిన వారిలో ఉన్నారు.

## వెంకటనగరంలో వైద్యశిబిరం

పాయకరావుపేట రూరల్, మే 12 ప్రభాతవార్త

రాష్ట్రమత్సకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లిశ్రీనివాస్ ఆధ్వర్యంలో పాయకరావుపేట మండలం వెంకటనగరం గ్రామంలో ఈనెల 14వ తేదీ ఆదివారం పేటపట్టణ హైమానేత్రాలం నేతృత్వంలో ఉచితకంటి వైద్యశిభిరం నిర్వహించనున్నట్లు హైమాకంటి వైద్యనిపుణులు శివరాజప్రసాద్ తెలియచేసారు. వెంకటనగరం ఎంపిపిస్కూలుప్రక్కన ఉన్న వినాయక గుడివద్ద ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12.30 వరకూ శిబిరం వద్ద వైద్యసేవలు నిర్వహించడం జరగనుందన్నారు. ఆరోగ్యశ్రీకార్డు ద్వారా ఉచితంగా కంటిఆఫరేషన్లు కూడా హైమానేత్రాలయంలో నేతృత్వంలో చేయబడునని తెలిపారు. వైద్యశిబిరంనకు వచ్చేవారు ఆధార్‌కార్డుజెరాక్సు, ఫోన్‌నెంబర్ తప్పనిసరిగా ఉండాలని శివరాజప్రసాద్ తెలియచేసారు.

## జగనన్న విద్యాకానుక పంపిణీ



చోడవరం, మే 12, ప్రభాతవార్త

చోడవరం మండలానికి చెందిన జగనన్న విద్యాకానుక 4లో భాగంగా బూట్లు పంపిణీ చేశారు. చోడవరం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 1 నుంచి 10వ తరగతుల విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభం నాటికి పంపిణీ చేయడం జరుగుతుంది బాలుర బూట్లు 2500, బాలికల బూట్లు 3220 మొత్తం 5820, షాక్సులు 11640 పంపిణీ చేశారు. మెటీరియల్ ను మండల జగనన్న విద్యాకానుక 4 టీమ్ సభ్యులైన ఎంఈవో, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం ప్రసాద్, వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఎం.కనకరాజు, మండల నాడు-నేడు ఇంజనీర్ ఆర్.రామావతారం మరియు మండల సమగ్ర శిక్ష సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కిరాణా మర్చంట్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

చోడవరం, మే 12, ప్రభాతవార్త



చోడవరం టౌన్ చీడికాడ లైన్‌లో ఉప్పల వెంకటేశ్వర షాపు వద్ద శ్రీ వాసవి కిరాణా మర్చాంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కిరాణా వర్తక సంఘం ప్రెసిడెంట్ పసుమర్తి వెంకట, ఉప్పల వెంకటేశ్వరరావు వాళ్లబ్బాయి ఉప్పల కల్యాణ్, ఉప్పల కిరణ్, పుట్టా నరేష్, కేతవరపు రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పసుమర్తి మల్లిక, ఓట వెంకట బిన్నేశ్వరరావు మరిఉ సంఘ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ఉప్పల వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయ సహకారాలు అందించారు.

## ప్రేమసమాజంలో అన్నదానం



చోడవరం, మే 12, ప్రభాతవార్త

గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పుట్టిన రోజు సందర్భంగా కేఎస్ఎన్ఎస్ ఆశీస్సులతో బర్ణ తేజ ఆధ్వర్యంలో చోడవరంలో ప్రేమసమాజం లో అనాధులకు మరియు వృద్ధులకు అన్నదానం మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు మరియు తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గునూరు మల్లునాయుడు, చోడవరం ఇన్‌చార్జి తాతయ్యబాబు, ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. గందవరం మాజీ ప్రెసిడెంట్ పల్లా అర్జున్, బర్ణ తేజ దేవర అప్పలరాజు, ఐటీడీప గోపీనాథ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి జన్మదిన వేడుకలు

పాడేరు, మే 12, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత. మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి జన్మదినం వేడుకలు ఆలయ కమిటీ చైర్‌పర్సన్ పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ తమర్బ నరసింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా అమ్మవారి పేరిట ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారి పుట్టిన రోజు పురష్క రించుకుని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ తమర్బ నరసింగరావు దంపతులు అమ్మవారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకో వడానికి మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వర్తన పిన్నయ్యదొర తదితరులు ఉదయం నుంచే భక్తులు ముఖ్యంగా మహిళలు అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. దీంతో అమ్మవారి ఆలయం ప్రాంగణం అంతా భక్తులతో కోలాహలంగా మారింది. అలాగే అమ్మవారిని దర్శించు కోవడానికి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు, కొట్టగుళ్లి సింహాచలం నాయుడు, ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి తమర్బ ప్రసాదనాయుడు, ఆలయ కమిటీ సభ్యులు ప్రసాదాన్ని పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొట్టగుళ్లి రామారావు, బలరాంమజ్జీ, ఉప్పల వెంకటరత్నం, బాబురావు, బాలన్న మాస్టార్, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, ముకుందరావు, యాదగిరి శ్రీను కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న గీతగోవిందం దర్శకుడు పెట్ల పరశురామ్

పాడేరు, మే 12, ప్రభాతవార్త



ప్రముఖ స్టార్ డైరెక్టర్, నర్సీపట్నం వాస్తవ్యులు బ్లాక్‌బస్టర్ మూవీ గీత గోవిందం దరకృకులు పెట్లా పరశురాం పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా అమ్మవారిని శుక్రవారం కుటుంబసమేతంగా దర్శించు కున్నారు. దీంతో దర్శకుడు పరశురాం కుటుంబ సభ్యులు పేరిట ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించి తీర్థప్రసాదాలను ప్రధాన అర్చకులు సుబ్రమణ్యశర్మ అందజేసారు. పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకున్న సందర్భంగా దర్శకుడుపరశురామ్‌కు ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుళ్లి రామారావు ఆధ్యర్యంలో అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. బాలన్న మాస్టార్, శివరాత్రి శ్రీనివాస్ కుమార్, పూసర్లగోపి, యాదగిరి శ్రీనివాస్‌రావు, కొట్టగుళ్లి రమేష్ నాయుడు, నాగు పాల్గొన్నారు.

## అమ్మవారి ఘనంగా అమ్మవారి పల్లకీ ఊరేగింపు

### ఆలయంలో ప్రత్యేక కుంకుమపూజలు -పల్లకీని మోసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు, మే 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా ఆలయంలో అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు. అమ్మవారి పుట్టిన రోజు సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనానికి వచ్చి అమ్మవారి పేరిట పూజలుచేసారు. శుక్రవారం సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలను ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు, ఆలయకమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుళ్లి సింహాచలంనాయుడు ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి అనంతరం ఉత్సవ విగ్రహాన్ని గుడిలో నుంచిబమటకు తీసీ గుడిచుట్టూ మూడు సార్లు ప్రదర్శనలు చేసి ఉత్సవ విగ్రహం ఊరేగింపు కోసం ఏర్పాటు చేసినపల్లకీలో ఉత్సవ విగ్రహాన్ని పెట్టి పల్లకీని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డాక్టర్ నరసింగరావు, సింహాచలం నాయుడు మోస్తూ పాడేరు పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. భారీ మందుగుండు సామాగ్రి కాల్చుతూ నేలవేషాలు, పలు నృత్య ప్రదర్శనల మధ్య పాడేరు పట్టణంలో ఊరేగింపు నిర్వహించి అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకొని గుడిలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి మత్స్యరాస మణికుమారి, ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కొట్టగుళ్లి సుబ్బారావు, ఉత్సవ కమిటీ ప్రధానకార్యదర్శి తమర్బ ప్రసాదనాయుడు, ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుళ్లి రామారావు బాలన్న మాస్టార్, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, యాదగిరి శ్రీనివాస్‌రావు, దోకుపర్తి అప్పలరాజు(మూర్తి)కొట్టగుళ్లి రమేష్‌నాయుడు, ఉప్పల వెంకటరత్నం, పాడేరు వైస్ ఎంపిపి గంగపూజారి శివకుమార్, సభ్యులు రాజబాబు, బాబురావు, బలరామ్ మజ్జీ, కురుసా ఉమామహేశ్వర రావు, బిఎస్ఆర్ రాంబాబు, ముకుందరావు, సురేష్, మాగాపు సత్యమోహన్, శ్రీను, ఇమ్మిడిగశెట్టి అనీల్‌కుమార్, సల్లా రామకృష్ణ, సాధనాల ఈశ్వరమ్మ, నాగు ఆటో అప్పలరాజు, బోనంగి రమణ, అల్లాడ నాగేష్, గబ్బాడ సింహాచలం, నర్సయ్య తదితరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎస్ఆర్‌డిజీ పాఠశాల విద్యార్థులు

గాజువాక, మే12, ప్రభాతవార్త



శుక్రవారం విడుదల అయిన సీబీఎస్ఈ 2022-23 విద్యా సంవత్సరం పదవతరగతి ఫలితాలలో ఎస్ఆర్‌డిజీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. మార్చి-ఎప్రిల్ నెలలోని నిర్వహించబడిన సీబీఎస్ఈ పదవతరగతి పరిక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన వి.కలీష్(477), డి.హిమబిందు(470), అనురాగ్‌కుమార్(464), వి.ప్రణవి(464), సందీప్‌కుమార్ (463) మార్కులను సాధించి తమ ప్రతిభను చాటారు. 500మార్కులకు గానూ 400మార్కులు అంతకు పైబడి 26మంది విద్యార్థులు మార్కులు సాధించారు. ఇంతటి గొప్ప విజయాన్ని సాధించిన విద్యార్ధిని విద్యార్థులందరికీ ఎస్ఆర్‌డిజీ పాఠశాల డిప్యూటీ జనరల్ మేనేజర్ మోహన్‌రెడ్డి, జోనల్ ఇంచార్జి శివకిరణ్, పాఠశాల ప్రిన్సిపాల్ గౌరీ చంద్రశేఖర్, విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకి చేరిన క్వారీ వ్యతిరేక రైతుల నిరసన

మాకవరపాలెం మే 12 ప్రభాతవార్త



జి.వెంకటాపురం సమీప నల్లపిక్క క్వారీ వద్ద చుట్టుప్రక్కల రైతుల చేపట్టిన నిరసన దీక్ష మూవడరోజు కొనసాగింది. ఈమేరకు శుక్రవారం మండలంలో కోడూరు రెవిన్యూ పరిదిలో 332 సర్వేనెంబరులో మంజూరయిన నల్లపిక్క క్వారీ అనుమతులు రద్దు చేయాలంటూ రైతులు నిరసన తెలుపుతున్నారు. ఈమేరకు నిరసన తెలుపుతున్న రైతులను శుక్రవారం మండల బిజెపి నాయకులు అగిగర్ల రాంబాబు గణేష్ తదితరులు మత సంఘీభావం తెలిపారు. క్వారీ చుట్టు ప్రక్కల రైతుల చేస్తున్న నిరసనకు ప్రభుత్వం స్పంధించి క్వారీ రద్దుచేయాలని అయన డిమాండ్ చేసారు. కార్యక్రమంలో క్వారీ చుట్టు ప్రక్కల రైతులు పాల్గోన్నారు.

## జిల్లా స్థాయి అధికారుల సమన్వయ సమావేశం



పీఎం పాలెం, మే 12, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారుల సమన్వయ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంనందు విశాఖపట్నంలో జరిగింది. ఈ సమావేశంలో డా.పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో గల వివిధ ప్రదేశాలలో అర్బన్ రూరల్‌గా డివిజన్ చేసుకుని నీటి నిల్వలు లేకుండా చూడాలని, మలేరియా, డెంగ్యూ రాకుండా చూడాలని, జోనల్ కమిషనర్ ద్వారా ఎఎంఒలను, ఎంపిహెచ్ఈఓ, ఎంపిహెచ్ఎస్, ఇతర మలేరియా పర్యవేక్షకులద్వారా, జీవీఎంసీ బయాలజిస్ట్, పంచాయితీ వారి సహకారంతో డెంగ్యూ, మలేరియా కేసులు రాకుండా యాంటీ లార్వా స్ప్రేయింగ్ చేయాలని, డ్రైనేజీలు, నీటినిల్వలు లేకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ రోజులవారి షెడ్యూల్ పాటించాలని, ప్రైవేటు ఆసుపత్రుల సమన్వయంతో ఇతర శాఖలతో విధులను నిర్వర్తించాలని తెలిపారు. ఐఎంఎ ప్రతినిధి డా.మురళీమోహన్, మణి, బి.నాగేశ్వరరావు, ఇతర శాఖాల ప్రతినిధులు పంచాయితీశాఖ, జీవీఎంసీ సిబ్బంది, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ మార్చండి... ప్రమాదాలు జరుగుతున్నాయి...

నక్కపల్లి, మే 12, ప్రభాతవార్త



మండలంలో అమలాపురం గ్రామం సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే ముందస్తుగా ట్రాన్స్‌ఫార్మర్ మార్చకపోతే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని జనసేన పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం విద్యుత్ షాక్‌కు గురై ఒక మేక పిల్ల చనిపోయిందని గతంలో కూడా చనిపోయిందని, ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆనుకొని ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారని దీన్ని దృష్టిలో ఉంచుకుని మార్పు చేయాలని జనసేన పార్టీ నాయకులు చింతకాయల శ్రీనివాస్, గోసల సురేష్‌లు కోరారు.

## జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

### గృహనిర్మాణాల లబ్ధిదారులతో ముఖాముఖి... జెట్టీ నిర్మాణ స్థల పరిశీలన -పలు విషయాలు వివరించిన మత్స్యకారులు

నక్కపల్లి, మే 12, ప్రభాతవార్త



మండలంలో పెదతీనార్ల, దొండవాక, రాజయ్యపేట మత్స్యకార ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి పెద్ద ఎత్తున శుక్రవారం ఉదయం పర్యటించారు. ముందుగా కలెక్టర్ మండలంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న భూముల రీ సర్వేని క్షుణ్ణంగా పరిశీలించారు. తహశీల్దార్ నీరజా, డిటి అశోక్, ఆర్ఇ శివ, సర్వేయర్ మూర్తి, సర్వే బృందం, వీఆర్వోలు గ్రామాల వారీగా సర్వే అయిన వివరాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం రాజయ్యపేట దొండవాక మధ్యలో ఉన్న సముద్ర తీరంలో జెట్టీకి సంబంధించిన స్థల సేకరణ విషయమై పరిశీలించి అక్కడున్న ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులతో చర్చించారు. జెట్టీ నిర్మాణం వలన ఈ ప్రాంతంలో మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతుందని వలసలు నిర్మూలమవుతాయని జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావు, సర్పంచ్ మైలపల్లి శ్రీనులతో పాటు పలువురు మత్స్యకారులు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. గతంలో స్థల సేకరణ అనుకూలమైన ప్రదేశానికి సంబంధించిన వివరాలు జెడీ లక్ష్మణరావు వివరించారు. స్థలానికి సంబంధించి తహశీల్దార్ నీరజా సమక్షంలో వీఆర్వో కొప్పిశెట్టి చిట్టిబాబు తెలియజేశారు. విస్తీర్ణం, దాని హద్దు, ప్రాంతంలో ఎంతమంది వేట చేస్తారు అనేది తెలియ జేశారు. పెదతీనార్ల, గ్రామంలో జగనన్న గృహనిర్మాణాలు విషయమై లబ్ధిదారులతో ముఖాముఖిగా మాట్లాడారు. త్వరితగతంగా గృహనిర్మాణాలు పూర్తి చేయాలని, బిల్లు, ఇతర విషయాలు లబ్ధిదారులకు అందేటట్లు చూడాలని ఆదేశించారు. సర్పంచ్ శ్రీను, ఎంపీటీసీ మేరుగు నాగేశ్వరరావులతో పాటు, బొందుదేవుడు, కొర్లయ్యలు గృహనిర్మాణ లబ్ధిదారులకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. అనంతరం నాడు నేడు పనులను పరిశీలించారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు ఇండ్ల నిర్మాణాలు వివరంగా తెలియజేయగా లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ప్రత్యేకాధికారి రమామణి, ఇవో ఆర్టీ వెంకటనారాయణ, హౌసింగ్ డిఇ, ఏఇలు రాజు, కృష్ణ, ఎంఇవో డివిడి ప్రసాదు, నాడు-నేడు ఎఇ ప్రసాదులతో పాటు పలువురు కార్యదర్శి సత్యనారాయణ, పివిపి రాజశేఖర్‌లు ఉన్నారు.



## గంభీరంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి



పీఎం పాలెం, మే 12, ప్రభాతవార్త

డా.పి.జగదీశ్వరరావు జిలా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల గంభీరము గ్రామంలో గల విలేజ్ హెల్త్ క్లినిక్‌ను సందర్శించి అక్కడ గల సిహెచ్ఓ, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం, ఎబిహెచ్ఎ కార్యకర్తల విధులను సమీక్షించి, పలు సూచనలు చేశారు. కుటుంబ డాక్టర్ విధానం సమీక్షించారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు డ్రైడే ఫ్రైడే నిర్వహించారు. ప్రతీ శుక్రవారం ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు తొలగించాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధిపతి డా.పి. జగదీశ్వరరావు విశాఖపట్నం వారు తెలిపారు. నీటి నిల్వలు పేరుకుపోవడం వలన, దోమల ఉత్పత్తికి ఆవాసాలుగా మారుతున్నాయన్నారు. దాని ద్వారా మలేరియా, డేంగ్యూ వ్యాధి కలగ జేసే దోమలు అభివృద్ధి చెందుతాయని, నీరు నిల్వలు లేకుండా చూసుకోవాలని స్థానిక ప్రజలకు, ఆరోగ్య సిబ్బందికి, అవగాహన కలుగజేశారు. డా.రమారెడ్డి, శశిభూషణం, స్థానిక వైద్యులు, సిబ్బంది, నాగభూషణం, గోవిందు పాల్గొన్నారు.

## నాటుసారా పట్టివేత

పాడేరు, మే12, ప్రభాతవార్త



హుకుంపేట మండలం, కామయ్యపేట జంక్షన్ వద్ద శుక్రవారం సాయంత్రం ఎస్ఈబీ స్టేషన్, పాడేరులో ఈఐ తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ నిర్వహించగా ఏపీ 31టిసి 1881లో నాటుసారాయిని పాడేరు తరలిస్తున్న ఇద్దరు ఆసామీలు వద్దనుంచి 10 సారాయి మూటలను పట్టుకోవడం జరిగిందని ఒక్కొక్క మూటలో 40 లీటర్ల సారాయి ఉందని, మొత్తంగా 400 లీటర్ల నాటుసారాయిని పట్టుకున్నామని అయితే ఆసామీలిద్దరు ఆటోనుంచి దూకి పారిపోయారని, వారు పాడేరు మండలం వారిగా గుర్తించడం జరిగిందని త్వరలో వారిని అదుపులోకి తీసుకుంటామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

## ఘనంగా మార్గాన్ని భరత్‌రామ్ జన్మదిన వేడుకలు



గాజువాక, మే 12, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర సర్దార్ గౌతు లచ్చన్న గీతకులాల యువజన సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఏకుల వెంకటేశ్ గౌడ్, శ్రీమతి అఖిల దంపతులు నేతృత్వంలో ఉడాకాలనీ తన నివాసమందు రాజమండ్రి పార్లమెంటు సభ్యులు, వైసీపీ పార్లమెంటరీ ఛీఫ్ విప్ మార్గాన్ని భరత్‌రామ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక శాసన సభ్యులు తిప్పల ఆనగిరెడ్డి హాజరయి తొలుత కేక్ కటింగ్ చేసి మీడియా ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధ మహిళలకు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. అందరికీ మిఠాయిలు పంచి పెట్టినారు. మార్గాన్ని భరత్‌రామ్ ఎంతో భవిష్యత్తున్న నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో నెల్లి అప్పలరాజు, జెర్రిపోతుల గోవిందరావు, చుక్క ఈశ్వరరావు, ఓనం నాగేశ్వరరావు, చప్పిడి నాగరాజు, ఏకుల సూర్యప్రకాశ్, జెర్రిపోతుల సురేష్‌రావు, పెనుమల్లు ప్రకాశ్‌రెడ్డి, నడిమింటి మాధురి, ఈశ్వరమ్మ, లక్ష్మీ, పార్వతమ్మ అధిక సంఖ్యలో నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## నాతయ్యపాలెంలో స్వచ్ఛసర్వేక్షన్ కార్యక్రమం

గాజువాక, మే 12, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెంలో స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా ఆర్ఙీబీ కాంపెయిన్ జరిగింది. కార్యక్రమంలో ఏడీసీ సన్యాసిరావు, జోనల్ కమిషనర్ సింహాచలం, ఏఎంఎస్ఓ కిరణ్‌కుమార్, మలేరియా ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ అమర్నాథ్, శానిటరీ సిబ్బంది ప్రజల భాగస్వామ్యంతో ఫ్రైడేడ్రైడేలో భాగంగా మలేరియా, డెంగ్యూ జ్వరాల పై అవగాహన తడి-పొడి చెత్త ప్రమాదకరమైన చెత్త విభజించి శానిటరీ సిబ్బందికి అందిచవల్సిందని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వాడవద్దని అధికారులు ప్రజలకు తెలియజేశారు.

## చుక్కల భూముల చిక్కులకు శాశ్వత పరిష్కారం

5వ పేజీ తరువాయి

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రికార్డు సమయంలో పరిహారం అందజేసిందని విజయసాయిరెడ్డి అన్నారు. కేవలం 5రోజుల్లోనే పరిహారం అందించి ఇది రైతన్నల ప్రభుత్వమని మరోమారు నిరూపించబడిందని అన్నారు.

**కేచ్ ది రైన్ ప్రచారం పెద్దఎత్తున నిర్వహించాలి:**

నీటి కొరతను అధిగమించేందుకు రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి సేకరణ చర్యలు పెద్దఎత్తున చేపట్టాలని విజయసాయిరెడ్డి అన్నారు. రానున్న జూన్ నుంచి వర్షాకాలం కావడంతో వర్షపునీరు వృథా కానీయకుండా నీటిని నిల్వ చేసే అన్ని రకాల చర్యలు చేపట్టాలని కోరారు. కేచ్ ది రైన్ ప్రచారం గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ పెద్ద ఎత్తున చేపట్టాలని కోరారు.

**డిజిటల్ కామర్స్ ఓపెన్ నెట్ వర్క్ ప్రారంభం విప్లవాత్మకం**

ప్రధాని మోడీ ప్రారంభించిన డిజిటల్ కామర్స్ ఓపెన్ నెట్ వర్క్ విప్లవాత్మకమని విజయసాయిరెడ్డి అన్నారు. ఓఎన్ డీసీతో దిగ్గజ ఈకామర్స్‌ల ఏకచక్రాదిపతత్యానికి కళ్లెం పడుతుందని చిన్న చిన్న వర్తకులు దర్డ్ పార్టీ అప్లికేషన్ లేకుండా తమ వాణిజ్య కార్యకలాపాలు స్వేచ్ఛగా కొనసాగించుకోవచ్చని ఆయన అన్నారు.

## పవర్ స్టార్ కాదు... ప్యాకేజీ స్టార్

5వ పేజీ తరువాయి..

మరో సారి చెప్పు చూపించాడని ఇప్పుడేం చూపిస్తాడని అన్నారు. ఇప్పుడు ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తఉల ఆయనకు చెప్పులు చూపించాలని రాజకీయంగా పూర్తిగా సిగ్గు శరం వదిలేసి బట్టలొదిలేశాడని ఎవరేమనుకున్నా పర్లేదు... నేను చంద్రబాబుకు అమ్ముడుపోతానని తేటతెల్లం చేశాడన్నారు. ఇంకా ఎవరైనా అపోహలేమైనా ఉన్నాయా ఏమోనని నిన్నా, ఇవాళ నివృత్తి చేశాడని ఆయన ఎద్దేవా చేశారు.

**మళ్లీ చిత్తుచిత్తుగా ఓడితే వచ్చే జనం కూడా రారనే భయంతో బాబు చెంతకీ....**

140 స్థానాల్లో 2019లో పోటీ చేస్తే సుమారు 120 స్థానాల్లో డిపాజిట్లు కూడా రాలేదని... లింగులింగుమంటూ ఒకచోట గెలిచాడని తాను పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయాడని అప్పట్లో ఆయన ఓటింగ్ పర్సంటేజ్ 6.9 శాతం మాత్రమే వచ్చిందన్నారు. రేపు ఒంటరిగా పోటీ చేస్తే తన బలం ఏంటో తెలిసిపోతుందని మళ్లీ చిత్తుచిత్తుగా ఓడితే వచ్చే జనం కూడా రాకుండా పోతారనే భయంతో ఉన్నాడని అందుకే చంద్రబాబు ఓటమిలో తన ఓటమిని కూడా కలిపిస్తే చంద్రబాబు వల్ల ఓడిపోయామని చెప్పుకోవచ్చని భావించాడన్నారు. ఓ పక్క సాకు వెతుకున్నాడని.. మరో పక్క నుంచి సర్దేశాడని... చంద్రబాబు ఎంత ఇచ్చాడనేది పవన్‌కళ్యాణ్ సమాధానం చెప్పాలని సినిమాలో నటిస్తే మీకు ఎంతిస్తారో చెప్పావు కదా.... అలానే చంద్రబాబు ఎంతిచ్చాడో కూడా చెప్పాలన్నారు.

## ఇంటర్నేషనల్ నర్సస్ డే సెలబ్రేషన్స్ డే ముగింపు కార్యక్రమం

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

గతవారం రోజులుగా జరుగుతున్న ఇంటర్నేషనల్ నర్సిస్ వీక్ శుక్రవారం ఇంటర్నేషనల్ డేతో ముగిశాయి. జ ఇంటర్నేషనల్ నర్సస్ డే ప్రతీ సంవత్సరం మే 12న మోడ్రన్ నర్సంగ్‌కు ఆధ్యురాలు అయిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినమునన పురస్కరించుకొని జరపబడుతుంది ఈ సంవత్సరం అంతర్జాతీయ నర్సుల దినోత్సవము ఆంధ్రా యూనివర్సిటీ సర్. సి. ఆర్ రెడ్డి కాన్వొకేషనల్ హాలులో జరిగాయి. ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ నర్సడే కు తిరుమల తిరుపతి దేవస్థానముల చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సులు సమాజానికి చేసే సేవా ఎంతో కొనియాడదగినది అని ప్రశంసించారు. నర్సింగ్ వృత్తిలో అంతర్జాతీయంగా జాతీయ ంగా భారత సంస్కృతికి చెందిన నర్సులే ఎక్కువగా ఉన్నారనా న్నరు. నర్సులు వైద్య వృత్తిలో ఉన్న వారి కొరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి అయిన ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి పాల్గొని మాట్లాడుతూ తమ పిల్లలను నర్సింగ్ చదువు చదివిస్తున్నా తల్లిదండ్రులు ఎంతో గర్వించదగిన పనిచేశారు. నర్సులు తల్లిగా, చెల్లిగా, అక్కలా, స్నేహితురాలుగా వైద్య సేవ చేస్తున్నారు అని అభినందించారు. అనంతరం మాజీ ఎంఎల్ఇ డా.యస్ ఎ రహమాన్ అంతర్జాతీయ నర్సుల దినోత్సవమును పురష్కరించుకొని నర్సులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు వైయస్ఆర్‌సిపి విశాఖ నగర అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సీనియర్ న్యాయవాది గొల్లా జయప్రకాష్‌బాబు, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజి ప్రిన్సిపాల్ సత్యవల్లి, సంషేర్ బేగం ప్రైవేటు నర్సింగ్ సంస్థల మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్‌ల్లు భోదన, భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ నర్సింగ్ ఇనిస్టిట్యూషన్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా.సునీతారెడ్డిం, సెక్రటరీ సునీల్ ట్రెజరర్ లక్ష్మి నరసింహం తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి, పన్నెండవ తరగతి ఫలితాల్లో...

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

సి.బి.యస్.ఇ పన్నెండవ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విశాఖ విద్యార్థులు మరోసారి 487 మరియు 475 మార్కులతో ప్రభంజనం సృష్టించారు. పదవ తరగతిలో 261 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా బి హేమామాధురి (467/500), ఎస్. అబ్రహ్మామ్ (486/500), జ్యాయ్ జయంత్ పటేల్ (482/500), ఎం.సాయి చరణ్‌గుప్తా (481/500) బెహరా సాయిప్రణయ్ పట్నాయక్ (480/500) మార్కులు సాధించారు. 48మంది విద్యార్థులు 90శాతం పైగా మార్కులు సాధించారు. పన్నెండవ తరగతిలో 58మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా ఆదిత్య (475)ఆమోదిని కస్తురి (470) మెహిలి సే న్హాసాత్విక, (469), బి అక్షితవల్లి (452), దిపాక్‌రామ్ బిడసార (448), రోనక్ శర్మ (447), మార్కులు సాధించారు. 6మంది విద్యార్థులు 90శాతం పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాలను డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ అభినందించారు.

## జింజర్... జిగేల్

5వ పేజీ తరువాయి

వస్తుందని అల్లం అవసరార్దులు అంటున్నారు. కర్నాటకప్రాంతం నుంచి వచ్చే అల్లం ధరలు పట్ల మార్కెట్‌లో అమ్మకందారులు పెదవివిరుస్తున్నారు. అన్నిరకాల కూరగాయలతో పాటు అల్లంకూడా తప్పనిసరిగా అమ్మకాలకు అధికరేట్లకు కొనుగోలు చేస్తున్నామని అయితే నాణ్యమైన అల్లం అలాగే పొట్టుతీసిన అల్లం నిల్వ ఉండేపరిస్థితులు ఉండవని ఎప్పటికప్పుడు అల్లంను విక్రయిం చేయలేకుంటున్నారు. కొన్ని ప్రాంతాలలో ఏజన్సీనుండి అల్లం దిగుమతిచేస్తూ అమ్మకాలు చేపడుతున్నారు. కొత్తఅల్లం సాగు వచ్చేంతవరకూ పాతఅల్లం ధరలు అధికంగానే ఉంటాయని కొత్తఅల్లం రాగానే ధరలు తగ్గుముఖంపట్టే అవకాశాలు ఉండవచ్చునని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉండగా కూరగాయలధరలు కూడా కాస్తధరలపైనే సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు. ఉల్లిధరలు ప్రస్తుతం కిలో 25రూ కాస్తంత ఊరట కలిగిస్తున్నప్పటికీ మిగతా కాయకూరలు ధరలు అధికంగానే ఉన్నాయి. గతంలో కిలోరూ 30రూ ఉండే బీరకాయలు ప్రస్తుతం 50రూ ఉన్నాయి, క్యాప్సికమ్ కిలో రూ80 ఉండగా బంగాళాదుంపలు నాణ్యమైనవి కిలో రూ30, వంకాయలు కిలో రూ25, క్యారెట్ కిలో 35, బీట్‌రూట్ కిలో రూ40గా ప్రస్తుతం మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నాయి. టమోటా ధరలు ప్రస్తుతం సైలెంట్‌గా కిలో20రూ ఉన్నాయి. కూరగాయలు ఆకుకూరల ధరలు కాస్తంత అటూ ఇటూగా ఉన్నప్పటికీ పెరిగిన అల్లం ధరలు మాత్రం ఇబ్బందికరంగానే ఉన్నట్లు కొనుగోలుదారులు అంటున్నారు.

# ఉప్పుటేరులో మట్టి తీయండి

నక్కపల్లి, మే 12, ప్రభాతవార్త

మండలంలోని రాజయ్యపేట మత్స్యకారులకు మట్టు ప్రక్కల ఆనుకొని వున్న దొండవాక, పెదతీనర్ల, గ్రామాల వరకే వేట లేని సమయంలో జీవనోపాధి మార్గమైన ఉప్పుటేరును అభివృద్ధి చేయాలని, సర్వే నెం. 291లో 400 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ ఉప్పుటేరు ఉందని, పూడిక తీయిస్తే వర్షపు నీరు నిల్వ ఉండేందుకు అవకాశం ఉంటుందని, సముద్ర తీరంలోని షిపింగ్ జెట్టి నిర్మించాలని గ్రామంలో సభిభాగం ఉన్న ఫారెస్టు భూముల్లో నిరుపేదలు ఇల్లు కట్టుకునేందుకు అనుమతి కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రవిసుభాష్‌కు సీపీఎం, మత్స్యకార నాయకులు విన్నవించుకున్నారు. నక్కపల్లి మండలంలో భూముల రీ సర్వే విభాగాన్ని పరిశీలించేందుకు వచ్చిన ఆయనకు మార్గ మధ్యలో కలెక్టర్‌ను జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, సర్పంచ్ కమారెడు పిక్కి కామేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ తాతీయులు, ఎంపీటీసీ కమారెడు సత్తియ్య, గోసల సోమేశ్వరరావు, వాసుపల్లి నూకరాజు, పిక్కి గంగారావు, మైలపల్లి మహేష్ బాబు, చేపల సోమేశ్వరరావు, మైలపల్లి జాన్, వాసుపల్లి శివ, సిపిఎం జిల్లా నాయకులు ఎం.అప్పలరాజులు కలిసిన పలు సమస్యలు ఆయన దృష్టిలో ఉంచారు. మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసే ఔషధ పరిశ్రమ అదనపు పైపులైన్లు నిర్మాణం నిలుపుదల చేయాలని కొన్ని నెలలుగా పోరాటం చేస్తున్నాము, ట్రిబునల్‌కు వెళ్లామని కాని ఇంతవరకు స్పష్టమైన హామీ ప్రభుత్వం నుండి రాలేదని వివరించారు. వేట లేక వలసలు పోతున్నామని, గ్రామాల్లో ఖాళీ అయిపోతున్నాయని మత్స్యకారులు పైపులైన్లు నిలుపుదల చేసి న్యాయం చేయాలని కోరారు. ఉప్పుటేరులో మట్టి తీయడం వలన నీరు నిల్వ ఉండి చేపలు పట్టుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు ఏర్పడుతుందని వివరించారు. మత్స్యకారుల సమస్యలను కుణ్ణంగా విన్న కలెక్టర్ రవిసుభాష్, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు మత్స్యకార జెడి లక్ష్మణరావు ఉన్నారు.

## సరిగమప ఛాంపియన్‌షిప్ గ్రాండ్ ఫినాలే

ఆరిలోవ, మే 12, ప్రభాతవార్త

సంగీత ప్రయాణంలో 14వ సీజన్ ప్రారంభమైన సరిగమప ఛాంపియన్ షిప్ తుదిపోరుకు సిద్ధమైంది. ఈ ఆదివారం జీ తెలుగులో పై 14వ ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్ షిప్ గ్రాండ్ ఫినాలేలో విజేతలెవరో తెలియనున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ ఎపిసోడ్‌కు ముఖ్యఅతిథిగా సంగీత దర్శకుడు మెలొడి బ్రహ్మ మణిశర్మతో పాటు అల్లరి నరేష్ ఇంకీ సినీ పాంకీ పాటు పాడి సవ్వలు పూయించనున్నారు. వ్యాఖ్యాతలుగా వతున్నచే పాటలతో సాగే ఈ సంగ్రామంలో విజేతలుగా నిలిచిన సరిగమ ఛాంపియన్ షిప్ టైటిల్ విన్నర్ల్‌ను మణిశర్మ ప్రకటించనున్నట్లు మీడియా ప్రతినిధి తెలిపారు.

## ప్రజల పక్షాన భారత రాజ్యాంగం



**జిఓ నెంబర్ 1 రద్దుపై స్పందించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**

భీమునిపట్నం, మే 12, ప్రభాత వార్త

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ రచించిన ప్రజా రాజ్యాంగం గెలిచిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కాలని వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబర్ 1 ని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసిందని గంటా నూకరాజు గుర్తుచేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గరనుండి ప్రజా వ్యతిరేక పాలనకు శ్రీకారం చుట్టారని చెప్పడానికి ఈ తీర్పే రుజువని అన్నారు. రాజ్యాంగ బద్ధంగా ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు నిరసనలు తెలియజేయవచ్చని, వారి హక్కులను కాలరాసే అధికారం ఎవరికీ లేదని హైకోర్టు వ్యాఖ్యానించాడం ధర్మపోరాటం గెలిచిందని అన్నారు. ఇప్పటికైనా వైసిపీ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు స్వస్తి పలకాలని అన్నారు. ఈమధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు ఇద్దరు ఐఎఎస్ అధికారులకు హై కోర్టు శిక్ష వేసిన సంగతి ముఖ్యమంత్రి గమనించాలని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు ఉన్నత అధికారులు బలవుతున్నారన్న సంగతి మరచిపోకూడదని అన్నారు. డా. అంబేద్కర్ భారత దేశానికి మంచి భవిష్యత్ ఇవ్వాలని, ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కల్పించాలన్న లక్ష్యంతో అపురూపమైన దాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ఏ ముఖ్యమంత్రి కూడా రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోలేదని, నేడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని చెప్పారు. ర్యాలీలు, సభలు, సమావేశాలు, నిరసనలు చేయడం ప్రజా హక్కని, అది వారి జీవన సమస్య అని అన్నారు. ప్రభుత్వాలు తప్పులు చేస్తుంటే ప్రజలు చూస్తూ ఊరుకుంటారా? అని ధర్మాసనం తీర్పు ఇవ్వడం, జిఓ నెంబర్ 1ని కొట్టివేయడం ప్రజల గెలుపని గంటా నూకరాజు అన్నారు.

## కలెక్టర్ ప్రశంసలు పొందిన భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి

**కె.ఏ. బాలామణి మరియు పదో తరగతి విద్యార్థులు**

భీమునిపట్నం, మే 12, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లాలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యున్నత (570కి పైగా మార్కులు సాధించిన) ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున మొత్తం 62 మంది విద్యార్థులను అభినందిస్తూ విందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 62 మందిలో ఎక్కువమంది 25 భీమునిపట్నానికి చెందిన విద్యార్థులు కావడం గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళతో పాటు, డిప్యూటీ విద్యాశాఖాధికారి గౌరీ శంకర్, ఏపీసి, ఇతర ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను, విద్యార్థులను అభినందించారు. ప్రతిభ చూపిన భీముని పట్నానికి చెందిన ఏపీఆర్ఎస్ నుండి 17 మంది విద్యార్థులను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టివలస (బాలుర) నుండి ఇద్దరు విద్యార్థులను లక్ష్మీపురం పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులను, అన్నవరం పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులను, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నుండి ఒకరిని అభినందిస్తూ ధృవపత్రాలు, మెడల్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోనే ఎక్కువ మంది ప్రతిభ చూపిన విద్యార్థులు ఉన్న భీమునిపట్నం మండల విద్యాశాఖాధికారిణి కె.ఎ.బాలామణిని, ఏపీఆర్ఎస్ ప్రిన్సిపల్ మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను అభినందించారు.

## యూ.ఎఫ్.ఆర్.టి ఐ నూతన కార్యవర్గం ఎన్నిక



కోటఉరట్ల మే 12 ప్రభాతవార్త

మండలంలో తంగేడు చెరుకు కాటా సమీపంలో ఓ సమావేశ మందిరంలో యూ.ఎఫ్.ఆర్.టిఐ కార్యకర్తల సమావేశం జరిగింది.సమావేశం అనంతరం ముఖ్య అతిధిగా పాల్గొన్న అనకాపల్లి జిల్లా కన్వీనర్ బి.వి.వి.సత్యనారాయణ, నక్కపల్లి మండల కన్వీనర్ పొలినాటి వీరబాబు, ఎస్ రాయవరం కో కన్వీనరా సుశివ, చిరంజీవిల ఆధ్వర్యంలో యూ.ఎఫ్.ఆర్.టి.ఐ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కన్వీనర్ సత్యనారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం అన్నారు. ఈ ఆయుధాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతీ గ్రామంలోనూ ఆర్.టి.ఐ కార్యకర్తలు ఉండాలనేది యూ.ఎఫ్.ఆర్.టి.ఐ ముఖ్యఉద్దేశ్యం అని పేర్కొన్నారు. అనంతరం నక్కపల్లి కన్వీనర్ పొలినాటి వీరబాబు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 లో వచ్చిందన్నారు. నేటికి 18 సంవత్సరాలు అయినప్పటికీ ప్రజలకు సమాచార హక్కు చట్టం పై అవగాహన లేకపోవడం దురదృష్టకరం అన్నారు. ప్రతీఒక్కరికి ఆర్.టి.ఐ పై అవగాహన ఉండాలన్నారు. అంతకుముందు ఎస్.రాయవరం కో కన్వీనర్ గొలుసు శివ, ఆర్.టి.ఐ గురించి సభ్యులకు వివరించారు.అనంతరం కోట ఉరట్ల మండలం యూ.ఎఫ్.ఆర్.టి ఐ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కోట ఉరట్ల మండల కన్వీనర్‌గా చౌడువాడ గ్రామానికి చెందిన గొర్లి రాఘవులును, కే.తంగేడు గ్రామానికి చెందిన గోవింద నాయుడు, కైలాసపట్నం గ్రామానికి చెందిన సేనాపతి కృష్ణలను కో కన్వీనర్ గా మరో 5 గురు సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం యూ.ఎఫ్.ఆర్.టి.ఐ తరపున కోట ఉరట్ల మండలం, ఆర్.టి.ఐ కార్యకర్తల కు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులతో పాటు, కోట ఉరట్ల సభ్యులు బవిరి శెట్టి వరహాలరావు, గుడివాడ సురేష్, సేనాపతి శ్రీను ,రాచపతి నూకు నాయుడు పాల్గొన్నారు.

## గ్రేటర్ 5వ వార్డులో

**జోరుగా సాగుతున్న అభివృద్ధి పనులు**

పి.ఎం.పాలెం, మే 12 ప్రభాతవార్త



కొండవాలు ప్రాంతాలప్రాంతాల అభివృద్ధికి కార్పొరేషన్ ప్రత్యేక దృష్టి సారించినట్లు టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు తెలిపారు. గ్రేటర్ 5వ వార్డులో లోని వివేకానంద కాలనీ, ముత్యాలమ్మ కాలనీ పరిసర ప్రాంతాల్లో జోరుగా సాగుతున్న అభివృద్ధి పనులను లక్ష్మణరావు పరిశీలించారు. స్థానికంగా నెలకొన్న పలు ఇబ్బందులను స్థానిక ప్రజలతో చర్చించి అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా సమన్వయపరిచారు. స్థానిక వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత చొరవతో కార్పొరేషన్ ఇక్కడ అభివృద్ధి పనులకు కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసిందని లక్ష్మణరావు చెప్పారు. ఇంటికి మంచినీటి కొళాయి, అదనపు విద్యుత్ స్తంభాలు, ఏర్పాటు వంటి కార్పొరేషన్ చేపడుతుందని వివరించారు. మంచినీటి కొళాయి కనెక్షన్ కు అడ్డంకిగా మారిన ఇంటి పన్నుల ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించేందుకు జీవీఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తోపాటు నగర మేయర్ తదితరులకు కాలనీ వాసుల తరపున లక్ష్మణరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి ఈగల రవికుమార్, ఉపాధ్యక్షులు వియ్యపు నాయుడు, మెకానిక్ శేఖర్, జగదీష్ పాల్గొన్నారు.

## ఏసిపి శ్రీ. రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన పాస్టర్లు, సువార్తీకులు



పి.ఎం. పాలెం, మే 12 ప్రభాతవార్త

పీ.ఎం. పాలెం పోలీస్ స్టేషన్ నందు నూతనంగా నియమితులయ్యిన ఏసిపి రెడ్డిని 5,6,7 వార్డుల్లో ఉండబడే పాస్టర్లు, సువార్తీకులు మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. క్రైస్తవుల పరిశుద్ద గ్రంధములో వాక్యములు చదివారు. అనంతరం పాస్టర్లు అందరూ ఏసిపికి ప్రార్ధన చేసి ఆశీర్వదించారు. అనంతరం, పుష్పగుచ్ఛాలు తో అందరూ అభినందించగా, ఏసిపి రెడ్డిని రాజధాని పాస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రేమ్ తరంగ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పీ.ఎం. 15 పాయింట్ ప్రోగ్రాం మెంబర్ డానియల్ శ్యామ్, ఏడీఎఫ్ అద్యక్ష్యులు జేమ్స్ వి.కుంపట్ల భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, తాతపూడి పదీప్ కుమార్ కూడా ఎసిబి గారికి దుష్ శాలువాతో సత్కరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో పబ్లిక్ వార్త వ్యవస్థాపకులు పాస్టర్ పి.లోకేష్, పాస్టర్ ప్రభాకర్ రావు వుడా కాలనీ, పాస్టర్ జాన్ వెస్లీ, పాస్టర్ అబెడ్నెగో, పాస్టర్ సంజీవయ్య, పాస్టర్ దాను, పాస్టర్ జాన్ మేరీ, పాస్టర్ సామ్యూల్ సాంబ, పాస్టర్ జీ.జయరాజు, పాస్టర్ బర్ణబాస్ పట్నాయక్ వాంబే కాలనీ, పాస్టర్ చింతాడ జాన్ సుదర్శన్, పాస్టర్ బాలరాజు డేవిడ్, పాస్టర్ జాన్, పాస్టర్ నవీన్ రత్న, పాస్టర్ గంగుల జాన్సన్, పాస్టర్ గోగుల మోహన్ రావు, పాస్టర్ పాస్టర్ జాకబ్ డానియల్, పాస్టర్ ఎల్ పీటర్ కే2 కాలనీ, పాస్టర్ విజయ్, పాస్టర్ సుందర్, పాస్టర్ గండి సంజీవ రావు, అమరావతి కాలనీ, తదితరులు పాల్గొన్నారు.

## టాటా టీ గోల్డ్ మై టర్న్ టు కేర్

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

మాతృదినతసవ వేళ ఆ మాతృప్రేమకు నివాళులర్పించేందుకు టాటా టీ యొక్క నైవిధ్యమైన ఫోర్ట్ ఫోలియోకు చెందిన మై టుర్న్ టు కేర్ అంటూ నూతన ప్రచారం ప్రారంభించింది. దీనిలో భాగంగా వినియోగదారులు తమ తల్లితో కలిసి ఉన్న చిత్రంతో కూడిన టాటాటీ గోల్డ్ కేర్‌ప్యాక్‌ను ప్రత్యేకంగా తీర్చిదిదిద ఆ వినియోగదారులకు అందించనుంది. ఈ బ్రాండ్ వేయి మంది వినియోగదారులకు వేయి ప్యాక్‌లను అందించనుంది. టాటా టీ గోల్డ్ కేర్ ప్యాక్‌లలో ఐదు సహజసిద్ధమైన పదార్థాలైన తులసి, అల్లం బ్రహ్మి లవంగం ములేతి ఉంటాయి ఈ ప్యాక్‌లను నేరుగా వినియోగదారుల ఇళ్లకు రెండు నుంచి 4 వారాల వ్యవధిలో డెలివరీ చేస్తారు. ఈ ప్రచారం గురించి టాటా కన్యూ స్యూమర్ ప్రొడక్ట్స్ క్యాకేజ్డ్ బేవరేజస్ అధ్యక్షుడు పునీత్‌దాస్ వివరాలు వెల్లడించారు.

## జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



పి.ఎం.పాలెం, మే 12 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో వైశాఖ మాసం బహుళ పక్షం సప్తమి శుక్రవారం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ప్రత్యేక కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు జరిపించడం జరిగింది. సాయంత్రం అమ్మవారికి సుగంధ ద్రవ్య పంచామృత జలాభిషేకములు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ, హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మ, హరి చరణ్ శర్మ, శాస్త్రోక్తంగా జరిపించడం జరిగింది, మధురవాడ చంద్రంపాలెం వాస్తవ్యులు పోతిన కృష్ణ, వెంకటలక్ష్మీ దంపతుల కుమారుడు పోతిన సాయి కుమార్, ఆర్థిక సహాయంతో ఈరోజు ఆలయంలో పులిహోర ప్రసాదం ఏర్పాటు చేసి భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని ఆలయ ఆవరణలో దీపాలు వెలిగించి శ్రీ దుర్గాలమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు, ఉపాధ్యక్షులు పి.వి.జి. అప్పారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిల్లా మోహన్ శివ కృష్ణ, బంక వాసు, కేశనకుర్తి అప్పారావు, పిల్లా రమణ, గ్రామ పెద్దలు పీస రామారావు, ఆలయ ముఖ్య సభ్యులు పిళా పోతరాజు, పి.వెంకటరమణ, పిల్లా రాము, పిల్లా అప్పన్న, యస్.రమేష్, పిల్లా రాజు, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

## వజ్రకవచధారిగా శ్రీయోగ సిద్దాంజనేయస్వామి

జగదాంబ,మే12,ప్రభాతవార్త



జాతీయరహదారి సూర్య నగర్లో వేంచేఇ ఉన శ్రీయోగసిద్దాంజనేయస్వామి వారి ఆలయంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు దంపతులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా హనుబజ్జయంతిఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో మంగళధ్వని వేదమంత్రాలతో అర్చ,విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రుత్విక్వరుణ, మత్స యంగ్రహణం, అంకురార్పణ,అగ్నిప్రతిష్ట, హోమాలు,అస్టోత్తర శతకలశారాధన, ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహించారు. తొలిరోజున వజ్రకవచదారిగా శ్రీయోగసద్దాంజనేయస్వామి భక్తులు దరశనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయవ్యవస్థాపకులు పెనుమత్స్స ఉబ్బరాజు దంపతులు ఆలయ కమిటిసబ్యులు, పరిసప్రాంత వాసులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు స్వామివారిదివ్యదర్శన భాగ్యం కల్పించితీర్థ ప్రసాదాలు అందచేసారు.

## ఘనంగా పల్లా జన్మదిన వేడుకలు

### కోలాహలంగా మారిన టీడీపీ కార్యాలయం



గాజువాక, మే 12, ప్రభాతవార్త

విశాఖ జిల్లా పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గాజువాక టీడీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో భారీగా పల్లా అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొని ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు కేక్ కటింగులు చేసి వేడుకలు నిర్వహించారు. పలు చోట్ల సేవ కార్యక్రమాలు చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొని ముందుగా పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకంక్షలు తెలిపారు. అనంతరం అధిక సంఖ్యలో పల్లా అభిమానులు, టీడీపీ నాయకులు రాజన్‌రాజు, విజయరామరాజు, డీవీ అప్పారావు, కళ్ళేపల్లి శ్రీనివాస్, రాజేంద్ర, ప్రకాశ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌రెడ్డి నియంత పాలనకు హైకోర్టు తీర్పు చెంప పెట్టు

### బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి మే 12, ప్రభాతవార్త



జగన్‌రెడ్డి నియంత పాలనకు హైకోర్టు తీర్పు చెంప పెట్టు అని ప్రజలకు రోడ్ సోలు సభలు ద్వారా పెంచిన ఇంటి పన్నులు, ఆర్టీసీ చార్జిలు, కరెంటు చార్జీలు, దోపిడీలు, నవమోసాలు బయటపడతాయనే భయంతో జీవో 1 ను తీసుకొని వచ్చారని హైకోర్టులో జీవో నెంబర్ 1 కోటుట వేయడం వల ప్రజాస్వామ్యం గెలిచిందని అంబ్కెదర్ రాజ్యాంగం అములు అవుతుందని రాజారెడ్డి రాజ్యాంగానికి నూకలు చెల్లాయని టీడీపీ అనకాపల్లి జల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ విరుచుకుపడ్డారు. టీడీపీ కార్యాలయంలో పార్టీ కార యకర్తలు సమక్షంలో హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచి మందుగుండు కాల్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక ప్ర.జల ధన, మన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ల్యాండ్ శాండ్ వైన్, మైన్స్, డ్రగ్స్ ఎర్రచందనం లక్షల కోట్లు కొల్లగొడుతున్నారని నవరత్నాలు నవ మోసాలు అయ్యాయని ఇందు చేత రాష్ట్రాన్ని కాపాడగలిగేది చంద్రబాబు అని ఆయన రోడ్లు షోలకు సభలకు ప్రజలు స్వచ్ఛందంగా తండోపతండాలుగా వస్తున్నారని జగన్ రెడ్డి బలవంతపు సభలు వెలవెల బోతున్నాయని చంద్రబాబు రోడ్డు షోలు చూసి ఓర్వలేక జీవో నెంబర్ తీసుకొచ్చారని అన్నారు. చంద్రబాబు, నారాలోకేష్, పవన్‌కళ్యాణ్ రోడ్ షోలకు బందోబస్తు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని జగన్‌రెడ్డి ఆదేశాలతో తక్కువ సంఖ్యలో బందోబస్తు కల్పించడం వల్ల కార్యకర్తల్లో తోపులాటాలో ఎనిమిది మంది టీడీపీ కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారని జగన్‌రెడ్డి పాదయాత్రలో8మంది చనిపోయిన వారి పాదయాత్ర నాడు టీడీపీ ప్రభుత్వవ నిలుపుదల చేస్తూ అక్రమ జీవోలను జారీ చేయలేదని తెలిపారు. జీవో నెంబర్ 1జారీ చేశారంటే ప్రజాస్వామ్యంపైన ప్రజల పైన నమ్మకం లేదని రుజువైందిస్టేట్ టెర్రరిజం అమలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారన్నారు. నేటి ప్రభుత్వం పత్రికలు, ఛానళ్లు, సోషల్ మీడియా పై విషం చిమ్ముతూ జీవో నెంబర్ 2430ను తెచ్చి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వద్ద ముట్టికాయలు తిన్నారని అయినా సిగ్గు శరం ఏమి లేవని బుద్ధి చెప్పిన వాడే గడ్డి తిన్నాడనే సామెతలా జగన్‌రెడ్డి తీరు కనబడుతుందని తన పార్టీ వైసీపీ రోడ్డు షోలు నిర్వహించకోవ్వు ఇతర రాజకీయాలు పెట్టకుండా నిరోధిస్తూ అక్రమ కేసలు బనాయిస్తూ జగన్‌రెడ్డి చేష్టలకు హైకోర్టు బుద్ధి చెప్పిందని ప్రజాస్వామ్యం బతికే ఉందని తీర్పునివ్వడం ద్వారా జగన్ రెడ్డికి చెంపపెట్టని అన్నారు. అనంతరం జగన్‌రెడ్డి విడదల చేసిన జీవో నెంబర్ 1 ప్రతులను పార్టీ కార్యాలయం ముందు తగులబెట్టారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాదంశెట్టి నీలబాబు, రా ష్ట్ర టిఎన్‌డియుసి ఉపాధ్యక్షులు ధవాల విష్ణుచౌదరి, కుప్పిలి జగన్ కొట్ని రాంబాబు, కొట్ని రామకృష్ణ,సూరే సతీస్ కొంద్రేగుల సత్యనారాయణ, మురళి, మారిశెట్టి శంకర్రావు, విల్లురి రమణబాబు, శివన్నారాయణ, అక్కిరెడ్డి రమణబాబు, పొలిమేర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## డిష్‌వాసర్స్ ఉత్తేజ భరితమైన ఆఫర్స్ అందిస్తున్న అమేజాన్.ఇన్

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

గిన్నెలు శుభ్రం చేయడానికి ఎవరు ఇష్టపడతారు మనలో ఉండే ఆహార ప్రియుల్ని మనం ఎంత ఇష్టపడతామో మెనూ ఎంత భారీగా ఉంటుందో పెద్ద పాత్రలను శుభ్రం చేసే పని కూడా అంతే భాద కలిగిస్తుంది. ఇవి మేన కిచెన్‌లో గుటట్లఉగా పోగై సవాలుతో కూడిన ఒత్తిడి వ్యవహారంగా మారుతుంది.ఇందంతా మెషీన్ మీ కోసం ఆటోమేటిక్‌గా మీ కోసం చేస్తే ఎలా ఉంటుంది. వర్తించే క్రెడిట్ కార్డ్స్ ఈఎంఐ లావాదేవాలను వినియోగించి కస్టమర్స్ 10శాతం తక్షణ డిస్కౌంట్ పొందవచ్చు.

## సీజన్‌లో మ్యాంగ్ ఫీస్టాని ప్రకటించిన అమేజాన్ ఫ్రెష్

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

అమేజాన్ ఫ్రెస్ వారి మ్యాంగో ఫీస్టా కొనసాగుతున్న సమయంలో ఈ రుచికరమైన పండు కంటే ఆనందించడానికి మెరుగైన విధానం ఏముంది ఫీస్టా వివిధ ప్రాంతాలు నుంచి ఉన్నతమైన నాణ్యత గల తాజా, వివిధ రకాల విస్తతమైన మామిడి పండ్లుకు ఒక చోట చేర్చింది. రసంతో నిండిన బాదామి మామిడి పండును విటమిన్‌స సమృద్ధిగా గల సఫేదా, బంగినపల్లి మామిడి, తియ్యని సింధూరా మామిడి అమేజాన్ ఫ్రెష్ పై మ్యాంగో ఫీస్టా అన్నింటిని అందిస్తోంది. ముంబయిలోని కస్టమర్స్ కోసం తోతాపురి, సింధూరాను సరఫరా చేస్తోంది. అమేజాన్ ఫ్రెస్ వారి మ్యాంగో ఫీస్టాతో కార్బైడ్ రహితమైన మామిడి పండ్ల సుగుణాలను ఆనందించవచ్చు 4విధాల నాణ్యాతా తనిఖీప్రకియలో సురక్షితంగా పండించబడిన పండ్లు మీ ఇంటి వద్ద అందించబడతాయి కాబట్టి మీరు ఇష్టపడే మామిడి పండ్లను నిల్వ చేయండి పూర్తి వేసవి కాలం అంతటా తమకు ఇష్టమైన పండ్లను ఆరగించడంలో నిమగ్నమవ్వండి.

## స్ప్లాష్ 2022 విజేతలకు ప్రకటించిన యాక్సిస్ బ్యాంక్

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేటు రంగ బ్యాంకులలో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ కళలు చేతిపనులు, సాహిత్యంపై దేశవ్యాప్త పోటీ అయిన స్ప్లాష్ యొక్క 10వ ఎడిషన్ విజేతలను ప్రకటించింది. 7-14 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం పోటీ జరిగింది. ఈ పోటీ కోసం బ్యాంక్ దాదాపు ఐదు లక్షల రిజిస్ట్రేషన్‌లను పొందింది. వాటిలో నాలగు లక్షలు ఆర్ట్‌కి మిగిలినవి క్రాఫ్ట్ మరియు లిటరేచర్ కేటగిరీలకు సంబంధించినవి ఈ పోటీదారులు యాక్సిస్ బ్యాంక్ యూట్యూబ్ఛనల్‌లో ఆర్ట్, క్రాఫ్ట్ లిటరేచర్ మూడు ఉత్తేజకరమైన ఎపిసోడ్‌లలో కూడా కనిపించారు ఈ పోటీలలో ఏపీలోని విశాఖకు చెందిన భావజ్ఞ చలపరెడ్డి ఆర్ట్ కేటగిరీలో విజేతగా నిలిచారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైయస్సార్సీపీ ప్రభుత్వం విఫలం



మాధవధార, మే 12, (ప్రభాతవార్త)

2019 ఎన్నికల మేనిఫెస్టోలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైయస్సార్సీపీ ప్రభుత్వం విఫలమైనందున జనం మధ్యకు వెళ్ళి ప్రజాకోర్టులో ప్రజా చార్జిషీట్ వెయ్యాల్సిందిగా రాష్ట్ర బిజెపి ప్రభుత్వం పిలుపునిచ్చింది. అందుకు శుక్రవారం మాధవధార మండలం 50, 51 వార్డు అధ్యక్షులు కూన వెంకట్రావు, తమ్మినేని లోహితా రావుల ఆధ్వర్యంలో మాధవధార కనకదుర్గ కళ్యాణ మండపం జంక్షన్లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్సీపీ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన కనీస హామీలను కూడా నెరవేర్చడంలో విఫలమైందన్నారు. పియం ఆవాస్ యోజన పథకంలో పూర్తయిన ఇళ్ళులు పంచడం కూడా చేతకాలేదన్నారు. అమ్మఒడి, వృద్ధాప్య పెన్షన్లు కూడా పలు కారణాలు చూపించి తొలగించడం ముఖ్యమంత్రి పాలనా వైఫల్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జ్ సురేష్ బాబు, బిజెపి ప్రవాస్ యోజనా రాష్ట్ర కన్వీనర్ కె.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## సత్యా కళాశాలలో కరాటేలు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పతకాలు

మాధవధార, మే 12, (ప్రభాతవార్త)



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో కరాటే కోచ్ కే.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న వివిధ విద్యార్థులు అనకాపల్లిలో జరిగిన 14వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్విటేషనల్ కెన్యు రియూ కరాటే ఛాంపియన్షిప్‌లో మన విజయనగరం పట్టణం నుంచి పాల్గొని కాటా, కమిటీ విభాగంలో స్వర్ణ రజిత కాంస్య పతకాలను సాధించారు. మాస్టర్ ఎస్. శ్రీకాంత్ కాటా, కమిటీలో స్వర్ణపతకాలు, మాస్టర్ పీ.హేమంత్, కాటాలో స్వర్ణం కమిటీలో రజిత పతకం కుమారి కే.భువనకృతి కాటాలో స్వర్ణము కమిటీలో రజిత పతకం, మాస్టర్ కుషల కుమార్ కాటా, కమిటీ రజిత పతకం, మాస్టర్ పి.కుష్వంత్ కుమార్, మాస్టర్ బి.హస్వంత్ కాటాలు రజిత పతకం కమిటీలో కాంస్య పతకం, కుమారి పి.సాత్విక కుమారి, టీ జాగృతి కుమారి, టీ.తేజశ్రీ, మాస్టర్ శివశ్రీహర్ష, మాస్టర్ బి.షణ్ముఖ శ్రీకర్, మాస్టర్ టి.మోక్షిత్, మాస్టర్ కె.హేమంత్ వీరంతా కాటా, కమిటీ విభాగంలో కాంస్య పథకాలు గెలిచారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో కళాశాల సంచాలకులు డాక్టర్. ఎం.శశిభూషణరావు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.వి. సాయి దేవ మణి కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్.ఎం.సత్యవేణి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నవయసులోనే ఈ కరాటే విద్యలో ఆరితేరి ఎన్నో పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందిస్తూ, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సంపాదించాలని కోరారు.

## కూనవరం మండలంలో గిరిజనుల సాగులో ఉన్న అసైన్మెంట్ భూముల సర్వే



కూనవరం, మే 12, ప్రభాతవార్త

గిరిజనుల సాగులో ఉన్న అసైన్మెంట్ భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. కూనవరం మండలంలో ఈ మేరకు రెవెన్యూ అధికారులు సర్వేను కూడా ప్రారంభించారని జగ్గవరం, చూచిరేవుల గూడెం సర్పంచ్లు కారం పార్వతి, తెల్లం నిరోషలు తెలిపారు. ఈ రెండు పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల సర్వే ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలోని గిరిజనుల సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలని సీఎం జగన్ ఆదేశాల నేపథ్యంలో ఈ సర్వే జరుగుతున్నట్లు వారు తెలిపారు. స్థానిక ఎంఎల్సి అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆదేశాల మేరకు ఈ సర్వేను నిర్వహించి పట్టాలను పంపిణీ చేయనున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు గిరిజన రైతులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెసిఎస్ కన్వీనర్ ఆవుల మరియాదాస్ పాల్గొన్నారు.

## గృహాలలో దోమల మందు పిచికారి తప్పనిసరి చేయించుకోవాలి

**జాగ్రత్తలతో దోమలను నియంత్రించి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం: వైద్యాధికారి డి కె హిమబిందు**

గూడెంకొత్తవీధి మే 12 ప్రభాతవార్త



మలేరియా నియంత్రణలో భాగంగా ప్రతి గ్రామంలో గృహాలకు దోమల మందు పిచికారి చేయించుకోవాలని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డీకే హిమబిందు తెలిపారు. శుక్రవారం సాధుపాకలలో చేస్తున్నటువంటి దోమల మందు పిచికారిని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి గిరిజన గ్రామాల్లో బుధవారం నుంచి దోమల మందు పిచికారి జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబం దోమల నివారణకు గృహం లోపల బయట దోమల మందును పిచికారి చేయించుకోవాలన్నారు. కొంతమంది గిరిజనులు రంగు, వాసన ఉంటుందని గృహం లోపల దోమల మందు పిచికారి చేయించుకునేందుకు నిరాకరిస్తున్నారన్నారు. ప్రస్తుతం పిచికారి చేస్తున్న ఏసీఎం 5 శాతం మందు వాసన, రంగు ఉండదన్నారు. కేవలం దోమల పైనే ప్రభావం చూపుతుందని ఆమె తెలిపారు. ప్రతి గృహానికి దోమల మందు పిచికారి చేయించుకోవడంతో పాటు, పడుకునే ముందు విధిగా దోమతెరలను ఉపయోగించుకోవాలన్నారు. దోమ కాటుకి దూరంగా ఉంటే మలేరియా వ్యాధి నివారించుకోవచ్చు అన్నారు. గ్రామాల్లో గిరిజనులు జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని, జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వాడాలని సలహాలిచ్చారు.

## అర్హత కలిగిన లబ్ధిదారులకు 90 శాతం సబ్సిడీపై విత్తనాల పంపిణీ చేపడుతున్నాం: ఏవో మధుసూదన్‌రావు

గూడెంకొత్తవీధి మే 12 ప్రభాతవార్త



మండలంలో స్థానిక రైతు భరోసా కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి హాజరై రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం 90 శాతం రాయితీతో అందిస్తున్న విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో విత్తనాలు కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద ఈనెల 15 నుండి 18 వరకు తమ వివరాలను రైతు భరోసా కేంద్ర ఇంచార్జ్ లను సంప్రదించి నమోదు చేసుకోవాలని తెలిపారు. మండలంలో జీకేవీధి 1,2 దేవరపల్లి, సంకాడ, రింతాడ 1, 2 రైతు భరోసా కేంద్రాల వద్ద 96.4 క్వింటాల వరి సరఫరాకు సిద్ధంగా ఉందని తెలిపారు. కొత్తపల్లి రైతులకు ఎంపీపీ ఆధ్వర్యంలో విత్తనాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జీకేవీధి మండల సలహా మండలి చైర్మన్ గా మొట్టడం మత్యరాజును నియమించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లోతా దేముడు, రైతు భరోసా కేంద్ర ఇంచార్జ్లు రైతులు పాల్గొన్నారు.

## సంతోషిమాత ఆలయానికి ఫ్రిజ్ విరాళం

మాడుగుల మే 12 ప్రభాతవార్త



మాడుగుల మండలం కేజేపురం జంక్షన్ లో వేంచేసియున్న శ్రీ సంతోషి మాత ఆలయానికి వైస్సార్ ఫెడరేషన్ వారు ఒక ఫ్రిజ్ ను గ్రామానికి అందజేశారు. దీనిని కేజే పురం అమ్మవారి నిత్య అన్నదానం కు వినియోగించాలని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ వారు కోరారు. ఈ మేరకు శుక్రవారం కేజే పురం ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ శ్రీనాథ్ శేఖర్ చేతుల మీదుగా అందజేసినట్టు ఆలయ కమిటీ చైర్మన్ కాళ్ల అమ్మ తల్లి నాయుడు చెప్పారు.

## అగ్ని ప్రమాద బాధితునికి పైలా విరాళం

మాడుగుల మే 12 ప్రభాతవార్త



దేవరాపల్లి మండలం రైవాడ పంచాయితీ, శంభువానిపాలెం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో రైతు కొల్లి దేముడు నాయుడుకి చెందిన పశువుల పాక, పశు సంపద కాలిపోయి నష్టం సంభవించింది. సమాచారం తెలుసుకున్న మాడుగుల నియోజకవర్గ టిడిపి నాయకులు పైలా ప్రసాదరావు శుక్రవారం ప్రమాద స్థలానికి వెళ్లి, రైతు దేముడు నాయుడుని పరామర్శించి 10 వేల రూపాయలను ఆర్థిక సాయంగా అందజేశారు. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రసాద్ వెంట గ్రామ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ గొర్లి దేముల్లు, గుల్లిపల్లి అర్జున, గవిరెడ్డి దేముడు నాయుడు(సింహ), పెటికిరెడ్డి కొండబాబు, కోరుపోలు చంద్రరావు, కొల్లి బాలకృష్ణ, గుట్టెడ్డి కొండలరావు, తేడా చిన్న పాల్గొన్నారు.

## కేజే పురంలో మంచినీటి పథకానికి శంకుస్థాపన



మాడుగుల మే 12 ప్రభాతవార్త

మాడుగుల మండలంలో శుక్రవారం 40వేల లీటర్ల సామర్థ్యం గల నూతన మంచి ఇంటి పథకానికి స్థానిక ప్రతినిధులు భూమి పూజ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న నిరుపేదల దాహార్తిని తీర్చడంలో భాగంగాఏర్పాటుచేసిన. జలజీవన్ మిషన్ కార్య క్రమంలో భాగంగా మాడుగుల మండలంలోని కస్పా జగన్నాథపురం మేజర్ పంచాయతీకి ఉప ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు కృషి ఫలితంగా గ్రామస్తులకు ఇంటింటికి మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయడంలో భాగంగా ఈ పథకానికి 3.30కోట్లు రూపాయిలు నిధులు మంజూరు చేశారు. అయా నిధులలో భాగంగా గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 40 వేలు లీటర్లు సామర్థ్యం గల మంచి నీటి ట్యాంక్ నిర్మాణానికి శుక్రవారం ఉదయం భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. ఈ పథకంతో గ్రామస్తులకు పుష్కలంగా మంచి నీటికొరత తీరుతుందనీ గ్రామస్తులకు ఇంత పెద్ద పథకానికి నిధులు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు గ్రామానికి చెందిన మహిళలు, యువకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ భూమిపూజ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షుడు కాళ్ళ రాము, గ్రామ సర్పంచ్ జామి రమణబాబు, ఆడారి కన్నారావు, యల్లపు శ్రీనివాసరావు, మళ్ళ కన్నబాబు, కాళ్ళ అమ్మతల్లి నాయుడు, సూరిశెట్టి అచ్చిం నాయుడు, కాళ్ళ జగన్, సూరిశెట్టి గోవింద్, ఆడారి వెంకటరావు, కార్యదర్శి పెంకె. శివ, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ స్వాతి, కిరణ్ పాల్గొన్నారు.

## సమస్యల పట్ల ప్రతి ఒక్కరు స్పృహ కలిగి పనిచేయాలి

**డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**

మాడుగుల,మే,12 ప్రభాతవార్త

సమస్యలను అవగాహన చేసుకుని వాటిపట్ల ప్రతి ఒక్కరు స్పృహ కలిగి ఉండాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చెప్పారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల చీడికాడ.మండలం చుక్కపల్లిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ముత్యాల నాయుడు పాల్గొని ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తొలుత గ్రామ పొలిమేరలో మంత్రికి ఆ గ్రామస్తులు ఘన స్వాగతం పలికారి. అనంతరం రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేత్కర్ విగ్రహానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి పూలమాలలతో నివాళులర్పించారు. డిప్యూటీ సీఎం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1.5 కోట్ల రూపాయలతోజల జీవన్ మిషన్ ద్వారా గడపగడపకు మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయడానికి అంత సిద్ధం చేసినట్టు చెప్పారు. అలాగే గ్రామంలో 690 ఇంటికుళాయిలకు గాను 580 కుళాయిలు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. అదనంగా 40 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల అగిన సంక్షేమ పథకాల సమస్యలను అధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కరించారు. అర్హత కలిగిన ఏ ఒక్కరు సంక్షేమ పథకాలు పొందకుండా ఉండకూడదని కోరుకుంటూ, వెతికి వెతికి పథకాలు వారికీ మంజూరు చేయాలనీ సచివాలయమ సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేయాలనీ, అక్షర జ్ఞానం లేని పెద్దలకు వాలంటీర్ లు ప్రతిదీ దగ్గరుండి వారికీ తోడ్పడాలని మంత్రి దిశానిర్దేశం చేసారు. గ్రామంలో గల సుమారుగా 400 నివాసాలను తీవ్ర ఎండలో సందర్శించి, ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను అందించి, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గూర్చి వివరించారు. దివ్యాంగులను పలకరించి వారికి కావలసిన చేయూత అందిస్తానని హామీ ఇచ్చిన మంత్రి, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారిని ప్రత్యేకంగా పలకరించి వారి యోగక్షేమాలు అరా తీసారు. అనంతరం పెంటా కోట రమణ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాల నుండి కాళ్ళు చేతులలో చేలనం లేకపోవడం తో వారికీ ఆర్థిక సహాయం చేసిన మంత్రి, సదరు సమస్యను పరిష్కరించి ఆరోగ్య పింఛను పథకం అందేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. డిప్యూటీ సీయం పర్యటించిన ప్రాంతంలోని విద్యుత్ స్తంభాలను, వైర్లను పరిశీలించి అవసరమైన చోట్ల ఆధునీకరణ పనులు తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చుక్కపల్లి గ్రామంలో ప్రధానంగా ఉన్న డ్రైనేజీ, సి.సి రోడ్ల సమస్యల పై మంత్రి స్పందించి త్వరితగతిన అవసరమైన ప్రాంతాలలో మరుగు నీటి కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు. వైసీపీ ప్రభుత్వం అందిస్తున్నా సంక్షేమ పథకాల ద్వారా చుక్కపల్లి సచివాలయం పరిధిలో 2,652 మంది లబ్ధిదారులకు 10,05,62,641 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది.4.05 లక్షల రూపాయలతోలినిర్మించిన నూతన అంగన్వాడీ భవనాన్ని ఈ సందర్భంగా ప్రారంభించిన డిప్యూటీ సియం , తదుపరి అంగన్వాడీ పిల్లలతో ముచ్చటించారు, నూతన అంగన్వాడీ కేంద్రం లో విద్యుత్ సదుపాయం లేకపోవడం తో స్పందించిన మంత్రి విధ్యుత్ మీటర్ నూతన కనెక్షన్ ఏర్పాటుకు కావలసిన ఆర్థిక మొత్తాన్ని విద్యుత్ అధికారులు కట్టి హుటాహుటిన చిన్నారులకు విధ్యుత్ సదుయాన్ని ఏర్పాటు చేసారు. చుక్కపల్లి నుండి బోయిల కింతాడ గ్రామానికి 1.80 కి.మీటర్ తారు రోడ్డు నిర్మాణానికి 1.15 కోట్ల రూపాయలు బి. కొత్తూరు నుండి చుక్కపల్లి వరకు గల 1.60 కిలోర్ల మరో తారు రోడ్డు నిర్మాణానికి 2.80 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. గ్రామ వీధులలో అవసరమైన ప్రాంతాలలో తగాదాలు లేని దగ్గర నిర్మాణ పనులు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజా బాబు, నాయకులు లాలం జానకి రామ్, కురచ సత్యనారాయణ, మజ్జీ దేవానంద్, ఎంపీడీవో ఎమ్మార్వో మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**విజయవంతమైన మెగా జాబ్ మేళా**




చోడవరం మే 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో గల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆఫీస్ గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, సాంగ్ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ పరంగా అనేక జాబ్ మేళాలు నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే ఇక్కడ నిర్వహిస్తున్న జాబ్ మేళా ద్వారా మరి కొంతమందికి ఉద్యోగ అవకాశాలు లభించగలవని చెప్పారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలాంటి అవకాశాలు నిరుద్యోగులు సద్వినియోగ పర్చుకోవాలని కోరారు. పదో తరగతి నుంచి ఆ పై చదువులు చదివిన నిరుద్యోగులు, మరోపక్క టెక్నికల్ కోర్సులు పూర్తి చేసిన వారు కూడా వచ్చిన అవకాశాలు వినియోగించుకోవాలని కోరారు. చోడవరం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నిరుద్యోగులు హాజరవడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈ శిబిరానికి మొత్తం 345 మంది అభ్యర్థులు హాజరవుగా వారిలో 180 మంది విద్యార్థులు వివిధ కంపెనీలకు ఎంపికయ్యారు. ఈ జాబ్ మేళాకు అరబిందో ఫార్మా, డెక్కన్ కెమికల్స్, శ్రీరామ్ చిట్స్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, ది ప్లేస్మెంట్ పార్క్, నవత ట్రాన్స్పోర్ట్, అపోలో ఫార్మ,మెడ్ ప్లేస్, వరుణ్ మోటార్స్, రిలయన్స్ జియో, శ్రావణి స్వీట్స్, క్వీస్ కార్ప్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకు, ఆక్వా సేఫ్ వాటర్ వంటి వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై వారికి కావలసిన అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలో నియామకం చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాకు సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం సీఎం జగన్ అహర్నిశలు కృషి

**యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబురాజు**

మునగపాక మే 12 ప్రభాత వార్త



ప్రజా సంక్షేమం కోసం సీఎం జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎలమంచిలి నియోజవర్గ శాసనసభ్యులు కన్నబాబురాజు అన్నారు. మండలంలో తోటాడ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి కన్నబాబు రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో తోటాడ సచివాలయ పరిధిలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, నాడు-నేడు ద్వారా సుమారు 26 కోట్ల 71 లక్ష 90 వేల 534 రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగింది. ఇంతటి సంక్షేమాన్ని ఎన్నడూ చూడలేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ తీసుకున్న ప్రతి నిర్ణయం చారిత్రాత్మకమేనన్నారు. తమది మాటలు చెప్పే ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. అభివృద్ధిలో తోటాడ ఆదర్శంగా నిలవాలని కోరారు. గ్రామ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మళ్ళ జయలక్ష్మి, జెడ్పిటిసి పెంటకోట సోము సత్యనారాయణ, ఎంపీటీసీ కాంద్రేగుల వెంకటలక్ష్మి, పార్టీ మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చిన్నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ పొలిమేర గణేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి అప్పారావు, మూలపేట సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు, వైసీపీ నేతలు షేక్ ఇస్మాయిల్, దొడ్డి బాలాజీ, సచివాలయ కన్వీనర్లు పొలమరశెట్టి జగదీశ్ బాబు, గంగాజీ, సచివాలయ సెక్రటరీ లక్ష్మీ, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, వాలంటీర్లు, వైసీపీ నాయకులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టండి:



**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం**

పాడేరు మే 12,ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడి ఏ సమావేశ ముందిరంలో జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవలతో కలిసి 65 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారుల సమస్యల పరిష్కరించలేదని రెండ సారి స్పందనకు రాకుండా అధికారులు అర్జీదారుల ఇళ్లకు వెళ్లి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పి. అంబేద్కర్, గిరిజన సంక్షేమ శాఖ డిడి, ఐ.కొండలరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఇఇడి.వి.ఆర్.ఎం.రాజు, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందరబాబు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు, పి.హెచ్. ఓ.ఎన్.అశోక్, ఐటిడి ఏ పరిపాలనాధికారి హేమలత, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా కృష్ణ, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్.కుమార్, పాడేరు తాహశీల్దార్ వి.వి.త్రినాధరావు నాయుడు, హుకుంపేట తాహశీల్దార్ రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. స్పందనలో స్వీకరించన అర్జీలు కొన్నిపి. క్రిష్ణ ఎన్టిఆర్ హౌసింగ్ బిల్లు 2 లక్షలు మంజూరు చేసారని, మరో రూ.50 వేల ముంజూరు చేయాల్సి ఉందని బకాయి బిల్లును జమ చేయాలని వినతి పత్రం అందజేసారు. జి.కె.వీధి మండలం వంచులు పంచాయతీ యల్లవరం కట్టువీధి గ్రామానికి ఏ. కె. వీధి మండలం పంచులు పంచాయతీ యల్లవరం కట్టువీధి గ్రామానికి తదితరులు అర్జీని అందజేసారు. పాడేరు మండల కేంద్రం తలారిసింగి హెలిప్యాడ్ వద్ద ఉన్న మినీ స్టేడియంను అభివృద్ధి చేయాలని ఫిజికల్ డైరెక్టర్లు టీ.సద్దు, పి.సూరిబాబు, జి. మన్మధరావు తదితరులు వినతిపత్రం సమర్పించారు. ముంచపుట్టు మండలం కించాయి పుట్టు, గుమ్మ సిరసా పుట్టు గ్రామాలకు తాగునీటి సదుపాయాలు కల్పించాలని, ముంచంగి పుట్టు మండల కేంద్రం ఆర్ఎస్ కార్యాలయం ముందున్న ప్రభుత్వ భూమిని డబ్ల్యూఎస్ ఆక్రమిస్తున్నారని, అక్రమణలకు గురికాకుండా తగిన చర్యలు చేపట్టాలని గిరిజన సంఘం ఉపాధ్యాక్షులు ఎం.ఎం.శ్రీసు వినతిపత్రంతో కోరారు.

## జివో నం.1 రద్దు చేస్తూ హైకోర్టు తీర్పుపై సిపిఎం హర్షం

పాడేరు, మే 12,ప్రభాతవార్త


రాష్ట్రంలో కూడళ్ళు, బహిరంగ ప్రదేశాల్లో రోడ్డు షోలు, సభలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జివో నం.1ను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల సిపిఎం జిల్లా కమిటి హర్షం వ్యక్తం చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి పీ.అప్పలనర్స పేర్కొన్నారు. ప్రజాసమస్యలపై శాంతియుతంగా నిరసన వ్యక్తంచేయకుండా రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను నిరంకుశంగా అణచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జివో నం.1కి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. అయినా ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడకుండా మరింత పటిష్టంగా జివోను అమలు చేయాలని చూసింది. మంత్రుల పర్యటనల పేరుతో ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రజల నిరసనలను లెక్కచేయని వైసిపి ప్రభుత్వానికి ఈ తీర్పు చెంపపెట్టు. ఇకన్నైనా రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పోకడలు విడనాడి పౌరుల ప్రాధమిక హక్కులను కాపాడే చర్యలు చేపట్టాలని కోరుతున్నామని అప్పలనర్స అన్నారు.

## మోదమ్మ జాతరకు జిల్లా కలెక్టర్కు ఆహ్వానం

పాడేరు మే 12,ప్రభాతవార్త

గిరిజన ఆరాధ్యదైవం ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీమోద కొండమ్మ వారి జాతర మహోత్సవాన్ని ఈనెల 14,15,16 తేదీలలో ఘనంగా నిర్వహిస్తున్నామని జాతరకు రావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు పాడేరు శాసన సభ్యురాలు ఆలయ కమిటీ అధ్యక్షురాలు కె.భాగ్యలక్ష్మి ప్రత్యేకంగా ఆహ్వానించారు. శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డిఆర్ఓ పి.అంబేద్కర్ లకు ఆహ్వాన పత్రికలను అందజేసి జాతరకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహచలంనాయుడు, ఉత్సవ కమిటీ సభ్యులు ఉదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో భాగంగా మార్నింగ్ ట్రాక్కు ఏర్పాటు- జిమ్ ప్రారంభం



ఎలమంచిలి, మే 12,ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో సన్యాసమ్మ చెరువును అభివృద్ధిలో భాగంగా మార్నింగ్ ట్రాక్కు ఏర్పాటు చేశారు దీనిలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి శుక్రవారం జిమ్ ఎక్విప్మెంట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ త్వరలోనే పట్టణంలో పిల్లల పార్కును కూడా ఏర్పాటు చేసే యోచనలో కూడా ఉన్నట్లు తెలియజేశారు. పట్టణంలో మరొక మూడు ప్రాంతాలలో మార్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు సన్యాసమ్మ చెరువు వద్ద జిమ్ తో పాటు మహిళలకు ప్రత్యేకించి మార్నింగ్ ట్రాక్కు ఏర్పాటు చేశామని దీనితోపాటు మధ్యలో వాటర్ ప్లాంట్ ను కూడా ఏర్పాటు చేస్తామని చుట్టూ మొక్కలు నాటామని త్వరలోనే లైట్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 50 లక్షల వ్యయంతో సన్యాసమ్మ చెరువును అభివృద్ధి చేస్తున్నట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త, మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి మున్సిపల్ డి ఈ వీరయ్య. ఎలమంచిలి పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర కౌన్సిలర్లు వెంకట్ కిరణ్, డాక్టర్ త్రినాథ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి మున్సిపల్ ఏఈలు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు , వైసిపి నాయకులు శేఖర్, గోపి , కౌన్సిలర్లు పాల్గొన్నారు



## యనాద్రి కాలువ, పంట కాలువ పూడిక తీత చేపట్టి ఆక్రమణలు

**తొలగించాలంటూ జనసేన వినతి**



ఎలమంచిలి, మే 12,ప్రభాతవార్త

జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బొద్దపు శీను యనాద్రి కాలువ, పంట కాలువ పూడిక తీత చేపట్టి ఆక్రమణలు తొలగించాలంటూ ఇరిగేషన్ అధికారులకు మున్సిపల్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా జనసేన పట్టణ అధ్యక్షుడు బొద్దపు శీను మాట్లాడుతూ యానాద్రి కాలువ ఆక్రములకు గురైందని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని తక్షణం ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని ఆక్రములను తొలగించి పూడికతీతపని చేపట్టాలని డిమాండ్ చేశారు దీనిపై అధికారులు స్పందించుకుంటే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో పాలాభిషేకం ప్రత్యేక పూజ

ఎలమంచిలి, మే 12,ప్రభాతవార్త



ఎలమంచిలి మండలం పద్మరాజుపేట, బయ్యవరం ఉభయ గ్రామాల్లో ఇటీవలే విగ్రహ ప్రతిష్ట చేసిన శ్రీ శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయం వద్ద ఉదయం ఆరు గంటల నుండి పాలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సోమయాద శర్మ మంత్ర చరణ నడుమ ఈ పూజలు నిర్వహించారు . ఏటికొప్పాక గౌరీ సేవా సంఘం మహిళలు ప్రత్యేక భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ పేట సర్పంచ్ గొన్న బత్తుల శివలక్ష్మి శివ దంపతులు బయ్యవరం మాజీ సర్పంచ్ మొగ్గ గోవిందరావు మొగ్గ బుజ్జి నానాజీ రాయవరపు వెంకటరావు మొల్లి అప్పారావు కలిగట్ల శీను తదితరులు పాల్గొన్నారు. ఉభయ గ్రామాల మహిళలతోపాటు చుట్టుపక్క గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తులో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బోడిగుడ గ్రామంలో అటవీశాఖ ఆధ్వర్యంలో మిషన్ లైఫ్

అరకులోయ, మే 12, ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని బోడిగుడ గ్రామంలో శుక్రవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో డి ఎఫ్ ఓ నేతృత్వంలో మిషన్ లైఫ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఎఫ్ఓ వినోద్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణహిత జీవనంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రత వలన కలిగే ప్రయోజనాలను తెలియపరిచారు. అలాగే జీవన విధానం ద్వారా పర్యాటకలను ఏవిధంగా ఆకర్షించాలి, పర్యాటకుల ద్వారా జీవనోపాధి ఎలా సాధ్యమో వివరించారు. అంతకు ముందు, ఐటిఐ విద్యార్థులు, మండల ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, వార్డు సభ్యులు జి చందర్ దాస్, యూత్ అధ్యక్షులు కిల్లో జగన్, గ్రామ వాలంటీరు, ప్రజలు, అటవీ సిబ్బందితో కలిసి డిఎఫ్ఓ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు రంజపల్లి అర్జున్, ఎం మోహనరావు, కిల్లో త్రినాథ్, వాలంటీర్ జగదీష్, అరకు (టీ) రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు .

13-05Pg5exHMNWJQE:Layout 1 5/13/23 1:28 AM Page 1



# నార్కోటిక్స్‌బ్యూరో ముంబయిజోన్‌చీఫ్‌పై సిబిఐ కేసు



**న్యూఢిల్లీ, మే 12:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ఖాన్ కేసును పర్యవేక్షించిన యాంటీ నార్కోటిక్స్ అధికారి సమీర్ వాంఖడేపై సిబిఐ అధికారులు శుక్రవారం అవినీతికేసును నమోదుచేసారు. షారూక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ను అరెస్టుచేసిన కేసులో ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. వాంఖడే నివాసం ఇతర కార్యాలయాల్లోను సిబిఐ సోదాలు నిర్వహించింది. వాంఖడే ముంబయి జోన్ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సిబి)కి జోనల్ చీఫ్‌గా ఉన్నారు. వాంఖడేతో పాటు మరి కొందరు అధికారులే 2021లో నగర కోస్తా తీరంలో ఉన్న వాణిజ్య నౌకపై దాడిచేసి షారూక్ కుమారుడు మరికొందరిని అరెస్టుచేసారు. సరైన ఆధారాలు లేని నార్కోటిక్ అధి కారులు నమోదుచేసిన అభియోగాలన్నింటినీ కోర్టు కొట్టివేసింది. దీనితో ఆర్యన్‌ఖాన్ నాలుగు వారాల జైలు జీవితం నుంచి విముక్తి పొందారు. గత ఏడాది మేనెలలోనే కోర్టు ఆర్యన్‌ఖాన్‌పై నమోదుచేసిన అభి యోగాలన్నింటినీ సాక్ష్యాధారాలు లేనందున కొట్టివేసింది.

# 68మంది న్యాయాధికారుల పదోన్నతులపై సుప్రీం స్టే!




**న్యూఢిల్లీ, మే 12:** గుజరాత్‌లో 68మంది జ్యుడిషియల్ అధికారులకు కల్పించిన పదోన్నతులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ పదోన్నతులు సీనియారిటీ, నిబంధనలకు అనుగునంగాను ప్రతిభ ఆధారంగాను జరగలేదని సుప్రీం బెంచ్ అభిప్రాయపడింది. జస్టిస్ ఎంఆర్‌షా, జస్టిస్ సిటిరవికుమార్‌లతోకూడిన బెంచ్ ప్రస్తుతం గుజరాత్ హైకోర్టు సిఫారసుల ప్రకారం ఇచ్చిన పదోన్నతులపై స్టేవిదించింది. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన నోటిఫికేషన్‌పైనా స్టే అమలవుతుందని వెల్లడించింది. ప్రస్తుతం హైకోర్టు సిఫారసులపై సుప్రీంకోర్టులో అప్పీలు విచారణ అనంతరం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని బెంచ్ వెల్లడించింది. పదోన్నతులు పొందిన 68 మంది అదికారుల్లో రాహుల్‌గాంధీకి క్రిమినల్‌పరువునష్టంకేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన సూరత్‌మేజిస్ట్రేట్ హరిష్ హస్ముక్‌భాయ్ వర్మకూడా ఉన్నారు. ఆయన్ను జిల్లాజడ్జికేడర్‌కు పదోన్నతి కల్పించారు. ఆయనకు రాజ్‌కోట్‌లో పోస్టింగ్‌కూడా ఇచ్చారు. నియామకాల నిబంధనలు, జిల్లాజడ్జిల పోస్టులు భర్తీ 65శాతం ప్రతిభ సీనియారిటీ ఆధారంగా జరుగుతాయని, అంతేకాకుండా అభ్యర్థులు అర్హత పరీక్షలను కూడా పూర్తిచేయాల్సి ఉంటుందని, వాటిప్రకారం మాత్రమే పదోన్నతులు జరుగుతాయని వాదించారు. ఈఏడాది ఏప్రిల్ 13వ తేదీ ఇందుకు సంబంధించి నోటీసు జారీచేసింది. ఆ తర్వాత మళ్లీ 28వ తేదీ నోటీసులు జారీచేసింది. జస్టిస్ షా, జెబి పార్థీవాలాలు ఈకేసులో రాష్ట్రం పదోన్నతుల ఉత్తర్వులు క్రమబద్ధమైన పద్ధతిలో జరగలేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రప్రభుత్వం తన ఉత్తర్వుల జారీలు నిబంధనలు అతిక్రమించిందని వెల్లడించారు. నోటీసులు జారీచేసిన తర్వాతనే రాష్ట్రప్రభుత్వం పదోన్నతుల ఉత్తర్వులు జారీచేయడం గర్హనీయమని అన్నారు. ఈపదోన్నతులు కోర్టుప్రొసీడింగ్స్‌కు లోబడి ఇవ్వడంజరిగిందని బెంచ్ గతనెల 28వ తేదీనే స్పష్టంచేసింది. ఉత్తర్వులు జారీచేసేలోపే హడావిడిగా పదోన్నతులు ఉత్తర్వులు జారీచేయడంపట్ల గుజరాత్‌ప్రభుత్వం నిబంధనలు అతిక్రమించిందని సుప్రీం న్యాయమూర్తులు పేర్కొన్నారు. 28వ తేదీ ఇచ్చిన ఉత్తర్వుల్లో సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని వివరణకోరింది. రాష్ట్రం అంత హడావిడిగా పదోన్నతులు జారీచేయడంలో కలకారణాలు వివరించాలని కోరింది. ఈనెల 15వ తేదీ జస్టిస్ షా రిటైర్ అవుతుండటంతో సుప్రీం ప్రధాన న్యాయమూర్తి డివైచంద్రచూడ్ మరొక న్యాయమూర్తిని ఈ బెంచ్‌కు కేటాయించాల్సి ఉంటుంది. సీనియర్‌సివిల్‌జడ్జికేడర్‌లో ఉన్న ఇద్దరు న్యాయాధికారులు ఈపిటిషన్ దాఖలుచేసారు. ప్రతివాదులుగా గుజరాత్‌హైకోర్టు ప్రతినిధిగా రిజిస్ట్రార్‌జనరల్, గుజరాత్‌ప్రభుత్వం తరపున న్యాయశాఖ కార్యదర్శిలను చేర్చారు. రవికుమార్, సచిన్‌లు ఇద్దరూ కూడా అర్హత పరీక్షకు హాజరయ్యారు. వాస్తవానికి సచిన్‌కు అందరికంటే ఎక్కువ మార్కులు వచ్చినా వీరిద్దరికీ పదోన్నతులు కల్పించకపోవడంపై తీవ్ర అన్యాయం జరిగిందని వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# అమెరికాలో పెను భూకంపం

**వాషింగ్టన్, మే 12:** అమెరికాలో పెను భూకంపం సంభవించింది. కాలిఫోర్నియాను వణికించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.5గా రికార్డయింది. ఈ భూకంపం వల్ల ప్రాణ హాని సంభవించినట్లు ఇప్పటి వరకు తెలియలేదు. కొంత మేర ఆస్తి నష్టం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. భూకంపం ధాటికి కొన్ని భవనాలు బీటలు వారినట్లు యుఎస్ మీడియా వెల్లడించింది. కాలిఫోర్నియా ఉత్తరప్రాంతంలో ఆ దేశ కాలమానం ప్రకారం సాయంత్రం 4.19 నిమిషాలకు భూమి కంపించింది. కాలిఫోర్నియా ఉత్తర ప్రాంతంలోని సియారా నెవెడా, ఫ్లూమాస్ కంట్రీ, లేక్ అల్మనార్, లాస్సెన్ నేషనల్ పార్క్ సమీపంలోని సుసాన్ విల్లె టౌన్‌ను భూకంప కేంద్రంగా గుర్తించారు. ఉపరితలం నుంచి సుమారు నాలుగు కిలోమీటర్ల లోతున ఫలకాల్లో చోటు చేసుకున్న కదలికల వల్ల భూమి ప్రకంపించినట్లు యుఎస్ జియాలాజికల్ సర్వే తెలిపింది. దీని తీవ్రత సుమారు 260 కిలోమీటర్ల దూరంలో ఉన్న సాక్రమెంటో సిటీలో కనిపించింది. భూకంపం సంభవించిందంటూ సాక్రమెంటోల నివాసులు ట్వీట్ల ద్వారా తెలియచేశారు. వస్తువుల కదలికలకు సంబంధించిన విడియో క్లిప్పింగ్స్‌ను ట్వీట్ చేశారు. భూమి కంపించిన వెంటనే స్థానికులు రోడ్డు మీదికి పరుగులు తీశారు. ప్రధాన భూకంపం తర్వాత కూడా స్వల్పంగా భూ ప్రకంపనలు సంభవించాయి. వాటి తీవ్రత రిక్టర్ స్కేలుపై గరిష్టంగా 3.1గా రికార్డయినట్లు యుఎస్ జియాలాజికల్ సర్వే పేర్కొంది. భూకంప ప్రభావం సాక్రమెంటో సిటీ, ప్లేసర్, ఎల్ డొరాడో, సాన్ సొవాక్విన్, సొలానో, కొలుస, నెవడా, యోలో, రెనో వంటి ప్రాంతాల్లో కంపించినట్లు తెలిపింది. దీంతో స్థానికులు ఇళ్లల్లోకి వెళ్లడానికి భయపడ్డారు. చాలాసేపటి వరకు రోడ్ల మీదే కాలం గడిపారు.

## లక్షల్లో వ్యూస్ కోసం

# విమానం కూల్చివేస్తూ యూట్యూబర్ సెల్ఫీ

**కాలిఫోర్నియా, మే 12:** యూట్యూబ్‌లో మిలియన్లకొద్దీ వ్యూస్ ఉండాలన్న పిచ్చితో ఒక యువ యూట్యూబర్ తన సింగిల్ ఇంజన్ విమానాన్ని అడవుల్లో కూల్చివేసిన వైనం అధికారుల ధృష్టికి వచ్చింది. అంతేకాకుండా చేతిలో సెల్ఫీస్టిక్, పారాచూట్‌డ్రెస్‌తో ఇంజన్‌డ్రైవింగ్‌సీటులోనే కనిపించిన యూట్యూబర్ ట్రెవర్‌జాకబ్ అమెరికా పౌరవిమానయాన నిబంధనలను ఉల్లంఘించాడని, ఆరోపణలు రుజువైతే గరిష్టంగా 20ఏళ్లపాటు జైలుశిక్షపడుతుందని అధికారులు వెల్లడించారు. తన విమానం కూలిపోతున్న విడియోను సుమారు 30 లక్షలమంది వీక్షించారని జాకబ్ విచారణలో అధికారులకుసైతం వెల్లడించిన వైనం చూసి దర్యాప్తుబృందం విస్తుపోయింది. అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ప్రైవేటు పైలట్ సర్టిఫికేట్‌ను రద్దుచేసింది. 29 ఏళ్ల ట్రెవర్‌జాకబ్ యూట్యూబర్‌గా చేస్తున్న సాహసాలు ఒక్కోసారి ప్రాణాపాయానికి దారితీసినా వెనుకాడటంలేదు. ఈ సింగిల్ ఇంజిన్ విమానం కూల్చివేస్తూ తీసుకున్న సెల్ఫీ 2న2021 డిసెంబరు నాటిదని తేలింది. తన విమానాన్ని కాలిఫోర్నియాలోని లాస్‌పాడ్రేస్ నేషనల్ ఫారెస్టులో కూల్చివేసాడని తేలింది. ఈ విడియోకు నేను నావిమానాన్ని కూల్చేసా అన్న టైటిల్‌తో విడుదలచేసాడు. అయితే విచారణలో విమానంలో సాంకేతిక లోపాలున్నాయని అందువల్లనే కూలిపోయిందని చెప్పాడు. ముందు ప్రమాదవశాత్తూ కూలిపోయిందనే భావించిన ఏవియేషన్ అధికారులు నిబంధనల ప్రకారం ముందు సాంకేతికలోపం ఏర్పడితే ఎయిర్‌కంట్రోల్ సిబ్బందిని సంప్రదించాలి, ఇంజన్ రీస్టార్ట్‌కు కృషిచేయాలని, గ్లైడింగ్ రేంజిలో మరికొన్ని సురక్షిత ప్రాంతాలున్నా అటవీప్రాంతంలోనే కూల్చివేసినట్లు తేల్చారు. విమానం కూలిపోయిన తర్వాత యూట్యూబర్ విమానశకలాలను కూడా అక్కడినుంచి తరలించినట్లు వైమానిక అధికారులు గుర్తించారు. యూట్యూబర్ తాను అనుభవజ్ఞుడైన పైలట్, స్కైడైవర్‌నని చెప్పాడు,. తన ఏకైక సింగిల్‌విమానాన్ని దక్షణ కాలిపోర్నియాలోని లాంపాక్ ఎయిర్‌పోర్టునుంచి సియర్రా నెవాడా పర్వతాల్లోని మామ్మూత్ సరస్సులవేపు ఎప్పుడూ వెళ్లలేదన్నాడు. లాస్‌ఏంజెల్స్ కోర్టులో తన అభ్యర్థనలను దాఖలుచేయాలనినిర్ణయించాడు. అయితే నేరం రుజువైతే ఆతనికి 20 ఏళ్ల జైలుశిక్ష ఖాయం అని వైమానిక అధికారులు చెపుతున్నారు.



# మూడునెలలపాటు ఎయిర్‌ఇండియా పైలట్ లైసెన్సు రద్దు

**న్యూఢిల్లీ, మే 12:** పౌరవిమానయానశాఖ డైరెక్టర్‌జనరల్ ఎయిర్ ఇండియా పైలట్ లైసెన్సునుమూడునెలలపాటు సస్పెండ్‌చేసింది. కాక్‌పిట్‌లోకి మిత్రుల్ని అనుమతించినందుకు నిబంధనలు ఉల్లంఘించాడని లైసెన్సును సస్పెండ్‌చేసింది. గత ఫిబ్రవరి 27వ తేదీ ఢిల్లీ దుబాయి విమానంలో పైలట్ తన మిత్రుడిని కాక్‌పిట్‌లోకి తీసుకెళ్లాడు. పైలట్ లైసెన్సు సస్పెండ్‌చేయడమేకాకుండా ఎయిర్‌ఇండియాకు సరైన చర్యలు తీసుకోనందుకుగాను 30 లక్షల జరిమానా విధించింది. పాలనాపరమైన చర్యలు తీసుకోవాలని కోప్యాసింజర్‌పైనా చర్యలు తీసుకోవాలని డిజిసిఎ ఆదేశించింది. అలాగే నిర్దిష్టకాలం పాటు ఆమె మేనేజిరియల్ విధులను కూడా సస్పెండ్‌చేయాలని ఆదేశించింది. ఢిల్లీ దుబాయిరూటులో ఎఐ915 విమ3ఆనంలో ఈసంఘటన జరిగింది. విమానం క్రూసిబ్బందిలో ఒకరినుంచి ఎయిర్ ఇండియా సిఇఒకు ఫిర్యాదుకూడా అందింది. అయితే ఇప్పటిఈరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఎయిర్‌ఇండియాకు సైతం జరిమానా విధించింది. చర్యలు తీసుకోవడంలో జాప్యంచేసినందుకుగాను డిజిసిఎకు ఫిర్యాదుచేసారు. దీనిపై స్పందించిన డిజిసిఎ వెంటనే చర్యలుచేపట్టింది.

# రూ.30 వేల ఉద్యోగిని.. రూ.30 లక్షల టివి


## 10 లగ్జరీ కార్లు, 100 పెంపుడు కుక్కలు

## ఒక్క రోజు తనిఖీల్లోనే రూ.7 కోట్ల ఆస్తులు బట్టబయలు

## మధ్యప్రదేశ్‌లో ఓ చిరు అధికారిణి అవినీతి చిట్టా

**భోపాల్, మే 12:** మధ్యప్రదేశ్‌లో ఓ ప్రభుత్వ అధికారిణి(ఒప్పంద ఉద్యోగిణి) భారీ మొత్తంలో అవినీతికి పాల్పడినట్లు అవినీతి నిరోధకశాఖ అధికారులు గుర్తించారు. ప్రభుత్వశాఖలో చిరు ఉద్యోగిగా చేరిన ఆమె దశాబ్దకాలంలోనే కోట్లాది రూపాయలు అక్రమంగా కూడబెట్టింది. ఆమె ఇంట్లో 20 వాహనాలుండగా, వాటిలో 10వరకూ లగ్జరీ కార్లు. రూ.30 లక్షల విలువచేసే 98 అంగుళాల అత్యాధునిక టివి సెట్‌తోపాటు ఇతర ఆస్తులు, 100 వరకూ పెంపుడు కుక్కల్ని అధికారులు కనుగొన్నారు. ఒక్కరోజు తనిఖీల్లోనే దాదాపు రూ.7 కోట్ల విలువైన ఆస్తుల్ని గుర్తించారు. భోపాల్‌కు చెందిన హేమామీనా(36) మధ్యప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌లో 2011లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగంలో చేరారు. ప్రస్తుతం ఆమె ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. నెలకు రూ.30 వేల జీతం తీసుకునే మీనా..ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారని అవినీతి నిరోధకశాఖకు 2020లో ఫిర్యాదు అందింది. ఈ క్రమంలోనే లోకాయుక్త స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగానికి చెందిన బృందం గురువారం సాధారణ దుస్తుల్లో మీనా ఇంటికి వెళ్లి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడికి చేరుకోగానే గేట్ దగ్గర అధికారులను వాచ్‌మెన్ తొలుత అడ్డుకోగా..సోలార్ ప్యానెల్స్ రిపేర్ చేసేందుకు వచ్చామని చెప్పి లోపలికి వెళ్లారు. ఇంట్లోకి వెళ్లగానే మీనాను తమ కస్టడీలోకి తీసుకొని తనిఖీలు ప్రారంభించారు. మీనాకు వచ్చే ఆదాయంకన్నా ఆమె ఆస్తుల విలువ 232 శాతం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఆమె తొలుత 20 వేల చదరపు అడుగుల వ్యవసాయ భూమిని ఆమె తండ్రి పేరుమీద కొనుగోలు చేశారు. ఆ తర్వాత ఆ స్థలంలో రూ.కోటితో లగ్జరీ విల్లాను నిర్మించారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చేపట్టే ప్రాజెక్టుల కోసం తీసుకొచ్చిన నిర్మాణ మెటీరియల్‌ను మీనా తన ఇంటి కోసం వినియోగించినట్లు అధికారులు గుర్తించారు. ఆమె ఇంట్లో 100 పెంపుడు కుక్కలు, 20కి పైగా మేలుజాతి పశువులు, అత్యంత ఖరీదైన ఆధునిక వ్యవసాయ పరికరాలువంటి వాటిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కుక్కలకు రొట్టెలు తయారు చేయడానికి ఓ రోటీ మిషన్ ఆమె ఇంట్లో ఉంది. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌కు చెందిన విలువైన పరికరాలను ఆమె ఇంట్లో గుర్తించారు. రైసెన్, విదిశ జిల్లాల్లోనూ ఆమెకు వ్యవసాయ భూములు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె ఆస్తులపై తనిఖీలు ఇంకా కొనసాగుతాయని వారు పేర్కొన్నారు.

# ది కేరళ స్టోరీ ప్రదర్శన నిలిపివేతపై బెంగాల్, తమిళనాడు ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు నోటీసులు




**న్యూఢిల్లీ, మే 12:** ది కేరళ స్టోర్లీ సినిమా ప్రదర్శనను నిలిపివేసిన విషయంలో సుప్రీంకోర్టు పశ్చిమబెంగాల్‌తోపాటు తమిళనాడు ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. బెంగాల్‌లో ఈ సినిమాపై అక్కడి టిఎంసి ప్రభుత్వం నిషేధం విధించింది. కాగా, తమిళనాడులో మాత్రం అక్కడి స్టాలిన్(డిఎంకె) ప్రభుత్వం ఈ సినిమాపై నిషేధం విధించలేదు. కానీ, శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదమున్నదని భావించిన అక్కడి థియేటర్ యజమానులు ఈ సినిమాను ప్రదర్శించొద్దని నిర్ణయించారు. దాంతో, ఈ సినిమా నిర్మాతలు ఈ రెండు రాష్ట్రాల్లో తమ సినిమా ప్రదర్శనపై ఉన్న ఆంక్షల్ని ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. ఈ సినిమా దేశవ్యాప్తంగా ప్రదర్శితమవుతోంది. అలాంటపుడు మీ ప్రభుత్వం దీనిని ఎందుకు నిషేధించింది..? దాని వెనుక ఉన్న హేతుబద్ధత ఏమిటి..? అని బెంగాల్ ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. తదుపరి విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఈ నెల 16 వరకెల్లా ఆ రెండు ప్రభుత్వాలు తమ స్పందన తెలియజేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

# ప్రపంచదేశాల్లో 68.82 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.73 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 12:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ సుడులు తిరుగుతూనే ఉంది. చిన్నచిన్నదేశాలు ఈవైరస్ తాకిడికి ఆందోళన చెందుతున్నాయి. శుక్రవారం నాటికిప్రపంచ వ్యాప్తంగా 68.82 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.73 లక్షలమందిచనిపోయారు. మరో 39,052 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికికరోనా సోకి వారిలో 20.56 లక్షలమందిచనిపోయారు. మరో 6329 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.50 కోట్లకుపైగా ఉంటే మరో 20.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా సోకివారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6310 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.21 కోట్లకపైగా నమోదుకాగా మరో 25.50 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.70కోట్లమందికికరోనాసోకి వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,651 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమందిపరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.55 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,17,489 మందిపరిస్థితి మరింత ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకు పైగాబాధితులుంటే వారిలో 2,58,750 మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,78,194 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 27,611 మందిచనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,722 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది.

# మోడీ మన్ కీ బాత్ వినలేదని 36 మంది నర్సింగ్ స్టూడెంట్లపై చర్యలు

**ఛండీగఢ్, మే 12:** ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ వందో ఎపిసోడ్ వినలేదని కాబోయే నర్సులపై కాలేజ్ మేనేజ్‌మెంట్ చర్యలు తీసుకుంది హాస్టల్‌లో ఉంటున్న సదరు విద్యార్థులు వారం పాటు బయటకు వెళ్లేందుకు వీల్లేదంటూ ఆదేశాలు జారీచేసింది. పదే పదే చెప్పినా, మన్ కీ బాత్ వినకుంటు చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా సదరు విద్యార్థులు వినలేదని ఆరోపించింది. దీంతో చర్యలు తీసుకోక తప్పట్లేదని 36 మంది నర్సింగ్ స్టూడెంట్లకు నోటీసులు పంపించింది. ఛండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ ఈ చర్యలు తీసుకుంది. ఏప్రిల్ 30న ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమం వినేందుకు మెడికల్ కాలేజీ ఏర్పాట్లు చేసింది. విద్యార్థులంతా తప్పకుండా ఈ కార్యక్రమం వినాలని ఆదేశించింది. కాలేజ్ సెమినార్ హాలులో ఏర్పాట్లు చేశామని, తప్పకుండా హాజరుకావాలని పదే పదే సూచించింది. హాజరుకాని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. మేనేజ్‌మెంట్ ఆదేశాల మేరకు కాలేజ్ హాస్టల్‌లోనూ వార్డెన్ స్టూడెంట్లకు తెలిపారు. అయినప్పటికీ, నర్సింగ్ స్టూడెంట్లు 36 మంది మన్ కీ బాత్ వినే కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. దీంతో తాజాగా వారిపై చర్యలు తీసుకుంటూ కాలేజ్ మేనేజ్‌మెంట్ నోటీసులు పంపించింది. వారం పాటు కాలేజ్ హాస్టల్ నుంచి బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని అందులో పేర్కొంది. మరోపక్క మెడికల్ కాలేజ్ తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎంపీ మహువా మొయిత్రా ఈ ఘటనపై స్పందిస్తూ, మోడీ మన్ కీ బాత్‌ను తాను కూడా ఎప్పుడూ వినలేదని, మరి తనపైనా చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నించారు.





తాను కూడా తన ఇంట్లో నుంచి వారం పాటు బయటకు వెళ్లకుండా నిషేధిస్తారా? అని ఆలోచిస్తుంటే భయమేస్తోందని వ్యంగ్యంగా ట్వీట్ చేశారు.

ఛండీగఢ్ మెడికల్ కాలేజీ తీరుపై సోషల్ మీడియాలోనూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# సుడులు తిరుగుతున్న మోఖా తుఫాన్ చిత్రీకరించిన ఇన్ శాట్ ఉపగ్రహం

**న్యూఢిల్లీ, మే 12:** బంగాళాఖాతంలో ఏర్పడిన మోఖా తుఫాన్ మరింత బలపడి శుక్రవారం ఉదయం అతి తీవ్ర తుఫాన్‌గా మారింది. మధ్య ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న మోఖా తుఫాన్



ఉత్తర దిశగా గంటకు 13 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. కాగా మోఖా తుఫాన్‌ను అంతరిక్షం నుంచి భారత వాతావరణ ఉపగ్రహం ఇన్ శాట్-3 డిఆర్ చిత్రీకరించింది. వందల కిలోమీటర్ల దూరం నుంచి గాలులను, మేఘాలను బలంగా ఆకర్షిస్తూ, సుడులు తిరుగుతున్న మోఖా తుఫాన్ వలయాన్ని ఇన్ శాట్ ఉపగ్రహంలోని అత్యాధునిక కెమెరాలు బంధించాయి. ఇందులో సైక్లోన్‌ఐ స్పష్టంగా ఏర్పడిన వైనం వెల్లడవుతోంది. ఇక మోఖా తుఫాన్‌పై భారత వాతావరణ సంస్థ (ఐఎండి) తాజా బులెటిన్ విడుదల చేసింది. పోర్టుబ్లెయిర్‌కు పశ్చిమ వాయవ్య దిశగా 530 కిలోమీటర్ల దూరంలోనూ, బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్‌కు దక్షిణ నైరుతి దిశగా 950 కిలోమీటర్ల దూరంలోనూ, మయన్మార్‌లోని సిట్వే తీరానికి దక్షిణ నైరుతి దిశగా 870 కిలోమీటర్ల దూరంలోనూ కేంద్రీకృతమై ఉంది. ఇది మరింత బలపడి ఉత్తర ఈశాన్య దిశగా పయనిస్తుందని, మే 14 మధ్యాహ్నం నాటికి కాక్స్ బజార్ (బంగ్లాదేశ్), క్యాక్ ప్యు (మయాన్మార్) మధ్య తీరం దాటనుందని ఐఎండి అంచనా వేసింది. దీని ప్రభావంతో ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు, ఎపి, తెలంగాణ, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మోఖా తీరం చేరితే బంగ్లాదేశ్, మయన్మార్‌లో విలయం తప్పదని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు. భూభాగంపైకి చేరే సమయానికి మోఖా తీవ్ర తుఫాన్‌గానే ఉంటుందని, గంటకు 75 కిలోమీటర్ల వేగంతో వీచే గాలులకు, కుంభవృష్టి వర్షాలకు పేద దేశాలైన బంగ్లాదేశ్, మయన్మార్ అల్లకల్లోలం అవుతాయని అంచనా వేస్తున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1575, మృతులు 12

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,78,179


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1575 కేసులు నమోదయ్యాయి. మృతి 12 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,78,179కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,28, 417మంది కోలుకోగా 18 ,009మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,753చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,096కి చేరగా,80,18,345మంది వరకు కోలుకున్నారు.1,48,541మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,02,618కి చేరింది.అందులో 68,25,613మంది కోలుకున్నారు. 71,890 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,604కి చేరింది.అందులో 40,46,794మంది కోలుకున్నారు. 40,353 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,10,177కి చేరింది. అందులో 35,71,463మంది కోలుకున్నారు. 38, 075మంది మరణించారు.

# కోర్టు ఆదేశాలను కేంద్రం ధిక్కరిస్తోంది: సుప్రీంకు కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, మే 12:** కేంద్రం కోర్టు ధిక్కరణకు పాల్పడుతోందంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తీర్పు ప్రకారం తాను తీసుకుంటోన్న చర్యలకు అడ్డుతగులుతోందని, ఢిల్లీ ప్రభుత్వ సేవల విభాగం కార్యదర్శి ఆశీషన మోరె బదలీని అమలు చేయడం లేదంటూ తన పిటిషన్‌లో ఆరోపించారు. ఐఎఎస్‌లు సహా ఇతర అధికారుల బదలీలు, నియామకాలపై ఢిల్లీ ప్రభుత్వానికే నియంత్రణ ఉంటుందని గురువారం సుప్రీం తీర్పు వెలువరించిన విషయం విదితమే. దానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చర్యలు ప్రారంభించారు. అభివృద్ధికి ఆటంకం కలిగించే అధికారుల భరతం పడతానని హెచ్చరించిన ఆయన, ఆశీష్‌ను విధుల నుంచి తప్పించారు. ఇదే ప్రస్తుత వివాదానికి కారణమైంది. ఈ విషయాన్ని ఢిల్లీ ప్రభుత్వం తరపున ఏఎమ్ సింఘ్వీ సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. మేం ఎవరిని బదలీ చేయమని వారు చెబుతున్నారు. కోర్టు తీర్పు ప్రకారం నేను ధిక్కరణ పిటిషన్ వేయొచ్చే. కానీ దానికి సమయం పడుతుంది. అందుకే మీరు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాను అని సింఘ్వీ కోర్టుకు వెల్లడించారు. వచ్చే వారం దీనిపై వాదనలు వినేందుకు ప్రధాన న్యాయమూర్తి అంగీకరించారు. అందుకే ఓ బెంచ్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వెలువడగానే ఆప్ ప్రభుత్వం ఆశీష్ మోరెను బదలీ చేసి, ఆయన స్థానంలో ఢిల్లీ జల్ బోర్డు మాజీ సిఇం ఎ.కె.సింగ్‌ను నియమించింది.

# అవసరమైతే మళ్లీ సుప్రీంకు వెళ్తా: ఉద్ధవ్



**ముంబై, మే 12:** శివసేన వర్సెస్ శివసేన వివాదంపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సిఎం ఏక్ నాథ్ షిండే, బిజెపికి మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన (యుబిటి) చీఫ్ ఉద్ధవ్ థాకరే సవాలు విసిరారు. ఎన్నికలకు వెళ్దాం రమ్మంటూ ఛాలెంజ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికలకు వెళ్దాం రండి. ప్రజలే అంతిమ నిర్ణయం తీసుకుంటారు. నేను రాజీనామా ఇచ్చినట్టే, నైతిక బాధ్యత వహించి సిఎం కూడా రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. గత యేడాది తిరుగుబాటు చేసి, తన ప్రభుత్వం పడిపోవడానికి కారణమైన శివసేన ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ అనర్హులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీనిపై నిర్ణీత సమయంలోగా తగిన నిర్ణయం తీసుకోకుంటే మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. ప్రస్తుతం స్పీకర్ విదేశాల్లో ఉన్నారు. ఆయన తిరిగి రాగానే ఎమ్మెల్యేపై అనర్హత వేటుపై నిర్ణయం తీసుకోవాలి అని ఉద్ధవ్ డిమాండ్ చేశారు. దేశంలో నిస్సిగ్గు వ్యవహారాలు జరుగుతన్నాయని, వాటిని ఆపాలని ప్రధాన మంత్రితని కోరుతున్నా. మహారాష్ట్ర పేరు ప్రతిష్టలను దిగజార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలాంటివి జరగడానికి వీల్లేదు అని అన్నారు. గతేడాది మహారాష్ట్రలో రాజకీయ సంక్షోభం సమయంలో మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టిన విషయం విదితమే. ఈ నేథప్యంలో కోష్యారీపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఉద్ధవ్ డిమాండ్ చేశారు. ఒకరిపై చర్యలు తీసుకుంటే, ఇంకెవరూ ఇలాంటి చట్టవిరుద్ధమైన పనులు చేయరని అన్నారు.

# ఎన్‌ఆర్‌ఐ అకాడమీపై ఇడి నజర్ - రూ.306 కోట్ల ఆస్తుల జప్తు

**న్యూఢిల్లీ, మే 12:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఒక వైద్యకళాశాల పాలకవర్గ ప్రతినిదుల కార్యాలయంకు చెందిన 307 కోట్లరూపాయల ఆస్తులను ఇడి జప్తుచేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిదిలో కేసులునమోదుచేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఈ ఆస్తులను జప్తుచేసినట్లుప్రకటించారు. కొవిడ్‌రోగులనుంచిమాత్రమేకాకుండా కళాశాలల్లోప్రవేశం పొందగోరే విద్యార్థులనుంచి కూడా భారీ మొత్తాలువసూలుచేసి వాటిని మొత్తం ఇతర ఖాతాలకు బదలాయిస్తున్నట్లు ఇడి ఆరోపించింది. గుంటూరుజిల్లాలోని ఎన్‌ఆరః అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సంస్థకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్‌లు నిమ్మగడ్డ ఉపేంద్రనాద్, మణి అక్కినేని అనే వారిపైనా చర్యలు తీసుకుంటున్నట్లుప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 15.61 కోట్ల బ్యాంకు ఖాతాల నగదును కూడా స్తంభింపచేసినట్లు ఇడి వివరించింది. భూములు,భవనాలు ఈ సంస్థకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌లలోకూడా ఉన్నాయని ఇడి వివరించింది. మొత్తం జప్తుచేసిన ఆస్తుల విలువ మనీలాండరింగ్ నిరోధకచట్టం కింద మదింపుచేస్తే రూ.307.61 కోట్లవరకూ ఉన్నట్లు ఇడి ప్రకటించింది. ఎన్‌ఆర్‌ఐఅకాడమి అధికారులు, సభ్యులు అక్రమపద్ధతుల్లో సొసైటీ భారీ మొత్తాలను వారి వ్యక్తిగతలబ్ధికోసం మళ్లించారని ఆరోపించింది. కొవిడ్‌రోగులకు భారీ మొత్తాలు ఛార్జిచేసారని, ప్రభుత్వం సిఫారసుచేసిన రేట్లకు రెట్టింపు వసూలుచేసినట్లు ఇడి ఆరోపించింది. అయితే వీటిని ఎక్కడా రికార్డుల్లోచూపించలేదని, అలాగే ఎంబిబిఎస్, పిజి విద్యార్థులనుంచి మేనేజ్‌మెంట్ కోటా కింద భారీ మొత్తం నగదు వసూలుచేసారని ఇడి వెల్లడించింది. విద్యార్థులనుంచి విదేశీ కరెన్సీరూపంలో ఫీజులు వసూలుచేసిందని, అమెరికాలో వారికున్న కొన్ని సొసైటీలకు ఈ ఫీజులు చెల్లించినట్లు విదేశీ కరెన్సీని చూపించిందన్నారు. ఒక ప్రైవేటు లిమిటెడ్‌కంపెనీని స్థాపించారని, ప్రభుత్వపరిధిలోని ఎపిఎంఎస్‌ఐడిసినుంచి అనుచిత లబ్ధినిపొందారని, కొన్ని ప్రాజెక్టులను సాకుగా చూపి నిధులను డిపాజిట్‌చేసారని బ్యాంకు ఖాతాలకు బదులుగా ప్రైవేట్ లిమిటెడ్‌కంపెనీ ఖాతాలకు మళ్లించినట్లు ఇడి ఆరోపించింది. ఈ నిధులు సంస్థ అనుబంధ విభాగాలకుసైతం పన్నులు చెల్లించామన్న సాకుతో బదలాయించిందని, నిర్మాణరంగ కార్యకలాపాలకు బదిలీచేసిందని ఇడి వెల్లడించింది. సొసైటీ, సభ్యులపేరున మనీలాండరింగ్ కేసు నమోదుచేసామని, కేసుల ఆధారంగా ఇడి మనీలాండరింగ్‌కేసులు నమోదుచేసినట్లు తెలిపారు.

# పవన్ చరిత్ర హీనుడుగా నిలిచిపోతాడు

## రాష్ట్ర జలవనరుల మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,మే12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర స్థాయిలో సిద్ధాంతమంటూ లేకుండా, ఎవ్వరో ఇచ్చే ప్యాకేజీ కోసం రాజకీయాల పేరుతో జనంలోకి వచ్చిన జెఎస్పీ నేత పవన్ కల్యాణ్ చరిత్రహీనుడిగా నిలిచిపోతాడని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.అధికార వైకాంగ్రెస్ పార్టీపై జనసేన నేత ఎందుకు కక్ష కట్టాడంటే కేవలం చంద్రబాబు కోసం అన్నారు.మంగళగిరిలో పవన్ కల్యాణ్ శుక్రవారం చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా తీవ్ర స్థాయిలో అంబటి రాంబాబు ఆరోపణలు చేసారు.దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి తనయునిగా వైఎస్ జగన్ రాజకీయాల్లో వచ్చాడన్నారు.తాను గెలిసిస్తే ఏమీ చేస్తానో చెప్పారనా న్నరు.జగన్ గెలుస్తాడని చంద్రబాబు అప్పుడు భయపడ్డారన్నారు.ఫ్యాకేజీ స్టార్‌ను రాజకీయాల్లోకి దింపాడన్నారు. ఆ ప్రభావంతోనే 2014లో పవన్ కల్యాణ్ జగన్‌కు వ్యతిరేకించాడా? అని ప్రశ్నించారు.బలంలేక అప్పుడు ఎన్నికల్లో పోటీ చేయలేదని పవన్ చెప్పాడన్నారు.2019లో చంద్రబాబు ఫ్యాకేజీ కోసం మళ్ళీ ఎన్నికల్లో విడిగా పోటీ చేసాడు.అప్పటి అధికార పార్టీ టీడీపీపై గెలవడానికి దృష్టి కేంద్రీకరించక తమ పార్టీపై విమర్శలకు దిగాడన్నారు. అంటే తాను గెలవడానికి పవన్ రాజకీయాల్లోకి రాలేదన్నాడు.ఓట్లు చీల్చి చంద్రబాబును గెలిపించాలని ప్రయత్నించి బొక్కబోర్లాపడ్డాడన్నారు.అతను రాజకీయాల్లో ఏదీ చేసినా చంద్రబాబు కనుసన్నల్లో చేస్తున్నాడన్నారు. కాపులకు తాను ముఖ్యమంత్రిని అవుతానని నమ్మించి,చదువుకునే ,మంచి ఉదో ్యగాలు చేసే వారి జీవితాలు బజారున పడే విధంగా చేసాడన్నారు.ఎందరు వీర నారీమణులు ఇతను కోసం పని చేసారో ఆలోచించాలన్నారు. కాపు వర్గాన్ని నమ్మించి.వారి ఆత్మగౌరవాన్ని చంద్రబాబు దగ్గర తాకట్టు పెట్టాలని దొంగ ఆలోచనలు చేస్తున్నాడన్నారు.ఎందుకంటే తాను ముఖ్యమంత్రి కాలేనని, ఎన్నికల్లో ఒంటరిగా పార్టీని నిలపలేనని చేతులు ఎత్తేసాడన్నారు.ఆయన వ్యూహాలు చేస్తాడంటా, ఏదీ చేసిన చంద్రబాబు నిర్దాక్షిణ్యంగా తన పరిపాలనా కాలంలో కాపులతో సహా దళిత,బహుజన వరా ్గలను ఎన్ని వేధింపులకు గురి చేసాడో, ఆయన కుమారుడు ఎంత చులకనగా వ్యవహరించాడో కాపు జాతి మరిచిపోలేదన్నారు.వారిపై అక్రమ కేసులు పెట్టి వేధించిందన్నారు.ఆ కేసులన్ని తమ ప్రభుత్వం తీసివేసిందన్నారు.కొన్ని ప్రశ్నలకు పవన్ సమాధానం చెప్పాలన్నారు.ఎన్నికల్లో తాను గెలవలేను,టీడీపీని గెలిపిద్దామని చెప్పడానికి పవన్ చంద్రబాబు ఎంత ఫ్యాకేజీ తీసుకున్నాడో చెప్పాలన్నారు.నాకే కాదు,యావత్తు రంగా అభిమాన వర్గాలు తెలిసిన నగ్న సత్యం రంగాగారికి టీ,కాఫీ తాగరని, అటువంటి రంగాగారికి తాను టీ ఇచ్చానని పవన్ చెప్పడం ఎంత అబద్ధమో అన్నారు.ఈ మాట విని రంగాభిమానులు ముక్కున వేలేస్తున్నారన్నారు.ప్రధాని నరేంద్ర నేరుగా చెప్పినట్లు పోలవరంను చంద్రబాబు ఏటీఎం మాదిరిగా వాడుకున్నాడన్నారు.ఆ పరిస్థి ్ధతి తమ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రాజెక్టును తమ ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్నారు.ఒక పత్రికాధిపతి వియ్యంకుడు కంపెనీ పోలవరంలో దోచుకోవాలని ప్రయతి ్నస్తే తమ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ ద్వారా ఆ ప్రయత్నాలు అడ్డుకుందన్నారు.అందుకే ఆ పత్రికాదిపతి ప్రాజెక్టు నిర్మాణంపై అక్కసు కకు ్కతున్నాడన్నారు.న్నారు.దొంగలకు ఎందుకు పవన్ అండగా నిలుస్తున్నాడో చెప్పాలన్నారు,తాను సీఎం కాలేనని,ఎన్నికల్లో ఒంటరిగా ఎదుర్కోలేని పవన్ చెప్పాడన్నారు.ఎంత మంది పొత్తుకట్టి ముందుకు వచ్చినా మళ్ళీ జగన్ నాయకత్వంలో ఏపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

# దిద్దుబాటు చర్యలకు దిగిన వైఎస్సార్సీ

## రంగంలోకి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి - నియోజకవర్గాల వారీగా సమీక్షలు - సెల్‌ఫోన్లకు అనుమతి నిల్



జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో వైసీపీ నేతపై మధుసూధన్‌రెడ్డి, ఆయన తమ్ముడు కుమారుడు నిఃల్ తదితరులు భేటి

**అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో** వచ్చే శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా నియోజకవర్గాల వారీగా వైసీపీ నేతల్లో అసంతృప్తులను, వర్గ విబేదాలను పోగొట్టేందుకు ఇంకా ఐక్యంగా వైసీపీ క్యాడర్ పని చేసే విధంగాచర్యలు తీసుకునేందుకు ఆ పార్టీ అధిష్టాన వర్గం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో ట్రబుల్ షూటర్‌గా పోరుపొందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైసీపీ అధిష్టాన వర్గం రంగంలోకి దింపింది. సరికొత్త రీతిలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించేందుకు వైసీపీ అధిష్టాన వర్గం శ్రీకారం చుట్టడం విశేషం. శుక్రవారం అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, రాయదుర్గం, ఉరవకొండ శాసనసభ స్థానాల్లోని నాయకులతో నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించారు. అనంతపురం శివారులోని నాగిరెడ్డిపల్లి వద్ద నూతనంగా నిర్మించిన ఒక ఫాం హౌస్‌లో కట్టు దిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య సమీక్షలు నిర్వహించారు. అసమ్మతి వాదులు గ్రూపుల వారీగా వచ్చి జిందాబాదులు, వ్యతిరేక నినాదాలు చేయకుండా పరిమిత సంఖ్యలోనే ముఖ్య మైన నాయకులను సమావేశానికి ఆహ్వానించినట్లు తెలిసింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారిని కూడా ఆ దరిదాపుల్లోకి రాకుండా నిర్వహకులు నిషేదం విధించారు. సమీక్షలకు హాజరయ్యే నాయకులు, వారి అనుచరులు సెల్‌ఫోన్లు సమావేశ మందిరంలోకి తీసుకురానివ్వకుండా నిర్వహకులు కట్టడి చేశారు. ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా పార్టీ పరిశీలకులు శ్రీనివాస్ మాత్రమే అన్ని సమీక్ష సమావేశాల్లో పాల్గొన్నారు. ఉరవకొండ శాసనసభ నియోజకవర్గం వైసీపీ సమీక్షలో ఒకరినొకరు ఫిర్యాదులు చేసుకున్నట్లు టికెట్లు తమమే కావాలని, పలానా వారికి టికెట్లు కూడా ఇవ్వకూడదని ఫిర్యాదులు చేసుకున్నట్లు తెలియ వచ్చింది. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఆయన తనయుడు వై.ప్రణయ్‌రెడ్డి తదితరులతో ప్రత్యేకంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమావేశమయ్యారు. అదే విధంగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వైసీపీ నేత మధుసూధన్‌రెడ్డి ఆయన తమ్ముడి తనయుడు నిఃల్‌రెడ్డిలు ప్రత్యేకంగా ఇన్‌చార్జ్ మంత్రితో సమావేశమయ్యారు.

ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి గ్రూపుల వారీగాపెద్దఎత్తున జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిని కలవాలని ప్రయత్నంచేసినప్పటికీ నిర్వహకులు మాత్రం ఒక్కొక్కగ్రూపు నుంచి 20 మందికి మంచి సమీక్ష సమావేశానికి అనుమతి ఇవ్వలేదని తెలియవచ్చింది. ఈ సమీక్షలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను తెలియజేయడంతోపాటు నియోజకవర్గంలోకొందరు పార్టీకి వ్యతిరేకంగా పని చేయడాన్ని ఇన్‌చార్జ్ మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. వై.మధుసూధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డిలు తమకే టికెట్లు కావాలని అడిగినట్లు తెలియవచ్చింది. ఈ నేపథ్యంలో వైసీపీ నేతల మధ్య అసంతృప్తులను, అభిప్రాయ బేదాలు తొలగించేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చినట్లు మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌ను చేసుకునేందుకు బేదాలు వీడనాడి పని చేయాలని సూచనలు చేసినట్లు తెలియ వచ్చింది. ఇదే విధంగా రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి వైసీపీ పరిస్థితిపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డితోపాటు ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డితోపాటు వివిధ మండలాల వైసీపీ నాయకులు, మున్సిపల్ చైర్మన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేకాపు రామచంద్రారెడ్డిపై పలువురు మండల నాయకులు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెలియవచ్చింది. నియోకవర్గంలో తమని పట్టించు కోవడం లేదని, పేరుకే పదవులు ఇచ్చారని, అంతా ఎమ్మెల్యేనే చక్రం తిప్పుతున్నాడని కొందరు మండల నాయకులు మంత్రికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ సమయంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కూడా కొందరు పార్టీ నాయకుల తీరుపై మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీ నాయకులకు గట్టిగా క్లాస్ ఇచ్చి పార్టీ అభ్యర్థి గెలుపే దేయంగా అంతా కలిసి పని చేయాలని సూచనలుచేసినట్లు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను జనంలోకి తీసుకెళ్లాలని సూచనలు చేసినట్లు తెలియవచ్చింది. ఇదే విధంగా తాడిపత్రి శాసనసభ స్థానానికి సంబంధించి వైసీపీ నాయకులతోనూ ఎమ్మెల్యేతోను చర్చలు జరిపారు. పార్టీలో స్థబ్దతగా ఉన్న వైవి.రామిరెడ్డి తదతర నాయకులతో ఇన్‌చార్జ్ మంత్రి సమీక్ష నిర్వహించినట్లు తెలియవచ్చింది. తాడిపత్రి నియోజకవర్గంలోని మండల నాయకులు బొంబాయి రమేష్, వెంకటరామిరెడ్డి, నగరూరు బ్రహ్మానందరెడ్డి, ఆలూరు రామేశ్వర్‌రెడ్డి తదితర నాయకులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు.

తాడిపత్రి నియోజకవర్గంలో గట్టి పోరాటం చేసి వైసీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అందరికీ దిశ నిర్దేశం చేసినట్లు తెలియవచ్చింది. తాడిపత్రిలో జేసి సోదరుల ఓటమే ధ్యేయంగా వైసీపీ నాయకులు పని చేయాలని, పార్టీలో ఏం ఇబ్బంది వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి నాయకులకు సూచనలు చేసినట్లు తెలివచ్చింది. ఈ సమీక్షలో పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, పరిశీలకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శనివారం రోజు శింగనమల, అనంతపురం తదితర నియోజకవర్గాల నాయకులతో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలియవచ్చింది.

# పవర్‌స్టార్ కాదు.. ప్యాకేజీ స్టార్

## - జనసేనను బాబు కూలీ సేనగా మార్చేశాడు - బాబు వద్ద సంచి సర్దేసి సాకుల కోసం పవన్ వెంపర్లాట - 2024లో టిడిపి, జనసేన పార్టీలు కనుమరుగు : మంత్రి గుడివాడ అమర్నాథ్



**విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త :** రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ పవర్‌స్టార్ కాదు... పా ్యకేజీ స్టార్ రెండు రోజులుగా పొలిటికల్ టూరిస్ట్ ఏపీకి విచ్చేసి వారి పార్టీ విధానాన్ని చెప్పాడని 2024 ఎన్నికల్లో ఆయన ఆలోచనల్ని చాలా వివరంగా చెప్పారు. ఇకరాజకీయంగా నావల్ల కాదు... నేను పార్టీని నడపలేనని పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒంటరిగా పోటీ చేయలేను... నాకు ఎవరి తోడో కావాలని పవన్‌కళ్యాణ్ చెప్తున్నాడని నాకు తెలిసిన ఇప్పుడున్న 26 జిల్లాలకి అధ్యక్షులు లేరని, కనీసం ఉమ్మడి జిల్లాలైన 13 జిల్లాలకి అధ్యక్షులు లేరని అన్నారు. జిల్లా అధ్యక్షులే లేనప్పుడు ఈ మండలాధ్యక్షులు ఎక్కడి నుంచి వచ్చారని నా విధానం ఇది ... దీన్ని మీరందరూ అంగీకరించాలని చెప్పేందుకు ఈ రోజు సమావేశం పెట్టినట్టుందని మేం దాదాపు ఏడాది క్రితం నుంచి ఈయన పవర్‌స్టార్ కాదు... ప్యాకేజీ స్టార్ అని చెప్తూనే ఉన్నామని ఈయన పార్టీ పెట్టిందే చంద్రబాబు కోసం అని మొదటి నుంచి చెప్తూనే ఉన్నామని అన్నారు. మేం ఆ వాస్తవాన్ని చెప్తే ఓ రోజు కాలు చూపించాడని మరో సారి చెప్పు చూపించాడని ఇప్పుడేం చూపిస్తాడని అన్నారు. ఇప్పుడు ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తఉల ఆయనకు చెప్పులు చూపించాలని రాజకీయంగా పూర్తిగా సిగ్గు శరం వదిలేసి బట్టలొదిలేశాడని ఎవరేమనుకున్నా పర్లేదు... నేను చంద్రబాబుకు అమ్ముడుపోతానని తేటతెల్లం చేశాడన్నారు. ఇంకా ఎవరైనా అపోహలేమైనా ఉన్నాయా ఏమోనని నిన్నా, ఇవాళ నివృత్తి చేశాడని ఆయన ఎద్దేవా చేశారు. 140 స్థానాల్లో 2019లో పోటీ చేస్తే సుమారు 120 స్థానాల్లో డిపాజిట్లు కూడా రాలేదని... లింగులింగుమంటూ ఒకచోట గెలిచాడని తాను పోటీ చేసిన రెండు చోట్లా ఓడిపోయాడని అప్పట్లో ఆయన ఓటింగ్ పర్సంటేజ్ 6.9 శాతం మాత్రమే వచ్చిందన్నారు.

# ఖమ్మం జిల్లా ఆసుపత్రికి బిఎఫ్‌హెచ్ఐ గుర్తింపు

## రాష్ట్రంలో 6వ దవాఖానగా గుర్తింపు

## దేశంలోనే అత్యధిక అక్రెడిటేషన్లతో తెలంగాణ జాతీయ రికార్డు

## వైద్య సిబ్బందికి మంత్రి హరీశ్‌రావు అభినందనలు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా దవాఖానకు బ్రెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్ గుర్తింపు దక్కింది. ముర్రుపాలు అందించడం, 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించేలా అవగాహన కల్పించే దవాఖానలకు బేబీ బెస్ట్ ఫీడింగ్ ఫ్రెండ్లీ హాస్పిటల్ ఇనిషియేటీవ్ (బీఎఫ్‌హెచ్ఐ)లో భాగంగా ఈ సర్టిఫికెట్‌ను అందజేస్తారు. ఖమ్మం ఆసుపత్రితో కలిసి రాష్ట్రంలో 6 హాస్పిటల్స్ బీఎఫ్‌హెచ్ఐ గుర్తింపును పొందాయి. ఖమ్మం జిల్లా ఆసుపత్రికి బీఎఫ్‌హెచ్‌వో అక్రిడేషన్ రావడం హర్షణీయమని, దవాఖాన సిబ్బందికి వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 6 ప్రభుత్వ దవాఖానాలు ఈ గుర్తింపు సాధించడం గొప్ప విషయమన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్ర ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని చెప్పడానికి ఇది మరో నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇలాంటి ప్రత్యేక కార్యాచరణ ఫలితంగా రాష్ట్రంలో నవజాత శిశు మరణాలు, ఐదేండ్లలోపు పిల్లల మరణాలు తగ్గుముఖం పట్టాయని మంత్రి తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో బాన్సువాడలోని ఎంసీహెచ్ మొదటి బీఎఫ్‌హెచ్ఐ సర్టిఫికెట్‌ను సాధించింది. తరువాత జనగాం ఎంసీహెచ్, గజ్వేల్ ఏరియా హాస్పిటల్, సూర్యాపేట ఎంసీహెచ్, జహీరాబాద్ ఏరియా హాస్పిటల్స్ ఈ గుర్తింపును పొందాయి. ఇప్పుడు ఖమ్మం ఆసుపత్రి కూడా బీఎఫ్‌హెచ్ఐ గుర్తింపు లభించింది. దీంతో దేశంలోనే అత్యధిక బీఎఫ్‌హెచ్ఐ అక్రిడేటెడ్ ప్రభుత్వ దవాఖానాలున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సాధించింది. బిడ్డ పుట్టిన అరగంటలోపే ముర్రుపాలు తాగించాలని, బిడ్డకు 6 నెలలపాటు తల్లిపాలు మాత్రమే తాగించాలని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. తద్వారా ఐదేండ్లలోపు పిల్లల మరణాలను 22 శాతం నివారించవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తల్లిపాల వినియోగం, శిశు మరణాల నివారణకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టింది.

# జూన్ 2 నుండి తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

## 10 రోజులపాటు నిర్వహణ

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** రాష్ట్రం అవతరించి ఈ ఏడాదితో పదేళ్ల వుతున్న సందర్భంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించింది. మరి కొద్ది రోజుల్లో పదవ సంవత్సరంలోకి అడుగు పెట్టబోతోంది. దీన్ని పురస్కరించుకుని జూన్ 2వ తేదీ నుండి 10 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా రాష్ట్ర ఆవిర్భావం నుండి ఇప్పటి వరకూ జరిగిన ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ ప్రగతిపై విస్తృతంగా ప్రచార కార్య క్రమాలను నిర్వహించనుంది. ప్రధానంగా దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా ఎదగడం, అభివృద్ధి, సంక్షేమ పథకాల అవసరం ఉందనేది బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అధికారులు ఏర్పాట్లు చేయడంపై నిమగ్నమయ్యారు.

# పాల రేట్లు ఇప్పట్లో తగ్గవు

## ఇండియన్ డెయిరీ అసోసియేషన్

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** దేశంలో పాల రేట్లు ఇప్పట్లో కిందికి దిగివచ్చే పరిస్థితి కనిపించడం లేదని ఇండయన్ డెయిరీ అసోసియేషన్ వెల్లడించింది. ఈ మేరకు అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు రూపేందర్ సింగ్‌సోధీ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తగినంత దాణా దొరక్కపోవడంతో పాల ఉత్పత్తిలో ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. ఇదే సమయంలో పాలు ఇచ్చే పశువుల సంఖ్య కూడా వివిధ కారణాలతో తగ్గిపోయిందని చెప్పారు. పాల రేట్లు తగ్గడానికి బహుశా దీపావళి వరకూ వెయిట్ చేయాల్సిందేనన్నారు.

# రాష్ట్రంలో గాలివాన బీభత్సం

## ● ధాన్యం, మొక్కజొన్న నీటిపాలు

## ● నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, విరిగిపడిన చెట్లు

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** తెలంగాణలో గాలివాన బీభత్సం సృష్టించింది. వివిధ జిల్లాల్లో వర్షంతో కూడిన గాలి వానతో విద్యుత్ స్తంభాలు నేలకొరకగా, చెట్లు విరిగిపడ్డాయి. పలు చోట్ల పిడుగులు పడ్డాయి. భారీ వృక్షాలు రోడ్ల మీదకు పడిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అంతేకాకుండా విద్యుత్ స్తంభాలు విరిగిపడటంతో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఆరబోసిన వరి ధాన్యం, మిర్చి, మొక్కజొన్న రాశులు నీటి పాలయ్యాయి. కల్లాలు, రోడ్లు, కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. గురువారం రాత్రి నుండి శుక్రవారం తెల్లవారు జాము వరకూ వీచిన గాలులు, వర్షానికి రాష్ట్రంలోని ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో పలు చోట్ల భారీగా గాలి దుమారంతో కూడిన వర్షం కురిసింది. రఘునాథపాలెం మండలంలో కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకొచ్చిన మొక్కజొన్న పూర్తిగా తడిసిపోయింది. కొత్తగూడెం జిల్లా లో పలు చోట్ల భారీగా వర్షం కురిసింది. చర్ల, కరకగూడెం, దుమ్ముగూడెం, అశ్వారావుపేట్, చంద్రుగొండ మండలాల్లో గాలి వాన విరుచుకుపడింది. రంగారెడ్డి జిల్లా యాచారం, ఆమనగల్లు తదితర మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. భారీ వర్షానికి ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆరబోసిన వరి ధాన్యం నీటిపాయింది. నల్లగొండ జిల్లా డిండి మండలంలో వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. పలు గ్రామాల్లో మామిడి కాయలు నేలరాలి రైతులు నష్టపోయారు. రంగారెడ్డి జిల్లా తక్కళ్లపల్లి, నానక్‌నగర్ తదితర గ్రామాల్లో ఆరబోసిన వడ్లు నీటిలో కొట్టుకు పోయాయి. ఖమ్మం వ్యావసాయ మార్కెట్‌లో దాదాపు 5 వేల మిర్చి బస్తాలు నీటి పాలయ్యాయి. ఖమ్మం జిల్లా ముదిదొండ మండలంలో ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడ్డాయి.

## ఒక్కరి పోరాటం వల్లే తెలంగాణ రాలేదు..

# సకల జనుల భాగస్వామ్యం వల్లే సాకారం

## ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 12, ప్రభాతవార్త:** ఒక వ్యక్తి పోరాటం వల్ల తెలంగాణ రాలేదని, సకలజనుల భాగస్వామ్యం వల్లే సాకారమైందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘాల ఐక్య కార్యాచరణ కమిటి(విఆర్ఏ జేఏసీ) ఆధ్వర్యంలో ఉద్యోగ, కార్మిక, సామాజిక సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం జేఏసీ సెక్రటరీ జనరల్ ఎస్‌కె.దాదేమియా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ విఆర్ఏలకు అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు, అర్హత ఉన్న వారికి పదోన్నతులు, 80 రోజుల సమ్మెకాలం వేతనం తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలా ప్రభుత్వం స్పందించకుంటే తెలంగాణ పోరాటంలో విస్తృత ప్రజామద్దతుతో తెలంగాణ సాధించుకున్నట్లు విఆర్ఏలు కూడా గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు, సామాజిక సంఘాలతో కలిసి ప్రజా ఉద్యమంగా విఆర్ఏలు మరో పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. మే 18న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కుటుంబ సభ్యులతో ప్రదర్శనలు చేసి, స్థానిక ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయాలని, మే 25న అన్ని కేంద్రాల్లో భారీ ప్రదర్శనలు చేసి కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించాలని, అన్ని ఉద్యోగ, ప్రజా, సామాజిక, కార్మిక సంఘాలను ఆహ్వానించాలని, మే 30న ఛలో హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం వద్ద ధర్నా చేయాలని, అన్ని జిల్లాల్లో ఉన్న విఆర్ఏలంతా పెద్దసంఖ్యలో హాజరు కావాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్, సిఐటియు ఉపాధ్యక్షుడు భూపాల్, జేఏసీ కోకన్వీనర్ వంగూరు రాములు, టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు ఎం.ప్రసాద్, ఏఐయుటియుసి రాష్ట్ర నేత ఆంజనేయులు, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరాంనాయక్, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్‌వెస్లీ, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శోభన్‌నాయకలన, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సుధాకర్, విఆర్ఏ కోకన్వీనర్‌లు మాధవ్ నాయుడు, రఫీ, వెంకటేశ్‌యాదవ్, బి.రాములు, చందు, వెంకటేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

# భార్య గొంతుకోసి హత్య చేసిన కసాయి

## ● నిందితుడు ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్

**హైదరాబాద్ (వనస్థలిపురం), మే 12, ప్రభాతవార్త:** మరో యువతితో వివాహేతర సంబంధం పెట్టుకుని, విడాకుల పత్రంపై సంతకం పెట్టమని భార్యను వేధింపులకు గురిచేస్తూ.. చివరకు కొడుకుల ముందే ఆమెను కత్తితో గొంతుకోసి హత్య చేశాడు ఓ కసాయి కానిస్టేబుల్. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గౌతమినగర్‌లో శుక్రవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా మునగాల మండలం, నరసింహులుగూడేనికి చెందిన కుంచపు రాజ్‌కుమార్ (41) ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్. నగరంలోని హైకోర్టులో విధులు నిర్వర్తిస్తూ గౌతమినగర్‌లో నివాసముం టున్నాడు. 17 సంవత్సరాల క్రితం జనగామ జిల్లా దేవరుప్పులకు చెందిన శివరాత్రి ఇంద్రయ్య కుమార్తె శోభ (38)ను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు సాత్విక్(14), నితిన్(9). శోభ ఇంట్లో టైలరింగ్ చేసుకుంటూ భర్తకు చేదోడుగా ఉండేది. కొంతకలాంగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగు తున్నాయి. రాజ్‌కుమార్ భువనగిరిలో విధులు నిర్వహిస్తున్న సందర్భంలో శోభ కుటుంబసభ్యులు రాజ్‌కుమార్ ప్రవర్తన సరిగాలేదని, తమ కుమార్తెను విడా కులు ఇవ్వమని వేధింపులకు గురి చేస్తున్నాడని కోర్టును ఆశ్రయించారు. అల్లుడు రాజ్‌కుమార్ ప్రవర్తనపై ఎస్‌పిఎస్ డిజిపికి సైతం ఫిర్యాదు చేసారు. అయినప్పటికీ రాజ్‌కుమార్ ప్రవర్తనలో మార్పు రాలేదు. రెండు రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాజ్‌కుమార్ గురువారం రాత్రి విధులు ముగించుకుని శుక్రవారం ఇంటికి వచ్చి పిల్లల ముందే భార్య శోభను ముఖంపై గుద్దాడు. దాంతో ఆమె భయపడి మొదటి అంతస్తు నుండి మెట్లపైనుండి కిందకు వస్తుండగా గేటువద్దకు రాగానే భర్త రాజ్‌కుమార్ ఆమె మెడపై కాలుపెట్టి కత్తితో గొంతు కోసాడు. ఆ సమయంలో పెద్దకొడుకు సాత్విక్ అడ్డురావడంతో అతనిపై కూడా కత్తితో దాడికి పాల్పడగా స్వల్పగాయాలతో అతడు వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి జరిగిన సంఘ టనను గురించి పోలీసులు తెలిపాడు. సంఘటనా స్థలాన్ని వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి, ఇన్‌స్పెక్టర్ జలంధర్‌రెడ్డి పరిశీలించారు. కొనఊపిరితో ఉన్న శోభను అంబులెన్స్‌లో ఎక్కించగా ఆమె అప్పటికే మృతి చెందింది. మృతురాలి కుమారుడు సాత్విక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పరారీలో ఉన్న నిందితుడు రాజ్‌కుమార్ ఆచూకీ కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటుచేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



హత్యకు గురైన శోభ (ఫైల్)

# మైనింగ్‌పై స్టార్టప్‌లు దృష్టి సారించాలి

## మైనింగ్ శాఖ కార్యదర్శి భరద్వాజ్

**హైదరాబాద్, మే 12, ప్రభాతవార్త:** స్టార్టప్‌లు మైనింగ్ రంగంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర మైనింగ్ మంత్రిత్వ శాఖ వివేక్ భరద్వాజ్ తెలిపారు. మైనింగ్ రంగంలో అధికంగా వ్యాపారానికి మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. తొలిసారిగా ఈ నెల 29వ తేదీన ముంబైలో నిర్వహించనున్న స్టార్టప్ సమ్మిట్‌కు సంబంధంచిన లోగోను శుక్రవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా భరద్వాజ్ మాట్లాడుతూ మైనింగ్ రంగంలో సాంకేతికంగా పలు సవాళ్లు ఉన్నాయని, ఇది స్టార్టప్‌లకు మంచి అవకాశం అవుతుందన్నారు.


# పేద ప్రజలకు ఆర్థిక స్వాలంబన చేకూర్చడమే సీఎం లక్ష్యం

## 43వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు



విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డు అక్కయ్యపాలెం సచివాలయం పరిధి 80 ఫీట్ రోడ్డ్ శ్రీనివాస్‌నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప ్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆర్థిక స్వాలంబన చేకూర్చడమో లక్ష ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని అన్నారు. ప్రతి



గడపలోనూ ప్రజలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఇదే తమ ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, యవజన విభాగం జోనల్ ఇంచార్జి యం సునీల్ ఎయిర్ పోర్టు అడ్వైజర్ కమిటీ మెంబర్ అంబటి శైలేష్, జెసిఎస్ మండల కన్వీనర్ బులుసు జగదీష్, డైరెక్టర్లు రాయుడు శ్రీనివాసరావు, 43వ వార్డు నాయకులు బైర వెంకట్ జక్కంపూడి సత్యనారాయణ, మాహదస్యగోపి ఖాదర్, యన్ కుమార్ సీనియర్ నాయకులు షేఖ్ బాబ్జి, కె చిన్నా గురువాజి రాఘవులు, నేపాల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్ అనలిటిక్స్‌పై గీతం ఎఫ్‌డిపి



రుషికొండ, మే 12, ప్రభాతవార్త

కార్పొరేట్ రంగంలో ప్రాధాన్యత సంతరించుకుంటున్న బిజినెస్ అనలిటిక్స్ పై గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) ను శుక్రవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (బంగళూరు)కు అనుబంధంగా గల డేటా సెంటర్ మరయి అనలిటిక్స్ ల్యాబ్ నిపుణుడు ప్రొఫెసర్ యు దినేష్‌కుమార్ శారదా శృంగేశ్వర హాజరై అనలిటిక్స్ మరియు మిషన్ లెర్నింగ్ అంశాలపై అధ్యాపకులకు అవగాహన కలిగించారు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ అనలిటక్స్, ఫిన్‌టెక్ విభాగం అధిపతి డాక్టర్ డి విజయగీత మాట్లాడుతూ అనలిటిక్స్ లో నైపుణ్యం ఉన్న వారికి ఉద్యోగఅవకాశాలు పెరుగుతున్న నేపధ్యంలో వాణిజ్య విద్యను బోధించే అధ్యాపకులకు ప్రత్యేక అవగాహన తరగతులను నిర్వహిస్తున్నామని తద్వారా విద్యార్థులకు ప్రయోజనం కలిగించాలనేది తమ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో గీతం బిజినెస్ స్కూల్ డీన్ ప్రొఫెసర్ అమిత్‌భద్ర పాల్గొని దిశానిర్దేశం చేశారు.

# పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మను కలిసిన ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ ప్రతినిధి బృందం



విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మను శుక్రవారం ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ ప్రతినిధి బృందం కలిసింది. జర్నలిస్టుల సంక్షేమాల కోసం హక్కుల కోసం, వృత్తి నైపుణ్యం కోసం, వినోదం కోసం, క్రీడల కోసం, ఇలా వివిధ రకాల సంఘాలు ఉన్నప్పటికీ కేవలం సామాజిక బాధ్యతతో ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధి కోసం జనం కోసం, మనం నినాదంతో యూజేఎఫ్ దశాబ్ద కాలంగా పనిచేస్తుందని వివరించారు. అక్షరాలను నమ్ముకున్న కలం కార్మికులు కలిసి ఉండాలని, పాత్రికేయులకు కనీస ఆర్థిక భరోసా లేకపోయినా జర్నలిస్టు వృత్తి ప్రవృత్తి సమాజ హితంగా గొంతు లేని ప్రజల గొంతుగా పనిచేయడంలో ఉన్న ఆత్మ సంతృప్తిని తెలియజేయడం జరిగింది. సమాజానికి చెవులు, కళ్ళు పనిచేసే పాత్రికేయులుగా వెనుకబడిన ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధి కోసం రాజకీయ శూన్యత అధికమించేందుకు సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను వెలుగులోకి విధంగా యూజెఎఫ్ చేస్తున్న కార్యక్రమాలను ఎంతో ఆసక్తిగా విన్నారు. త్రివిక్రమ్ స్పందించి మంచి కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. 2023-24 ఉత్తరాంధ్రలోని పాత్రికేయుల సెల్ నెంబర్లతో ప్రముఖ పాత్రికేయుల వివరాలతో రూపొందించిన జర్నలిస్టు హ్యాండ్ బుక్ కమ్ డైరీని చూసి మంచి ప్రయత్నం అని తెలియజేశారు. సీపీని కలిసిన యూజేఎఫ్ ప్రతినిధి బృందంలో డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ, చౌదరి లక్ష్మణరావు, కె.రాము, సురేష్ ఉన్నారు.

**విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి**



**పీలా గోవింద్ సత్యనారాయణ, కశింకోట మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళి, మాధంసెట్టి నీలిబాబు, ఒమ్మి సత్యనారాయణ, తలారి కాశీనాయుడు తదితరులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)**



# చిన్నారులకు శాస్త్రీయ సంగీతాన్ని నేర్పించాలి



జగదాంబ, మే 12, ప్రభాతవార్త

చిన్నారులకు శాస్త్రీయ సంగీతాన్ని నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ పేర్కొన్నారు. ఇటీవల శృతియలయ సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు, గాయకుడు ప్రభాకర్, మెలోడి సత్యనారాయణసారథ్యంలో అన్నమాచార్యుని 615వ జయంతిని పురస్కరించుకుని చిన్నారులకు -బ్రహ్మకడిగిన పాదము 'పేరిట నిర్వహించిన పోటీల్లో విజేతలైన చిన్నారులకు బహుమతి ప్రదానం కార్యక్రమాన్ని గురువారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత పోకడల్లో వస్తున్న సినీ గీతాలు స్పీడ్‌యుగానికి చెందినట్టు వస్తున్నాయని,శాస్త్రీయ సంగీతానికి ప్రాధాన్యత ఉండడం లేదన్నారు.అన్నమయ్య గీతాలు పటించడం వల్ల భక్తిపారవశ్యం కల్గుతుందన్నారు. ముందుగా విజేతలైన చినా ్నరుల తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించారు. వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. చిన్నారులకు అన్నమయ్య,శాస్త్రీయ సంగీతంపట్ల అవగాహన కలిగేలా కార్యక్రమం నిర్వహించి వారిని ప్రోత్సహించడం అభినందించదగ్గ విషయమన్నారు.మరిన్ని విన్నూత్న కార్యక్రమాలు చేపట్టాలని అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మెలోడి సత్యనారాయణ సభాధ్యక్షతవహించగా,కళాకారుల సంఘం గౌరవాధ్యక్షుడు కొణతాలరాజు, ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నాతిరుమలరావు, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, గాయకుడు అప్పలరాజు, వర్రె నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఈ పదో తరగతి ఫలితాలలో శ్రీచైతన్య విద్యార్థుల సంచలనం



విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

ఐఐటిలలో అడ్మిషన్లు సాధించడమే లక్ష్యంగా ఏర్పడిన శ్రీచైతన్య స్కూల్ టెక్నో విద్యార్థులు విడుదలైన 10వ తరగతి (సిబిఎస్ఈ) పరీక్షా ఫలితాలలో కూడా మార్కులతో అద్భుత విజయాన్ని సాధించారు. విశాఖ సిటీ నుండే 491మార్కులతో చరిత్ర తిరగరాశారు. 485కి పైగా 6గురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. అలాగే 17మంది విద్యార్థులు 480పైగా మార్కులు సాధించి అగ్రస్థానాన నిలిచారు. కాండ్రేగుల జ్వాలిత 491, వైష్ణవి సిన్హా 488, అవంతిక సింగ్ చాండిల్ 487, బొమ్మిడి లక్ష్మి యువరాజ్ 485, మోక్షా రాజగిరి 485, ప్రజితా దాస్ లోఫింటి 485 అంతేకాక 470 (94శాతం) మార్కులకు పైగా 49మంది విద్యార్థులు, 450మంది (90) మార్కులకు పైగా 91మంది విద్యార్థులు సాధించి రికార్డు సృష్టించారని శ్రీ చైతన్య స్కూల్స్ ఉత్తరాంధ్రా ఎజిఎమ్ ఎమ్.వి సురేష్ తెలిపారు.




కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లక్ష్యంగా రపిపేర్ అయ్యే విద్యార్థులు 10వ తరగతి (సిబిఎస్ఈ)పరీక్షలలో కూడా నెం.1 ఫలితాలను సాధించడం నిజంగా సంచలనమేనని పేర్కొన్నారు. అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత చైర్మన్ డాక్టర్ బి ఎస్ రావు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ తాము ప్రత్యేకంగా రూపొందించిన టెక్నో సి-బ్యాచ్, సి-ఐపియల్ మెడికాన్ వంటి ప్రోగ్రామ్స్ ఫేజ్ రివిజన్ ప్రోగ్రామ్స్, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వహించి ప్రోత్సహించడం ద్వారానే తాము ఇటువంటి ఫలితాలను సాధించగలిగామని ఆమె తెలియజేశారు. అలాగే జాతీయ అంతర్జాతీయ ఒలింపియాడ్ పరీక్షలలో కూడా శ్రీ చైతన్య విద్యార్థులే అత్యధిక ర్యాంకులను సాధిస్తూ ఇండియాలోనే నెం.1, స్కూల్స్‌గా నిలిపారన్నారు. ఈ సందర్భంగా రీజనల్ ఇన్‌చార్జిస్ ఆలీ ఆశిబాబు, రమణ, ప్రసాద్, అకడమిక్ డీన్‌లు విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు.

# కంప్యూటర్ అక్షరాస్యత ద్వారా తిరుపతి జిల్లాలో విద్యార్థులలో సాధికారతకు ఎలక్ట్రో స్టీల్ కృషి

## దాదాపు 149 మందికి లబ్ధి పొందారు



విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

గ్రామీణ భారతదేశంలో డిజిటల్ విద్యను ప్రోత్సహించే దృక్పధానికి అనుగుణంగా భారత దేశంలోని డక్టైల్ ఐరన్ పైపులు పిటి ంగ్‌ల తయారీలో అగ్రగామిగా ఉన్న ఎల్క్ట్రోస్టీల్ కాసి ్టంగ్స్ లిమిటెడ్ ఇటీవల తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద కంప్యూ ్యటర్ అక్షరాస్యత శిక్షణను ప్రారంభించింది. ఏపీ లోని తిరుపతి జిల్లాలో శ్రీకాళహస్తి తిరుపతి జిల్లాలో తొండమనాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు జూన్ 2022 నుంచి ఏప్రిల్ 2023 వరకు సుమారు 140 మంది విద్యార్థులకు కంప్యూటర్ అక్షరాస్యత కార్యక్రమాలను నిర్వహించింది. వివిధ పాఠశాలలో ఏడాది పొడవునా కార్యకలాపాలు నిర్వహించాలి. 250 మంది విద్యార్థులు చదువుతున్న రాజగున్నేరి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో తదుపరి శిక్షణ కార్యక్రమం 23-24లో నిర్వహించనున్నారు. ఈ పాఠశాలలో ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని 6 గ్రామాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థుల జ్ఞానాన్ని అంచనా వేయడానికి క్రమానుగతంగా కంప్యూటర్ క్విజ్ పోటీలు టెట్‌లను నిర్వహించడం జరిగింది.

# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ కవర్‌తో ప్రత్యేకమైన రికర్రింగ్ డిపాజిట్ పథకం ప్రారంభం

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేకంగా 18 నుంచి 50 సంవత్సరాల వయస్సులో ఉన్న వ్యక్తులు కోసం ప్రత్యేకమైన రికర్రింగ్ డిపాజిట్‌తో పాటు జీవిత భీమాస్కీమ్ సెంట్ సరక్షిత్ సమ్రిద్ధిని ప్రవేశపెట్టింది. కనిష్ట ప్రధాన వాయిదా మొత్తం రూ. 10,000/- రూ. 10,000/-గుణకారంలో గరిష్ట ప్రిన్సిపల్ వాయిదా మొత్తం రూ. 1,00,000/- ప్రీమియం డిపాజిటర్ జీవిత భీమా కవరేజీని బ్యాంక్ భరిస్తుంది. ఈ పథకం ముఖ్య లక్షణాలు కింద విధంగా ఉన్నాయి. 1.అర్హత 18-50 సంవత్సరాలు వయస్సు (కస్టమర్‌కు మాత్రమే వర్తిసుంది) 2.వాయిదా: కనిష్టంగా రూ. 10,000/- గరిష్టంగా 1 లక్ష. 3.డిపాజిట్ వ్యవధి : 84 నెలలు 4.మెచ్యూరిటీ మొత్తం: ప్రిన్సిపల్ ఇన్‌స్టాల్‌మెంట్ మొత్తానికి 100రెట్లు. భీమా ప్రీమియర్ రెగ్యులర్ ఖాతాలను బ్యాంక్ భరిస్తుంది. 5.లైఫ్ ఇన్సూరెన్స్ కవరేజ్: ప్రిన్సిపల్ ఇన్‌స్టాల్‌మెంట్ మొత్తానికి 100రెట్లు. 6.భీమా ప్రీమియం: రెగ్యులర్ ఖాతాలను బ్యాంక్ భరిస్తుంది. 7.ప్రమెచ్యూర్ విత్‌డ్రా: పెనాల్టీ నిబంధనతో అందుబాటులో ఉంటుంది. 8.లోన్ సౌకర్యం: ఆరునెలల తర్వాత అందుబాటులో ఉంటుంది. 9. డెత్ క్లాజ్: బీహా కవరేజ్ మొత్తం మరియు ఆర్‌డి మూసివేత మొత్తం

గమనిక: మరిన్ని వివరాలు కొరకు మీకు దగ్గరలో ఉన్న బ్రాంచిను సంప్రదించగలరని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.


# అమెజాన్ ఫ్యాషన్ మదర్స్ డే గిఫ్ట్ గైడ్

## మదర్స్‌డే మీ అమ్మకు బహుమతిని అందించండి

విశాఖపట్నం, మే 12, ప్రభాతవార్త

మదర్స్ డే కేవలం మూలంలో ఉంది మాతృత్వాన్ని జరుపుకోవడానికి ఒక్క రోజు సరిపోదు మీరు శ్రద్ధ వహిస్తున్నట్లు చూపించే అదరపు ప్రేమ మావభావాలతో తల్లులను ముంచెత్తడం మంచి కారణం, రీబాక్ అమెజాన్ ఫ్యాషన్ అబోసలట్ వంటి బ్రాండ్‌ల నుంచి చివరి నిమిషంలో గిఫ్ట్ గైడ్ ఇక్కడ వుంది. ఇది ఈ రోజును ఆమెకు మరింత గుర్తుండిపోయేలా చేసే బహుమతిని ఎంచుకోవడంలో మీకు సహాయపడుతుంది. రీబాక్ నుంచి ఈ అదు ్భతమైన షూలను బహుమతిగా ఇవ్వడం జిగ్ డైనమికా 4, దాని వినూత్న డిజైన్‌తో జిమ్ నుంచి విధీకి సజావుగా మారే షూల అంతటా గతిశక్తి ప్రవాహాన్ని ప్రోత్సహించే అత్యంత క్రియాత్మకమైన షూ ఉత్తేజకరమైన కలర్‌వేస్‌లో అందుబాటులో ఉంటుంది. జిగ్ ఎలాంటి రూపాన్ని అయినా మెరుగుపరుస్తుంది. జిగి హడిద్ ద్వారా సూపర్ క్యాట్ ఐ సన్ గ్లాసెస్ స్పెషల్ కలెక్షన్స్, లెన్స్‌లు 10శాతం రక్షణను అందిస్తాయి వాటిని ఆచరణాత ్మకంగా స్టైలిస్ ఎంపికగా చేస్తాయి.

# దూడరాజును పరామర్శించిన ద్రోణంరాజు శ్రీవత్సవ



జగదాంబ, మే 12,ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు దూడ రాజు ఆరోగ్యపరిస్థితి బాగోలేని కారణంగా ఎఎన్ బీచ్ ఆసుపత్రిలో డాక్టర్ జహీర్ అహ్మద్ పర్యవేక్షణలో వైద్యసేవలు అందిస్తున్నారు. దూడరాజు ఆరోగ్యపరిస్థితి గమనించి, ప్రముఖ సంఘసేవకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ దూడ రాజుని చూసి వారి భార్య అప్పయ్యమ్మకు వైద్య నిమిత్తం ఆర్థికసహాయం అందించారు. రాజు ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆందోళన చెఎందవద్దఇవారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# వేదాంత విద్య నభ్యసించడం ఎంతో కష్టతరం



జగదాంబ,మే12,ప్రభాతవార్త

జిల్లా పౌరగ్రంధాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ బిబ్లికల్ స్టడీస్ ఆధ్వర్యంలో క్రైస్తవ వేదాంత విద్యను అభ్యసించిన వారందరికి డిగ్రీలు ప్రదానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్‌స్టేట్‌క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సాధ్యక్షతవహించిన ఐబిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడుహేమంత్‌కుమార్ మాట్లాడుతూ గత పది సంవతసరాలుగా ఐబిఎస్ ద్వారా అందిస్తున్న సేవలను తెలియచేసారు. తమ సంస్థ ద్వారా వేదాంత విద్యను అభ్యసించిన విద్యార్థులంతా ఇప్పటికే పలుదేశాలలో సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన డా.జాన్‌వెస్లీ మాట్లాడుతూ వేదాంత విద్యనభ్యసించడం అంటే ఎంతో కష్టతరమైన విద్య అని ఆ విద్య ద్వారా మనంనేర్చుకున్న విషయాలను ముందుగా చదివిన వారు ఆచరించి ఇతరులు వాటిని ఆచరించేవిధంగా వారి నిజజీవితం ఉండాలన్నారు. ప్రపంచంలో డబ్బుసంపాదించడానికి ఎన్నో అవకాశాలున్నా, ధనాపేక్ష లేకుండా ఇతరులకు క్రైస్తవ్యాన్ని అందించాలని మీరు తీసుకున్న నిర్ణయం సాహసోపేతమైనదని అభినందించారు. శిక్షణ పొందిన పాస్టర్లపై సంఘం అభివృద్ధి ఆధారపడి ఉంటుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రైస్తవులపట్ల చిత్తశుద్ధితో ఎన్నో కార్యక్రమాలు క్రైస్తవులకు అందిస్తున్నారన్నారు. రెండో విడత గైరవ తేదనం కూడా పాస్టర్ల ఖాతాలోజమ అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్‌జాన్‌మేరీ, బిషప్ జార్జిబాబు, వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ మహిళా నాకురాలుసోని టిడిపి జిల్లాక్రిస్టియన్‌సెల్ మాజీ అధ్యక్షులు దేవిడ్, టిడిపి రాష్ట్రక్రిస్టియన్ అధికార ప్రతినిధి మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్

## జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి, మే 12, ప్రభాతవార్త

జిల్లాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మధ్య ఆదాయ వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా అచ్యుతాపురం పిసీపీఐఆర్‌లో విఎంర్డిఏ ప్లాట్లను సాద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి తెలిపారు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విఎంఆర్‌డిఏ రూపొందించిన ప్లాట్ల అమ్మకాల వెబ్ సైట్ బ్రోచర్ పోస్టర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ నిరంతరం అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతం అనకాపల్లికి 16కి.మీ విశాఖకు 36కి.మీ దూరంలో మాత్రమే ఉంటుందన్నారు మధ్య ఆదాయ తరగతుల వారికి అందుబాటులో ఉండే విధంగా చోడపల్లి భోగాపురం గ్రామాలలో రూ. 16.5రూ 22రూ 26.40 లక్షల ఖరీదులో 3 రాకల 183 ఎంఐజి ప్లాట్లు సిద్ధం చేసినట్టు చెప్పారు. ప్రజలు ఉద్యోగ వ్యాపార రంగాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికె పిసిపిఐఆర్ చైర్‌పర్సన్ చుక్కాకుల లక్ష్మీ వెంకటరావు, విఎంఆర్డిఏ జాయింట్ కమిషన్ రవీంద్రనోడల్ అధికారి శిల్ప డిప్యూటీ డైరెక్టర్ బి శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు

# గీతంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి



రుషికొండ, మే 12, ప్రభాతవార్త

అనారోగ్యానికి గురై అవస్థలు పడుతున్న ప్రజలను సేవా దృక్పధంతో అక్కున చేర్చుకుని మానవత్వానికి మరో పేరుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ నిలిచారని నర్సింగ్ వృత్తిలోని వారికి ఆమె సేవలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన ఫ్లోరెన్స్ నైటింగేల్ 203వ జయంతి కార్యక్రమంలో గీతం నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మమ్మ పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం ఆవరణలోని కోకిల సదన్ బాలికల వసతి గృహంలో నైటింగేల్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ గీతం ఆసుప త్రి నర్సింగ్ వృత్తిలోని వారిని ఉద్దేశించి ప్రసంగించారు. మానవ సేవే మధామ సేవ అన్న మాటలను నిజం చేసే విధంగా గీతం ఆసుపత్రి ఉత్తరాంధ్ర ప్రజలకు ఉంచి నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ గీతం ఆసుపత్రి నర్సింగులను ఉద్దేశించి ప్రసంగించారు మానవసేవలు అందించడటానికి ఏర్పాటైందని ఇందులు పనిచేసే నర్సింగ్ వృత్తిలోని వారికి సేవా దృక్పధం పరమావధిగా కోవిడ్ సమయంలో విశేష సేవలు అందించారని ఆమె తెలిపారు. ప్రజలకు ఆసుపత్రి వైద్య సేవలను చేరువ చేయడానికి నర్సింగ్ వృత్తిని మించినది లేదని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో గీతం నర్సింగ్ కళాశాల విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 79వ వార్డు అగనంపూడి ఏరియా సుడిగాలి పర్యటన చేసిన జోనల్ కమిషనర్ సింహాచలం



అగనంపూడి, మే 12, ప్రభాతవార్త

జీవీఎంసీ 79వ వార్డు అగనంపూడి ఏకియా విజయవేలంకి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో పొందూరు సింహాచలం నీ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్సి మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖ నగర పరిపాలన విభాగం ప్రాముఖ్యత గలదని గాజువాక జోన్ అతి ముఖ్యమైనదరి రెసిడెన్స అపార్ట్మెంట్స్ పరిశ్రమలు అతిఎక్కువుగా ఉన్నవని ఇక్కడ ప్రజలు సంక్షేమం కోరకు స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రెసిడెన్స్ వారు తమ సమస్యలను మా దృష్టికి తీసుకొచ్చినట్లయితే అని పరిష్కరిండానికి కృషి చేస్తామని యూజర్ చార్జెస్ చాలా అపార్ట్మెంట్ వారు కట్టడం జరుగుతుందని మిగిలిన వారు కూడా ఎప్పటికప్పుడు తమ యూజర్ చార్జెస్ క్లియర్ చేసుకోవాలని కోరారు. పెట్రోల్ బంకు వెనకాల ఉన్న నల్లచెరువులో మురికి నీరు నిలువ లేకుండా తగు ప్రణాళిక రూపకల్పన చేస్తామని విజయ వెల్లంకి ఎదురుగా రైతు బజార్ ఏర్పాటుకు జీవీఎంసీ నుంచి క్లియరెన్స్ ఇవ్వడం జరిగిందని జాయింట్ కలెక్టర్ అనుమతితో త్వరలో రైతు బజారు ఏర్పాటు జరుగుతుందని అగనంపూడి ప్రాంతంలో ఒక్క సచివాలయంలో కూడా ఆధార్ నమోదు లేదని ఏడీసీ చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ వినతి పత్రం ఇవ్వడం జరిగిందని త్వరలో ఏర్పాటుకు తగు నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఏఎమ్‌హెచ్ ఓ డా. ఎస్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మన చుట్టుపక్కల పరిశుభ్రంగా ఉంచుకుంటే మనమంతా ఆరోగ్యంగా ఉంటామిన కుక్కలు, పందులు నిర్మూలనకు ఎప్పటికప్పుడు డ్రైవ్ చేస్తున్నాం స్థానిక స్మశానాలు జంగ్ క్లీనింగ్ చేయడం జరుగుతుందని మీ పరిసర ప్రాంతాల్లో ఏమైన సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాల్సిందిగా కోరుచున్నాను. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ 79వ వార్డుటిడిపి బీసీ సెల్ అధ్యక్షులు సింగిడి సింహాచలం వైఎస్ఆర్సిపీ సీనియర్ నాయకులు కొమ్మోజి భీష్మ ఆచారి రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వై పోలిరెడ్డి, డి శివప్రసాద్, వీరునాయుడు శ్రీనివాస్, టీఎస్ మూర్తి, లక్ష్మీప్రసన్న స్థానిక సచివాలయం అడ్మిన్ భాస్కర్ 79వ వార్డు సచివాలయం శానిటరీ సెక్రటరీ సిహెచ్ కనకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'అద్దం'తో నయనాలకు మెరుగైన దృష్టినిచ్చే 'అద్దం'కి శ్రీనివాస్

## డిఆర్ఎం అభినందించిన శ్రీనివాస్



జగదాంబ, మే 12, ప్రభాతవార్త

నయనం ప్రదానం అనే నినాదంతో నగరంలో తొలి కళ్ళజోళ్ళ షాపును 1926లో విశాఖ నగరంలో డిఆర్ఎం కార్యాలయం ఎదురుగా శర్మ ఆప్టిషియన్స్‌ను అద్దంకి త్రివిక్రమ శర్మ ప్రారంభించారని శర్మ ఆప్టిషియన్స్ నిర్వాహకుడు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్రివిక్రమ శర్మ కుమారుడు లక్ష్మీనారాయణశర్మ ఈ దుకాణంను ముందుకు తీసుకెళ్ళారని. ఆ తర్వాత మూడో తరానికి చెందిన త్రివిక్రమ శర్మ 1969లో ఈ దుకాణసముదాయాన్ని దొండపర్తి రైల్వే ఆసుపత్రి ఎదురుగా తరలించి వ్యాపార నిర్వహణతో పాటు ఉచితంగా కంటి పరీక్షలు చేసి మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. నాలుగో తరానికి చెందిన శ్రీనివాస్ ప్రస్తుతం అనేక మంది ప్రముఖులకు కళ్ళద్దాలను అందచేసి తనకంటు ఒక ప్రత్యేకతను ఏర్పాటు చేసుకున్నారు.ప్రముఖులైన స్వాతంత్ర్య సమరయోధులు తెన్నేటి విశ్వనాధం,పింగళి లక్ష్మీకాంతం తదితరులు ఇదే షాపులో కళ్ళద్దాలు వేయించుకునేవారని. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అంటే శ్రీనివాస్‌కు ఎంతో



ఇష్టం. ఆయన పాటలు అంటే మరింత మక్కువ. ఆయన నగరానికి విచ్చేసినప్పుడు ఆయనకు కూడా కళ్ళద్దాలు చేసి ఇవ్వడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, ఆయన చేతుల మీదుగా కళ్ళద్దాలను వినియోగదారుడికి అందచేసానని శ్రీనివాస్ తెలిపారు. దీంతోపాటు పనిభారం అని అనుకోకుండా ఎంతో మెళకువగా, ఓపికగా వచ్చిన వారిని ఆప్యాయతగా పలుకరించి వారికి అవసరమైన ధరలో కళ్ళద్దాలను వేసి అవసరాన్ని తీర్చేమంచి మనసు గల శ్రీనివాస్ వ్యాపారాభివృద్ధి చేయడమే లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. చాలాకాలం వరకు గ్లాసు అద్దాలనే వాడేవారమని, నేడు ఫైబర్,ప్రోగ్రెసివ్,యాంటీ రిఫ్లక్షన్ లెన్స్, డిజిటల్, అన్‌బ్రేకబుల్ తదితర అత్యంత అధునాతన కళ్ళద్దాలను అమర్చేస్థాయికి తీసుకువచ్చారు శ్రీనివాస్. ఇటీవల రైల్వే డిఆర్ఎం అనూప్ సత్పతి శ్రీనివాస్ కళ్ళద్దాల పనితనాన్ని చూసి ఎంతో అభినందించారు. వ్యాపారంకన్నా నిజాయితీ ఉండి వ్యాపారంలో రాణించడానికి ఎంతో కృషిచేస్తున్న శ్రీనివాస్‌ను అభినందించక తప్పదం, త్వరలో వంద సంవత్సరాలు పూర్తిచేసుకోబోతున్న శర్మ ఆప్టిషియన్స్ నిర్వాహకుడు శ్రీనివాస్‌ను అభినందించక తప్పదు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Anjum Shareef D/O Imam Mohiddin Basha R/O 44-40-8A, Nandagiri Nagar,Akkayyapalem, Vizag, changing my name from Anjum Shareef to Ghazala Anjum Bano D/O Imam Mohiddin Basha henceforth being called as Ghazala Anjum Bano for all purposes.

(Ro.No. 6541)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## భావితరాలకు అందించే గొప్ప సంపద విద్య అంటున్న అవంతి

పీఎం పాలెం, మే 12, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం జీవిఎంసి మధురవాడ జోన్-12న శుక్రవారం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు అభినందన సత్కారం కార్యక్రమం మధురవాడలో ఉన్న అంబేద్కర్ గురుకులంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ ప్రముఖులు విగ్రహంకి పూలమాలలు వేసి సుమాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఏవైతే పొందుపరిచారో వాటిలో ఒకటైన విద్యా విధానంలో నూతన ఒరవడులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాడు నేడు ద్వారా విద్యా రంగంలో కొత్త మలుపులు మౌళిక సదుపాయాలు తో ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ స్కూల్ కి ధీటుగా చేసారని అంతే కాక పేదవాడికి అందని ద్రాక్షగా ఉన్న ఉన్నత చదువులను ఫీజు రీయింబర్స్‌మెంట్ జగనన్న విదేశీ విద్యా దీవెనతో ప్రతీ పేద మధ్య తరగతి వారు ఉన్నత విద్య అభ్యసించుకునే విదంగా చేసారని గత ప్రభుత్వాలు చదువుకునే పిల్లలు వలన ఓట్లు రావు అని విద్యా విధానంలో విద్యార్థులు విషయంలో చులకన చేస్తే వైసిపి ప్రభుత్వం విద్యపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలలో కూడా ప్రతిభ ఉంది అనేలా రాష్ట్రంలో లోనే పదవి తరగతి రిజల్ట్‌లో ప్రథమ స్థానంలో నిలిచేలా చేశారని ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలలో కూడా సీట్లు దొరకని పరిస్తితి నెలకొందని విద్యా విషయంలో పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం జగనన్నని అనుసరించేలా చేసిన ఘనత ఈయనకే దక్కిందని ఈరోజు అంబేద్కర్ గురుకుల పాఠశాల లో చదివిన విద్యార్థులు రాష్ట్రంలో ప్రథమ ద్వితీయ స్థానంలలో నిలవడం చాలా సంతోషంగా ఉందని వైసిపి ప్రభుత్వం అందించే పథకాలు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మాట్లాడారు. అనంతరం మేరుగ నాగార్జున మాట్లాడుతూ అన్ని సంపదలలో కెల్లా విద్య అనే సంపద చాలా విశిష్టమైనదని దానిని అది ఎవరూ దొంగిలించలేనిదని ప్రభుత్వ విద్యా సంస్థలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ఎవరికి అంతుచిక్కని విధానంలో రూపొందించుకొని గొప్ప విజయాలు సొంతం చేసుకుంటున్నాయి. రాజన్న కన్న కలలు జగననేటతో సాకారం అయ్యేలా పాలన సాగుతుందని అంబేద్కర్ ఆలోచనా విధానంతో నడుస్తున్న జగన్నన్న సారథ్యంలో పని చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నాను అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాగంగా పదవ తరగతిలో కాకినాడ గురుకులంలో చదివి 589 మార్కులతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన పి.జోత్స్నకు 1లక్ష విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం కొమ్మాది గురుకులంలో చదివి 588 మార్కులతో రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో నిలిచిన ఎం.ప్రియాంకకు రూ.50వేలు చెక్కును రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులుముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులు మీదుగా అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు జీవిఎంసి నాయకులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెదేపా అధ్యక్షులు పల్లాకు జన్మదిన శుభాకాంక్షలు



మాధవధార, మే12, ప్రభాతవార్త

తెలుగుదేశ పార్టీ మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీను జన్మదిన వేడుకలు సందర్భంలో తెలుగు దేశ పార్టీ ఉత్తర నియోజకవర్గ ఇన్‌చార్జి చిక్కాల విజయబాబు 51వ వార్డు సన్న పల కీర్తి ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జయరాజు పార్లమెంట్ కార్యదర్శి కోయిలాడు వెంకటేష్ పార్లమెంట్ కార్యదర్శి బొడ్డేపల్లి లలిత బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మూల అప్పారావు 51వ వార్డు సెక్రటరీ పేడాడ మధుసూదన్ రావు, జిల్లా అధ్యక్షులు అనుపల్ల శ్రీను, జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

## నందికొట్కూర్ ఎమ్మెల్యేకు సత్కారం



మాధవధార, మే 12, ప్రభాతవార్త

విశాఖ వచ్చిన నంద్యాల జిల్లా నందికొట్కూరు ఎమ్మెల్యే తొగురు అర్థర్‌ను విశాఖ నగరం మాధవధార వుడా కాలనీలో పూర్వ విద్యార్థుల కమిటీ చైర్మన్ సనపల బంగారు రాజు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవిడ్ సమయంలో ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తించి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు సర్టిఫికెట్ ఆఫ్ కమిట్‌మెంట్‌ను ప్రదానం చేశారన్నారు. విద్యార్థులకు సహాయం చేయడంలో ఆయన ఎల్లప్పుడు ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది డివివి ఆర్ ప్రతాప్, ఎస్.మాధవరావు, పలువురు మాధవధార ప్రాంతానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో గంజాయి రవాణాపై పోలీసులవి అబద్ధాలు..

### -మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, మే12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనపై, అన్ని జిల్లాల ఎస్పీలు, విశాఖ నగర పోలీస్ కమిషనర్‌పై టీడీపీ పొలిట్? బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగేళ్ల తరువాత ఉత్తరాంధ్ర పోలీసు అధికారులు.. గంజాయి నివారణపై సమావేశమవ్వటం ఒకవైపు హాస్యాస్పదంగా ఉన్నా, మరోవైపు సంతోషంగా ఉంద న్నారు. రాష్ట్రంలో యథేచ్ఛగా సాగుతున్న గంజాయి విషయంలో అధికారులు అన్నీ అబద్ధాలే చెప్పారని దుయ్యబట్టారు. గంజాయి అంతా ఒడిశా రాష్ట్రం నుంచే రవాణా జరుగుతోందని చెప్పటం విచిత్రంగా ఉందని మండిపడ్డారు.అసలు ఈ గంజాయిని ఎవ్వరు పండిస్తున్నా రో..? ఎవరు అమ్ముతున్నారో..? యువత ఎందుకు నిర్వీర్యం అవుతున్నారో..? అందరికీ తెలుసని అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో గతకొన్ని నెలలుగా సాగుతున్న గంజాయి వ్యాపా రంపై రెండు రోజులక్రితం (మంగళవారం) విశాఖపట్టణం జిల్లా నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమవర్మ నేతృత్వంలో గంజాయి సాగుపై, రవాణాపై, వినియోగంపై.. విశాఖపట్టణం రేంజ్ డీఐజీతో, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎస్పీలతో కమిష నరేట్‌లో సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ఉత్తరాంధ్రలో జరుగుతున్న గంజాయి వ్యాపారంపై, స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లాతోపాటు ఒడిశాలోని కోరాపుట్ జిల్లా నుంచి విశాఖ మీదుగా గంజాయి రవాణా రాష్ట్రంతోపాటు దేశంలోని పలు ప్రాంతాలకు సరఫరా అవుతోందని అధికారులు మీడియాకు తెలియజేశారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడు ఈరోజు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి, గంజాయి రవాణా విషయంలో కీలక విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నంలో గంజాయి కేసులను విచారించే కోర్టును ఏర్పాటు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి నివారణ కోసం ప్రత్యేక టీంను నియమించాలి. ఏజెన్సీలో ఉన్న 12 పోలీస్ స్టేషన్లలో ఉన్న సిబ్బందిని వెంటనే బదిలీ చేయాలి. నాలుగేళ్ల తర్వాత ఉత్తరాంధ్ర పోలీసు అధికారులు గంజాయి నివారణపై సమావేశం ఏర్పాటు చేశారు. అయితే, ఈ గంజాయి అంతా ఒడిశా నుంచి రవాణా జరుగుతోందని తోసేస్తున్నారు. అసలు ఈ గంజాయి ఎవ్వరు పండిస్తున్నారో, ఎవరు అమ్ముతున్నారో అందరికీ తెలుసు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏం కంట్రోల్ చేస్తున్నారో అందరికీ తెలుసు. యువత ఉద్యోగాలు లేక, పరిశ్రమలు రాక విలవిలాడుతున్నారు. చివరికి ఏం చేయాలో తెలియక గంజాయి వ్యాపారానికి పాల్పడుతున్నారు అని ఆయన అన్నారు.అనంతరం అల్లూరి జిల్లా ముంచింగ్ ఫుట్ వద్ద 840 కేజీలు గంజాయి పట్టుకుని.. నలుగురిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలియజేశారు. ఆ నలుగురు ఎవరు..? వారిని పోలీసులు విచారించారా..? అని అయ్యన్న పాత్రుడు ప్రశ్నించారు. కేంద్రంలోని నార్కోటిక్ బ్యూరో ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం చూస్తే.. గంజాయిలో ఏపీ నెంబర్.1గా ఉందని తేల్చారన్నారు. 2021లో 7.5 వేల టన్నుల గంజాయిని సీజ్ చేస్తే.. అందులో 2 లక్షల కిలోలు ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే చెందిందని అధికారులు తేల్చి చెప్పారని ఆయన గుర్తు చేశారు. ఈ నాలుగేళ్లలో సీఎం జగన్.. గంజాయి నిర్మూలనకు ఏ చర్యలు తీసుకున్నారు..? యువతకు ఏం చేశారు..? రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పారా..? అని అయ్యన్న ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇప్పటికైనా నర్సీపట్నంలో గంజాయి కేసులు విచారించే కోర్టును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## సొంత నిధులతో వాటర్ ట్యాంక్ ద్వారా నీటిని అందించిన జనసేన నాయకులు

నర్సీపట్నం(మాకవరపాలెం), మే12 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం సీతన్న అగ్రహారం గ్రామంలో గురువారం జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో జరిగిన జనం కోసం జనసేన కార్యక్రమంలో గ్రామస్థులు మంచినీటి సమస్య గురించి తెలియజేయడంతో స్పందించి స్థానిక జనసేన నాయకులు సొంత నిధులు వెచ్చించి శుక్రవారం మంచినీటి ట్యాంకర్ ద్వారా నీటిని అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రమణ రాజు, నానాజీ, మంగరాజు, కొండలరావు, పోతురాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి

### నర్సీపట్నం డివిజన్ దళిత సంఘాల నాయకులు డిమాండ్



నర్సీపట్నం, మే12, ప్రభాతవార్త

ఈ నెల 3న నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం గ్రామంలో దళిత యువకులపై దాడి చేసిన దోషులను తక్షణమే అరెస్టు చేయాలని డివిజన్లోని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బలిఘట్టం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు మాట్లాడుతూ దళిత యువకులు దళాయి మహేష్ దుర్గాప్రసాద్, సతిబాబులపై బలిఘట్టం మరిడమ్మ జాతరలో విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచిన అగ్రకుల దోషులైన సుర్ల నాయుడు వారి అనుచరులను తక్షణమే అరెస్టు చేయాలన్నారు. ఈ దాడి జరిగి పది రోజులు కావస్తున్నా దోషులను అరెస్టు చేయకపోవడం అన్యాయమన్నారు. దళిత నేత నేతల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ సంఘటనపై ఎవరి ఒత్తిళ్లకు తలగ్గకుండా తక్షణమే దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలన్నారు. కెవిపిఎస్ నాయకులు చిరంజీవి మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్లో దళితులపై దాడులు అధికంగా జరుగుతున్నాయి. అట్రాసిటీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయకపోవడమే ఇందుకు కారణమన్నారు. రెల్లి యూత్ అధ్యక్షులు కోన నారాయణరావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో దళితులపై దాడులు జరుగుతున్నప్పుడు అట్రాసిటీ కేసులు పెట్టి పోలీసులు విచారణ చేసి సరిపెడుతున్నారన్నారు. తక్షణమే దళిత యువకులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు కొండ్రు మరిడయ్య, వడ్డాది అప్పలనాయుడు, ఈ బిన్నీసులు పాల్గొన్నారు.

## రెండో రోజు జనం కోసం జనసేన కార్యక్రమం

నర్సీపట్నం(మాకవరపాలెం) మే12 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం సీతన్న అగ్రహారం గ్రామంలో జనసేన నాయకులు నమ్మి రమణరాజు, నమ్మి మంగరాజు, సప్పా నానాజీ ఆధ్వర్యంలో రెండో రోజు జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులకు గ్రామస్థులు సాద రంగా ఆహ్వానించి హారతులు పట్టారు. అనంతరం ప్రతీ గడపకు వెళ్లి సమస్యను అడిగి తెలుసు కున్నారు. దీంతో గ్రామస్థులు జనసేన నాయకులు పలు సమస్యలను ఏకరువు పెట్టారు. ముఖ్యంగా గ్రామంలో గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు నోచుకోలేదని, పారిశుద్ధ్యం వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. అలాగే జగనన్న ఇళ్ల స్థలాలు నేటికి మంజూరు చేయలేదని, ఇచ్చిన కాస్త ఇళ్లకు బిల్లులు ఇవ్వడం లేదని వీరి ముందు వాపోయారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ సీతన్న అగ్రహారం గ్రామంలో పర్యటించినప్పుడు ప్రజలు ఎన్నో సమస్యలను తెలియజేయడం జరిగిందన్నారు. ప్రధానంగా మంచినీటి సమస్య అధికంగా ఉందన్నారు. జగనన్న లేఅవుట్ల లేదన్నారు. కట్టిన ఇళ్లకు కూడా. బిల్లులు మంజూరు చేయలేదన్నారు. అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసినా పట్టించుకోలేదని వాపోయారన్నారు. దీనిపై వారం రోజుల్లోగా సమస్యలను పరిష్కరించకపోతే గ్రామస్థులతో కలిసి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని. హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, శ్రీ మాకవరపాలెం మండల నాయకులు కర్రి సంతోష్, మున్సిపాలిటీ 13వ వార్డు ఇన్చార్ట్ గూడెపు తాతబాబు, జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 14న ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుక

అరకులోయ, మే 12 ప్రభాతవార్త

అరకులోయ పెట్రోల్ బంకు ఎదురుగా వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయము వద్ద ఈనెల 14వ తేదీ ఆదివారం స్వామి వారి జయంతి వేడుకను భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహిస్తు న్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ ఈనెల 14న శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు యావన్మంది స్వామి వారి జయంతి వేడుకలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు. జయంతి రోజున ఉదయం 6 గంటల నుండి 12 గంటల వరకు దేవాలయము నకు వచ్చు భక్తుల గోత్రనామాలతో, అష్టోత్తర శతనామ పూజలు ఘనంగా నిర్వహించబడతాయని వారు చెప్పారు. అలాగే ఉదయం 11 గంటలకు ఊరేగింపు, సంకల్పం, విగ్నేశ్వర పూజ, మండపారాధన ఉంటాయన్నారు. అదే విధంగా అదేరోజు సాయంత్రం లక్షనామ సింధూర పూజ సహస్రనామ (1008), నాగ వళి పత్ర (తమలపాకులు) పూజలు భక్తిశ్రద్ధలతో జరగనున్నట్లు వారు తెలియజేశారు. ఇదిలా ఉండగా స్వామివారి జయంతి వేడుక సందర్భంగా అదేరోజు దేవాలయం వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమంలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## చింతూరు స్టాఫ్ పాయింట్లో సక్రమంగా బియ్యం అందటం లేదు



చింతూరు/మోతుగూడెం, మే 12 ప్రభాతవార్త

చింతూరు డివిజన్ స్టాఫ్ పాయింట్లో పూర్తిగా రేషన్ బియ్యం పేదలకు అంద వలసి వుందని సక్రమంగా అందించడం లేదని అదేవిధంగా గోదాములనుండి రేషన్ అక్రమంగా తరలిస్తున్న లారిలను పట్టుకున్నా ఎటువంటి చర్యలు తీసుకోలేదని బినామి అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈ అవినితిలో కిలక భాగస్వామ్యం వుందని పైస్థాయి అదికారులతో ఈ అక్రమభాగోతం నడుస్తుందని ధిర్ఘాకాలంగా అదికారులను తొలగించి ప్రభుత్వ నిబంధనలు పాటించే అధికారులను నియమించాలని భారతీయ జనతాపార్టి జిల్లా ప్రధానా కార్యదర్శి పాయం వెంకయ్య మండల పార్టి అధ్యక్షుడు డివిఎస్ రమణారెడ్డి(చిట్టిబాబ)జారి బొజ్జమ్మ సవలం మత్తయ్య సవలం వీర్రాజు డిమాండ్ చేశారు.

## మాలిపుట్ బ్రిడ్జి టిడిపి హయంలో మంజూరు.. వైసిపి ప్రభుత్వంలో క్యాన్సల్

### ప్రభుత్వం స్పందించి వెంటనే మంజూరు చేయాలి..

### లేకుంటే ఉద్యమం తప్పదు : సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



ముంచంగిపుట్టు, మే12, ప్రభాతవార్త

ముంచంగిపుట్ మండలం దారెల పంచాయతీ పీత మాలిపూర్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్ గ్రామస్తులతో కలిసి పాడైపోయిన బ్రిడ్జిని పరిశీలించారు. అనంతరం దాదల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ మాలిపోటు బ్రిడ్జి పాడై నాలుగు సంవత్సరాలు కావస్తున్న బ్రిడ్జి మంజూరు చేయించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గత తెలుగుదేశ ప్రభుత్వ హయం లోని బ్రిడ్జి మంజూరు అయిందని వైసీపీ ప్రభుత్వంలో దాన్నే పూర్తిగా రద్దు చేశారని నూతన బ్రిడ్జి నిర్మాణానికి అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోని పాపన్న లేదని జగనన్న నువ్వే మా నమ్మకం అంటున్నా వైసిపి నాయకులు దీనికి సమాధానం చెప్పాలని వెంటనే బ్రిడ్జి మంజూరు చేయాలని లేదంటే ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం తప్పదని జగనన్న టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే ఎవరో ఫోను ఎత్తి సెక్రటరీకి చెప్పాలని అంటున్నారని ప్రజలకు మోసం చేయడానికి జగనన్న నువ్వే మా నమ్మకం కార్యక్రమం వైసీపీ ప్రభుత్వం చేస్తుందని ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి తప్పదని ప్రజా పోరాటాన్ని ఉధృతం చేస్తామని దారిల సర్పంచ్ పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మధు వార్డు మెంబర్ లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్టీ కమిషనర్ కుంభ రవిబాబుకి జన్మదిన శుభాకాంక్షలు

ముంచంగిపుట్టు, మే 12, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం వైసీపీ మండల నాయకులు అరకులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషనర్ కుంభ రవిబాబుకి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ భర్త జెవివి న్ మూర్తి, జర్జుల సూపర్ సర్పంచ్ పద్మా రెడ్డి, రాంప్రసాద్, సుభాష్, నాని బాబు, పూర్ణ సోనియా తిరుపతిరావు, బలరాం, కొమ్ము దామోదరం, వెంకట రాజేంద్రప్రసాద్ అరిసెల రఘునాథ్ దుశ్శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు.



## మునగపాకలో కొనసాగుతున్న మజ్జిగ చలివేంద్రం



మునగపాక, మే 12, ప్రభాతవార్త

మండల కేంద్రమైన మునగపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం భవనం వద్ద 26వ రోజు మజ్జిగ చలివేంద్రం కార్యక్రమం కొనసాగిం చారు. తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన భీమరశెట్టి శ్రీనివాసరావు దంపతుల ఆర్థిక సహకారంతో మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పాదచారులకు ప్రయాణికులకు దాహార్తిని తీరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో దాడి ముసలి నాయుడు,మొల్లేటి సత్యనారాయణ,పెంటకోట విజయ్, తిమ్మరాజుపేట మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము,వెలగ మురళి, ఆడారి మహేష్, ఆడారి అప్పలనాయుడు, బొడ్డేడ ప్రసాద్, సూరిశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

## డావిన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ఫలితాలు అద్భుతం

### విద్యార్థులను అభినందించిన ఎండి కర్రీ సుందరయ్య

మునగపాక, మే 12, ప్రభాతవార్త



తిమ్మరాజుపేట డావిన్సీ ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన పదవ తరగతి మరియు సిబిఎస్ ఈ బోర్డు పరీక్షల్లో డావిన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించినం దుకు అభినందిస్తున్నామని స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్రీ సుందరయ్య తెలిపారు.మా విద్యా ర్థులు అంతా నూరు శాతం ఉత్తీర్ణులు అయ్యా రని, వారిలో ఎక్కువమంది తమతమ స్ట్రీమ్‌లలో అద్భుతమైన మార్కులు సాధించారని అన్నారు.మా విద్యార్థులు చాలామంది జాతీయస్థాయిలో ఎ1, ఎ2 గ్రేడ్లు పొందారని, ఇది వారి కృషి మరియు అంకిత భావానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కర్రీ సుందరయ్య, డైరెక్టర్ రమణా, ప్రిన్సిపాల్ మీనా మిశ్రాలు డావిన్స్ ఇంటర్నేషనల్ స్కూల్ సిబ్బందిని, విద్యార్థులను అభినందిం చారు. పదవ తరగతిలో అన్ను మాన్ మహాపాత్ర అన్ని సబ్జెక్టుల్లో ఏ వన్ గ్రేడ్లు సాధించాలని 96% ఆకట్టుకునే స్కోరుతో అత్యధిక మొత్తం మార్కులు సాధించాలని మేము గర్విస్తాం అన్నారు. ఆల్ రౌండర్ అయిన మల్ల బాలాజీ నిహాల్ అన్ని సబ్జెక్టులలో ఏ గ్రేడ్ సాధించి 94 శాతం మార్కులతో రెండవ అత్యధిక మార్కులు సంపాదించారన్నారు. ఇంకా 12వతరగతి బైపిసి, ఎంపీసీ, ఎంఈసి స్ట్రీమ్‌లలో వరుసగా సుజనా, మనోజ్ కృష్ణ, గీతిక తమ గ్రూపులలో అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు.

## జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి

పాడేరు, మే 12, ప్రభాతవార్త

ఎఫ్ఎపిటివో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాషను కలిసి వేసవి సెలవులలో ఉపాధ్యాయులకు వివిధ రకాల బాధ్యతలను (పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, వుయ్ లవ్ రీడింగ్ ఎస్‌సిఈఆర్‌టి మార్గదర్శకాలు అమలు పరుచుట) వ్యతిరేకిస్తూ మెమొరాండం అందజేసిన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎఫ్‌పిటిఓ నాయకత్వం (ఆర్.జగన్ మోహనరావు ఛైర్పర్సన్), వి.సలీవమ్ కో ఛైర్పర్సన్ ఏసేసాగిరి కో సెక్రెటరీ జనరల్, ఏ.గిడ్డి వరలక్ష్మీ, కిల్లు పోతురాజు, కె. కృష్ణమూర్తి, సిహెచ్.నాగేశ్వరావు, బి.దిలీప్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఆనందపురం శాఖా గ్రంధాలయం నందు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం

ఆనందపురం, మే 12, ప్రభాతవార్త



వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శుక్రవారంన గ్రంధాలయమునకు నూతనంగా సరఫరా కాబడిన పుస్తకాలతో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. పుస్తక ప్రదర్శనను 30 బాలలు, సచివాలయం వాలంటీర్లు, మాజీ ఏఎంసీ మెంబర్ కొట్యాడ రెడ్డిబాబు సంద ర్శించారు. పిల్లలను ఉద్దేశించి మాట్లడుతూ గ్రంధాలయంలో బాల సాహిత్యం, జనరల్ నాలెడ్జ్, భాష లకు సంబంధించిన పుస్తకాలు నీతి కథలు విజ్ఞానదాయక పుస్తకాలను చదివి గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే. రమణమ్మ, టి.ఆదిలక్ష్మి (మేజిక్ బస్సు ఆర్గనైజషన్ యూత్ మెంటర్ ) విద్యార్థులతో వివిధ రకముల ఆటలు ఆడించి పాటల రూపంలో ఆరోగ్యసూత్రాలు ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. గ్రంధాలయాధికారి బి.వి.ఎస్. అప్పారావు బాలలకు కథలు చదివి వినిపించి వారిచే పుస్తక పఠనం చేయించారు.

## వెల్లంకి గ్రామంలో అండర్ పాత్ వే పనులకు శంకుస్థాపన



ఆనందపురం, మే 12, ప్రభాతవార్త

వెల్లంకి గ్రామంలో జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేసిన అండర్ పాత్ వే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చాలా కాలంగా నిరుపయోగంగా ఉన్న అండర్ పాత్ వేను ఉపయోగంలోకి తీసుకురావ డానికి గ్రామంలోని వైయస్సార్సీపి నాయకుల చొరవతో ఆనందపురం ఎంపీపీ శారదా ప్రియాంక జడ్పిటిసి సభ్యులు కోరాడ వెంకటరావు వైయస్సార్సీపి ఆనందపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు ఇతర నాయకులు అండర్ పాత్ వే పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు మాట్లాడుతూ ఈ అండర్ పార్ట్ వే నిర్మాణ పనుల నిమిత్తం ప్రస్తుతం మండల పరిషత్ గ్రాంట్ నుంచి 10 లక్షల రూపాయలను మంజూరు చేయడమైనదని ఇంకా సదరు పని పూర్తి కావడా నికి అవసరమైన గ్రాంటును మండల పరిషత్ నిధుల ద్వారా విడుదల చేసి, పని పూర్తయ్యేంతవరకు పూర్తి నిర్మాణ బాధ్యతను తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కోరాడ వెంకట్రావు, ఆనందపురం వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, ఏఎంసీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ బొట్ట రామకృష్ణ ధనలక్ష్మి, వెల్లంకి గ్రామ సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు, వైయస్ఆర్సీపీ నాయకులు కాకర వెంకటరమణ, పిన్నింటి వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కే.చంద్రమౌళి, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ పడాల అప్పలనాయుడు, వైఎస్సార్సీపి నాయకులు పడాల రాము, తోనంగి అప్పారావు రెడ్డి, ఎక్స్ వీఆర్వో దామోదర్ రావు, కుర్రాయి సూరిబాబు, రిటైర్డ్ టీచర్ గోలి రాంబాబు, భావన రమణ, గోలి సతీష్ పెద్దలు, పాల్గొన్నారు.

## మద్ది గ్రామంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన భీమిలి ఎమ్మెల్యే



పద్మనాభం, మే 12, ప్రభాతవార్త

విశాఖపట్నం మండలంలో మద్ది గ్రామపంచాయతీలో నూతన వధూవరులైన మొక రసాయి ప్రసూన సురేష్‌లపెళ్లి వేడుకలకు వచ్చి ఆశీర్వదించుట జరిగింది.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన భీమిలి ఎమ్మెల్యే



పద్మనాభం, మే 12, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం మద్ది గ్రామపంచాయతీ లోవన్న రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం నాడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రము ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం అని రైతుల సంక్షేమమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర కోసం ప్రతి సచివాలయంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగినదని మొక్కజొన్న పండించే రైతులకు గిట్టుబాటు ధర క్వింటాకు 1962 రూపాయలు ఉంటుందని రైతుల వారి ఆధార్ కార్డులు బ్యాంకులకు అనుసంధానం చేసుకుని ఉంటే పది రోజులలో వారి ఖాతాలకు మొక్కజొన్న డబ్బులు జమవుతాయని ఈ సందర్భంగా తెలిపారు. మండలంలో నాలుగు గ్రామాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ ఎంపీపీ కే రాంబాబు మధ్య గ్రామ సర్పంచ్ బి.సత్యనారాయణ సన్యాసమ్మ వ్యవసాయ అధికారి ఎం వి ఎస్ చలం రైతులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ కుంతీ మాధవస్వామి ప్రథమ చందనోత్సవవంలో పాల్గొన్న భీమిలి ఎమ్మెల్యే

పద్మనాభం, మే 12, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కుంతీ మాధవ స్వామి ప్రథమ చందనోత్సవ కార్యక్రమం ఎంపీపీ కె రాంబాబు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శుక్రవారం నాడు జరిగినది వేదమంత్రాలతో శ్రీశ్రీశ్రీ కుంతీ మాధవస్వామి చందనోత్స కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు జరిపారు ఈ చందనోత్సవ కార్యక్రమం తిలకించడానికి వివిధ జిల్లాల నుండి అనేకమంది భక్తులు వచ్చి స్వామి చందనోత్సవములో పాల్గొని పులకించారు. ఈ చందనోత్సవ కార్యక్రమంలో అవంతి శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి స్వామి కటాక్షాలు పొందిరి భక్తులకు తీర్థ ప్రసాదాలను దేవాలయ అర్చకులు వితరణ చేసి స్వామి చల్లని దీవెనలు ఉండాలని ఆశీర్వదించారు.

# లడ్డూ నాణ్యతను మెరుగుపరచండి

## మహాఅంగప్రదక్షిణకు రాత్రివేళ పుష్కరిణి తెరవండి

## అలిపిరి నడకమార్గంలో గోవిందనామాలు రాయించండి

## 'డయల్ యువర్ ఇఒ'కు భక్తుల సూచనలు



**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదం నాణ్యతను మెరుగుపరచాలని, అన్నప్రసాదంలో బియ్యం నాణ్యత సరిగాలేదని కాకినాడ నుంచి వెంకట్ ఫిర్యాదు చేశారు. లడ్డూ పరిమాణంలో కూడా తక్కువగా వుంటున్నారు. ఈ విషయంపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ లడ్డూప్రసాదం నాణ్యతకు ముడి సరుకులను టెండర్ ద్వారా కొనుగోలు చేస్తున్నామన్నారు. మరింత నాణ్యంగా ఉండేలా పోటు సిబ్బందికి సూచనలు చేస్తామన్నారు. అన్నదానంలో నాణ్యమైన బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. మహా అంగప్రదక్షిణ చేయుదానికి ఇబ్బందిలేకుండా రాత్రివేళ పుష్కరిణిని మూసి వేస్తున్నారు. తిరుమలనంబి ఆలయం వద్ద గేటువేస్తున్నారని చెన్నైకి చెందిన అశోక్ తెలిపారు. ఈ గేట్లను తెరిస్తే భక్తులు సులభంగా మహాఅంగప్రదక్షిణ చేయడానికి వీలవుతుందన్నారు. ఈ ప్రశ్నకు సమాధానంగా ఇఒ మాట్లాడుతూ మహాఅంగప్రదక్షిణ చేసేభక్తులకు స్నానానికి ఇబ్బందిలేకుండా రాత్రివేళ పుష్కరిణిని తెరిచి ఉంచుతామని, తిరుమల నంబి ఆలయం వద్ద గేటు లేకుండా చూస్తామన్నారు. 'డయల్ యువర్ ఇఒ' కార్యక్రమం శుక్రవారం ఉదయం అన్నమయ్యభవనంలో జరిగింది. 32 మంది భక్తులు పలుప్రాంతాలనుంచి ఫోన్‌చేసి తమ సూచనలు,సలహాలు, ఫిర్యాదులు తెలియజేశారు. తిరుమలలో పలు ప్రాంతాల్లో మరుగుదొడ్లు శుభ్రంగా లేవని, నందకంలో కళ్యాణకట్టవద్ద శుభ్రతలేదని తిరుపతినుండి వేణు, హైదరాబాద్‌నుండి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ ప్రశ్నకు సమాధానంగా ఇఒ ధర్మారెడ్డి పారిశుధ్య కార్మికులు విధులు బహిష్కరించిందంతో సమస్య తలెత్తింది. వెంటనే ప్రత్యామ్నాయ సిబ్బందిని ఏర్పాటుచేసి చక్కగా పారిశుధ్యాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తిరుమలలో గదులు బుక్‌చేసుకున్నామని, గదులు ఖాళీచేసినా రీఫండ్ రావడంలేదని నంద్యాలనుంచి సరోజ, విజయవాడకు చెందిన విజయలక్ష్మి, తూర్పుగోదావరి నుంచి వెంకటరమణ ఫిర్యాదు చేశారు. ఇఒ స్పందిస్తూ గదుల కాషన్ డిపాజిట్ రీఫండ్‌కు సంబంధించి ఇటీవల సమీక్ష నిర్వహించామని, టిటిడి వద్ద ఎలాంటి పెండింగ్ లేదని, మరోసారి బ్యాంకులను సంప్రదించి రీఫండ్ అయ్యేలా చూస్తామన్నారు. చిలకలూరిపేటకు చెందిన శ్రీనివాస్ మాట్లాడుతూ కళ్యాణోత్సవానికి పిల్లలను అనుమతినివ్వండని కోరారు. దీనిపై సమాధానంగా తిరుమలేశుని ఆలయంలో స్థలం తక్కువగా ఉన్న కారణంగా ఎక్కువమందిని అనుమతించే అవకాశం లేదు.12 ఏళ్ళలోపు వారిని కళ్యాణోత్సవానికి తల్లిదండ్రులతో అనుమతిస్తామన్నారు. బళ్ళారి నుంచి వీరేశ్ మాట్లాడుతూ గదుల వద్ద టిటిడి సిబ్బంది, పారిశుధ్యసిబ్బంది డబ్బులు అడుగుతున్నారని ఫిర్యాదు చేశాడు. స్పందించిన ఇఒ ధర్మారెడ్డి భక్తుల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్న టిటిడి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశుధ్య సిబ్బందికి కూడా భక్తుల డబ్బులు ఇవ్వకండి అన్నారు. బాపట్లకు చెందిన వంశీ మాట్లాడుతూ అలిపిరి కాలినడక మార్గంలో స్తంభాలకు గోవింద నామాలు ఉండేవని, తిరిగి రాయించాలని కోరారు. ఈ ప్రశ్నకు ఇఒ సమాధానంగా అలిపిరి కాలినడక మార్గం పునర్నిర్మించామని, స్తంభాలకు గోవింద నామాలు రాయిస్తామన్నారు. ప్రకాశంనుండి గుప్త మాట్లాడుతూ ధర్మప్రచారం చేసేందుకు ప్రతి మండలంలో ఒక సేవా కేంద్రం పెట్టాలని కోరారు. దీనిపై ఇఒ సమాధానంగా హిందూ ధర్మప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కర్నూలునుంచి శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులు వసతి సముదాయాల దూరం క్యూలైన్‌లలో నడవాల్సివస్తోందని అన్నారు. దీనికి సమాధానంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ భక్తుల రద్దీని బట్టి భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించే మార్గాన్ని మారుస్తూ ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహ కిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, ఐటి విభాగాధిపతి సందీప్‌రెడ్డి, పిఆర్‌ఒడాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ నీలిమ,ఆరోగ్యఅధికారిణిడాక్టర్ శ్రీదేవితదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అవసరాలకు పెట్టిన పార్టీనే

### జనసేన: మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,మే12,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత చంద్రబాబు అవసరాలకు పెట్టిన బిజినెస్ హౌస్ పార్టీనే పవన్ కళ్యాణ్ జనసేన అని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య ఎద్దేవా చేసారు.పవన్ రాజకీయాల కోసం కాకుండా చంద్రబాబు కోసమేపార్టీ నడుపుతున్నాడన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తన పార్టీకి బలం లేదన్న విషయం పవన్‌కు ఇప్పుడు గుర్తుకొచ్చిందా? అని ప్రశ్నించారు. పార్టీ పెట్టిన సమయంలోనే బలంలేదని పవన్‌కు తెలుసునన్నారు.అప్పుడు బలంలేదు కాబట్టి పోటీ చేయలేదని పవన్ చెప్పదన్నారు. మరి 2019లో ఎందుకు పోటీ చేసాడన్నారు.ఎందుకంటే 2019లో చంద్రబాబుకు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉండటంతో ఆ ఓట్లు జగన్‌కు పడకుండా చీల్చడానికి జనసేన పోటీచేసిందన్నారు. ఓట్ల కోసం రాజకీయాలు చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యన్నారు. ఒకప్పుడు రూ.100కోట్లు వదులుకుని రాజకీయాలు చేసానని చెప్పుకున్నాడన్నారు. మరిప్పుడు చంద్రబాబుకు ఎప్పుడు అవసరమైతే అప్పుడు బయటకు వస్తున్నాడన్నారు. ఏదో వాహనం అంటూ హడావిడి చేసి ఇప్పుడు ముందస్తు ఎన్నికలు వస్తే బయటకు తీస్తానంటున్నాడన్నారు. నా బాధ అంతా ఒకటే, పవన్ నమ్ముకుని సాఫ్ట్‌వేర్ జాబ్స్ సైతం వదులుకుని, పవన్‌ను సీఎం చేస్తామంటూ కులాలు కట్టుకుని కొండలకెక్కి తిరుగుతున్నారన్నారు.వాళ్ళు తమ త్యాగాలను మానుకుని తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలన్నారు.పవన్ కళ్యాణ్‌కు తనను నమ్ముకుని వచ్చిన వారి గోడు అవసరంలేదన్నారు.తన పార్టీని నడిపిస్తున్న క్యాడర్‌ను వదిలి చంద్రబాబు నడిపినట్లు నడావలన్నదే అతని ఆశ అన్నారు.పవన్ వచ్చే ఎన్నికలు అనుభ్యాంగా గుణపాఠం చెబుతాయన్నారు.వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పటిష్టంగా ఉందన్నారు. తమనేత జగన్ నేతృత్వంలో ప్రజాబలంతో తాము అధికారంలోకి వస్తామన్నారు. ఎందరితో పొత్తులు పెట్టుని పవన్ వచ్చిన సీఎం జగన్‌ను ఏమీ చేయలేరన్నారు.

## కర్ణాటకలో మ్యాజిక్ ఫిగర్‌కంటే ఎక్కువ స్థానాల్లో విజయం

### కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి

**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటకలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి మ్యాజిక్‌ఫిగర్‌కంటే ఎక్కువ స్థానాల్లో విజయం సాధించబోతున్నామని కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి అన్నారు. మొదటిసారి పూర్తిస్థాయి మెజార్టీని సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయబోతున్నామన్నారు. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తప్పేలా కర్నాటక ఎన్నికల ఫలితాలు రాబోతున్నాయన్నారు. శుక్రవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాజశ్యామల యాగంలో అందరూ పాల్గొనాలి

### మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్



**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడలో నిర్వహిస్తున్న రాజశ్యామల యాగంలో అందరూ పాల్గొనాలని, ఆలయాల అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనపైనే దేవాదాయశాఖ దృష్టిసారిస్తుందని మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తెలిపారు. విజయవాడలో నిర్వహిస్తున్న రాజశ్యామల యాగంలో ప్రజలు కూడా పాల్గొని రాష్ట్రం అభివృద్ధిని కాంక్షించాలన్నారు. దేవాదాయశాఖకు సుబ్రమణ్యస్వామి వ్యాఖ్యలు తనకు తెలియదన్నారు. శుక్రవారం ఉదయం మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.



## లక్ష్మీనరసింహస్వామి ఆలయ మహా సంప్రోక్షణం ప్రారంభం

**తిరుమల, మే 12ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు వైదికంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన,వాస్తు హోమం, అకల్మషప్రాయశ్చిత్తహోమం, రక్షాబంధనం చేపట్టారు. సాయంత్రం అగ్నిప్రతిష్ట, కుంభస్థాపన, కుంభారాధన, విశేషహోమం నిర్వహించారు. సూర్యకుమార్ ఆచార్యులు కంకణ భట్టారుగా వ్యవహరించారు. మే 14న ఉదయం 9గంటల నుంచి 10గంటల మధ్య మిధున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. తొలిరోజు కార్యక్రమంలో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు,టిటిడి వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగాచార్యులు, టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్ కుమార్, డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు,ఎఇఒ పార్థసారధి,సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

## రంపచోడవరం శ్రీవారి ఆలయంలో 17నుంచి మహాసంప్రోక్షణ

**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతం రంపచోడవరంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 17వ తేదీ నుంచి 22వరకు మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు జమ్మూలోని మజీన్ గ్రామంలో నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ మహాసంప్రోక్షణ జూన్ 8న నిర్వహిస్తున్నామన్నారు. త్వరలో అహమ్మదాబాద్, రాయ్‌పూర్‌లలో ఆలయాల నిర్మాణానికి చేపడుతున్నారు. ముంబైలో కూడా త్వరలో టిటిడి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేపడుతున్నారు. డయల్ యువర్ ఇఒ కార్యక్రమం అనంతరం పలు అంశాలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి వివరించారు. ఏప్రిల్‌నెలలో 20.95 లక్షలమంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. 114.12కోట్లు రూపాయలు వెంకన్న హుండీకి లభించింది. 1.01కోట్లు లడ్డూలు విక్రయాలు జరిగాయి.



## విద్యుద్ఘాతంతో 4 గజరాజులు మృతి

**పార్వతీపురంమన్యం: మే 12ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యుదాఘాతంతో నాలుగు గజరాజులు మృత్యువాతపడ్డాయి.భామిని మండలం కాట్రాగడ-బి సమీపంలోని పంటపోలాలవద్ద ఈవిషాద సంఘటన చోటుచేసుకొంది. పోలాలవద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తాకి ఏనుగులు మృతి చెందాయని స్థానికులు చెబుతున్నారు.ఒడిశా నుంచి వచ్చిన ఆరు ఏనుగులు గతంలో ఈప్రాంత ప్రజలకు కంటిమీదకునుకులేకుండా గజరాజులు సంచరిస్తుండేవి .ఆగుంపులోని 4ఏనుగులు గురువారంరాత్రి విద్యుదాఘాతకానికి గురై మృతి చెందగా మరో రెండు ఏనుగులు తప్పించుకొని సమీపంలో తువ్వకొండవైపు వెళ్ళిపోయాయని స్థానికులు చెబుతున్నారు.మృతి చెందిన ఏనుగుల్లో ఒకటి మగది,3ఏనుగులు ఆడవి ఉన్నట్లు ఆటవీశాఖసిబ్బంది తెలియజేసారు. తప్పించుకొని వెళ్ళిపోయన 2 ఏనుగులు తిరిగి వచ్చి ఏవిధమైన బీభత్సం సృష్టిస్థాయో అని స్థానికులు భయాందోళన చెందుచున్నారు. కొన్నాళ్ళుగా తిష్టవేసిన గజరాజులను తరలించేందుకు ఆటవీశాఖ విశ్వప్రయత్నాలు చేసిన ఫలితంలేకపోయింది. ఆలా తరలించిన గజరాజులు మరికొన్ని సంవత్సారాలు ఉండేవని అంటున్నారు.ఇంతవరకు 3జిల్లాలలో ప్రజలు , ప్రభుత్వ సిబ్బంది, జర్నలిస్టుసైతం మృత్యువాత పడ్డారు. ఏనుగులు సంచరిస్తున్నాయంటే ప్రజులు బిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలొ పెట్టుకొండేవారు.అయిన నోరులేని ప్రాణాలుకథా ఇలా మృత్యవాత పడడంతో మన్యం ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. డిఎప్‌ఒ స్రూణ విచారణచేసి కేసు నమోదు చేస్తామని తెలియ జేసారు.

## జనబాహుళ్యంలోనికి అర్థతాత్పర్యాలతో అన్నమయ్య సంకీర్తనలు

### అన్నమయ్యసంకీర్తన లహరి గ్రంథం-2 ఆవిష్కరణ



**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమాచార్య కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిపై రచించిన 14వేల సంకీర్తనల్లో కొన్ని సంకీర్తనలను అర్థతాత్పర్యాలతో ప్రజలందరికీ చేరువచేసేందుకు టిటిడి కృషి చేస్తోందని టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి తెలిపారు. తాళ్ళపాక అన్నమాచార్యుల 615వ జయంతిని పురస్కరించుకుని తిరుమల అన్నమయ్యభవనంలో "అన్నమయ్యసంకీర్తనలహరి గ్రంథం-2" ఆవిష్కరణ జరిగింది. తాళ్ళపాక అన్నమయ్య తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిపై 32వేలకు పైగా సంకీర్తనలు రచించినట్లు తెలిపారు.సంకీర్తనలలో ప్రతి సంకీర్తనకు అర్థతాత్పర్యాలు, ఆ సంకీర్తన ఏ సందర్భంలో రాశారు, మూలం ఏమిటనే విశేష అంశాలు తెలిసేలా గాయకులు,రచయితలు రచించారన్నారు. 1922 నుంచి 2022వరకు దాదాపు వందసంవత్సరాల తరువాత స్వామివారి అనుగ్రహంతో అన్నమయ్య రచించిన సంకీర్తనలకు అర్థతాత్పర్యాలతో భక్తుల ముందుకు తీసుకువచ్చే అవకాశం కలిగిందన్నారు. 16మంది నిష్ణాతులైన ప్రముఖ పండితులు అన్నమయ్య సంకీర్తనలకు అర్థతాత్పర్యాలు, విశేష అర్థాలను సమకూర్చారని ఇఒ ధర్మారెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణశర్మ, టిటిడి ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ళ బాలకృష్ణప్రసాద్, పండితులు సర్వోత్తమరావు,శ్యామలానందప్రసాద్, పేరం నాయుడు, ఆచార్య రామకృష్ణ, గ్రంధ రచనకు ఆర్థిక సహకారం అందించిన గ్రంధి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో అత్యాధునిక భద్రతావ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికలు

### ఆనందనిలయం వీడియోచిత్రీకరణ ఖమ్మం వాసి రాహుల్‌రెడ్డి



**తిరుమల,మే 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలపుణ్యక్షేత్రంలో అత్యాధునిక భద్రత వ్యవస్థ ఏర్పాటుచేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అడుగులేస్తోందని ,అందుకు తగ్గట్లు త్వరలోనే అత్యాధునిక తనిఖీ పరికరాన్ని ఏర్పాటుచేయనున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. భద్రత సిబ్బంది నిర్లక్ష్యం వల్లే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లోనుంచి సర్వదర్శనమ్ భక్తుడు సెల్‌ఫోన్‌ను తీసుకుని ఆలయంలోనికి ప్రవేశించాడని గుర్తించామన్నారు.ఈ సెల్‌ఫోన్‌తో ఆలయం ప్రాంగణంలోపల ఆనందనిలయం పరిసరాలు, విమాన వేంకటేశ్వరస్వామి వరకు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేశారన్నారు. తదుపరి విచారణలో భక్తుడు ఖమ్మంకు చెందిన రాహుల్‌రెడ్డిగా గుర్తించి అరెస్టు చేశామన్నారు. భక్తుడు తనకుతానే అన్నీ తెలుసుకుని సెల్‌ఫోన్‌తో ప్రవేశించి ఈ వీడియో తీశాడన్నారు. ఆలయంలోపల గంటకు 5,500మందికి దర్శనం చేయించి పంపాలి కావున రద్దీ వేళ భక్తులను తనిఖీలు చేయడం వల్ల సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించిందన్నారు. అయితే ఆలయంలో దర్శనాలకు, వైకుంఠమ్‌లో తనిఖీలకు పొంతన ఏమిటనేది టిటిడిఅధికారుల వ్యాఖ్యల్లో పొంతనలేదు. అంతేగాక ఆ భక్తుడు ఆలయం లోపల గర్భగుడి కూడా చిత్రీకరించాడనే అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. కాగా ఈ భద్రత వైఫల్యానికి కారణమైన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. త్వరలో అత్యాధునిక పరికరాలు, స్కానింగ్ మిషన్లు, అదనపు భద్రత సిబ్బందిని నియమించనున్నట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

# బొల్లినేనితో మేకపాటి మంతనాలు



బొల్లినేని వెంకట రామారావుతో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

**కలిగిరి(నెల్లూరు), మే12, ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఉదయగిరి ఇన్‌చార్జి బొల్లినేని రామారావుతో సమావేశంకావడం హాట్‌టాపిక్‌గా మారింది. ఉదయగిరిలో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి నాలుగుసార్ల ఎమ్మెల్యేగా గెలుపొందారు. గత ఎన్నికల్లో టీడీపీ నేత బొల్లినేని రామారావుపై సుమారు 34వేలకు పైచిలుకు ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. గత నాలుగురోజులక్రితం తనకు రాజకీయ బద్ధశత్రువైన కంభం విజయరామిరెడ్డిని దుత్తలూరులో కలిసి తన మనస్సులోని మాటను చెప్పి కంభంతో చేతులు కలిపారు. ఇది మరువక ముందే శుక్రవారం తెలుగుదేశంపార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి బొల్లినేని వెంకట రామారావును కలిగిరిలోని తక క్యాంపు కార్యాలయంలో కలసి రహస్య మంతనాలు జరిపారు. అనంతరం విలేకరుల సమావేశంలో మేకపాటి మాట్లాడుతూ తాను ఇండిపెండెంట్ శాసనసభ్యుడినని మర్యాదపూర్వకంగా బొల్లినేని వెంకట రామారావును కలుసుకునేందుకు ఇక్కడికి రావడం జరిగిందన్నారు. బొల్లినేని ఉదయగిరికి మంచి చేస్తారని నమ్ముతున్నాన్నారు. ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. అందుకనే బొల్లినేనితో కలసి ఉదయగిరిని అభివృద్ధి చేయడానికే నిర్ణయించుకున్నానని తెలిపారు. బొల్లినేనికి కేంద్ర మంత్రులతోనూ, బిజెపి నాయకులతోనూ మంచి సంబంధాలు ఉన్నందున ఉదయగిరిని అబివృద్ధి చేయడానికి ఇద్దరం కలిసి పనిచేయాలని అనుంటున్నామన్నారు. బొల్లినేని సైతం మాట్లాడుతూ వైయస్ కుటుంబాన్ని నమ్ముకున్న మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీనుండి సస్పెండ్ చేయడం భాదాకరమన్నారు. అదేవిధంగా జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం దారుణమన్నారు.

# ఏనుగుల దాడిలో ఇద్దరు దుర్మరణం

### కుప్పం మండలంలో సంఘటన..మృతుల్లో రైతు.. ఓ మహిళ

### బాధిత కుటుంబాలకు 10లక్షల ఎక్స్‌గ్రేషియా : మంత్రి పెద్దిరెడ్డి

**కుప్పం, మే 12 ప్రభాతవార్త:** తమిళనాడు, కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న కుప్పంలో మళ్లీ గజరాజులు ప్రవేశించాయి. తమిళనాడు నుంచి వచ్చిన జంట ఏనుగులు కుప్పం మండలంలో శుక్రవారం వేకువజామున ఇద్దర్ని హతమార్చాయి. దీంతో అటవీ సమీప గ్రామాల జనం, రైతులు భయాందోళనలు చెందుతున్నారు. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు, అటవీ అధికారుల కథనం మేరకు కుప్పం మండలం పర్తిచేను గ్రామంకు చెందిన ఉష (42) శుక్రవారం వేకువజామున జీవనోపాధి నిమిత్తం బెంగళూరుకు రైలులో వెళ్లేందుకు మరో ఇద్దరు మహిళలతో కలసి బయలుదేరింది. మార్గమధ్యంలో హఠాత్తుగా వచ్చిన ఏనుగులు ముగ్గురు మహిళలపై దాడికిదిగాయి. ఇద్దరు మహిళలు అదృష్టవశాత్తు తప్పించుకోగా ఉష ఏనుగుల దాడిలో అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం అవే జంటఏనుగులు సప్పానికుంట గ్రామం వద్ద వ్యవసాయ పొలాల్లో ఉన్న శివలింగం అనే రైతుపై దాడికి దిగి హతమార్చాయి. కాగా ఏనుగుల దాడిలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున రాష్ట్ర అటవీ, గనులు, విద్యుత్‌శాఖ మంత్రి డా॥ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పదిలక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియానుప్రకటించారు. శనివారం మొదటి విడత 5లక్షల వంతున అందించనున్నట్లు పేర్కొన్నారు. కాగా బాధిత కుటుంబాలకు పదిలక్షల సాయంతో పాటు కుప్పం ప్రాంతంలో ఏనుగుల దాడుల నిరోధానికి చర్యలు చేపట్టాలని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు చిత్తూరు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్‌కు లేఖరాశారు. ఇదిలా ఉండగా చిత్తూరు డిఎఫ్ఒ చైతన్యకుమార్‌రెడ్డి హుటాహుటిన కుప్పంచేరుకుని సంఘటనా స్థలాలను పరిశీలించారు. కుప్పం ఏరియా ఆస్పత్రికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి బాధిత కుటుంబాలకు అన్ని విధాలా ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.కాగా శుక్రవారం రాత్రి ఏనుగులు ఆంధ్ర- తమిళనాడు మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో ఉండగా అటవీ అధికారుల సూచనలతో ట్రాకర్లు వాటిని తమిళనాడు అటవీ ప్రాంతంలో తరిమేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

## జర్నలిస్టుల కోసం హెల్త్‌క్యాంపు



తుమ్మా విజయకుమార్ రెడ్డి

**విజయవాడ,మే12 ,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా అహర్నిశలు శ్రమించి,విధులు నిర్వహించే జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచు కొనే సదుద్దేశ్యంతో వైద్య ఆరోగ్య శాఖ సమాచార పౌర సంబంధాల శాఖల సంయుక్త సౌజన్యంతో అక్రిడేటెడ్ జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు మే 13,14 తేదీల్లో రెండు రోజుల పాటు హెల్త్ క్యాంపు నిర్వహించి, ఉచితంగా వైద్య సేవలందించనున్నామని రాష్ట్రసమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్ రెడ్డి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శిబిరం గురించి సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేనుగోపాల కృష్ణ,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని,ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు,ఆరోగ్యశ్రీ సిఈఓ హరిందర్ ప్రసాద్‌లతో తాను కూడ పాల్గొని పలుమార్లు సమీక్షలను నిర్వహించిన అనంతరం రెండురోజుల పాటు మెడికల్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అక్రిడేటెట్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య సేవలందించేందుకు ప్రముఖ ఆస్పత్రులకు చెందిన అనుభవజ్ఞులైన వైద్యబృందంచే విజయవాడలోని లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో రెండురోజుల పాటు హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. హెల్త్ క్యాంపులో సేవలు పొందాలనుకునే అక్రిడేటెట్ జర్నలిస్టులు తమ వివరాలతో పాటు కుటుంబ సభ్యుల వివరాలను పొందుపరుస్తూ ఈ నెల 10వ తేదీ లోగా హెచ్‌టిడిపిఎస్// ఎఫ్ఓఆర్‌ఎస్ఎస్.జిఎస్ఇ/యుఇకెడిఎక్స్ 4ఎఫ్‌జెడ్‌జి7 వైయుజి బిఎస్ఎస్ 7లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. వైద్యసేవల కోసం అక్రిడేటెడ్ జర్నలిస్టులు తమతో పాటు కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.మే 10వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.ప్రముఖ ఆస్పత్రులకు చెం దిన వైద్య బృందంచే వైద్యసేవలు అందిస్తారు.ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో 17రకాల వైద్యపరీక్షలు ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు చేస్తారు. క్యాంపుకు వచ్చే కొత్తగా అక్రిడేటేషన్ పొందిన జర్నలిస్టుల కోసం, క్యాంపులోనే హెల్త్ కార్డులిచ్చేలా డెస్క్ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.

## మహిళా సంక్షేమానికి సిఎం చిత్తశుద్ధితో కృషి

### మంత్రి కెవి ఉషా శ్రీచరణ్



శుక్రవారం కాజలో మాట్లాడుతున్న మంత్రి ఉషా శ్రీచరణ్

**గుంటూరు, మే 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళల సంక్షేమం, వికాసం, సాధికారతకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నారని రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమశాఖ మంత్రి కెవి ఉషాశ్రీచరణ్ అన్నారు. శుక్రవారం మంగళగిరి మండలం కాజలోని ఎస్‌కెసివి అమోదిని నిరాశ్రయ బాలల సంరక్షణ గృహాన్ని మంత్రి తనిఖీ చేశారు. సంరక్షణ గృహంలోని వసతి గదులను, భోజనశాలలను,స్వయం ఉపాధి శిక్షణ కోసం ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణా కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. సంరక్షణా కేంద్రంలో కల్పిస్తున్న వసతులపై కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న మహిళలను వివరాలుఅడగ్గా, పూర్తిస్థాయిలోఅవసరమైన సౌకర్యాలు కల్పించారని వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మంత్రి ఉషాశ్రీచరణ్ సంరక్షణా కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న మహిళలతో సమావేశమయ్యారు.వివిధ కారణాతో ఇక్కడ ఆశ్రయం పొందుతున్న మీకు ప్రభుత్వం పర్తి అండగా ఉంటుందని, అధైర్యపడాల్సి అవసరం లేదన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఇక్కడ ఉన్న విద్యార్థులకు చక్కగా చదువుకోవాలన్నారు. మహిళలు స్వయం ఉపాధి వృత్తులపై శిక్షన తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంరక్షణ గృహంలో సమస్యలు ఉంటే తెలియజేయాలని వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సంరక్షణ గృహంలో ఆశ్రయం పొందుతున్న వారికి ఇబ్బందులు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని మహిళా, శిశు సంక్షేమ శాఖఅధికారులను, సంరక్షణ కేంద్రం నిర్వాహకులకు మంత్రి సూచించారు. కార్యక్రమంలో జువెనిల్ వెల్ఫేర్, కరక్షనల్ సర్వీసెస్ ఆఫ్ స్టేట్ చిల్డ్రన్ డైరెక్టర్ ప్రసాదమూర్తి, రీజనల్ ఇన్‌స్పెక్టర్ ప్రొబేషన్ ఖాసీం దొర, ఐసిడిఎస్ ఇన్‌చార్జి పీడీ కృష్ణవేణి, మంగళగిరి తహశీల్దార్ రామ్ ప్రసాద్, ఎస్‌కెసివి ఆమోదిని నిరాశ్రయ బాలలసంరక్షణ గృహం ఇన్‌చార్జి టి.లక్ష్మీప్రసన్న, చైల్డ్ ప్రొటెక్షన్ జిల్లా అధికారి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భోళాశంకరుని దర్శనానికి కదలి వచ్చిన భక్తజనం



**శ్రీకాళహస్తి,మే 12 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం శుక్రవారం శివభక్తులతో కిటకిట లాడింది.వేసవి సెలవులు,పరీక్షా ఫలితాలు వెలువడటం,అలాగే కర్నాటక ఎన్నికలు పూర్తి కావటంతో భక్త జన సందోహం పెరుగుతుంది.అయితే ఇక్కడకు వస్తున్న భక్తులు నిలువుదోపిడికి గురౌతున్నా పట్టించుకునే దిక్కు లేదు. ఆలయ పరిసరాలు పుణ్యక్షేత్రం హరనామస్మరణతో మార్మోగింది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు తిప్పలే. సరైనా సమాచారం లేదు. దళారులు సుదర్శనం, సత్వర దర్శనం అంటూ మభ్యపెట్టి తమ వ్యాపారాలను సజావుగా సాగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న తమిళనాడు, కర్నాటకల నుంచి విశేషసంఖ్యలో భక్తులు కదలివస్తున్నారు. దాంతో ఆలయంతో పాటు పట్టణం కిట కిట లాడుతుంది. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలు మహిమాన్వితమైనవి కావటంతో భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. వారంలో ఒక్క బుధ, గురువారం తప్ప మిగిలిన రోజుల్లో కనీసం 30వేల మంది దర్శించుకుంటున్నారు. వారికి సమాచారం అందించటంలో దేవస్థానం అధికారులు విఫలమౌతున్నారు.

పాలకులు శివరాత్రి సందర్భంగా చూపు తున్న శ్రద్ధ తరువాత చూపటం లేదు. దాంతో పలు అభి వృద్ధి కార్యక్రమాలు నత్తనడకనుమరిపిస్తున్నాయి. ఇక ఆలయంలో దళారుల వ్యవస్థ రాజ్యమేలుతుంది. ఇక్కడ భక్తులకు సదుపాయాలు దైవాదీనం అన్నట్లు మారింది.

**తరచూ బదలీలతో గందరగోళం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో చేపట్టాల్సిన సంస్కరణలను గాలికి వదలిపెట్టి అవసరం లేని నిర్ణయాలను తీసుకుంటున్నారు. వారానికి 15రోజులకొక మారు బదిలీలతో పరిపాలన కుంటుపడే ప్రమాదం చోటు చేసుకుంటుంది.శుక్రవారం ఆలయంలో మళ్ళీ బదిలీల వ్యాపారం చోటు చేసుకుందనే ఆరోపణలు, విమర్శలు చోటు చేసుకుంది. అయితే క్రమశిక్షణే లక్ష్యం అయినపుడు బదిలీలతోనే సరిపోతుందా? అని చర్చించుకుంటున్నారు.ఇక ఆలయంలోని బదలీలకు సంబంధించి రెగ్యూలర్ ఉద్యోగులను ప్రాధాన్యత లేని సీట్లు కేటాయిస్తూ కైలాసగిరుల్లో నియమించిన ఉద్యోగులను ప్రాధాన్యత సీట్లు కేటాయించటం పట్ల ఉద్యోగుల్లో అసంతృప్తిచోటు చేసుకుంది.ఇక ఆలయ పాలనలో సమన్వయ లోపం అస్తవ్యస్తంగా మారింది.

**మాస్టర్ ప్లాన్‌తోనే సమస్యలు పరిష్కారం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన దళారుల వ్యవస్త రూపుమాపాలంటే మాస్టర్‌ప్లాన్ అమలు జరగాలి. కొత్త క్యూలైన్లు వస్తే ఒక సారి భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశిస్తే ఇక దర్శనం తరువాతనే బయటకు వచ్చే అవకాశం.కానీ మాస్టర్ ప్లాన్ అమలు ప్రశ్నార్థకంగా మారింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
నెం.29 నుండి 32/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు తేది: 08.05.2023
విశాఖపట్నం జిల్లా, భీమిలి సబ్ డివిజన్ నందు వివిధ గ్రాంట్‌ల నందు శాంక్షన్ కాబడిన 4 పనులకు అంచనా విలువ: రూ.68.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూల్ లభ్యత: 17.05.2023, ఉ.11.00 గం. నుండి. వివరాలు: https://www.apeprocurement.gov.in ఫోన్: 9100120809.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్యం, విశాఖపట్నం
DIPR.No.9474/CL/Advt/1/1/2022-23, తేది: 12.05.2023

# సూపర్ హీరో కాన్సెప్ట్‌తో 'ఏ మాస్టర్ పీస్'

తెలుగులో సూపర్‌హీరోస్ తరహా చిత్రాలు తక్కువే.. కానీ సరిగ్గా హ్యాండిల్ చేస్తే కచ్చితంగా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆ చిత్రాలూ ప్రూవ్ చేశాయి.. త్వరలోనే తెలుగులో మరో సూపర్ హీరో సినిమా రాబోతోంది.. ఈసినిమాకు ఏ మాస్టర్ పీస్.. అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. శుక్ర, మాటరాని మౌనమిది. అంటూ బ్యాక్ టు బ్యాక్ కమర్షియల్ హిట్స్‌తో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న సుకు పూర్వాజ్ డైరెక్షన్‌లో సినిమా బండి బ్యానర్‌పై శ్రీకాంత్ కండ్రాగుల ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రెండో చిత్రమిది.. మొదటి చిత్రం సైఫై ..ఇతివృత్తంగా షూటింగ్ జరుపుకుంటుంది.. ఇపుడు లేటెస్ట్‌గా ఈ బ్యానర్ నుంచి వచ్చే రెండో మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఏ మాస్టర్ ఫీస్ అనేటైటిల్‌కు తగ్గట్టుగానే ఓ మాస్టర్ పీస్ లాంటి సూపర్ హీరో సినిమా రాబోతోందని ఈ పోస్టర్‌ను చూడగానే అర్థమవుతోంది.. ఇప్పటి వరకు హాలీవుడ్‌లో వచ్చిన సూపర్ హీరోస్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా ఉంది లుక్. ఇప్పటి వరకు విభిన్నమైన పాత్రలతో ఆకట్టుకున్న అరవింద్ కృష్ణ సూపర్‌హీరోగా నటిస్తున్నారు. ఈ మూవీని పోస్టర్‌లోనే అనేక విశేషాలు కన్పిస్తున్నాయి.. టైటిల్ లోని ఏ అక్షరం నిప్పులు చిమ్ముతూ వలయాకారంలో ఉంది. ఆ వలయం లోని శక్తి హీరోకూ ఉందనే అర్థం వచ్చేలా అతని కుడిచేతికి సైతం అదే కన్పిస్తుంది.. అతని వెనుక శివలింగంతో పాటు, నెలవంక నుంచి పౌర్ణమి వరకూ చంద్రుడి పరిణామక్రమం, కూడ ఉంది.. పోస్టర్‌లో ఎక్కువ ఆసక్తి కల్గిస్తున్న అంశంకూడ ఇదే. సిం పుల్‌గా కన్పిస్తున్నా.. చాలా పవర్‌ఫుల్ పాత్రనే డిజైన్ చేసినట్టున్నారు దర్శకుడు.. హాలీవుడ్ రేంజ్ కంటెంట్‌తో వస్తున్నారని అర్థం అవుతోంది. పెద్దలతోపాటు పిల్లలకు కూడ నచ్చేలా ఈ సూపర్‌హీరో పాత్రను డిజైన్ చేశారు. అరవింద్‌కృష్ణ, అషురెడ్డి, స్నేహగుప్తా, జ్యోతిరాయ్, అర్చనా అనంత్, జయప్రకాష్



# 'అన్‌స్టాపబుల్' త్వరలో రాబోతోంది

'పిల్లా నువ్వులేని జీవితం', 'ఈడోరకం, ఆడోరకం' వంటి హాస్యభరిత ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్ర వేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలోరూపొందుతున్న హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'అన్‌స్టాపబుల్'.. బిగ్‌బాగ్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నక్షత్ర, ఆక్సా ఖాన్ హీరోయిన్లు.. ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో




రిజత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన అన్‌స్టాపబుల్ టీజర్,పాటలకు మంచి స్పందన వచ్చింది.. తాజాగా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను ఖరారుచేశారు. తెలంగాణ మంత్రి మల్లారెడ్డి ఈచిత్రం విడుదల తేదీని ప్రకటించారు. జూన్ 9న ఈచిత్రం విడుదల కానుంది.. హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. బ్లాక్‌బస్టర్ ధమాకా కంపోజర్ బీమ్స్ సిసిరోలియో ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు..

# నిఖిల్ నేషనల్ థ్రిల్లర్ 'స్పై'

నిఖిల్ పాన్-ఇండియన్ మూవీ, నేషన్‌థ్రిల్లర్ 'స్పై'.. (మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను) అనే నినాదం ఇచ్చిన సుభాష్ చంద్రబోస్ యొక్క రహస్యాల ఆధారంగా రూపొందించబడిందని మేకర్స్ ఇటీవల విడుదల చేసిన వీడియో ద్వారా సూచించిన సంగతి తెలిసిందే.. ఢిల్లీలో చారిత్రాత్మకం ఈవెంట్ చోటుచేసుకో నుంది. స్పై టీజర్ మే15న కర్తవ్య పథ్ (రాజ్‌పథ్)లో విడు దల కానుంది.. ఈ ఐకానిక్ ల్యాండ్ మార్క్‌లో మూవీ టీజర్ లాంచ్ కావటం ఇదే తొలిసారి.. కౌంట్ డౌన్ ఇపుడు ప్రారంభమవుతున్నందున మీ క్యాలెండర్‌లను మార్క్‌చేసుకోండి. అందరితోపంచుకోండి.. అద్భుతమైన ఘట్టం ఒకటి తెరపైకి రాబోతోందని అందరికీ తెలియజేయండి అంటూ మేకర్స్ ప్రకటించారు.. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు . ఈ చిత్రాన్ని ఈడీ ఎంటర్‌టైన్ మెంట్స్ పై కె.రాజశేఖర్‌రెడ్డి, సిఇఒగా చరణ్‌తేజ్ ఉప్పలపాటి నిర్మించారు.. నిఖిల్ సరసన ఐశ్వర్య మీనన్ హీరోయిన్‌గా కన్పించనుంది.. సన్యా ఠాకూర్ సెకండ్ ఫీమేల్ లీడ్‌లో పవర్‌ఫుల్ రోల్ పోషి స్తోంది.. ఆర్యన్ రాజేష్ తన కమ్‌బ్యాక్‌లో ప్రత్యేకపాత్రలో నటిస్తున్నారు. కంప్లీట్ యాక్షన్ ప్యాక్డ్ స్పై థ్రిల్లర్ తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది.. ఈ ఏడాది జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.





స్వప్న సినిమా నిర్మాణంలో టాలెంటెడ్ దర్శకురాలు నందినిరెడ్డి దర్శకత్వంలో సంతోష్ శోభన్, మాళవిక నాయర్ నటించిన కంప్లీట్ ఫ్యామిలీ మూవీ అన్నీ మంచి శకునములే.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. మే 18న ఈచిత్రం విడుదల కానుంది.. చిత్రంలో కీలకపాత్రలో నటించిన ప్రముఖ సీనియర్ నటి **గౌతమి** మీడియాతో మాట్లాడారు.

# గౌరవంగా భావిస్తున్నా

**ఇది మీకు సెకండ్ ఇన్నింగా?.. థర్డ్ ఇన్నింగా?**

ఎలా అయినా అనుకోవచ్చు.. ఇన్నింగ్ ఉండటమే సంతోషం (నవ్వుతూ)

**ఇప్పటికీ షూటింగ్, సినిమాను ఎంజాయ్ చేయగలుగుతున్నారా?**

ఎంజాయ్ చేయగలుగుతున్నాను కాబట్టే ఇంకా చేయగలుగుతున్నాను.. ఈ విషయంలో సంతోషపడుతున్నాను. ఒక రకంగా గర్వపడతున్నాను.. సినిమా నా ఫస్ట్ లవ్ అనే అనొచ్చు... సినిమా అనేది ఎండ్ లెస్.. నటిగా కాకుండా సినిమాకు సంబంధించిన చాలా విభాగాల్లో పనిచేశాను.. కానీ ఇప్పటికీ అదే ఎక్సయిట్‌మెంట్ .నేర్చుకోవటానికి చాలా ఉంది. ఇపుడు ఫిల్మ్ మేకింగ్ ఇంకా ఆసక్తికరంగా ఉంది.. యంగ్‌స్టర్స్ చాలా ఇంపాక్ట్ ఫుల్ సినిమాలు చేస్తున్నారు.



నా కెరీర్ ప్రారంభంలో రాజేంద్రప్రసాద్‌గారితో నటించాను.. మళ్లీ ఇపుడు అదే జోడీలో చేయటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇప్పటికీ తను ఉండే సన్నివేశంపై అందులో కన్పించే నటీనటులపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహించటం నాకు చాలా ముచ్చటేసింది. నిజంగా అలాంటి అంకితభావం ఉండాలి..

**'అన్నీ మంచి శకునములే' చిత్రంలో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో నా పాత్ర పేరు మీనాక్షి... చాలా లవ్లీ క్యారెక్టర్. ఒక డ్రీమ్ మదర్.. వైఫ్, ఫ్రెండ్ ఎలా ఉండాలని ఉంటుందో మీనాక్షి పాత్ర అలా ఉంటుంది. తను ఫ్యామిలీని అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తుంది. ఇందులో ముఖ్యంగా చెప్పాల్సింది నా కెరీర్ ప్రారంభంలో రాజేంద్రప్రసాద్‌గారితో నటించాను.. మళ్లీ ఇపుడు అదే జోడీలో చేయటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆయన ఇప్పటికీ తను ఉండే సన్నివేశంపై అందులో కన్పించే నటీనటులపై ఎంతో ప్రత్యేక శ్రద్ధ వహించటం నాకు చాలా ముచ్చటేసింది. నిజంగా అలాంటి అంకితభావం ఉండాలి

**ఈచిత్రంలో మీ ప్రయాణం ఎలా మొదలైంది.?**

స్వప్నగారు ఫోన్‌చేశారు. గౌతమిగారు ఇందులో ఒక పాత్ర ఉంది. మీరు తప్ప ఎవరూ కన్పించటం లేదు. ఒకసారి వింటారా? అని అడిగారు. విన్నాను.. చాలా నచ్చింది. అలా జర్నీ మొదలైంది.

**మహిళా దర్శకురాలు మహిళా నిర్మాత, అంతా ఫీమేల్ డామినేషన్ కన్పింసుంది కదా?**

మంచిదే కదండి.. (నవ్వుతూ).. నేను ఎపుడూ జెండర్‌ని బట్టి ప్రతిభ, సామర్థ్యాన్ని జడ్జ్ చేయను.. ఒక లక్ష్యం ఉంటే దాని కోసం ఎవరైనా ప్రయత్నించాల్సిందే.. ఈ విషయంలో అయితే అద్భుత మైన ప్రొడ్యూసర్, అద్భుతమైన డైరెక్టర్ నందినిరెడ్డి గోల్డెన్ హార్ట్ డైరెక్టర్.. తను ఎపుడూ ప్రశాంతంగా ఉంటుంది. స్వయం నియంత్రణ ఉన్న దర్శకురాలు..స్వప్నగారు విషయానికొస్తే. ఒక గొప్ప నిర్మాతకు ఉండాల్సిన లక్షణాలన్నీ తనలోకన్పించాయి.. నేను ఎక్కడో చెన్నైలో ఉంటే వెదికి పట్టుకుని మరి కథని ఆపాత్రని చెప్పించారు.. ఒక దర్శకుడి విజన్‌కి తగ్గట్టు పనిచేసే, వారికి ఏం సమకూర్చాలో తెలిసి నిర్మాత ప్రియాంక.. స్వప్న ఇద్దరూ వండర్‌ఫుల్ ప్రొడ్యూసర్స్.. ఈ విషయం లో అశ్వనీదత్ గారికి నిజంగా హ్యాట్సఫ్ . ఇద్దరు పిల్లల్ని ఎంతో చక్కగా ప్రోత్సహించి ఇంత గొప్ప స్థితికి తీసుకొచ్చారు.

**కొత్త సినిమాల గురించి?**

బోయపాటిగారి సినిమా చేస్తున్నాను. అలాగే ఒక వెబ్‌సిరీస్ పూర్తయింది.. అలాగే మరోఅమెజాన్ వెబ్‌సిరీస్ చేస్తున్నాను. ఇంకా కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి..

**మీ ప్రాజెక్టులు చూస్తుంటే వచ్చిన గ్యాప్‌ను ఫిల్‌చేయటానికి ప్రయత్నిస్తున్నారని అనుకోవచ్చా?**

నేను వర్క్ హాలిక్ . ఏదో పని ఉండాల్సిందే.. ఇన్నాళ్ల తర్వాత కూడా ఇలాంటి మంచి పాత్రలు వెతుక్కుంటూ రావటం ఒక గౌరవంగా భావిస్తున్నాను.

**మీ అమ్మాయికి నటనపై ఆసక్తి ఉందా?**

మా అమ్మాయి ఫిల్మ్ మేకింగ్ చదువుతోంది..తనకు కెమెరా వెనుక ఉండటం ఇష్టం.

# సత్యదేవ్ 'జీబ్రా'



టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హీరోలుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జీబ్రా.పద్మజ ఫిలింస్ ప్రై.లి ,ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ సినిమాలో హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ప్రముఖ నటుడు సత్యరాజ్ కీలకపాత్రలో కన్పించనున్నారు. సత్య, సునీల్ తదితరులు నటిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ 80 శాతం పూర్తయింది.. మేకర్స్ తాజాగా శుక్రవారం పోస్ట్‌ప్రొడక్షన్ పనులను ప్రారంభించారు. త్వరలోనే ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఇదివరకు ఎన్నడూ చూడని ఆర్థిక నేరాల నేపథ్యంలో యదార్థ సంఘటన స్ఫూర్తితో ఈచిత్రం రూపొందనుంది.. ఈచిత్రానికి కేజీఎఫ్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. సుమన్ ప్రసార బాగే సహనిర్మాతగా ఉన్నారు. ఈచిత్రం తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా విడుదల కానుంది.

# 'నేను స్టూడెంట్ సార్' రిలీజ్ డేట్

'స్వాతిముత్యం' సినిమాతో సక్సెస్‌ఫుల్‌గా అరంగేట్రం చేసిన యంగ్ హీరో బెల్లంకొండ గణేష్. ఇపుడు 'నేను స్టూడెంట్ సార్' తో థ్రిల్ ఇవ్వటానికి రెడీ అవుతున్నారు.. ఈచిత్రానిక రాఖీ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్‌పై 'నాంది' సతీష్ వర్మ నిర్మించారు. యాక్షన్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈచిత్రం టీజర్‌పై మంచి అంచనాలు నెలకొల్పాయి.. ఫస్ట్ సింగిల్‌కు మంచి ఆదరణ లభించింది.. కాగా, ఈచిత్రం కొత్త విడుదల తేదీకి సంబంధించి అప్‌డేట్‌తో మేకర్స్ వచ్చారు. నేను స్టూడెంట్ సార్ జూన్ 2న విడుదల కానుంది.. జూన్ రెండో వారంల తర్వాత విద్యాసంస్థలకు వేసవి శెలవులు ముగుస్తాయి కాబట్టి ఇది అనువైన డేట్‌గా తెలిపారు. గణేష్, అవంతిక దస్సాని సహా ప్రముఖ తారాగణం ఉన్న ఈ పోస్టర్‌ద్వారా మేకర్స్ అనౌన్స్‌చేశారు. రిలీజ్ డేట్ ఎంతోదూరంలో లేదు కాబట్టి ప్రమోషన్స్ జోరు పెంచనున్నారు. సముద్రఖని, సునీల్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో కన్పించనున్నారు. కృష్ణచైతన్య కథ అందించారు. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..



# 'సుడిగాలి' సుధీర్ కొత్త చిత్రం

సుడిగాలి సుధీర్, దివ్య భారతి హీరోహీరోయిన్లుగా 'పాగల్' ఫేమ్ దర్శకుడు నరేష్ కుప్పిలి దర్శకత్వం వహిస్తున్న చిత్రం ఎస్ఎస్4.. నిర్మాతలు చంద్రశేఖర్‌రెడ్డి మొగుళ్ల , బెక్కం వేణు గోపాల్.. లక్కీమీడియా , మహారాజా క్రియేషన్స్ బ్యానర్స్ ఈచిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. శుక్రవారం ఈసినిమా ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. ప్రముఖ నిర్మాతలు డి.సురేష్‌బాబు, కెఎస్ రామారావు, సూర్యదేవర రాధాకృష్ణ, కెఎల్ దామోద ప్రసాద్ ఈ




పూజాకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. చదలవాడ శ్రీనివాసరావు క్లాప్ ఇచ్చారు. జెమిని కిరణ్ కెమరా స్విచ్చాన్ చేశారు.. నిర్మాత చంద్ర శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ సినిమా స్క్రిప్టు ఏడాది క్రితం ఫైనల్ అయ్యిందని, 4,5 నెలల నుంచి ప్రీప్రొడక్షన్ గట్టిగా చేశామన్నారు.. ఈసినిమాకు సంబంధించి బెక్కం వేణుగోపాల్‌గారే కర్త,కర్మ, క్రియ అన్నారు. ఈసినిమాకు లియో మ్యూజిక్ అందిస్తున్నారని తెలిపారు. మాచిత్రాన్ని అందరూ సపోర్ట్‌చేస్తారని కోరుకుంటున్నానని అన్నారు. దర్శకుడు నరేష్ కుప్పిలి మాట్లాడుతూ, సుధీర్‌గారికి ఈ కథను ఒక గంట నెరేట్ చేయగానే ఆయనకు బాగా నచ్చి ఒప్పుకున్నారని అన్నారు. మా ప్రొడ్యూసర్స్ ఈసినిమా విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా అన్నీ చేసి పెట్టారన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్, హీరో సుడిగాలి సుధీర్ తదితరులు మాట్లాడారు.

# 'చక్రవ్యూహం' టీజర్ రిలీజ్

విలక్షణ పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటుడు అజయ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'చక్రవ్యూహం'.. చెట్కూరి మధుసూధన్ దర్శకత్వం వహిస్తున్నారు. సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత శ్రీమతి సావిత్రి నిర్మిస్తున్నారు. ఈసినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్ 2న విడుదలకు సిద్ధమైంది. ఈసందర్భంగా టీజర్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈచిత్ర దర్శకుడు మధుసూధన్ మాట్లాడుతూ, మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను దివంగత సూపర్‌స్టార్ కృష్ణగారు విడుదల చేశారని



గుర్తుచేసుకున్నారు. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. యూనిట్ బాగా సహకరించిందన్నారు. ప్రముఖ నటుడు అజయ్ ఈచిత్రంలో పవర్‌ఫుల్ పోలీసు రోల్‌లో కన్పించనున్నారని తెలిపారు. విడుదలైన టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది.. అద్భుతమైన విజువల్స్ చాలా బాగున్నాయి.. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రాన్ని జూన్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకులముందుకు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. అజయ్,జ్ఞానేశ్వరి, వివేక్‌త్రివేది, ఊర్వశి పరదేశి, ప్రజ్వా నయన్, శుభలేఖ సుధాకర్, రాజీవ్‌కనకాల, ప్రియ, శ్రీకాంత్ అయ్యంగార్, కిరీటి, రాజ్ తిరందాసు, రవితేజ, మోహన్ తదితరులు నటిస్తున్నారు.

## తెలుగుదేశం కార్యకర్తలంతా సైనికుల్లా ఉద్యమించాలి

### చిగిలిపల్లి రామ్మోహన్

పొందూరు,మే12, ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికలకు ముందుగానే సిద్ధంగా ఉండాలని పొందూరు టిడిపి మండలపార్టీ అద్యక్షుడు చిగిలిపల్లి రామ్మోహన్ అన్నారు,శుక్రవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం రాజ్యమేలుతుందని ఆయన అన్నారు,ఎంతో మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పాలించినా ఇటువంటి సైకో ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదని ఆయన విమర్శించారు. మానవత్వ విలువలు మరిచి దౌర్జన్య పాలన సాగిస్తున్నారని ఆయన తెలిపారు,రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు. ఇటువంటి అసమర్ధపాలనను సాగిస్తున్న ప్రబుత్వాన్ని గద్ది దించాలంటే ప్రతీ తెలుగు దేశం కార్యకర్త ఒక సైనికుల్లా పని చేయాలని ఆయన చూచించారు.ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెల్లే భాద్యత కార్యకర్తలే తీసుకోవాలని ఆయన వివరించారు.ఈయనతోపాటు జడ్పిటిసి అభ్యర్థి బలగ శంకర్‌భాస్కర్,బాడాన గిరిబాబు మరియు ఇతర కార్యకర్తలు ఉన్నారు.

## వృద్ధ కళాకారుడుకు బాసటగా దేవరాజు



కవిటి,మే12ప్రభాతవార్త

వృద్ధ కళాకారుడుకు బాసటగా కవిటి గ్రామానికి చెందిన తెప్పల దేవరాజు నిలి చారు. కవిటిమండలం కపాస్కుద్ది గ్రామము లో నివాసముంటున్న వృద్ధకళా కారుడు గేదెల వెంకటేషం గారి మనమరాలు పెండ్లి సందర్భముగా ఆయన పేద తనాన్ని గుర్తించిన తెప్పల దేవరాజు స్పందించి ఇందుకు పదివేల రూపాయిల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమము చేపట్టారు.ఈమేరకు శుక్రవారంనాడు ముత్యాలపేటకు చెందిన పెద్దలు పాతిన చంద్రశేఖర్ చేతుల మీదుగా ఈ పదివేలరూపాయిల ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమము చేపట్టారు.ఈ కార్యక్రమములో మండల అగ్నికులక్షత్రియ కార్యదర్శి పాతిన వెంకటరావు,ఆరంగి శివాజీ,పాతిన పద్మనాభంతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా హరురామ-హరేక్రిష్ణ నామయజ్ఞం



కవిటి,మే12ప్రభాతవార్త

మండలం కుసుంపురం గ్రామములో శుక్ర వారం నాటినుంచి నిత్యాయనంద భక్తబృందం వారి అద్వర్యంలో నిర్వహిస్తున్న హరేరామ- హరేక్రిష్ణ నామమంత్ర యజ్ఞంలో జిల్లాపరిషత్ చైర మ్రన్ పిరియా విజయసాయిరాజులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అనంతరం పూర్ణకళిశాలతో నిర్వహిస్తున్న ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని దేవుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భముగా వేదపండితుల మంత్రోచ్ఛణల మధ్య యజ్ఞ కార్యక్రమము ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భముగా వేలామంది మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో గ్రామపెద్దలు,మహిళాసంఘాల ప్రతినిధులు,వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

## సొండిపూడి గ్రామ సచివాలయాన్ని ప్రారంభించిన మంత్రి



మందస, మే 12 ప్రభాతవార్త

మండలం సొండిపూడి గ్రామం లో సుమారు 25లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరిఅప్పల రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను అమలులోకి తీసుకొచ్చారని, పరిపాలన అనేది ప్రజలందరికీ చేరువ కావాలనే ఉద్దేశ్యంతో గ్రామ, వార్డు సచివాలయాలు ప్రారంభమయ్యాయని, దేశంలో ఎక్కడా లేని విధంగా 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఐదు వందల దాకా సేవల్ని ప్రజలకు అందిస్తున్నాయని, ఏదైనా ప్రభుత్వ సేవ కావాలంటే ఒకప్పుడు మండల, జిల్లా కేంద్రాలకు పరిగెత్తే ప్రజలు ఇప్పుడు తమ ఊరిలోనే అనేక సేవల్ని పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ విధానాలు, మంత్రి సీదిరి అప్పలరాజు పంచాయతీ అభివృద్ధికి చేస్తున్న కృషికి నచ్చి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలోకి బొందల ధనుంజయ్, వారి కుటుంబ సభ్యులు చేరారు. వారికి మర్యాదపూర్వకంగా కండువా కప్పి పార్టీలోకి మంత్రి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరితో పాటు ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీఓ తిరుమలరావు,సర్పంచ్‌లు చిచ్చుల నళిని శ్రీనివాసరావు, గుసిరి వెంకటరావు, ఎంపీటీసీ దొడ్డ దమయంతి, మాజీ సర్పంచ్ గౌరహరిమహంతి, సార దుర్వాసులు, తెలుకల గురుమూర్తి, పిట్ట భీమారావు, నీలయ్య, నాగేశ్వరరావు, ప్రశాంత్, మల్లారెడ్డి జగన్, పి.శ్రీను, గురుమూర్తి, పుష్ప, వాణిశ్రీ, దుర్యోధన, కృష్ణ, కిరణ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యూత్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, శక్తి కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, గృహసారధులు, తదితరులు పాల్గొన్నారు.

## 15న అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

పాతపట్నం, మే 12 ప్రభాతవార్త

పాతపట్నం శ్రీ నీలమణి దుర్గమ్మ తల్లి ఆలయ హుండీ లెక్కింపు ఈనెల 15 సోమవారం భక్తుల సమక్షంలో హుండీ తెరవబడుతుందని ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు తెలిపారు. లెక్కించే భక్తులు డ్రెస్‌కోడ్ పాటించాలని కోరారు. కార్యనిర్వహణాధికారి వాసుదేవరావు, శ్రీకాకుళం దేవాదాయశాఖ కార్యాలయం నుంచి అధికారి ఒకరు సమక్షంలో కమిటీ సభ్యుల నేతృత్వంలో హుండీ లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ఇచ్ఛాపురం, మే 12 ప్రభాతవార్త

స్థానిక ఎయుపి పాఠశాల నుంచి సురంగిరాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు ఒకేచోట చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు మూడు దశాబ్దాల తర్వాత ఒకే చోట కలుసుకున్నారు. వీరంతా చిన్ననాటి మధురస్మృతులతో ఆనందంగా గడిపారు. బాల్యమిత్రులు పి.కిషోర్, కఠారి మోహనరావు, బల్ల నానిల మృతికి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సదాశివుని శ్రీనివాస్, డాక్టర్ పాతిర్ల దేవేంద్రరెడ్డి, డాక్టర్ నందికి శ్రీనివాస్, మల్లా నాగేశ్వరరావు, నాగరాజు, శ్రీహరి, పిలక కళ్యాణ్, నాగరాజుపాత్రో, తదితరులు ఉన్నారు.

## మహిళా రైతులకు మైక్రో క్రెడిట్ రుణాలు

### -డిసిసిబి బ్యాంక్ మేనేజర్ లావణ్య



ఆమదాలవలస, మే 10 ప్రభాతవార్త

మండల పరిధిలో గల రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో సభ్యులైన, మహిళా రైతులందరికి మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన రుణాలను జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ద్వారా, సన్నకారు రైతు కుటుంబాలకు తక్కువ వడ్డీకే మంజూరు చేస్తున్నట్లు మేనేజర్ పి.లావణ్య వివరించారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్యలో వైఎస్సార్ క్రాంతి పదంఅసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు ఆధ్వర్యంలో జరిగిన సిబ్బంది సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలలో పంచసూత్రాలు పాటిస్తున్న సభ్యులను గుర్తించి, వారి ఆదాయాభివృద్ధి కార్యక్రమాల కోసం అవసరమైన రుణాలకు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఎపిఎం కూర్మారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చిరుధాన్యాలు రాగులు, జొన్నలు, సామలు, కొర్రలు, హారికలు, నూనెగింజలు,పప్పు దినుసులకు సంబంధించిన ఉత్పత్తిదారులను గుర్తించి వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి,అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్‌తో సహాక్లస్టర్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలపై బిజెపి చార్జిషీట్

### -నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపునాయుడు

ఆమదాలవలస, మే 12 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలపై రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి స్థానిక సమస్యలపై చార్జిషీట్ ఆమదాలవలస పోలీస్‌స్టేషన్ లో సమర్పించడం జరిగింది. అందులో భాగంగా ఆమదాలవలస నియోజక వర్గంలో షుగర్ ఫ్యాక్టరీ నారాయణ పురం ఆనకట్ట శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస రహదారి కేంద్ర ప్రభుత్వం కేటాయింపబడ్డ ప్రధాన మంత్రి ఆవాస యోజన ఇళ్ల గురించి నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్యలు తాళ్లవలస వద్ద మినీ స్టేడియం జగ్గుశాస్త్రులపేటలో గల టిట్కో ఇళ్లు మొదలగు అంశాలపై చార్జిషీట్ ఇవ్వడం జరిగింది. ఆమదాలవలస రూరల్ మండల అధ్యక్షులు చింతాడ అప్పారావు జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గురుగుబెల్లి రాజశేఖర్, ఎస్.రాము, టి.వాసు పాల్గొన్నారు.

## లక్ష్మణ్‌కు అరుదైన గౌరవం

మందస, మే 12 ప్రభాతవార్త



డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పశ్చిగోదావరి జిల్లా వెంకటరామన్నగూడెంలో శుక్రవారం యూనివర్శిటీ గ్రౌండ్‌లో 5వ స్నాతకోత్సవం కార్యక్రమం మొద లైంది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వవిద్యాలయం కులపతి ఎస్.అబ్దుల్ నజీర్ మరియు నీతి ఆయోగ్ మెంబర్ డాక్టర్ రమేష్‌చంద్‌తో పాటు ఉపకులపతి డాక్టర్ టి.జానకిరామ్, పాలక మండలి సభ్యులతో కలిసి పాల్గొన్నారు. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకి గోల్డ్ మెడల్స్ మరియు మెమోంటో ఇచ్చి గవర్నర్, నీతిఅయోగ్ సభ్యులు ద్వారా సత్కరించడం జరిగింది. వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ లక్ష్మన్ నా అదృష్టమని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ అవకాశం కల్పించిన మంత్రి డాక్టర్ అప్పలరాజుకి లక్ష్మణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఉత్సవాల నిమిత్తం రూ.5 లక్షలు చెక్కు అందజేత

పాతపట్నం, మే 12 ప్రభాతవార్త

శ్రీనీలమణి దుర్గ ఉత్సవాలు నిమిత్తం జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన 5లక్షల రూపాయల చెక్కును ఉత్సవ కమిటీకి అందజేయడం జరిగింది. ఈ మేరకు కలెక్టర్‌కు, ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఉత్సవ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యతమిస్తున్న ముఖ్యమంత్రి

### -రూ.2.5కోట్ల వ్యయంతో కొత్తూరు పోలీస్‌స్టేషన్‌కు నూతన భవనాలు

### -శాసన సభాపతి తమ్మినేని చేతుల మీదుగా ప్రారంభోత్సవం

కొత్తూరు, మే 12 ప్రభాతవార్త

దేశంలోనే శాంతి భద్రతల పరిరక్షణ కోసం అధిక ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కీర్తింపబడుతుందని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కొత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో నూతనంగా రూ.2.5 కోట్లతో నిర్మాణమైన పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతితో కలిసి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని నూతనపోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 25 పోలీస్‌స్టేషన్‌లు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మందస పోలీస్‌స్టేషన్ నిర్మాణదశలో ఉందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అధిక వ్యయంతో అత్యాధునిక మరియు సాంకేతిక వసతులు కల్పిస్తూ నిర్మిస్తున్నట్లు తమ్మినేని వెల్లడించారు. పెరుగుతున్న జనాభా బట్టి కేసులు పెరుగుతున్నాయని అందుకు తగినట్టు పోలీస్ వ్యవస్థను ఆధునీకరణ చేస్తున్నట్లు తెలిపారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యత ఒక్కపోలీస్ వ్యవస్థలదే కాదు ప్రతి పౌరుడు కూడా సామాజిక బాధ్యతగా తీసుకుని పోలీసులకు సహకరిచిన నాడే శాంతిభద్రతల రక్షణ సాధ్యపడుతుందన్నారు. సమాచార సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందని, ప్రజలు పోలీసులకు సహకరిస్తేనే అది వీలు పడుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ పోలీసులకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. లాండ్ మాఫియా, ఇసుక వైన్ మాఫియా దిశా చట్టం తదితర సమస్యలు కాకుండా రాజకీయ ఒత్తిడులు ఎక్కువగా ఉంటాయని వీటికి తోడు ప్రజల రక్షణ కూడా ప్రధాన బాధ్యత అని అన్నారు. కొద్దిసేపు ఆయన శాసనసభ్యులు రెడ్డి శాంతి వ్యక్తిగతం మరియు పనితీరు గురించి ముచ్చటించారు. ముందుగాచేరుకున్న విశాఖ రేంజ్ డిఐజి ఎస్.హరికృష్ణ పోలీస్‌స్టేషన్ భవనాలను పరిశీలించారు. కార్యక్రమంలో డిఐజి ఎస్.హరికృష్ణతో సహా జిల్లా ఎస్పీ జిఆర్.రాధిక, అడిషనల్ ఎస్పి విఠలేశ్వరరావు, టెక్కలి ఎస్‌డిపిఓ బాలచంద్రారెడ్డి, స్పెషల్ డిఎస్పీ బాలరాజు, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్, కొత్తూరు, హిరమండలం ఎస్సైలు మురపాక గోవింద, నారాయణస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. 52 సంవత్సరాల క్రిందట నిర్మించిన పోలీస్ భవనాల నుంచి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన నూతన భవనాల్లోకి పోలీస్‌స్టేషన్ నేటితో మారనున్నది. కార్యక్రమంలో కొత్తూరు వైకాపా మండల అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు,కొత్తూరు కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, హిరమండలం ఎఎంసి చైర్మన్ సారిపల్లి నిరోషా,జిల్లా గ్రంథాలయ మాజీచైర్మన్ తోట నందకుమార్,కొత్తూరు జెడ్పీటిసి కామక భాగ్యవతి, గండివలస ఆనందరావు, బూర్లె శ్రీనివాసరావు, వైకాపా నేతలు తోట కిరణ్‌కుమార్, సారిపల్లి తిరుపతిరావు, ఎంపిటిసి వనుము లక్ష్మినారాయణ,సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, మొజ్జాడ చక్రపాణి, బొడ్డేపల్లి రామకృష్ణ, భాస్కరరావు, మఠం పూర్ణ, తిర్లంగి కృష్ణమోహన్, కామక త్రినాధరావు, పంకజ్‌దాస్, మాజీ సర్పంచ్ గర్బాక రామారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## బిజెపి నేతలు కుట్రలు పన్నటము



జలుమూరు, మే 12 ప్రభాతవార్త

మండలంలోని చల్లవానిపేట జంక్షన్‌లో జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యవర్గ సభ్యులు మామిడి సత్యన్నారాయణ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కుటుంబ సభ్యులను హత మార్చుటకు బిజెపి నేతలు కుట్రలు పన్నటము అత్యంత దుదర్శ ష్టకరమని తెలిపారు. ఈ చర్యలకు పాల్పడిన వారిని క్షమించరాదని ఒక ప్రకటనలో ఖండించారు. ఈ కార్యక్రమంలో బేరి వెంకటరమణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ బీమా సాయం పంపిణీ

సంతబొమ్మాళి, మే 12 ప్రభాతవార్త



మండలంలోని నౌపడ పంచాయతీ జగన్నాథపురం గ్రామంలో ఇటీవల ఫిట్స్‌తో మరణించిన బొమ్మాళి ఎండయ్య కుటుంబానికి వైఎస్సార్ బీమా సాయం మంజూరైంది. ఈ మేరకు అతని భార్యకు తక్షణ సహాయంగా పది వేల రూపాయలు సర్పంచ్ పిలక రవికుమార్‌రెడ్డి శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పాడ ఉమాపతి, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు కోళ్ల శ్రీరామ్, గవరయ్య, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వడ్డితాండ్రలో గడపగడపకు దువ్వాడ శ్రీనివాస్



సంతబొమ్మాళి, మే 12 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర సచివాలయం పరిధి వడ్డితాండ్ర గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గడపగడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అందిసుతన్న సంక్షేమ పథకాలు ఒక్కొక్క ఇంటికి ఎన్నెన్ని అందాయో వివరించారు. కొన్నింటిని అక్కడికక్కడే స్పందిస్తూ పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, ఎంపీపీ ప్రతినిది మేరుగు అప్పారావు, పిఎసిఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీ ప్రతినిధులు నక్క భీమారావు, పొందల రామకృష్ణ, మండలపార్టీ అధ్యక్షుడు కోత సతీష్, స్థానిక సర్పంచ్ కోత ఇందిర, ఇన్‌చార్జ్ హన్నురావు, ఎంపీటీసీ కోత శ్రీకన్య, మండల జెసిఎస్ కన్వీనర్ మోడి భాస్కర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఎన్ని మన్మధరావు, నాయకులు, అధికారు లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్వారీ పని చేయుటకు అనుమతులు ఇవ్వొద్దు

కోటబొమ్మాళి, మే 12 ప్రభాతవార్త

మండలంలోని కురుడు పంచాయతీ పరిధి రామయ్యపేట గ్రామ సమీపంలో ఉన్న క్వారీని పనిచేయుటకు అనుమతులు ఇవ్వొద్దని ఆ గ్రామస్తులంతా మండిపడ్డారు. శుక్రవారం గ్రామసభ నిర్వహించేందుకు సర్పంచ్ కోతి చిన్నారావు, కార్యదర్శి గ్రామానికి రాగా గ్రామస్తులంతా క్వారీని నిలుపుదల చేయాలని లిఖితపూర్వకంగా గ్రామస్తులంతా వారికి అందజేశారు. గ్రామ సభ నిర్వహించినప్పటికి గ్రామస్తులెవ్వరూ అంగీకారం చేయలేదు. ముఖ్యంగా క్వారీ వలన అదే పరిసరాల్లో ఉన్న స్టోన్ క్రషర్ పని చేయడం వలన చాలా మంది ప్రజలు కిడ్నీ వ్యాధులు, చాలా గృహాలు బాంబుల వలన పగిలిపోవడం, దగ్గరలో ఉన్న పొలాల్లో బాంబుల వలన రాళ్లు పడిపోయి పంటలకు నష్టం వాటిల్లుతుందని అలాగే గ్రామస్తులు కూడా ఇబ్బందులకు గురై భయాందోలనతో ఉన్నారని, దుమ్ము, ధూళి పడడం వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆ వినపతిపత్రంలో వారు పేర్కొన్నారు. క్వారీ స్టోన్ క్రషర్ పని చేయకూడదని గ్రామస్తులంతా ముక్తకంఠంతో కోరుతున్నారు. సంతకాలతో కూడిన ధరఖాస్తులను కార్యదర్శికి,సర్పంచ్‌కి అందజేశారు.

## అంగన్వాడీ పోస్టులకు ధరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, మే 12 ప్రభాతవార్త

అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న కార్జివీధి అంగన్వాడీ కేంద్రం సహాయకురాలు పోస్టుకు బిసి-సి రిజర్వేషన్‌పై ధరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. ఈ నెల 19లోగా కార్యాలయానికి అందజేయాలని అర్బన్ ప్రాజెక్ట్ పీఓ నాగరాణి చెప్పారు. అలాగే రూరల్ ప్రాజెక్ట్ పరిధిలో బసవకొత్తూరు, బల్లిపుట్టుగ, జెన్నాఘాయి అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు, అర్జునాపురం, మండపల్లి, మాణిక్యపురం, జె.బైరిపురం, ఇద్దివానిపాలెం, అర్.కరాపాడు గ్రామాల్లో సహాయకురాళ్ల పోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ జి.చిన్మయిదేవి అంగన్వాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలు విజయవంతం చేయండి : ఎమ్మెల్యే శాంతి



పాతపట్నం, మే 12 ప్రభాతవార్త

పాతపట్నం మండలం బూరగాం గ్రామంలో పాతపట్నం మండల కేంద్రంలో మే 21వతేదీ నుంచి 30 వరకు నిర్వహించనున్న శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఉత్సవాలలో పాల్గొనేందుకు లక్షలాది మంది సందర్శకులు హాజరు కానున్నందున ఎటువంటి ట్రాఫిక్‌కు అంత రాయం కలగకుండా ఈ ఉత్సవాలను విజయవంతంగా ముగించేందుకు ప్రత్యామ్నా య రహదారి ఏర్పాటు చేయమని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి విజ్ఞప్తి మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసిన 10లక్షల రూపాయలతో బూరగాం గ్రామం నుంచి పర్లాకిమిడి వరకు ప్రయాణించే దిశగా సుమారు 2.2 కి.మీల పొడవు గల బైపాస్ రోడ్డు నిర్మాణం కొరకు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి బూరగాం గ్రామంలో భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈ ఆర్.శివప్రసాద్, ఏఈ తమ్మినేని ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కనకాల నవీన్, కృష్ణారావు, నీలమణిదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, నీలమణి దుర్గ పండుగ హెడ్ కమిటీ సభ్యులు, సర్పంచ్‌లు బిజిలి పాల్తె, నల్లి జగదీశ్వరరావు, ఎంపీటీసీ ప్రతినిధులు, మురళి అప్టో, అమర రమణ,ఎఎంసి వైస్‌చైర్మన్ మద్దు తాతయ్య, దేవాంగుల సంక్షేమ సంఘం నాయకులు మంచు చంద్రయ్య, సర్పంచ్ ప్రతినిధులు ప్రహ్లాద పాలై, పనుకు మోహనరావు, గిరిజన సంఘ నాయకుడు గురాడి అప్పన్న మరియు వైఎస్సార్‌సీపీ నాయకులు, బూరగాం గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# లక్నోతో కీలకపోరుకు ఆరెంజ్ ఆర్మీ రె'ఢీ'

## నేడు ఉప్పల్‌లో ఎల్ఎస్‌జి వర్సెస్ సన్‌రైజర్స్



**హైదరాబాద్:** ఐపిఎల్ 2023సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో కీలకపోరుకు సిద్ధం అవుతోంది. శనివారం ఉప్పల్ వేదికగా లక్నోసూపర్ జెయింట్స్‌తో ఆరెంజ్ ఆర్మీ ఢీకొనేందుకు సిద్ధం అయింది. రాజస్థాన్ రాయల్స్‌తో గత మ్యాచ్‌లో చివరి బంతికి నోబాల్‌తో ఓటమిని తప్పించుకున్న సన్‌రైజర్స్ అదేజోరు కొనసాగించేపట్టుతో ఉంది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే సన్‌రైజర్స్ ఆడే చివరినాలుగు మ్యాచ్‌ల్లో ప్రతీదీ గెలవాలి. ఈ క్రమంలోనే లక్నో సూపర్‌జెయింట్స్‌తో మ్యాచ్ సన్‌రైజర్స్‌కు చాలా కీలకం.

మరోవైపు లక్నో సూపర్‌జెయింట్స్ సైతం ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే చివరిమూడు మ్యాచ్‌ల్లో కనీసం రెండు భారీ విజయాలందుకోవాలి. దాంతో ఉప్పల్‌వేదికగా జరిగే పోరు హోరాహోరీగా ఉంటుంది. రాజస్థాన్‌తో మ్యాచ్‌కు జట్టులోకీలక మార్పులుచేసిన ఆరెంజ్ ఆర్మీ అదే కాంబినేషన్‌తో లక్నోతో పోటీకి వస్తోంది. అయితే బ్యాటింగ్ బలోపేతం చేయాలనుకుంటే 13.25 కోట్ల హ్యారీబ్రూక్‌కు మరో అవకాశం ఇస్తే ఓవర్‌సీస్‌బౌలర్ మార్కో జాన్సెన్‌పై వేటుపడుతుంది. గత మ్యాచ్‌లోబ్రూక్‌స్థానంలో బరిలోకి దిగిన గ్లెన్‌ఫిలిప్స్ విధ్వంసకర ఇన్నింగ్స్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఏడు బంతుల్లోనే మూడు సిక్సర్లతో 25 పరుగులుచేసి విజయానికి బాటలువేసాడు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా బరిలోకివచ్చిన అన్‌మోల్‌ప్రీత్‌సింగ్ గత మ్యాచ్‌లోసత్తాచాటాడు. అభిషేక్‌శర్మకు తోడుగా మంచి ఆరంభం ఇచ్చాడు. మరోసారి ఇదే ఓపెనింగ్‌కాంబినేషన్ కొనసాగించే అవకాశం ఉంది.

వన్‌డౌన్‌లో రాహుల్‌త్రిపాటి మిడిలార్డర్‌లో హెన్రిచ్‌క్లాసెన్, ఎయిడెన్ మార్క్రమ్, గ్లెన్‌ఫిలిప్స్ రానున్నారు. అబ్దుల్ సమద్‌ఫినిషర్‌గా వస్తాడు. బ్రూక్‌జట్టులోకివస్తేమాత్రం మార్కోజాన్సెన్‌తోపాటు వివ్రాంత శర్మపై వేటుతప్పదు. భువనేశ్వర్ కుమార్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా మాయాంక్ మార్కండే స్పిన్నర్‌గా ఆడనున్నాడు. నటరాజన్‌కు ఇంపాక్ట్‌ప్లేయర్‌గా ఉంటాడు. ఇక జట్టులో అన్‌మోల్‌ప్రీత్‌సింగ్, అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠి, హెన్రిచ్ క్లాసెన్, ఎయిడెన్‌మార్క్రమ్, గ్లెన్‌ఫిలిప్స్, అబ్దుల్‌సమద్, మార్కో జాన్సెన్, హ్యారీబ్రూక్, వివ్రాంత్‌శర్మ, ఉమ్రాన్‌మాలిక్ మయాంక్ మార్కండే భువనేశ్వర్‌కుమార్‌లు ఉంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా నటరాజన్ వ్యవహరిస్తాడు



# హిట్‌మ్యాన్ సిక్సర్ల రికార్డు

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హిట్‌మ్యాన్ రోమిత్‌శర్మ అరుదైన రికార్డుసాధించాడు. గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌ను ముంబయి ఇండియన్స్ దూకుడుగా ఆరంభించింది. రోహిత్‌శర్మ సీజన్‌లో తొలిసారి కాన్ఫిడెంట్‌గా బ్యాటింగ్‌చేస్తున్నాడు.

పవర్‌ప్లే ముగిసేసరికి ముంబయి ఇండియన్స్ స్కోరు 61 పరుగులు దాటింది. ఈ క్రమంలోనే హిట్‌మాన్ మరోరికార్డుసాధించాడు. చరిత్రలో అత్యధిక సిక్సర్లు నమోదుచేసిన బ్యాటర్ల జాబితాలో రోహిత్‌శర్మ రెండోస్థానానికి చేరాడు. ఇన్నింగ్స్‌మూడో ఓవర్‌లో షమీ వేసిన చివరి బంతిని కవర్స్ దిశగా సిక్సర్‌కొట్టాడు. రోహిత్‌కు ఇది ఐపిఎల్‌లో 252వ సిక్సర్‌కావడం విశేషం. ఈనేపథ్యంలో డివిలియర్స్ 251 సిక్సర్ల రికార్డును రోహిత్ అధిగమించాడు. ఇక అత్యధిక సిక్సర్లు బాదిన జాబితాలోక్రిస్‌గేల్ 357 సిక్సర్లతో టాప్‌లో నిలిచి ఎవరికి అందనంత ఎత్తులో ఉన్నాడు.

252 సిక్సర్లతో రోహిత్‌శర్మ, 251 సిక్సర్లతో ఎబిడివిలియర్స్, 239 సిక్సర్లతో మహేంద్రసింగ్ ధోనీ టాప్‌ఐదుస్థానాల్లో ఉన్నారు. ఇక ముంబయి ఇండియన్స్ తరపున రోహిత్ శర్మ 200 సిక్సర్లు పూర్తిచేసుకుని మరో రికార్డు తనఖాతాలో వేసుకున్నాడు.

# దిగ్గజాలనుంచి ఎంతో నేర్చుకున్నా

## ఆటతీరుపై రాజస్థాన్ బ్యాటర్ యశస్వి జైస్వాల్



**జైపూర్:** రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌పేరే ఇపుడు క్రికెట్‌లో ఎవరినోటఅయినా వినిపిస్తోంది. అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటున్న ఈయువ కిశోరం కోల్‌కత్తాతో జరిగిన మ్యాచ్‌లో చెలరేగిపోయాడు. బ్యాట్‌తో వీరవిహారం చేసాడు ఐపిఎల్ చరిత్రలో వేగవంతమైన అర్ధశతకం నమోదుచేసాడు. ఇక ఆట తీరు మెరుగుపరుచుకునేందుకు కోహ్లీ రోమిత్‌శర్మ, ధోనీలాంటి దిగ్గజాలే కారణమని చెపుతూ తన వినయవిధేయతలు కూడా చాటుకున్నాడు. నాచుట్టూ ఎంతోమంది దిగ్గజ ఆటగాల్లు ఉన్నారు. నాకు ఛాన్స్‌దొరికినపుడల్లా ధోనీభాయ్, విరాట్ భాయ్, రోహిత్ భాయ్, సంజూశాంసన్‌భాయ్, జోస్‌బట్లర్లనుంచే నేర్చుకుంటా అని చెప్పాడు. నామనసును ఎలాప్రశాంతంగా ఉంచుకోవాలి. ఎలా ఆలోచించాలి అనే విషయాలపైనే వారితో మాట్లాడతానని యశస్విచెప్పాడు. నేను ఎప్పుడూ నేర్చుకోడానికేప్రాధాన్యం ఇస్తానని, ఎక్కడ మెరుగుపడాలో అక్కడ మెరుగవుతానని, ఎలా కంట్రోల్‌లో ఉండాలోకూడా నేర్చుకుంటానని, ఈ ఆటభౌతికం కంటే పూర్తిగామనసుకు సంబంధించినదని, ఆజోన్‌లో ఉండేందుకు మనమెప్పుడూ ప్రయత్నించాలని జైస్వాల్ అన్నాడు. కాగాజైస్వాల్ ఐపిఎల్‌లో అత్యధిక పరుగులుచేసిన బ్యాట్‌మన్ జాబితాలో రెండోస్థానంలో ఉన్నాడు. 575 పరుగులుచేసాడు. ఈసీజన్‌లో నాలుగుసార్లు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచన అందుకున్న ఏకైక క్రికెటర్ జైస్వాల్.



# గురువు రికార్డు సమం చేసిన చావాల్

**జైపూర్:** ఐపిఎల్ టోర్నీలో రాజస్థాన్ బౌలర్ యుజ్వేంద్రచాహల్ తన గురువురికార్డును సమంచేసాడు. ఐపిఎల్ గురవౌఐన లసిత్‌మలింగపేరిట ఉన్న ఓరికార్డును చాహల్ సమంచేసాడు. అత్యధికసార్లు అంటే ఏడుసార్లు నాలుగు వికెట్లచొప్పున తీసిన బౌలర్లలో మలింగ రెండోస్థానంలో ఉంటే కోల్‌కత్తా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో చాహల్‌ప్రదర్శనతో గురువుసరసనచేసాడు. ఐపిఎల్ చరిత్రలో అత్యధికాసర్లు నాలుగు వికెట్లు తీసిన రికార్డు కెకెఆర్ స్పిన్నర్ సునీల్‌నరైన్‌పేరిట ఉంది. ఎనిమిదిసార్లు ఆతడు నాలుగు వికెట్లుచొప్పున తీసాడు. ఈసీజన్‌లో అన్నీ అనుకూలిస్తే చాహల్‌మరో ఐదు మ్యాచ్‌లు ఆడతాడు. దీంతో చాహల్ మరెన్ని రికార్డులు బ్రేక్‌చేస్తాడో చూడాలి. చాహల్ ఫామ్‌నుచూస్తే ఈసీజన్‌లోనేఎవరికీ సాధ్యంకాని 200 వికెట్ల క్లబ్‌లోకిచేరే అవకాశం ఉంది. కెకెఆర్‌తో నిన్న జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన కెకెఆర్ చాహల్ ధాటికి నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెటన లనష్టానికి 149 పరుగులకే పరిమితం అయింది. ఈ మ్యాచ్‌లో చాహల్ 25 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు. నిన్నటిమ్యాచ్‌లో నాలుగు వికెట్లు తీసిన చాహల్ క్యాష్‌రిచ్ లీగ్‌ల్లో అత్యధికవికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డుసాధించాడు. 143 మ్యాచ్‌ల్లో 187 వికెట్లు తీసాడు. ఈ సీజన్ టాప్ వికెట్‌టేకర్‌గా 12 మ్యాచ్‌ల్లో 21 వికెట్లుతీసి మరో రికార్డునుసాధించాడు.

# ఆసియాకప్ టోర్నీపై పాకిస్థాన్ బెదిరింపులు!



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 ఆతిథ్యంపై ఇంకా స్పష్టత రాలేదు. ఆతిథ్య హక్కులు ప్రస్తుతం పాకిస్థాన్‌వద్ద ఉండగా భారత్‌జట్టుని పాక్‌గడ్డపైకి పంపేందుకు బిసిసిఐ విముఖంగా ఉంది. దాంతో తొలుత బుజ్జగించినా పాకిస్థాన్ ఆ తర్వాత బెదిరింపులకు దిగుతోంది. చివరికి ప్రత్యామ్నాయంగా భారత్‌తో ఆడే మ్యాచ్‌లను పాకిస్థాన్‌లోకాకుండా యుఎఇలో నిర్వహిస్తామని చెప్పింద.ఇ కానీ బిసిసిఐ మాత్రం ఆసియాకప్ 2023ని పాకిస్థాన్ వెలుపలే నిర్వహించాలని పట్టుబట్టింది. ఈమేరకు ఆసియాలోని మిగిలిన క్రికెట్‌దేశాల మద్దతును కూడా కూడగట్టింది. ఆసియా క్రికెట్‌కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆసియాకప్ జరగనుండగా ఇటీవల జరిగిన ఎసిసి సమావేశంలో ఆసియాకప్ 2023ని శ్రీలంక వేదికగా నిర్వహించాలని నిర్ణయించారని వినికిడి. భారత్‌కి మద్దతుగా ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాల క్రికెట్‌బోర్డులు నిలిచాయి. దాంతో ఏకాకి అయిన పాక్‌బోర్డు ఇపుడు మళ్లీ బెదిరింపులకు దిగుతోంది. ఆసియాకప్ ఆతిథ్యాన్ని తమకు దూరంచేస్తే ఏసిసినుంచి వైదొలుగుతామని చెప్పింది. భారత్ ఆడే మ్యాచ్‌లు పాక్ వెలుపల జరిగినా పాకిస్థాన్ వర్సెస్‌నేపాల్, ఆఫ్ఘనిస్తాన్ వర్సెస్ బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వర్సెస శ్రీలంక, శ్రీలంక వర్సెస్ బంగ్లాదేశ్‌మ్యాచ్‌లను తమదేశంలోనిర్వహించాలని ఎసిసిని పాక్‌కోరుతోంది. కానీ భారత్‌తో జరిగే మ్యాచ్‌లను యుఎఇలో ఆడేందుకు కొన్ని దేశాలునిరాకరిస్తున్నాయి. సెప్టెంబరులో యుఎఇలో అత్యధిక ఉష్ణోగ్రతలుంటాయని వారు బెదిరిపోతున్నారు. ఈనెలలోనే ఆసియాకప్ ఆతిథ్యంపై ఎసిసి అధికారికంగా ఒకనిర్ణయం తీసుకోనుంది పాకిస్థాన్ స్పందన ఎలా ఉంటుందో చూడాలి.

# కార్ల పంపిణీల్లో 13% వృద్ధి: సియామ్

**న్యూఢిల్లీ, మే 12:** దేశీయంగా ఏప్రిల్ నెలలో ప్రయాణికుల వాహన సరఫరాలు 13శాతం పెరిగాయని వాహన తయారీదార్ల సమాఖ్య (సియామ్) వెల్లడించింది. గతేడాది అన్ని విభాగాల్లో మెరుగైన డిమాండ్ కారణంగా వృద్ధి నమోదైందని తెలిపింది. 2022 ఏప్రిల్‌లో 2,93,303 యూనిట్ల వాహనాలు సరఫరా అవ్వగా, ఈ యేడాది ఏప్రిల్‌లో ఆ సంఖ్య 3,31,278గా నమోదైందని సియామ్ తెలిపింది. కార్ల తయారీలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఈ యేడాది ఏప్రిల్‌లో 1,37,320 యూనిట్లను డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ పేర్కొంది. కార్ల తయారీలో అగ్రగామిగా ఉన్న మారుతి సుజుకి ఈ యేడాది ఏప్రిల్‌లో 1,37,320 యూనిట్లను డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ పేర్కొంది. గతేడాది ఏప్రిల్‌లో ఈ సంఖ్య 1,31,995గా ఉంది. హ్యుండాయ్ కూడా 49,701 వాహనాలను సరఫరా చేసిందని తెలిపింది. టూవీలర్ విభాగంలో కూడా 15శాతం వృద్ధితో 13,38,588 యూనిట్లు డీలర్లకు సరఫరా చేసినట్లు సియామ్ వెల్లడించింది. గతేడాది ఈ సంఖ్య 11,62,582 యూనిట్లుగా ఉంది. మోటార్ సైకిల్ విభాగంలో 8,39,274 యూనిట్లు, స్కూటర్ల విభాగంలో 4,64,389 యూనిట్లు సరఫరా జరిగినట్లు తెలిపింది. త్రీవీలర్ సరఫరాలు కూడా 20,987 యూనిట్ల నుంచి 42,885 యూనిట్లకు పెరిగినట్లు సియామ్ పేర్కొంది. కార్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలకు సంబంధించి అన్ని విభాగాల్లో డిమాండ్ కారణంగా ఏప్రిల్‌లో మెరుగైన వృద్ధి నమోదైందని సియామ్ తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిన బిఎస్-4 ఫేజ్-2 నిబంధనలను అందిపుచ్చుకొనే ప్రక్రియ సాఫీగా సాగిందనడానికి సూచికగా దీన్ని పేర్కొనవచ్చునని సియామ్ అధ్యక్షుడు వినోద్ అగర్వాల్ తెలిపారు. ఏప్రిల్ నెలలో ఈ స్థాయిలో కార్ల విక్రయాలు జరగడం ఇదే తొలిసారి అని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మేనన్ చెప్పారు.




# వాటా విక్రయానికి ఎంజీ మోటార్స్ రెడీ

**న్యూఢిల్లీ, మే 12:** ప్రముఖ వాహన తయారీ సంస్థ ఎంజీ మోటార్ ఇండియా కంపెనీలోని మెజారిటీ వాటాను విక్రయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దానికోసం దేశీయంగా వాటాను కొనేవారి కోసం ప్రయత్నాలు చేస్తోంది. భారత మార్కెట్లో 2028 నాటికి కార్యకలాపాలను విస్తరించడం కోసం రూ.5వేల కోట్ల పెట్టుబడులను పెట్టేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగానే వాటా విక్రయానికి చూస్తోంది. ఇప్పటికే ఎంజీ మోటార్ ఇండియాలో వాటా కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు జెఎస్‌డబ్ల్యూ గ్రూప్, హీరో గ్రూప్, ప్రేమ్‌జీ ఇన్వెస్ట్ వంటి సంస్థలు పోటీ పడుతున్నట్లు తెలిసింది. అయితే వాటా విక్రయానికి సంబంధించిన చర్చలు ప్రాథమిక దశలోనే ఉన్నాయని, ఈ యేడాది ఆఖరి నాటికి ఒప్పందం పూర్తవనున్నట్లు కంపెనీ ఆశిస్తోంది. ఎంజీ మోటార్ ఇండియా మాతృ సంస్థ చైనాకు చెందిన ఎంజీ మోటార్ మూలధన నిధులను సేకరించడంలో సమస్యలను ఎదుర్కొంటోంది. భారత్-చైనా మధ్య నెలకొన్న సమస్యల కారణంగా భారత విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను కఠినతరం చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా మెజారిటీ వాటా విక్రయానికి సిద్ధమైంది. రానున్న ఐదేళ్ల కాలంలో కంపెనీ రూ.5వేల కోట్ల పెట్టుబడి ద్వారా 2028 నాటికి యేటా వాహనాల ఉత్పత్తిని 1.2 లక్షల యూనిట్లకు పెంచాలని చూస్తోంది. దీనికి తోడు బ్యాటరీ అసెంబ్లింగ్ ప్లాంట్, సెల్ తయారీ వంటి అవసరమైన టెక్నాలజీ కోసం జాయింట్ వెంచర్లు, థర్డ్ పార్టీ తయారీ ద్వారా ముందుకు సాగాలని చూస్తున్నట్లు ఎంజీ మోటార్ ఇండియా సిఇఒ రాజీవ్ చాబా వెల్లడించారు.



# టెస్లా ఏఐ సాంకేతికతపై ఆపిల్ కో-ఫౌండర్ కౌంటర్..

**వాషింగ్టన్, మే 12:** అపర కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌పై టెక్ ఐకాన్, ఆపిల్ సంస్థ సహ వ్యవస్థాపకులు స్టీవ్ వోజ్నియాక్ తీవ్ర విమర్శలు చేశారు. సెల్ఫ్ డ్రైవింగ్ కార్ల విషయంలో మస్క్ విఫలమైనట్లు ఆరోపించారు. వాటిలో వినియోగించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికత ప్రాణాంతకం కావచ్చని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఒక ఇంటర్వ్యూలో వోజ్నియాక్ పలు విషయాలను వెల్లడించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి ఎలాన్ మస్క్ చేస్తున్న ప్రయత్నాలను ఆయన కొనియాడారు. కానీ సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను పరిచయం చేస్తానన్న మస్క్ వాగ్దానం ఇంకా నెరవేర్చకపోవడంపై నిరాశను వ్యక్తం చేశారు. '2016 నాటికి మాకు సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను అందిస్తానని మస్క్ ప్రామిస్ చేశారు. దాని కోసం నేను నగదు కూడా చెల్లించాను. 50వేల డాలర్లు వెర్షన్‌కి అప్‌గ్రేడ్ చేసాను. కానీ అది ఇంతవరకు పూర్తి కాలేదు. ఆయన ఎప్పుడూ వాగ్ధానాలు చేస్తూ ఉంటారు కానీ అవి జరగవు' అని స్టీవ్ వోజ్నియాక్ వెల్లడించారు. టెస్లాకు చెందిన ఎఐ సాంకేతికత గురించి కూడా వోజ్నియాక్ ఆందోళన వ్యక్తంచేశారు. ఆ కృత్రిమ మేధస్సు ప్రమాదకరమని హెచ్చరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో బగ్స్, తప్పులను అధ్యయనం చేయాలంటే టెస్లా కార్లను తీసుకుంటే సరిపోతుందన్నారు. ఏఐ విషయమై భయాలు ఉన్నప్పటికీ తాను కొత్త సాంకేతికతకు భయపడనని, దాని దుర్వినియోగం విషయంలోనే కన్సర్న్ ఉన్నట్లు స్పష్టం చేశారు.




# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌లకు కేంద్రం ఝలక్

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, మే 12:** దేశంలో కార్యకలాపాలను కొనసాగిస్తున్న అయిదు ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌పై కేంద్ర ప్రభుత్వం కొరడా ఝుళిపించి కీలక ఆదేశాలను జారీ చేసింది. వినియోగదారుల రక్షణ చట్టం ఉల్లంఘించిన కారణంగా నోటీసులను పంపించింది. ఈ మేరకు వినియోగదారులు ఆహారం, ప్రజా పంపిణీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. నోటీసులను జారీచేయడానికి గల కారణాలను వెల్లడించింది. కారు సీట్ బెల్ట్ అలారం స్టాపర్ క్లిప్‌లను విక్రయించడాన్ని నిలిపివేయాలని ఆదేశించింది. ఈ క్లిప్స్ అన్నింటినీ తక్షణమే ఆయా సంస్థల వెబ్‌సైట్ల నుంచి తొలగించాలని వాటి యజమానులను సూచించింది. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన అలాంటి వస్తువులను ఆన్‌లైన్ విక్రయించడం సరికాదని స్పష్టం చేసింది. ఇది సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ నిబంధనలను ఉల్లంఘించినట్లుగా భావించినట్లు తెలిపింది. ఈ మేరకు ఇ-కామర్స్ వెబ్‌సైట్లు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, స్నాప్‌డీల్, షాప్‌క్లూస్, మీషోలకు కేంద్రం ఆదేశాలను జారీచేసింది. అమెజాన్-8,095, ఫ్లిప్‌కార్ట్-4000 నుంచి 5000, మీషో-21, స్నాప్‌డీల్-1, షాప్ క్లూస్-1 అలారం స్టాపర్ క్లిప్‌ను విక్రయిస్తోన్నాయి. వాటిని వెంటనే తొలగించాలంటూ కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ చీఫ్ కమిషనర్ నిధి ఖరే ఉత్తర్వులు ఇచ్చారు. సీట్ బెల్ట్ ధరించనప్పుడు అలారం బీప్ చేసే సౌకర్యం దాదాపుగా అన్ని కార్లల్లో ఉంది. ఈ అలారం బీప్ శబ్దం రాకుండా కొన్ని ఇ-కామర్స్ వెబ్‌సైట్లు ప్రత్యేకంగా కొన్ని క్లిప్స్‌ను విక్రయిస్తోన్నాయి. వాహనదారులు వాటిని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తోన్నారు. సీట్ బెల్ట్ ధరించనప్పుడు వచ్చే బీప్ శబ్దాన్ని నిలువరించేలా ఈ స్టాపర్ క్లిప్స్ విక్రయించకూడదని కేంద్రం తాజాగా ఆదేశాలు జారీచేసింది. దీన్ని వినియోగించడం వల్ల డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించకుండానే తమ ప్రయాణాలను సాగించే అవకాశం ఉందని, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు మరణాల సంఖ్యను పెంచడానికి ఇది పరోక్షంగా దోహదం చేస్తోందని కేంద్రం భావించింది. సీట్ బెల్ట్ ధరించనప్పుడు బీప్ శబ్దం రావడం వల్ల డ్రైవర్లు అప్రమత్తమవుతారని అభిప్రాయపడింది.




# ఇక నెట్‌ఫ్లిక్స్‌పైనా కేంద్రం పన్ను!

**వాషింగ్టన్, మే 12:** అమెరికాకు చెందిన నెట్‌ఫ్లిక్స్ భారతదేశంలో కూడా తన స్ట్రీమింగ్ సేవలను అందిస్తోంది. అయితే కంపెనీ ఇక్కడ పొందుతున్న ఆదాయాలపై పన్ను విధించాలని భారత దేశం కోరుతోంది. డ్రాఫ్ట్‌ఆర్డర్‌లో పన్ను అధికారులు 2021-22కిసుమారు రూ.5.50 కోట్లు ఆదాయాన్ని ఆపాదించినట్లు నివేదిక తెలిపింది. అమెరికాకు చెందిన స్ట్రీమింగ్‌సంస్థ భారత్‌లో సేవలను కొనసాగించేందుకు మద్దతుగా మాతృ సంస్థ సెకండ్‌మెంట్‌లో కొంతమంది ఉద్యోగులను, మౌలిక సదుపాయాలను ఇండియాలో ఏర్పాటు చేసింది. ఇది కంపెనీ శాశ్వత స్థాపన కిందకు వస్తుందని, పన్ను బాధ్యతకు దారితీస్తుందని ఆదాయపు పన్ను అధికారులు చెబుతున్నారు. వినియోగదారులకు ఎలక్ట్రానిక్‌కామర్స్ సేవలను అందించే ఓవర్సీస్‌డిజిటల్ కంపెనీలపై పన్ను విధించడం ఇదే తొలిసారని తెలుస్తోంది. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు నెట్‌ఫ్లిక్స్ స్పందించలేదు. ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. 2016లో కంపెనీ ఇండియాలో తన సేవలను ప్రారంభించగా, ప్రస్తుతం దానికి 60 లక్షల మంది వినియోగదారులు ఉన్నారు. నెట్‌ఫ్లిక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సర్వీసెస్ ఇండియా 2021లో రూ.1,529.36కోట్ల స్థూలఆదాయ టోప్లర్ నివేదించింది. వినియోగదారుల స్ట్రీమింగ్ సమయం గతంలో కంటే 30శాతం పెరిగినట్లు నెట్‌ఫ్లిక్స్ ఇండియా వైస్‌ప్రెసిడెంట్, కంటెంట్, మోనికా షెర్గిల్ ఇటీవల వెల్లడించారు. అలాగే ఆదాయం 25శాతం పెరిగింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం తర్వాత లాభాల్లోకి మళ్లాయి. అక్కడి నుంచి కొనుగోళ్ల మద్దతుతో స్థిరంగా కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 123.38 పాయింట్లు పెరిగి 61,578.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 17.80పాయింట్లు పుంజుకొని 18,314.80 పాయింట్ల వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్‌ఫైనాన్స్, టాటా మోటార్స్, భారతీఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, ఎల్‌అండ్‌టి, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. ఆదాయం 8శాతం పెరిగి రూ.12,494 కోట్లకు చేరింది. నికర లాభం 9శాతం పెరిగి రూ.2,831 కోట్లకు చేరింది. ఈ షేరు మాత్రం 1.42 శాతం క్షీణించి 2,975.40 రూపాయల వద్ద నిలిచింది.



# వొడాఫోన్‌కు 20 లక్షల మంది గుడ్‌బై!

**ముంబై, మే 12:** ప్రముఖ టెలికం కంపెనీ వొడాఫోన్ ఐడియా నుంచి చందాదారుల వలస కొనసాగుతోంది. ఫిబ్రవరిలో ఆ కంపెనీ ఏకంగా 20 లక్షల మంది వినియోగదారులను కోల్పోయింది. అదే సమయంలో జియో, ఎయిర్‌టెల్ చెరి సగం చందాదారులను కైవసం చేసుకున్నాయి. ఈ మేరకు టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ ఫిబ్రవరి నెలకు సంబంధించిన గణాంకాలను విడుదల చేసింది. ఫిబ్రవరి నెలలో వొడాఫోన్ ఐడియా నుంచే 20 లక్షల మంది వినియోగదారులు చేజారిపోయారని ట్రాయ్ తెలిపింది. అదే నెలలో జియోలోకి 10 లక్షల మంది, ఎయిర్‌టెల్‌లోని 9,82,554 మంది చేరారని పేర్కొంది. అలాగే మొత్తం వైర్‌లెస్ వినియోగదారుల సంఖ్య 10 లక్షల మేరకు తగ్గారని తెలిపింది. ఇక సబ్‌స్క్రైబర్ల పరంగా జియో 37.14 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉండగా, ఎయిర్‌టెల్ 32.39 శాతం వాటాతో రెండో స్థానంలో ఉంది. ఇప్పటికీ వొడాఫోన్‌కు 20శాతం మార్కెట్ వాటా ఉందని ట్రాయ్ వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.